


# కార్ల్ మార్క్స్ - మెగా 2

## మనకు తెలియని మార్క్స్ రాతప్రతులు, రచనలు




2022 మార్చి 14

మార్క్స్ వర్ధంతి

ప్రత్యేక సంచిక

One of the Biggest Cooperative Urban Banks in India with **106** Years of Service

# THE VISAKHAPATNAM COOPERATIVE BANK LIMITED

(MSCS/CR/1101/2014) (MULTI STATE COOPERATIVE URBAN BANK)

A common man's bank since 1916

Dwarakanagar, Visakhapatnam-530016, Ph: 0891-2788461, 62, 63, 66, 71

## BOARD OF DIRECTORS



**Sri M.Anjaneyulu**
Chairman Emeritus



**Sri Ch.Raghavendra Rao**
Chairman



**Sri G.Bhaskara Rao**
Sr.Vice Chairman



**Sri M.Raghava Rao**
Vice Chairman



Sri Naga Bhusana Chowdary



Sri A J Stalin



Sri N.Kamaraju



Smt K Bhavani



Sri Rao Venkata Jaggarao



Sri V.Chandra Sekhar



Sri G.Janardhana Rao



Smt T Padmavathi



Sri Ch Ramarao



Sri Ch.Adinarayana Sastry



Smt U.Parvathi Devi



Sri K.Prasada Rao



Sri S.J. Ramachandra Raju



Sri P.V.Ramana Rao



Sri J.V. Satyanarayana Murthy



Sri Ch. Koteswara Rao



Sri P. Narayana Swamy



Sri D.Babu Rao



Sri R.Vaidyanadhan



Sri P.V.Narasimha Murthy
CEO

### Salient Features

- Higher Rate of Interest on Deposits.
- Additional rate of Interest on deposits of Senior Citizens.
- All Deposits are insured upto Rupees 5,00,000/- for each individual
- DDs/Bankers Cheques on all important places in India and RTGS, NEFT
- All Branches works on Sunday Extended Working hours for Customer's convenience.
- Safe Deposit Locker facility
- Corporate Agency with United India Insurance Company Ltd, Life Insurance corporation of India, IFFCO TOKIO General Insurance Company Ltd

### Members Welfare Schemes

- All members covered under Personal Accident Policy upto Rs.50,000/- Members with share capital of Rs.5000/- and above covered under **"Arogya Visakha Bima"** for medical expenses upto Rs.50,000/- per year with additional coverage of Spouse.
- In case of unfortunate death of member, legal heirs are entitled to received Death Benefit Fund equal to Share Capital with a minimum of Rs.5000/- and a maximum of Rs.1.00.000/-
- Yearly Cash Awards for Meritorious children of our members

## THE BIGGEST COOPERATIVE BANK IN SOUTH INDIA

సంపాదకీయం

# మనకు తెలియని మార్క్స్‌ను పరిచయం చేసుకుందాం



**2022** మార్చి 14న కార్ల్ మార్క్స్ 139వ వర్ధంతి. మనకు తెలియని మార్క్స్ రాతప్రతులనీ, రచనలనీ ఈ ప్రత్యేక సంచిక ద్వారా పరిచయం చేస్తున్నాం.

ఇప్పుడు మన ముందు ఇద్దరు మార్క్స్‌లు వున్నారు. ఒకరు మనకి తెలిసిన మార్క్స్, మరొకరు ప్రత్యేకించి తెలుగు పాఠకులకు తెలియని మార్క్స్.

మనకు తెలిసిన మార్క్స్ అంటే 1975 నాటికి ఇంగ్లీషులో మార్క్ - ఏంగెల్స్ సంకలిత రచనల పేరుతో 52 సంపుటాలు వచ్చాయి. ఇవి కాక కొన్ని రాత ప్రతులు పాక్షికంగా అందుబాటులోకి వచ్చాయి. ఇందులో పెట్టుబడి మూడు సంపుటాలు, అదనపు విలువ సిద్ధాంతం మొదటి భాగం, కమ్యూనిస్టు ప్రణాళికతోపాటు, మాస్కో ప్రచురించిన మార్క్స్ - ఏంగెల్స్ సంకలిత రచనలు నాలుగు భాగాలు, ఇతర విడి విడి పుస్తకాలు వచ్చాయి. ఇంగ్లీషులో వచ్చిన రచనలతో పోలిస్తే తెలుగులో వచ్చినవి చాలా పరిమితమైనవి మాత్రమే. ఇవీ మనకు తెలిసిన మార్క్స్ రచనలు.

2021 మే 5న కార్ల్ మార్క్స్ జయంతిని పురస్కరించుకుని ఈ సంపాదక వర్గం ఆధ్వర్యంలో మనకు తెలిసిన మార్క్ రచనలను పరిచయం చేస్తూ 116 పేజీల ప్రత్యేక సంచికను వెలువరించాం. అలాగే ఎంగెల్స్ రచనలను పరిచయం చేస్తూ ఒక విశేష సంచికను, ఆంటోనియో గ్రాంసీ రచనలపై ఒక ప్రత్యేక సంచికను వెలువరించాం.

ఇప్పుడు మార్క్స్ - మెగా 2 పేరుతో మనకు తెలియని మార్క్స్ రాత ప్రతులను, చివరి దశ రచనలపై వ్యాసాలతో ఈ ప్రత్యేక సంచికను తీసుకువస్తున్నాం.

మెగా 2 అంటే మార్క్స్ - ఏంగెల్స్ సర్వ రచనల సంపుటాల ప్రచురణ ప్రాజెక్టు. గతంలో వచ్చిన 50 సంపుటాలకు తోడుగా మార్క్స్ - ఏంగెల్స్ రాతప్రతులు, అముద్రిత రచనలు మొత్తంగా 114 సంపుటాలను ప్రచురిస్తున్నారు. అంటే మనకు తెలిసిన మార్క్స్ కంటే తెలియని మార్క్స్ రచనలే ఎక్కువగావున్నాయి. ఇప్పటికి 67 సంపుటాలు ప్రచురించారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఈ సంస్థలు కొన్ని సంపుటాలను డిజటల్ రూపంలో తెస్తున్నాయి. మార్క్- ఏంగెల్స్ రచనల మీద ఆసక్తి గలవారికి వారు సేకరించిన సమాచారాన్ని అందుబాటులో వుంచారు. ఆ సంపుటాలకు చెందిన సమాచారాన్ని అధ్యయనం చేసినవారు ఇంగ్లీషులో రాసిన వ్యాసాల ఆధారంగా ఈ సంచికను రూపొందిస్తున్నాం.

కార్ల్ మార్క్స్ - మెగా 2 పేరుతో మనకు తెలియని మార్క్స్ రాతప్రతులను, చివరి దశ రచనలను, వాటి ఆధారంగా రాసిన వ్యాసాలను ఈ సంచిక ద్వారా తెలుగు పాఠకులకు పరిచయం చేస్తున్నాం.

ఈ సంచికలో స్థూలంగా 5 భాగాలు వున్నాయి. మొదటి భాగంలో మార్క్స్-ఎంగెల్స్‌ల సర్వరచనల ప్రచురణకు సంబంధించిన చరిత్ర, దాని ప్రాముఖ్యతను వివరించే వ్యాసాలను ఇస్తున్నాం.

రెండవ భాగంలో ఆర్థిక రచనలు ప్రత్యేకించి తెలుగు పాఠకులకు అందుబాటులో లేని "పెట్టుబడి ఫ్రెంచి ఎడిషన్" కు సంబంధించిన సమాచారాన్ని ఇస్తున్నాం.

కార్ల్ మార్క్స్ ఈ ఫ్రెంచి ఎడిషన్‌లో చాలా మార్పులు చేశారు. పెట్టుబడి మొదటి భాగానికి సంబంధించి ఇదే ప్రామాణికమైందిగా, దీనినే భవిష్యత్‌లో అనువాదాలకు ఉపయోగించాలని సూచించాడు. మార్క్స్ చేసిన సవరణలు చాలా ప్రాధాన్యత గలవి మనకి కొత్త చూపునిచ్చేవిగా వున్నాయి.

అలాగే మార్క్స్ తన ప్రాథమిక ఆర్థిక రచన "గున్ డ్రస్సే" లో ప్రకటించిన భావాల ప్రత్యేకతలపైనా వివరణ ఇచ్చే వ్యాసాలను ప్రచురిస్తున్నాం.

మూడవ భాగంలో మానవజాతి సమూహాల మీద మార్క్స్ రాసిన రాత ప్రతులు ఇప్పుడు ప్రపంచ మేధావుల దృష్టిని విశేషంగా ఆకర్షిస్తున్నవి.

ఇందులో మార్క్స్ పశ్చిమేతర దేశాలలోని పెట్టుబడిదారీ పూర్వ సమాజాలపై చేసిన లోతైన పరిశీలన, పరిశోధన కనిపిస్తుంది. ఆసియా తరహా ఉత్పత్తి విధానం మీద, ప్రత్యేకించి రష్యాలో నెలకొన్న భూ సంబంధాల పర్యవసానాల మీద, పోలండ్, ఐరిష్ పరిణామాల మీద, జెండర్, జాతి వివక్ష వగైరా అంశాల మీద మనకు కొత్త దారులు చూపించే రచనలు వున్నాయి. చరిత్ర అభివృద్ధి దశలలో వివిధ మార్గాలకు గల అవకాశాలను అందులో ప్రస్తావించారు. వీటి ప్రాధాన్యతను వివరించే వ్యాసాలు వున్నాయి.

నాలుగవ భాగంలో పర్యావరణం, జీవావరణం మీద మార్క్స్ రాసుకున్న నోట్ పుస్తకాలలోని అంశాలను వివరించే వ్యాసాలున్నాయి.

ఈ రచనల ఆధారంగా ఇప్పుడు పరిశోధకులు మార్క్స్‌ను ఒక పర్యావరణ సోషలిస్టుగా పేర్కొంటున్నారు. మానవాళికి ప్రకృతికి మధ్య గల జీవ క్రియా సంబంధాన్ని ఆవిష్కరించి పెట్టుబడిదారీ వ్యవస్థ సాగిస్తున్న దోపిడీని ఎండగట్టారు.

అయిదవ భాగంలో ఇతర నోట్‌బుక్స్‌ని పరిచయం చేసే వ్యాసాలున్నాయి. మాథమేటిక్స్, ప్రకృతి శాస్త్రాలు, వ్యవసాయం శాస్త్ర సాంకేతిక అంశాలపై వున్న రాత ప్రతులు ఆయన పరిశోధనా పద్ధతిని, సమాజ జీవనానికి అన్వయం చేసే తీరును వెల్లడిస్తాయి.

మొత్తం మీద మార్క్స్ రాతప్రతులు, చివరి దశ రచనలు ఎంతో విలువైనవి. సమాజాన్ని అర్థం చేసుకోడానికి, దాన్ని మార్చడానికి తగిన కార్యాచరణకు అవి దారి చూపుతాయి.

ఈ చిన్న ప్రయత్నానికి పెద్దగా తోడ్పాటునిచ్చిన రచయితలకు కృతజ్ఞతలు చెప్పేతీరాలి. ఈ ప్రత్యేక సంచిక మార్క్స్‌ను బహుకోణాలలో పరిశీలించడానికి మన ఆలోచనలకు పదునుపెట్టుకోడానికి, కార్యాచరణకు కొత్తదారులు రూపొందించడానికి అవసరమైన చర్చకు దోహదం చేస్తుందని భావిస్తున్నాం.

- డివివియస్ వర్మ
ప్రధాన సంపాదకులు
8500678977

# కార్ల్ మార్క్స్ - మెగా 2

## మనకు తెలియని మార్క్స్ రాత ప్రతులు, రచనల ప్రత్యేక సంచిక

### విషయ సూచిక


1 మార్క్స్ రచనల ప్రచురణ: సంక్షిప్త చరిత్ర 3
- కొండూరి వీరయ్య

2 మార్క్స్ చివరి రచనలు - రావు కృష్ణారావు 10

3 మెగా - 2 లో మార్క్స్ - ఆర్వీ రామారావు 13

4 పెట్టుబడి - ఫ్రెంచి అనువాదమే ప్రామాణికమైన మౌలికపాఠం!
- మందలపర్తి కిషోర్ 18

5 చారిత్రక అభివృద్ధి -బహుముఖ ధోరణులు
- వై వి రమణా రావు 22

6 మానవ జాతి పరిణామాలు - కారల్ మార్క్స్ పరిశీలనలు
- కొండూరి వీరయ్య 29

7 ఇక మార్క్స్ మనకు మరింత చేరువ
- హెచ్చార్కె 38

8 మార్క్స్ రచనలలో పాశ్చాత్యేతర పెట్టుబడిదారీ పూర్వ సమాజాలు
- కెవిన్.బి. యాండర్సన్ 42

9 వర్గ, లింగ, జాతి, వలసవాదాల కూడలిలో మార్క్స్
- కొప్పర్తి వెంకట రమణ మూర్తి 54

10 ఆఖరి మార్క్స్ లో తదుపరి లెనిన్ !
- పి. ప్రసాద్ 60

11 పర్యావరణ సంక్షోభ కాలంలో మార్క్స్ జీవావరణ ఆలోచనలు
- అశోక్ కుంబము 67


12 మార్క్స్ గుర్తించిన ప్రకృతిలో ప్రత్యేక జీవక్రియ -రావు కృష్ణారావు 71

13 నూతన వ్యవసాయం పై మార్క్స్
- డా సోమ మర్ల 75

14 దిగ్భ్రమ గొల్పే మార్క్స్ గణితశాస్త్ర రాతప్రతులు
- మందలపర్తి కిషోర్ 79

15 కారల్ మార్క్స్ - ప్రకృతి శాస్త్రాల అధ్యయనం
-డా।। బి. రమేష్‌చంద్రబాబు 84

16. నూతన సాంకేతికతపై కారల్ మార్క్స్ లోతైన అధ్యయనం
డి. సోమసుందర్ 87


**కార్ల్ మార్క్స్ - మెగా 2**
మనకు తెలియని మార్క్స్ రాత ప్రతులు, రచనలు ప్రత్యేక సంచిక


ప్రధాన సంపాదకులు
**డివివియస్ వర్మ**

సంపాదకవర్గం
మందలపర్తి కిషోర్
కొప్పర్తి వెంకటరమణ మూర్తి
డి సోమసుందర్
బి రమేష్ చంద్ర బాబు

పుస్తకాలకు...
విశాలాంధ్ర బుక్ హౌస్ ❁ నవచేతన బుక్ హౌస్
ప్రజాశక్తి బుక్ హౌస్ ❁ నవతెలంగాణ బుక్ హౌస్


ప్రతులు : 1200 ❁ ప్రచురణ: 2022 మార్చి
ముద్రణ : విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ -4

❖❖❖

డిటిపి, డిజైన్ : సునీత ఆరిమిల్లి



**చిరునామా : బి రమేష్ చంద్ర బాబు, క్రాంతి నర్సింగ్ హోమ్, నన్నయ విగ్రహం దగ్గర, రాష్ట్ర పతి రోడ్, తణుకు-534211 ఆంధ్రప్రదేశ్**



# మార్క్స్ రచనల ప్రచురణ - సంక్షిప్త చరిత్ర


## (మార్క్స్ ఎంగెల్స్ సంకలిత రచనలు నుండి మార్క్స్ సమగ్ర సారస్వతం వరకూ)


- కొండూరి వీరయ్య , మార్క్సిస్టు విశ్లేషకులు

ప్రపంచ వ్యాప్తంగా మార్క్సిజం అధ్యయనం పట్ల ఆసక్తి పెరుగుతోంది. ఈ అధ్యయనాలు స్థూలంగా రెండు రకాలుగా చెప్పుకోవచ్చు. పెట్టుబడిదారీ వ్యవస్థ సంక్షోభంలోకి జారిపోయినప్పుడు ఆ వ్యవస్థను బతికించు కునేందుకు మార్క్స్ రచనల్లో మార్గం ఆశించి సాగే రచనలు మొదటి కోవకు చెందిన రచనలు. పెట్టుబడిదారీ వ్యవస్థ నయాఉదారవాదం అవతారమెత్తిన తర్వాత నిర్మిస్తున్న సంక్లిష్ట దోపిడీ నిర్మాణాలను అర్థం చేసుకోవటానికి, విస్తృతమవుతున్న, తీవ్రమవుతున్న పెట్టుబడిదారీ సంక్షోభం ముందుకు తెస్తున్న సరికొత్త సమస్యలను మార్క్సిస్టు దృక్కోణంలో అర్థం చేసుకోవటానికి జరుగుతున్న ప్రయత్నాల్లో భాగంగా సాగుతున్న అధ్యయనాలు రెండో కోవకు చెందిన రచనలు. ఇక మూడో కోణంలో కూడా మార్క్స్ అధ్యయనాలు జరుగుతున్నాయి. మార్క్స్‌ను అర్థం చేసుకునేందుకు, అధ్యయనం చేసుకునేందుకు, అన్వయించేందుకు జరుగుతున్న ప్రయత్నాలు ఇవి. ఈ పని జరగాలంటే మార్క్స్ సమగ్ర సమూల వాఙ్మయం అందుబాటులోకి రావాలి. అదికూడా ప్రపంచ వ్యాప్తంగా ఈ వాఙ్మయం అందుబాటులోకి రావాలి. ఈ దిశగా ఇప్పటి వరకూ జరిగిన, జరుగుతున్న కృషిని పాఠకుల దృష్టికి తెచ్చేందుకే ఈ ప్రయత్నం. ఈ వ్యాసం నిడివి రీత్యా నేటి పాఠకులకు సవాలే అయినా మార్పును కోరుకునే, మార్పుకోసం శ్రమించే వారందరికీ మన వారసత్వం తెలియాలన్న ఉద్దేశ్యంతో రాస్తున్న వ్యాసం ఇది.

### సంకలిత రచనల సాంప్రదాయం

యూరప్‌లో 17, 18 శతాబ్దాల్లో ముద్రణసాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందటంతో పాటు పెట్టుబడిదారీ వ్యవస్థ మనుగడ కోసం సమాజంలో కొంత భాగాన్ని అక్షరాస్యులను చేయాల్సి రావటంతో క్రమంగా పఠనాసక్తి పెరిగిన కాలంగా గుర్తిస్తారు. అటువంటి పఠనాభిరుచి కలిగిన వారి ఆసక్తిని సంతృప్తిపర్చటానికి కొంతమంది రచయితల సమగ్ర సాహిత్యాన్ని




సంకలనం చేయటం ఓ మేధో సాంప్రదాయంగా స్థిరపడింది. ప్రత్యేకించి సాహిత్యం, సాంస్కృతిక రంగాలు, లలితకళల్లో విశేష కృషి చేసిన మేధావుల రచనలు ఎక్కడెక్కడో చెల్లా చెదరుగా పడి ఉండటం, ఎప్పుడు ఏ పత్రికలో, ఏ సందర్భంలో రాశారో తెలీని పరిస్థితి ఏర్పడటం, కొన్ని సార్లు రచయిత రాసిన పుస్తకాల మూల ప్రతులు కూడా అనేక కారణాలతో దక్కకపోవటం వంటి పరిణామాలు నాడు సర్వసాధారణం. అందువల్ల ఆయా వ్యక్తుల కృషిని గ్రంధస్తం చేయటం సమగ్ర వాఙ్మయాలను భద్రపరిచే ప్రక్రియగా మారింది. తద్వారా అటువంటి అరుదైన సాహిత్యం, వివిధ రంగాల్లో సాగిన నిఖార్సయిన మేధో కృషి భావితరాలకు అందించేందుకు ఓ సాధనం అందుబాటులోకి వచ్చింది. ఈ ప్రయత్నంలో కొందరి విషయంలో ఏరిన రచనల సాంప్రదాయంతో సరిపెట్టుకుంటే మరికొందరు సమాజాభివృద్ధికి అందించిన విశేష కృషి, మేధస్సు కారణంగా సంపూర్ణ రచనలు అందుబాటులోకి తేవడం జరిగేది. మార్క్స్ ఏంగెల్స్‌లు ఈ రెండో శ్రేణికి చెందిన మేధావులుగా అప్పటికే యూరప్ గుర్తించటం,

వీరి సాంస్కృతిక, రాజకీయ, సైద్ధాంతిక కృషి నాటి యూరప్‌లోని ప్రధాన దేశాలన్నింటా విస్తరించటంతో మార్క్స్, ఏంగెల్స్‌ల సంకలనాలు, సంపూర్ణ రచనలు సమీకరించి భద్రపరిచి భావితరాలకు అందించే ప్రయత్నం వారి జీవితకాలంలోనే మొదలైంది.

## మార్క్స్ సంకలనాలకు తొలి సంపాదకుడుగా ఏంగెల్స్

మార్క్స్ సంకలిత రచనలు, ఏరిన రచనలు, ఎంపిక చేసిన రచనలు అన్న పలు శీర్షికలతో మనం అనేక సంపుటాలు చూస్తాము. ఇందులో సంకలిత రచనలు యాభై సంపుటాలు, తర్వాత వచ్చిన మార్క్స్ ఏంగెల్స్ లేఖలు విస్తృత స్వభావం కలిగిన మూల రచనలు. ఏరిన రచనలు, ఎంపిక చేసిన రచనలు తర్వాతి కాలంలో ఆయా సంపాదకుల ఆసక్తి, సమకాలీన రాజకీయ ఆర్థిక పరిణామాల నేపథ్యంలో కనీసం ఈ మాత్రమైనా చదివితే తప్ప మార్క్స్ మౌలిక ప్రతిపాదనలు అర్థం చేసుకోవటం సాధ్యం కాదన్న అవగాహనతో వచ్చిన రచనలు. ఇంకా సూటిగా చెప్పాలంటే యాభై సంపుటాలు ఏకాగ్రతతో చదివి ఔపోసన పట్టడం కార్యక్షేత్రంలో ఉన్న విప్లవోద్యమ కార్యకర్తలకు సాధ్యం కాదు కాబట్టి కనీసం మౌలిక అవగాహన అందించేందుకు మార్క్సిస్టు కురువృద్ధులు చేసిన ప్రయత్నమే ఏరిన రచనలు, ఎంపిక చేసిన రచనలు. వీటిలో మార్క్స్ సంకలిత రచనలకు దారితీసిన పరిస్థితులు తెలుసుకుందాం.

రెండో కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ తెరమీదకు వచ్చిన కొద్దికాలంలోనే మార్క్స్ సైద్ధాంతిక సేనాని, అజరామర మిత్రుడు ఏంగెల్స్ కన్నుమూశారు. మార్క్స్ అనంతరం మార్క్సిజాన్ని మలినం కాకుండా కాపాడుకునేందుకు దాదాపు దశాబ్దకాలం ప్రయత్నించారు ఏంగెల్స్. మార్క్స్ మరణానంతరం పున:ప్రచురణకు వచ్చిన ముఖ్యమైన రచనలన్నింటికీ ఏంగెల్స్ రాసిన ముందుమాటలు జాగ్రత్తగా పరిశీలిస్తే ఓ ప్రత్యేకత కనిపిస్తుంది. ఆయా రచనలకున్న తాత్విక నేపథ్యం, సమకాలీన చరిత్ర, సైద్ధాంతిక సంవాదాలు గురించి ఏంగెల్స్ వివరించటంతో పాటు మార్క్స్ కూడా బతికి ఉంటే ఈ అంశాన్ని ఇలా వ్యాఖ్యానించి ఉండేవారు అన్న వాక్యాలు మనకు కనిపిస్తాయి. మార్క్స్ ఆలోచనా స్రవంతిలోని మౌలిక లక్షణాన్ని జాగ్రత్తగా తదుపరి తరాలకు పరిచయం చేయటం తన కర్తవ్యంగా ఏంగెల్స్ భావించినట్లు ఆ ముందుమాటలు చదివితే అర్థమవుతుంది. ఈరకంగా చూసినప్పుడు మార్క్స్ రచనల తొలి సంకలనకర్త ఏంగెల్స్ మాత్రమేనని చెప్పాలి. ఏంగెల్స్ మరణంతో రెండో కమ్యూనిస్టు ఇంటర్నేషనల్‌లో అనేక పెడ ధోరణులు వ్యక్తమయ్యాయి. ఈ ధోరణులనే లెనిన్, రోజా లగ్జెంబర్గ్ రివిజనిజం లేదా సంస్కరణవాదం అని పిలిచారు. బెర్న్‌స్టీన్ నాయకత్వంలో శక్తివంతమైన ధోరణిగా సాగిన ఈ సంస్కరణవాదాన్ని ఖండిస్తూ మార్క్సిస్టు మూల సూత్రమైన వర్గ పోరాటాన్ని ఆ తరం విప్లవకారులకు పరిచయం చేసే ప్రయత్నంలోనే ప్రముఖ జర్మన్ విప్లవకారిణి రోజా లగ్జెంబర్గ్ సంస్కరణవాదమా లేక విప్లవమా? అన్న ప్రసిద్ధ గ్రంధాన్ని రచించారు.

## మార్క్స్ ఏంగెల్స్ సమగ్ర రచనల సేకరణకు తొలి అడుగులు

తొలిసారిగా మార్క్స్ మూల రచనలన్నింటినీ సేకరించి ప్రామాణిక రచనలు భావితరాలకు అందుబాటులోకి తేవాలన్న చర్చ డిశంబరు 1910లో నాటి ఆస్ట్రియాకు చెందిన మార్క్సిస్టుల మధ్య జరిగింది. ఆ సమావేశానికి రష్యాకు చెందిన డేవిడ్ రియాజనోవ్ కూడా హాజరయ్యారు. ఇప్పుడు మనం చూస్తున్న మార్క్స్ సంకలిత రచనలు రియాజనోవ్ సాగించిన అశేష కృషి ఫలితమే. 1883లో మార్క్స్ చనిపోయారు. చివరి రోజుల్లో మార్క్స్ తన సమగ్ర వాఙ్మయాన్ని ఏంగెల్స్‌కి అప్పగించారు. 1895లో ఏంగెల్స్ చనిపోయే సమయానికి ఈ యావత్తు సారస్వతానికీ అప్పటి జర్మన్ సోషల్ డెమొక్రటిక్ పార్టీకి ట్రస్టీలుగా ఉన్న ఎడ్వర్డ్ బెర్న్‌స్టీన్, ఆగస్ట్ బెబెల్‌కు అప్పగించారు. అప్పట్లో మరికొన్ని మార్క్స్ స్వీయరచనలు ఆయన కూతురు ఎలెనార్ మార్క్స్ స్వాధీనంలో లండన్‌లో ఉండేవి. ఎలెనార్ 1898లో మరణించిన తర్వాత పారిస్ సమీపంలో నివశిస్తున్న లాఫార్గ్ ఈ వాఙ్మయాన్ని భద్రం చేశారు. ఎట్టకేలకు ఈ సారస్వతమంతా బెర్లిన్ చేరింది. దాంతో మార్క్స్ సంకలిత రచనలు ఓ వరుసక్రమంలో ఖరారు చేసే యజ్ఞానికి పూనుకున్న రియాజనోవ్ మొదట బెర్లిన్‌లోని జర్మన్ సోషల్ డెమొక్రటిక్ పార్టీ దగ్గర ఉన్న రచనలతోనే కృషి ప్రారంభించారు.

అయితే మొదటి ప్రపంచ యుద్ధం నేపథ్యంలో రెండో కమ్యూనిస్టు ఇంటర్నేషనల్‌లో పొడచూపిన సైద్ధాంతిక విభేధాలు 1920 దశకంలో పతాక స్థాయికి చేరాయి. ఈ క్రమంలో రష్యాలో తొలుత లెనిన్, తర్వాత స్టాలిన్ నాయకత్వంలోని రష్యన్ సోషల్

డెమొక్రటిక్ పార్టీకి, జర్మన్ సోషల్ డెమొక్రటిక్ పార్టీకి మధ్య సైద్ధాంతిక విభేధాలు తలెత్తాయి. దాంతో అప్పటి వరకూ బెర్లిన్ కేంద్రంగా రియాజనోవ్ రూపొందిస్తున్న సంకలనాలకు అంతరాయం కలిగింది. ఈ సమయంలో ఫ్రాంక్‌ఫర్ట్ స్కూల్ డైరెక్టర్ కార్ల్ గ్రున్బర్గ్ అటు రష్యన్ బోల్షివిక్కులతోనూ, ఇటు యూరప్‌కు చెందిన సోషలిస్టులతోనూ సత్సంబంధాలు కలిగి ఉండేవాడు కావడంతో రియాజనోవ్ తన కృషిని కొనసాగించానికి గ్రున్బర్గ్‌ను కేంద్రంగా చేసుకున్నారు.

జర్మనీలో హిట్లర్ అధికారానికి వచ్చిన తర్వాత మార్క్స్ పెనుముప్పు వాటిల్లనుందని గుర్తించిన కమ్యూనిస్టు నాయకత్వం ఈ సాహిత్యాన్ని విదేశాలకు తరలించి భద్రపర్చింది. మార్గమధ్యంలో ఈ సారస్వతం ధ్వంసం కాకుండా ఉండేందుకు బీమాకూడా చేశారని తాజా పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. సదరు బీమా కంపెనీ అంతిమంగ ఈ సమగ్ర మూల రచనలను ఆంస్టార్డెంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ హిస్టరీస్ సంస్థకు చేర్చింది.

## స్టాలిన్ యుగం

మార్క్స్, ఏంగెల్స్ సమగ్ర రచనలను సమీకరించటంలో సోవియట్ రష్యా పాత్ర లెనిన్ కాలంలోనే మొదలైంది. రష్యా సోషల్ డెమొక్రటిక్ పార్టీ తరఫున డేవిడ్ రియాజనోవ్ ఈ పనికి కేటాయించబడ్డాడు. 1917లో రష్యాలో విప్లవం విజయవంతం కావటంతో ప్రపంచ కమ్యూనిస్టు శ్రేణుల్లో రష్యా ప్రతిష్ట పెద్దఎత్తున పెరిగింది. లెనిన్ దేశాధ్యక్షునిగా ఉన్న కాలంలోనే వర్ధమాన దేశాల విప్లవకారులకు శిక్షణ ఇవ్వటానికి పీడితుల విశ్వవిద్యాలయం ఏర్పాటుతో పాటు మార్క్స్ ఏంగెల్స్ సమగ్రరచనల సేకరణ, భద్రపర్చటానికి కూడా పెద్దఎత్తున కృషిజరిగింది. తొలుత రష్యా సామాజిక అధ్యయనాల సంస్థ, తర్వాత ఇనిస్టిట్యూట్ ఆఫ్ మార్క్సిజం లెనినిజం ఏర్పాటుతో మార్క్స్ ఏంగెల్స్ సమగ్ర రచనలను భద్రపరిచే క్రమానికి ఓ సంస్థాగత రూపం ఏర్పడింది. ఈ సంస్థ ద్వారానే మార్క్సిస్టు లెనినిస్టు సాహిత్యాన్ని సోవియట్ యూనియన్‌లో భాగస్వాములైన స్వతంత్ర జాతులకు చేరవేయటంలో భాగంగా ఆయా జాతుల మాతృభాషలకు లిపి రూపకల్పన చేయటం, ఈ లిపిలో మార్క్సిస్టు లెనినిస్టు సాహిత్యాన్ని విస్తృతంగా అచ్చేసి ఆయా ప్రజలకు అందుబాటులోకి తేవటం వంటి ప్రయోగాలు జరిగాయి. ఈ ప్రయత్నంలో భాగంగానే రాదుగ, ప్రగతి, ప్రోగ్రెసివ్ ప్రచురణ సంస్థలు మాస్కో కేంద్రంగా సోవియట్ భూమి వంటి బాలల సాహిత్యంతో పాటు పెద్ద సంఖ్యలో మార్క్స్ ఏంగెల్స్ మౌలిక రచనలను తెలుగులో అనువాదం చేయించి అందుబాటులోకి తెచ్చాయి. 1950-80 దశకాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయంగానూ, సాహిత్యపరంగానూ క్రియాశీలకంగా ఉన్న తరానికి రష్యన్ సాహిత్యంపై ఆసక్తి, అభిరుచి కలగటానికి ఈ ప్రయత్నాలే కారణం.

ఇక్కడ మరో అంశాన్ని కూడా ప్రత్యేకించి ప్రస్తావించాలి. రియాజనోవ్ సేకరించిన మూలరచనలను వర్గీకరించి విశ్లేషించే క్రమంలో రష్యా కమ్యూనిస్టు పార్టీలో సైతం సైద్ధాంతిక విభేధాలు తలెత్తాయి. ఒక దేశంలో సోషలిస్టు విప్లవం అన్న సూత్రీకరణ మార్క్స్ మౌలిక అవగాహన కాదన్న వాదనలు కూడా మొదలయ్యాయి. రష్యాలో లెనిన్ ప్రారంభించిన నూతన ఆర్థిక విధానాలు మార్క్సిస్టు ప్రమాణాల ప్రకారం లేవనీ, వ్యక్తిగత ఆస్తిని రద్దు చేయాలన్న మార్క్స్ మౌలిక అవగాహన నుండి వైదొలగిన చర్యలు అనేకం విప్లవానంతర రష్యాలో చోటుచేసుకోవటం మొదలైందన్న విమర్శలు వెల్లువెత్తాయి. స్టాలిన్ కాలంలో పూర్తి చేసిన సంకలనాల్లో అనేక అంశాలు, రచనలు, లేఖలకు స్థానం దక్కలేదని తర్వాతి కాలంలో పరిశోధకులు గుర్తించారు. జారిస్టు రష్యా సామ్రాజ్యవాద కాంక్ష, దానికి వ్యతిరేకంగా వివిధ దేశాల్లో సాగిన స్వాతంత్ర్యోద్యమాలపై మార్క్స్ ఏంగెల్స్‌ల అభిప్రాయాలు, విమర్శలు ఈ సంపుటాల్లోకి ఎక్కలేదు.

## ప్రఛ్చన్నయుద్ధ కాలంలో

మార్క్స్ ఏంగెల్స్ సంకలిత రచనలను భద్రపర్చటంలో ఆయా కాలాల్లో ఎదురైన రాజకీయ ఆర్థిక పరిణామాలు కూడా పెద్దఎత్తున ప్రభావం చూపించాయి. పైన చెప్పుకున్నట్లు ఫాసిస్టు హిట్లర్ కాలంలో జర్మనీలో మార్క్స్ ఏంగెల్స్ సమగ్ర రచలను భద్రతపర్చటానికి జరిగిన ప్రయత్నాలే దీనికి ఉదాహరణ. అప్పటికే కమ్యూనిస్టు ప్రణాళిక శతజయంతి, మార్క్స్ శతజయంతి, పెట్టుబడి గ్రంథం శతజయంతి ఉత్సవాలు, మూడో వంతు ప్రపంచం ఎర్రజెండా నీడకు చేరటంతో మార్క్స్ ఏంగెల్స్ మూలరచనల అధ్యయనంపై ఆసక్తి పెరిగింది. ప్రత్యేకించి 1929 నాటి మహా మాంద్యంతో పాటు 1970 నాటి సార్వత్రిక పెట్టుబడిదారీ సంక్షోభం నేపథ్యంలో తిరిగి మార్క్స్ ఏంగెల్స్

మూల రచనల అధ్యయనంపై ఆసక్తి పెరిగింది. ఈ కాలంలోనే వివిధ దేశాల్లో వామపక్ష కమ్యూనిస్టు అధ్యయాలు విశ్వవిద్యాలయాల్లో సైతం పరిశోధనాంశాలుగా చేరాయి. అలాంటి పరిశోధనా విద్యార్థులు ద్వారా మార్క్సిజం అధ్యయనంపై అనేక కొత్త కోణాలు ఆవిష్కృతమయ్యాయి. ఈ పరిశోధనల పేరుతో మార్క్సిస్టు మూలసూత్రాలపై వర్గ శత్రువుల సైద్ధాంతిక దాడులూ మొదలయ్యాయి. పలువురు స్వతంత్ర పరిశోధకులు, చరిత్రకారులు రియాజనోవ్ సంకలిత రచనల్లో చోటు చేసుకోలేని మార్క్స్ రచనలను వెతికి వెలుగులోకి తెచ్చే ప్రయత్నం ప్రారంభించారు. అటువంటి వారికందరికీ నెదర్లాండ్స్ కేంద్రంగా ఉన్న ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ హిస్టరీస్ వేదికగా మారింది.

ఇక్కడే మార్క్స్ ఏంగెల్స్ సంకలనాల కోసం ఫ్రాన్స్ వేదికగా జరిగిన మరో ప్రయత్నాన్ని కూడా చెప్పుకోవాలి. ఫ్రాన్స్‌కు చెందిన మార్క్సిజం పరిశోధకులు రూబెల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మార్క్సిజం లెనినిజం ప్రచురించిన సంకలనాలు సమగ్రమైనవి కాదనీ, ప్రత్యేకించి మార్క్స్ ఫ్రెంచి భాషలో రాసిన అనేక కీలకమైన అంశాలకు ఈ సంకలనాల్లో స్థానం దక్కలేదని ఆరోపించారు. తాను స్వయంగా పరిశోధన ప్రారంభించి షుమారు 6000 పేజీలతో కూడిన నాలుగు సంకలనాలను వెలువరించారు. ఒక్కో సంకలనానికి ఐదువందల పేజీల నిడివిగల ఉపోద్ఘాతాలు రాశారు. ఈ సంకలనాలు మార్క్సిజం అధ్యయనంలో ఓ సంచలనం సృష్టించాయి. రియాజనోవ్ ప్రారంభించిన అసలైన మార్క్స్ ఏంగెల్స్ సమగ్ర రచనల ప్రాజెక్టుకు కాలదోషం పట్టడం గురించి కూడా రూబెల్ విస్తృతంగా వ్యాఖ్యానించారు. ఈ సంపుటాల్లో ప్రధానంగా పెట్టుబడి గ్రంథ రచనలో మార్క్స్ ఏంగెల్స్‌ల సంవాదాన్ని కూడా విస్తారంగా ప్రస్తావించారు.

1972లో మాస్కో బెర్లిన్ కేంద్రంగా మార్క్స్ ఏంగెల్స్ సమగ్ర సాహిత్యం వెలువరించేందుకు మరో ప్రయత్నం ప్రారంభమైంది. అయితే ఇందులో కూడా రియాజనోవ్ ప్రారంభించిన కృషిని మాటమాత్రం ప్రస్తావించటానికి సంపాదకులు సిద్ధపడలేదు. రియాజనోవ్ సంకలనాలు 1927 నుండి 1948 మధ్య కాలంలో పూర్తయ్యాయి. కమ్యూనిస్టు పార్టీల్లో నాయకత్వం మనోభావాలు, యిష్టాయిష్టాలకు భిన్నంగా ఆలోచించినా, వ్యవహరించినా, స్వతంత్ర అవగాహన, తర్కాన్ని ప్రతిపాదించినా స్వాగతించలేని రీతిలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణాలు ఘనీభవించిపోయాయి. ఈ ధోరణులు దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ నిర్మాణాల్లో పదేపదే వ్యక్తమవుతూనే ఉన్నాయి. దీనికి పెద్ద ఉదాహరణ రియాజనోవ్, గ్రాంస్కీ వంటి మేధావుల కృషికి మార్క్సిజం అధ్యయానాల్లో దక్కిన స్థానాలే ఉదాహరణ.

1930–40 దశకంలో వెలువడిన తొలి దఫా సంకలన రచనల కంటే పరిశోధన పరంగా ఈ 1972 నాటి సంకలనాల్లో మెరుగైన, లోతైన పరిశోధన ప్రమాణాలు పాటించారు. ఈ సంపుటాలనే లండన్ కేంద్రంగా ఉన్న లారెన్స్ అండ్ విషార్ట్ ప్రచురణ సంస్థ 1975 నుండీ పునఃముద్రిస్తూ ఉంది. ఇందులో 1 నుండి 27 సంపుటాలు మార్క్స్ ఏంగెల్స్‌ల ప్రచురణ కాని లేఖలు, పత్రాలు, వ్యాసాలు, అంశాలవారీగా రూపొందించుకున్న వివరాలతో నిండి ఉన్నాయి. 28 నుండి 48 సంపుటం వరకూ సామాజిక ఆర్థిక సాంస్కృతిక రంగాల్లో మార్క్స్ ఏంగెల్స్‌ల మౌలిక రచనలు, ప్రత్యేకించి ఆర్థిక అంశాలపై రాసిన రచనలన్నీ 38–49 సంపుటాలు ప్రధానంగా లేఖలు.

## ప్రచ్ఛన్న యుద్ధానంతరం

ప్రచ్ఛన్నయుద్ధ కాలంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మార్క్సిజం లెనినిజం బెర్లిన్ కేంద్రం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మార్క్సిజం లెనినిజం మాస్కో కేంద్రంతో సమన్వయం చేసుకుని మార్క్స్ ఏంగెల్స్ సంకలిత రచనలు ముద్రించాయి. 1989 నాటి పరిణామాల తర్వాత ఈ సమన్వయానికి గ్రహణం పట్టింది. 1989 వసంతరుతువులో బెర్లిన్‌లో జరిగిన పరిణామాలు గమనిస్తే తూర్పు జర్మనీలో జర్మనీ సోషల్ డెమొక్రటిక్ పార్టీ పాలన అంతం కానున్నదన్న వాస్తవం కళ్లముందు కనిపిస్తోంది. ఆ సమయంలో ఎవరి భయాలు వారికున్నట్లే ప్రగతిశీల చరిత్రకారులు, వామపక్ష మేధావులు భయాలు వారికున్నాయి. బెర్లిన్ కేంద్రంగా ఉన్న ఇనిస్టిట్యూట్ ఆఫ్ మార్క్సిజం లెనినిజం మనుగడ సాగించగలుగుతుందా లేక విలువైన మార్క్సిస్టు సారస్వతాన్ని కోల్పోయే ప్రమాదం మరోసారి ముంచుకొస్తుందా అన్న సందేహంలో ప్రపంచ వామపక్ష మేధావులు మునిగిపోయారు.

1989 మే డే నాడు బెర్లిన్ ఐఎంఎల్ కేంద్రం నుండి ఆంస్టార్డెంలోని ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ హిస్టరీకి, అదేవిధంగా పశ్చిమ జర్మనీలోని మార్క్స్ జన్మస్థలం ట్రయర్‌లోని

కారల్ మార్క్స్ హౌస్‌కు ఫోను వెళ్లింది. రెండు సంస్థలు ఐఎంఎల్ బెర్లిన్ ప్రతిపాదనను స్వాగతించాయి. 1990లో ఈ సారస్వతాన్ని భద్రపర్చటం, భావిపరిశోధకులకు అందుబాటులోకి తీసుకురావటానికి సంబంధించిన విధి విధానాలపై చర్చలు జరిగాయి. మార్క్స్ ఏంగెల్స్ సంకలిత రచనలను ఆధునీకరించే ప్రాజెక్టును చేపట్టటానికి సిద్ధమైన ఐఐఎస్‌హెచ్, కారల్ మార్క్స్ హౌస్‌లు రెండు షరతులు పాటించాలని ప్రతిపాదించాయి. మొదటిది గత అనుభవాలు దృష్టిలో పెట్టుకుని ఈ సంకలిత రచనలు రూపొందించే సంపాదకమండలి రాజకీయసైద్ధాంతిక అభిప్రాయాల ప్రభావానికి లోనుకాకూడదన్నది మొదటి షరతు. మార్క్స్ ఏంగెల్స్ రచనల అధ్యయనం, పరిశోధనలపై ఆసక్తి ఉన్న వ్యక్తులు ఏ దేశస్తులైనా వారికి అవకాశం కల్పించాలన్నది రెండో షరతు. ఈ రెండు షరతుల ఆధారంగా మార్క్స్ ఏంగెల్స్ రచనల అధ్యయనం, పరిశోధనలకు ఈ సంస్థలు మళ్లీ జీవం పోశాయి. అంతిమంగా ఇంటర్నేషనల్ మార్క్స్ ఏంగెల్స్ ఫౌండేషన్ ఆవిర్భవించింది.

ఈ విధంగా ఏర్పడిన ఈ ఫౌండేషన్‌లో రోజువారీ వ్యవహారాలు చూసేందుకు చిన్నపాటి సహాయక సిబ్బంది బృందాన్ని మాత్రమే ఏర్పాటు చేసుకున్నారు. ప్రధాన కర్తవ్యం మార్క్స్ ఏంగెల్స్ సమగ్ర రచనల సంకలన కర్తవ్యాన్ని సమన్వయం చేయటానికి విస్తృతమైన మేధో బృందంతో సంపాదక మండలి ఏర్పడింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న చరిత్రకారులు, ఆర్థికవేత్తలు, ప్రత్యామ్నాయ స్రవంతికి చెందిన మేధావులతో అంతర్జాతీయ సలహామండలి ఈ సంపాదకమండలికి సహాయసహకారాలు అందిస్తోంది. మొత్తం ప్రాజెక్టును వివిధ భాగాలుగా విభజించి విభాగాలవారీ పరిశోధన, అధ్యయన బృందాలను ఏర్పాటు చేశారు. వీరంతా ప్రధానంగా పాశ్చాత్య దేశాలకు చెందిన మార్క్సిజం అధ్యయనకారులు కావటం ఈ ప్రాజెక్టులో ఉన్న ఒకానొక పరిమితి. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మార్క్సిస్టు మేధావులు ఎరిక్ హాబ్స్‌బాం, ఇమాన్యుయెల్ వాలర్‌స్టీన్, ఇర్వింగ్ ఫిషర్, యుజెన్ కమెన్కా, శ్లోమో అవినెరి, మాక్సిమిలియన్ రూబెల్ వంటి వారు శాస్త్రీయ సలహామండలికి మార్గదర్శకులుగా ఉన్నారు.

ఇక్కడ ఆశ్చర్యంతో పాటు ఆవేదన చెందాల్సిన విషయం ఏమిటంటే 1989కి ముందు తూర్పు జర్మనీలోని అనేక విశ్వవిద్యాలయాల్లో పని చేస్తున్న మార్క్సిస్టు అధ్యయన బృందాలు రెండేళ్లు తిరక్కుండానే కనుమరుగయ్యాయి. బెర్లిన్ కేంద్రంగా ఉన్న ఇనిస్టిట్యూట్ ఆఫ్ మార్క్సిజం లెనినిజం లో మార్క్స్ సంకలిత రచనల ప్రాజెక్టులో పని చేస్తున్న డజన్లకొద్దీ మేధావులు, పరిశోధకులు 1989 తర్వాతి రాజకీయ పరిణామాలు, ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులతో ఈ ప్రాజెక్టు నుండి విరమించుకున్నారు. దీంతో అప్పటి వరకూ ఈ రంగంలో కొంత అనుభవం, అవగాహన, సామర్థ్యం కలిగిన బృందాలతో కొత్తగా ఆంస్టరడామ్ కేంద్రంగా ఏర్పాటైన సంస్థ పని చేయగలదని విశ్వసించిన వారికి నిరాశే మిగిలింది. అంతకంటే నిరాశా జనకమైన పరిణామం మరోటి ఉంది. ప్రపంచ వ్యాప్తంగా మార్క్సిజం అధ్యయనం పట్ల ఆసక్తి పెరుగుతున్న తరుణంలో తొలిసోషలిస్టు విప్లవాన్ని విజయవంతం చేసిన రష్యాలో మాత్రం 1991 నాటి తిరుగుబాటు తర్వాత ఇనిస్టిట్యూట్ ఆఫ్ మార్క్సిజం లెనినిజం మూతపడింది. పార్టీ పురావస్తు విభాగం ఆధీనంలో ఉన్న పత్రాలను రష్యన్ సమాఖ్య పురావస్తు విభాగానికి, గ్రంథాలయం సాంస్కృతిక శాఖ పరిధిలోకి బదిలీ అయ్యింది. చివరకు ఇనిస్టిట్యూట్ ఆఫ్ మార్క్సిజం లెనినిజం స్వతంత్ర సంస్థగా పునరుద్ధరించబడినా అవసరమైన నిధులు లేక మార్క్స్ ఏంగెల్స్ సంపుటాలను రూపొందించే పని ముందుకు సాగలేదు.

## పుంజుకున్న కృషి

ఆమ్‌స్టర్డం వేదికగా ఏర్పాటైన కొత్త సంస్థ పని మొదట్లో పెద్దగా ముందుకు కదల్లేదు. చిరకు ఈ వేదిక విస్తారంగా ప్రజా మద్దతు సమీకరించటంతో పాటు జర్మనీ, అమెరికా, ఫ్రాన్స్, ఇటలీ, బ్రిటన్, నెదర్లాండ్స్, రష్యా, జపాన్ వంటి దేశాల నుండి మేధావులు, పరిశోధకులు ఈ సంస్థ సాగిస్తున్న కృషికి మద్దతు సమకూరింది. మరోవైపు 1992లో కారల్ మార్క్స్ హౌస్ కేంద్రంగా మరో పరిశోధన బృందం ఏర్పాటైంది. రష్యాలో పరిస్థితి కుదుట పడిన తర్వాత మాస్కో కేంద్రంగా ఏర్పాటైన స్వతంత్ర సంస్థకు కూడా తొలుత ఆంస్టర్డం కేంద్రంగా ఏర్పాటైన సంస్థ తర్వాత యూరోపియన్ యూనియన్ కూడా మాస్కో పరిశోధన కేంద్రానికి నిధులు సమకూర్చనారంభించింది.

మొదట్లో మార్క్స్ ఏంగెల్స్ సమగ్ర సాహిత్యం 170 సంపుటాల్లో వెలువరించాలన్న ప్రణాళిక రూపొందింది. అయితే పరిస్థితులు మారటంతో ఇంత బృహత్ పథకం ఆచరణ సాధ్యం

కాదని కొత్త సంస్థ అంచనాకు వచ్చింది. ఇందులో మార్క్స్ తన అధ్యయనం కోసం స్వీయ స్పష్టత కోసం రాసుకున్న నోట్స్ అన్నీ సంకలనం చేస్తే కనీసం ముప్పై సంపుటాలు అయ్యేలా ఉన్నాయి. లేఖలు కనీసం మరో ముప్పై సంపుటాలు అవుతాయని అంచనా. ఇక్కడ ఆశ్చర్యకరమైన అంశమేమిటంటే 20వ శతాబ్దంలో మార్క్సిజం గురించి వచ్చిన రచనలు, పరిశోధనలన్నీ మార్క్స్ జీవితకాలంలో ప్రచురణకు నోచుకోని రచనల ప్రాతిపదికనే సాగింది. ఏంగెల్స్ సంపాదకత్వంలో వెలువడిన పెట్టుబడి గ్రంథం 2,3 సంపుటాలతో పాటు పెట్టుబడి గ్రంథం కోసం మార్క్స్ రాసుకున్న ముసాయిదాలు కూడా ప్రచురించటం ఆమ్‌స్టర్డం కేంద్రంగా సాగుతున్న పరిశోధన సాధించిన తొలి విజయంగా చెప్పవచ్చు. మార్క్స్ ఆలోచనలను సమగ్రంగా అర్థం చేసుకోవాలంటే ఆయన రాసుకున్న నోట్స్, చిత్తు ప్రతులు అన్నీ పాఠకులకు అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉందని పరిశోధకులు అభిప్రాయపడ్డారు. ఆ మేరకు కొత్త సంపాదక ప్రమాణాలు ఖరారయ్యాయి.

మార్క్స్ తన జీవితకాలంలో 2000 మందితో ఉత్తరప్రత్యుత్తరాలు నడిపారు. మార్క్స్, ఏంగెల్స్‌లు షుమారు తమ జీవిత కాలంలో 4000 లేఖలు రాశారు. మరో 10 వేల లేఖలు అందుకున్నారు. ఈ లేఖలన్నీ ఓ పద్ధతి ప్రకారం అధ్యయనం చేస్తే 19వ శతాబ్దానికి చెందిన సాంస్కృతిక చరిత్ర, ఆలోచనల చరిత్ర, జర్మనీ కార్మికోద్యమం, కమ్యూనిస్టు ఇంటర్నేషనల్‌కు సంబంధించిన సమగ్ర అవగాహన ఏర్పడే అవకాశం ఉంది. వీటన్నింటినీ పరిశీలించిన తర్వాత మార్క్స్ ఏంగెల్స్ సమగ్ర రనలను 114 సంపుటాలుగా వెలువరించాలని ఈ సంస్థ నిర్ణయించింది. ఇందులో ఇప్పటి వరకూ 43 సంపుటాలు ప్రచురించింది. మొత్తం ఎనిమిది బృందాలు మరో 35 సంపుటాలు అచ్చుకు సిద్ధం చేస్తున్నాయి.

## పరిశోధన, ప్రచురణ ప్రణాళిక

మార్క్స్ ఏంగెల్స్ సమగ్ర సాహిత్యం వెలువరించేందుకు సాగుతున్న ఈ అంతర్జాతీయ యజ్ఞం గత శతాబ్దికాలంలో మూడో ప్రయత్నం. పైన చెప్పుకున్నట్లు తొలి ప్రయత్నం రియాజనోవ్ సంపాదకత్వంలో సాగితే రెండో ప్రయత్నం పూర్తిగా సోవియట్ రష్యా, తూర్పు జర్మనీ కమ్యూనిస్టు పార్టీల నాయకత్వం, పర్యవేక్షణలో 1972లో మొదలైంది. ఇప్పుడు తాజాగా ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ హిస్టరీ కేంద్రంగా జరుగుతున్న ప్రయత్నం మూడోది. తాజా దశలో సంపాదక మండలి రూపొందించుకున్న పరిశోధన, ప్రచురణ ప్రణాళిక ఇలా ఉంది.

ఈ ప్రచురణ ప్రణాళిక నాలుగు దొంతర్లలో ఉంటుంది. నాల్గో దొంతరలో మార్క్స్ ఏంగెల్స్ తమ అధ్యయనంలో భాగంగా సేకరించిన నోట్సులు ఉంటాయి.

మొదటి దొంతర కృషిలో ప్రధానంగా వ్యాసాలు, సంపూర్ణ రచనలు, ముసాయిదా ప్రతులు ఉంటాయి. ఈ దశలో 32 సంపుటాలు వెలువరించటం లక్ష్యంగా నిర్దేశించుకుంటే 2018 నాటికి మొత్తం 32 సంపుటాలు విడుదలయ్యాయి. ఇందులో చెప్పుకోదగ్గ సంపుటి 1844లో మార్క్స్ రాసిన వ్యాసాలు. హ్యూమనిస్టు వ్యాసాలు అన్న శీర్షికన విడుదలైంది. రెండో దొంతర కృషిలో భాగంగా మార్క్స్ ప్రధాన ఆర్థిక రచనలు అన్నీ 15 సంపుటాల్లో ప్రచురించాలని నిర్ణయం అయ్యింది. 2018 నాటికి మొత్తం 15 సంపుటాలు విడుదలయ్యాయి. పాఠకుల ప్రయోజనం కోసం ఇందులో మార్క్స్, ఏంగెల్స్‌లు ఉమ్మడిగానూ, మార్క్స్ ఒంటరిగానూ, ఏంగెల్స్ ఒంటరిగానూ సంకలనం చేసిన పెట్టుబడి గ్రంథం సంపుటాలు యథాతథంగా ప్రచురించారు. మార్క్స్ మరణానంతరం ఏంగెల్స్ తన జీవిత చరమాంకంలో 1890లో సంపాదకత్వం వహించిన పెట్టుబడి గ్రంథం జర్మన్ ప్రతి 1872లో మార్క్స్ సంపాదకత్వంలో వెలువడిన ఫ్రెంచి ప్రతి రెండూ అందుబాటులోకి తెచ్చారు. ఇప్పుడున్న శామ్యూల్ మూర్ అనువాదంతో వెలువడిన ఇంగ్లీషు ప్రతి కంటే ఈ రెండు ప్రతులు భిన్నమైనవన్న వాదనలు కూడా ఉన్నాయి. ఈ రెండు వేర్వేరు ప్రతులు వేర్వేరు భాషల్లో ఎందుకు పెట్టుబడి గ్రంథంలో భాగంగా మారాయన్నది ఆసక్తికరమైన మేధో చరిత్రకానుంది. ఇక మూడో దొంతరలో భాగంగా ప్రచురించాలనుకున్న 35 సంపుటాలు, నాల్గో భాగంలో మరో 32 సంపుటాలు 2018 నాటికి విడుదలయ్యాయి.


హోలీ ఫామిలీ గ్రంథ రచనతో ముడిపడిన లేఖ ఒకటి మూడో సంపుటంలో వెలుగు చూసింది. ఈ లేఖలో డెమొక్రిటస్, ఎపిక్యురస్‌ల మీద మార్క్స్ రాసిన డాక్టొరల్ థీసిస్‌లో దేవునికి బానిసగా ఉండటం కంటే జెయుస్ కొడుకుగా ఉండటం

మేలని వాఖ్యానించడాన్ని గమనించి థీసిస్ తుది ప్రతిలో ఈ వాక్యం తీసేయాలని, అప్పటికి ఆమోదయోగ్యమైన తాత్విక పరిధిని మించి ఆలోచించరాదని అప్పట్లో విశ్వవిద్యాలయంలో అధ్యాపక వృత్తిలో ఉన్న బ్రూనోబౌర్ మార్క్స్‌కు 1841 ఏప్రిల్ 12న రాసిన లేఖ కూడా ఉంది. అదేవిధంగా మానవజాతి పరిణామ సిద్ధాంతంపై మార్క్స్ రాసుకున్న నోట్స్ ఇప్పటికే ఆంగ్లానువాదం అందుబాటులోకి వచ్చింది. రోమన్ నాగరికత కాలం నుండి ఆధునిక పెట్టుబడిదారీ విధానం పరిణామం వరకూ రోమన్ సామ్రాజ్యంలో మారుతూ వచ్చిన భూ సంబంధాలు మార్క్స్ ప్రత్యేక అధ్యయనాలుగా ఉన్నాయి. జావా గురించి 1853, 1881లో రాసుకున్న చిత్తుప్రతులు, మహిళలు, లైంగిక సమస్య మీద 1852లో రాసుకున్న చిత్తు ప్రతులు, 1870, 1880 దశకాల్లో రష్యాలో వ్యవసాయ సంబంధాలు, అమెరికా ఖండంలో మారుతున్న భూసంబంధాలు, 1860 దశకం నుండి ఐర్లాండ్ పరిణామాలను క్షుణ్ణంగా గమనిస్తూ రూపొందించుకున్న చిత్తుప్రతులు, ప్రపంచ చరిత్రకు సంబంధించిన కీలక ఘట్టాలుగా మార్క్స్ భావించిన అంశాలకు సంబంధించిన నోట్సు ఉన్నాయి. అదనంగా మానవ నాగరికత ఆవిర్భావం నుండి 1846–47 వరకూ ప్రపంచ వ్యవసాయం, వాణిజ్యం చరిత్ర గురించి రాసుకున్న 900 రాతప్రతులు కూడా అందుబాటులోకి రానున్నాయి.

ఇందులో భాగంగానే క్రీస్తు శకం 664 నుండి 1858 మధ్య కాలానికి సంబంధించిన భారత దేశ చరిత్ర గురించి మార్క్స్ సేకరించిన సమాచారం కూడా ఈ సంపుటాల్లో ఉంది. భారతదేశం, చైనా, రష్యాల్లోని భూసంబంధాల గురించి కూడా అధ్యయనం సాగించిన వివరాలు ఈ సంకలనాల రూపంలో మనకు అందుబాటులోకి రానున్నాయి. ఈ విధంగా తాజాగా వెలువడుతున్న ఈ సంకలనాల్లో ఇటువంటి అనేక చరిత్ర మరుగునపడిన అంశాలు, మరుగున పెట్టిన అంశాలు వెలుగు చూడనున్నాయి. వీటి ఆంగ్లానువాదం వస్తే వివిధ దేశాల్లో మార్క్సిజం అధ్యయనాసక్తి కలిగిన వారికి విలువైన సమాచారం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. వీటి ఆధారంగా మరిన్ని కొత్త కోణాలు వెలుగు చూసే అవకాశం కూడా ఉంది. ■

## మెగా2 ప్రాజెక్టును సంయుక్తంగా నిర్వహిస్తున్న సంస్థలు

Since 1990 "MEGA 2 “ is being published by the "Internationale Marx-Engels-Stiftung (IMES)" in Amsterdam. “The IMES is an international network of …. "




1. The International Institute of Social History ( IISH)
2. The Berlin-Brandenburg Academy of Sciences and Humanities|Berlin-Brandenburgische Akademie der Wissenschaften]] (BBAW),“
3. The Karl Marx House|Karl-Marx-Haus]] (KMH) of the [[Friedrich Ebert Foundation]] in [[Trier]]
4. The Russian State Archive of Socio-Political History|Russian State Archive for Social/Political History]] (RGA)
5. The Russian Independent Institute for the Study of Social and National Problems]] (RNI),

“the latter two in Moscow.“g12

# మార్క్స్ చివరి రచనలు




- రావు కృష్ణారావు



మార్సెల్లో ముస్తో

మార్క్స్ జీవిత చరిత్రకారులందరూ ఆయన జీవిత ఆఖరి దశాబ్దానికి చాలా తక్కువ పేజీలు కేటాయించారు. 1872 లో అంతర్జాతీయ కార్మిక సంఘం( ఇంటర్నేషనల్) రద్దైన తర్వాత ఆయన కృషి గురించి లోకానికి అంతగా తెలియదు. అనారోగ్యం వల్ల పెద్దగా ఏమీ చెయ్యలేక పోయాడని జాలిపడే వారు ఎక్కువ. అయితే ఆ కాలంలో ఆయన అధ్యయన విషయాల విస్తృతి తెలిస్తే, మనమీద మనం జాలి పడాలేమో! ఎందుకంటే 1877-83 మధ్య ఆర్గానిక్, ఇనార్గానిక్ కెమిస్ట్రీ ల గురించి ఆయన రాసుకున్న నోట్ బుక్ చూస్తే ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందే. 1870ల తర్వాత ఆయనలో జ్ఞాన తృష్ణ తగ్గిందని, తను ప్రతిపాదించిన సిద్ధాంతంతో సంతృప్తి చెందాడని విస్తృతంగా ప్రచారంలో ఉన్న కథ పచ్చి అబద్ధమని తేలిపోయింది. ఆయన తుది శ్వాస వరకూ జ్ఞాన పట్ల తీరని దాహంతో తపించి పోయాడని, తను సాధించిన దానితో ఎప్పుడూ సంతృప్తి చెందని నిత్య అసంతృప్త మహా మేధావియని ఇప్పుడు అర్ధమౌతున్నది. మార్క్స్ చనిపోవడానికి రెండు సంవత్సరాలకు ముందు, అంటే 1881 లో కార్ల్ కాట్స్కీ మార్క్స్ సమగ్ర రచనల సంకలన ప్రచురణ గురించి ప్రస్తావిస్తే, దానికాయన “ ముందు వాటిని రాయాలికదా!” అన్నాడట.అంటే అప్పటి వరకూ ఆయన రాసినవాటితో ఆయన సంతృప్తి చెందలేదన్న మాట.తన భావనల్లోని ప్రతీ విషయాన్ని ఇంకా అభివృద్ధి చేయాలని తపించి పోయేవాడాయన.




మార్క్స్ జీవితం సౌకర్యవంతమైనది కాదు. తరచుగా తీవ్ర బీదరికం పీల్చి పిప్పి చేసేది. నిరంతరం అనారోగ్యంతో బాధపడే వాడు. ఈ సమస్యలు మాత్రమే అయితే వాటిని ఆయన నిరంతరం ఎదుర్కొంటూనే ఉన్నాడు. అంతకు మించి పట్టువిడుపుల్లేని, కచ్చితమైన విశ్లేషణా పద్ధతి, కనికరం లేని ఆత్మ విమర్శ ఆయన చేపట్టిన అధ్యయనాలకు అనేక ఇబ్బందులను తెచ్చిపెట్టాయి. దానికి తోడు ఆయన్నన తృష్ణ చివరివరకూ చెక్కుచెదరక పోవడంతో ఎప్పటికప్పుడు కొత్త అధ్యయనాలు మొదలు పెట్టే వాడు. అయినప్పటికీ ఆయన నిరంతర శ్రమ భవిష్యత్తుకు అసాధారణ ఫలాలను మిగిల్చింది.

మార్క్స్ గురించి ఇప్పటికే అంతా తెలుసు అనేది పెద్ద అబద్ధమని, మార్క్స్ నుండి నేర్చుకోవాల్సింది ఇంకా చాలా ఉందని బృహత్తర MEGA-2 ప్రాజక్ట రుజువుచేస్తున్నది. ఇవేళ మార్క్స్ ప్రచురిత రచనల్లో లబించేదే కాక, ఆయన ప్రశ్నలు, సందేహాలతో కూడిన అసంపూర్ణ రాత ప్రతులనుండి కూడా మనం నేర్చుకొనే వీలు కలుగుతోంది.

మార్క్స్, ఎంగెల్సుల సమగ్ర రచనల ప్రాజెక్టు (MEGA= Marx Engels Gesamtausgabe) మొదట మాస్కో లోని మార్క్స్ ఎంగెల్స్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ David Borisovic¡ Ryazanov చొరవతో 1920లో ప్రారంభమై అనేక ఒడిదుడుకులతో నడిచింది. ఇది సంపూర్ణం కాదు.

1960లలో MEGA-2 కి బీజాలు పడ్డాయి. మార్క్స్, ఎంగెల్సుల రచనలను యధాతథంగా దొరికినవన్నిటినీ పరిష్కరించి ప్రచురించడం దీని లక్ష్యం. ప్రచురణ 1975 లో ప్రారంభమైనా అంతరాయాలు వచ్చి 1998 లో తిరిగి

ప్రారంభమయ్యింది. దీనిలో 75 సంవత్సరాల పరిశోధన కూడి ఉంది. ఈ ప్రాజెక్ట్ వల్ల మార్క్స్ ఆలోచన గురించి మనకు చాలా విలువైన సమాచారం లభిస్తుంది.

మార్క్స్ నుండి మనకు లభించినవి ఇంచుమించు 200 నోటు పుస్తకాలు. ఆయన సిద్ధాంత మూలాలు తెలుసుకోవడానికే కాక, ఆయన అభివృద్ధి చెయ్యాలనుకొని కూడా పూర్తి చెయ్యలేకపోయిన సైద్ధాంతిక అంశాలను తెలుసుకోవడానికి అవి అత్యవసరం. లభించిన నోటు పుస్తకాలు ఆయన 1838 నుండి 1882 వరకూ సుదీర్ఘ కాలం పాటు రాసుకున్నవి. వీటిని ఆయన 8 భాషల్లో, అంటే, జర్మను, ప్రాచీన గ్రీకు, లాటిన్, ఫ్రెంచి, ఇంగ్లీషు, ఇటాలియన్, స్పానిష్, రష్యన్ భాషల్లో రాసుకున్నాడు. ఇవి తత్వశాస్త్రం, కళల చరిత్ర, మతం, రాజకీయాలు, న్యాయం, చరిత్ర, రాజకీయార్ధ శాస్త్రం, అంతర్జాతీయ సంబంధాలు, సాంకేతిక శాస్త్రం, గణితం, శరీర నిర్మాణ శాస్త్రం, భౌగోళిక శాస్త్రం, వ్యవసాయ శాస్త్రం, మానవ శాస్త్రం, రసాయన శాస్త్రం, భౌతిక శాస్త్రం మొ. వాటికి సంబంధించినవి. ఇవన్నీ పుస్తకాలనుండే కాక, వార్తా పత్రికలు, జర్నల్స్, పార్లమెంటరీ మినిట్స్, ప్రభుత్వ గణాంకాలు, నివేదికలు మొదలగు వాటినుండి సేకరించినవి. ఆయన తనకు కావలసిన భాగాలను ఎత్తి రాసుకోవడమే కాక వివిధ విషయాలపై తన వ్యాఖ్యలను కూడా రాసుకున్నాడు.

సోవియట్ యూనియన్ కూలిపోయిన తర్వాత ఏర్పడిన రాజకీయ పరిస్థితి మార్క్స్ పట్ల కొత్త అవగాహన ఏర్పరచుకోవడానికి దోహదపడింది. 'మార్క్సిజం–లెనినిజం' శకం ముగియడంతో అంతిమంగా మార్క్స్ సిద్ధాంతం, ఒక 'ఐడియాలజీ' సంకెళ్ళ నుండి విముక్తమయ్యింది. సమాజం గురించిన మార్క్స్ అవగాహనకు ఈ ఐడియాలజీ, కొన్ని కాంతి సంవత్సరాల దూరంలో ఉంటుంది.

ఇటీవలి పరిశోధనలు కమ్యూనిస్టు సమాజం గురించి మార్క్స్ భావనను 'ఉత్పత్తి శక్తుల అత్యున్నత అభివృద్ధి' కి కుదించడాన్ని తిరస్కరిస్తున్నాయి. ఉదాహరణకు ఆయన పర్యావరణానికి ఇచ్చిన ప్రాధాన్యతను గమనిస్తే ఆ విషయం అర్థమవుతుంది. శ్రామికుల శ్రమను దొంగిలించడమే కాక, ప్రకృతి వనరులను లూటీ చేస్తున్నందుకు ఆయన పదేపదే, కేపిటలిజాన్ని తీవ్రంగా ఖండించాడు. మార్క్స్ లోతుగా అధ్యయనం చేసిన అనేక ఇతర విషయాలను గతంలో పండితులు తక్కువగా అంచనా వేసారు, లేక విస్మరించారు. అయితే వర్తమాన రాజకీయ కార్యక్రమానికి అవి గొప్ప ప్రాధాన్యతను సంతరించుకొంటున్నాయి. వీటిలో ఆర్ధిక,రాజకీయ రంగాల్లో వ్యక్తి స్వేచ్ఛ, మహిళల ఉద్ధరణ, జాతీయవాద విమర్శ, టెక్నాలజీకి ఉండే ఉద్ధరణ శక్తి, రాజ్య నియంత్రణ లేని సమిష్టి యాజమాన్య రూపాలు మొ. ఉన్నాయి. ఆ విధంగా మనం చాలాకాలం నుండి భావిస్తున్నట్లుగా పిడివాది, ఆర్ధిక నియతివాది, యూరప్ కేంద్ర సిద్ధాంతి కాని మార్క్స్ ను బెర్లిన్ గోడ కూలిపోయిన ముప్ఫై సంవత్సరాల తర్వాత చదివే వీలు కలిగింది.

అత్యంత శ్రద్ధాసక్తులతో శ్రమించిన చింతకుడు మార్క్స్ తను సాధించిన దానితో ఎప్పుడూ సంతృప్తి చెందలేదు. అలాంటి మార్క్స్ ఆలోచనలు పిడివాదపు సిద్ధాంతాలకు మూలం అయ్యాయి. చరిత్ర గురించిన భౌతికవాద భావనను ప్రతిపాదించిన మార్క్స్, దాన్నుండి ఎప్పుడూ బెసగలేదు. అలాంటి మార్క్స్ ను మరే తాత్వికుని చేయనంతగా ఆయన చారిత్రిక సందర్భం నుండి వేరుచేశారు. "కార్మిక వర్గాలు తమ ఉద్ధరణను తామే సాధించాలి" అని మార్క్స్ నొక్కి చెప్పిన విషయాన్ని ఒక ఐడియాలజీలో బంధించారు. ఈ ఐడియాలజీ రాజకీయ అగ్రగామి దళాలు, వేన్ గార్డ్ పార్టీలు ప్రాధమికమని, ఇవే వర్గ చైతన్యాన్ని రగిలించి విప్లవానికి నాయకత్వం వహిస్తాయని ఉద్ఘాటించింది. స్థానిక, వలస శ్రామికుల మధ్య వారివారి మూలాలకు అతీతంగా వర్గ సంఘీభావాన్ని ప్రబోధించాడు మార్క్స్. అలాంటి మార్క్స్ వారసులమని చెప్పుకొనే వారిలో కొంత మంది ప్రాంతీయతత్వ ప్రేరేపకులుగా పనిచేస్తున్నారు.

విస్తారమైన ఆయన రచనల్లో 'ఉత్పత్తిశక్తుల అభివృద్ధి కేపిటలిస్టు ఉత్పత్తివిధానం రద్దుకు దారితీస్తుంద' ని చెప్పే అనేక ప్రకటనలు కనిపిస్తాయి. కాని "సోషలిజం ఒక చారిత్రిక ఆవశ్యకత" అనే భావనను ఆయనకు ఆపాదించడం శుద్ధ తప్పు. నిజానికి మార్క్స్ అభిప్రాయం ప్రకారం సామాజిక మార్పు అనేది శ్రామిక వర్గం, దాని సామర్థ్యాలమీద ఆధారపడి ఉంటుంది.

1881–82 లలో మార్క్స్ ఆంత్రొపాలజీ, కేపిటలిస్టు పూర్వ ఉత్పత్తి విధానాలు, పాశ్చాత్యేతర సమాజాలు, సోషలిస్టు విప్లవం, చరిత్ర గురించిన భౌతికవాద భావనల విషయంలో గణనీయమైన పురోగతి సాధించాడు. ఆయన అంతర్జాతీయ

రాజకీయాలను శ్రద్ధగా గమనించాడు. ఐరిష్ విముక్తి పోరాటాన్ని, రష్యాలో ప్రజా ఉద్యమాన్ని గట్టిగా సమర్థించడం, ఇండియా, ఈజిప్టులలో బ్రిటీషు వలసవాదం, అల్జీరియాలో ఫ్రెంచి వలసవాదం అమలు చేస్తున్న అణచివేతను తీవ్రంగా, దృఢంగా వ్యతిరేకించడం మనం ఆయన రాసిన ఉత్తరాలలో చూడవచ్చు. ఆయన మరేమైనా అవుతాడేమో గాని యూరప్ కేంద్ర వాది, ఆర్థిక నియతివాది, వర్గ పోరాటంలో మాత్రమే కూరుకు పోయినవాడు ఎంతమాత్రం కాదు.

కేపిటలిస్టు వ్యవస్థ విమర్శకు కొత్త రాజకీయ సంఘర్షణలు, కొత్త ఇతివృత్తాలు, భౌగోళిక ప్రాంతాలు ప్రాధమికం కానున్నాయని ఆయన భావించాడు. దీనివల్ల ఆయన జాతీయ ప్రత్యేకతలను స్పష్టంగా చూస్తూ, కమ్యూనిజానికి గతంలో తను ప్రతిపాదించిన మార్గానికి భిన్నమైన మార్గం సాధ్యమేనా అని పరిశీలించాడు.

మార్క్స్ రచనలు, రాత ప్రతుల పూర్తిగా ఇంకా ప్రచురితం కాలేదు. దీనికి ప్రధాన కారణం ఆయన రచనల్లో గణనీయమైన భాగం అసంపూర్ణంగా ఉండటమే! ఆయన అసంపూర్ణంగా వదిలివేసిన ప్రాజెక్టులతో పోలిస్తే ఆయన ప్రచురించినవి తక్కువ. ఎప్పటికీ పూర్తికాని ఆయన పరిశోధనకు సంబంధించిన మేరు పర్వతమంత అప్రకటిత సాహిత్య సామ్రాజ్యం గురించి వేరే చెప్పనక్కరలేదు.


ఈ బృహత్తర ప్రాజెక్టు వల్ల మనకు సుపరిచితుడైన మార్క్స్ కి భిన్నమైన మరో మార్క్స్ మనకు దర్శనమిస్తాడు. ఈ కొత్త మార్క్స్ లో వర్తమానాన్ని వివరించే సామర్థ్యం చెక్కు చెదరకుండా కనిపిస్తుంది. దాన్ని అర్థం చేసుకోవడానికి, మార్చడానికి ఆయనొక తప్పని సరి సాధనమని అర్థమౌతుంది. ■

Detailed information on the MEGA2 is available at www.bbaw.de/vs/mega.

ఈ వ్యాసం Marcello Musto రాసిన ఒక వ్యాసం, మరో గ్రంథ ప్రవేశికలకు స్వేచ్ఛానుసరణ.

# Marx-Engels-Gesamtausgabe

### (MEGA)IMES Board & Institutions




**Board**

Beatrix Bouvier (Bonn), Herfried Münkler (chairman, Berlin), Andrej Sorokin (Moscow), Marcel van der Linden (Amsterdam).

**Editorial Board**

Georgii A. Bagaturiia (Moscow), Beatrix Bouvier (Bonn), Fangguo Chai (Beijing), Galina D. Golovina (Moscow), Jürgen Herres (Berlin), Gerald Hubmann (Berlin), Götz Langkau (Amsterdam), Manfred Neuhaus (Leipzig), Izumi Omura (Sendai), Teinosuke Otani (Tokyo), Liudmila L. Vasina (Moscow), Carl-Erich Vollgraf (Berlin).

**Advisory Board**

Andreas Arndt (Berlin), Shlomo Avineri (Jerusalem), Harald Blum (Halle), Warren Breckman (Philadelphia PA), Gerd Callesen (Vienna), Patrick Fridenson (Paris), Carlos B. Gutiérrez (Bogotá), Hans-Peter Harstick (Wolfenbüttel), Rahel Jaeggi (Berlin), Hermann Klenner (Berlin), Jürgen Kocka (Berlin), Nikolai I. Lapin (Moscow), Hermann Lübbe (Zurich), Teodor I. Oizerman (Moscow), Bertell Ollman (New York), Michael Quante (Münster), Pedro Ribas (Madrid), Bertram Schefold (Frankfurt/M.), Wolfgang Schieder (Cologne), Hans Schilar (Berlin), Walter Schmidt (Berlin), Gareth Stedman Jones (Cambridge), Immanuel Wallerstein (Paris/Binghamton, NY), Jianhua Wei (Beijing).

**Secretary**

Gerald Hubmann

Jägerstraße 22/23, 10117 Berlin, Germany, Tel: +49-30-203 70 671,

E-mail: hubmann@bbaw.de, URL: www.bbaw.de/vh/mega/


# మెగా-౨ లో మార్క్స్



- ఆర్వీ రామారావు

"మానవ జాతి చరిత్ర పురాజీవన అధ్యయనం లాంటిది. వివేచన కొరవడడంవల్ల ఎంతటి మేధావులైనా వారి కంటి ముందు కనిపించేదాన్నే విస్మరిస్తుంటారు. కానీ కాలం గడిచే కొద్దీ మనం అంతకు ముందు గమనించని అంశాలు అంతటా కనిపిస్తుంటాయి." 1868లో ఏంగెల్స్ కు రాసిన ఉత్తరంలో మార్క్స్ చెప్పిన మాటలివి.

"ఈ మర్మాన్ని ఛేదించాలంటే మర్మానికీ విజ్ఞాశాస్త్రానికి మధ్య ఉన్న ముసుగు తొలగించాల్సిందే" అంటాడు మార్క్స్.




మార్క్స్ అముద్రిత రచనలను ఏంగెల్స్ 19వ శతాబ్దం రెండవ అర్థభాగంలో ప్రచురించడం ప్రారంభించారు. రాజకీయ అర్థశాస్త్రంలో మార్క్స్ విమర్శనాత్మక దృక్పథాన్ని ఏంగెల్స్ బయట పెట్టారు.

మార్క్స్ అముద్రిత రచనలను పరిశీలిస్తే అందులో వివిధ రకాలవి కనిపిస్తాయి. అందులో పత్రికల కోసం రాసినవి, రాజకీయ కరపత్రాలు, అంతర్జాతీయ శ్రామికుల సంఘానికి సంబంధించిన పత్రాలు, రాసి పెట్టుకున్న నోట్స్, కొన్ని రచనలలోని భాగాలు, అసంపూర్ణంగా మిగిలిన రచనలు కనిపిస్తాయి. మార్క్స్ అనేక అంశాలను శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించారు. రాజకీయ అర్థశాస్త్రం మీద రాసినవీ కనిపిస్తాయి. న్యాయశాస్త్రం, సామాజిక-ఆర్థిక చరిత్ర, తత్వ శాస్త్రం, రాజకీయ అర్థ శాస్త్రం, వ్యవసాయం, పారిశ్రామిక సాంకేతికత, మానవ తెగల గురించిన శాస్త్రం, మతం, సాహిత్యం, గణిత శాస్త్రం, భూగర్భ శాస్త్రం, రసాయన శాస్త్రం, భౌతిక శాస్త్రం, శరీర ధర్మశాస్త్రం మొదలైనవాటన్నింటి లోనూ మార్క్స్ కు అభినివేశం ఉండేది. వీటికి సంబంధించి అనేక భాషలలోని రచనలను మార్క్స్ పరిశీలించాడు.

జర్మనీ, ఫ్రాన్స్, ఇంగ్లాండ్, ఐర్లాండ్, స్కాండినేవియా, పోలెండ్, రష్యా, బాల్కన్లు, ఇటలీ, స్పెయిన్, అమెరికా, లాటిన్ అమెరికా, అల్జీరియా, చైనా, ఇండియా లోని పరిణామాలను మార్క్స్ నిశితంగా పరిశీలించేవాడు. 1851లో మార్క్స్ కు రాసిన ఉత్తరంలో ఆయన మిత్రుడు రోనాల్డ్ డేనియల్ విజ్ఞాన శాస్త్రాలకు సంబంధించిన కొత్త విజ్ఞాన సర్వసం గురించి ప్రస్తావించారు. అనేక అంశాలను, శాస్త్రాలను పరిశీలించే తత్వం ఉన్న మార్క్స్ ఆ తరవాతి నుంచి మరిన్ని విషయాలను శోధించడం మొదలు పెట్టారు. 1883 నాటికి ఆయన పరిశీలించిన సర్వ శాస్త్రాలనూ ఆవరించింది.

మార్క్స్, ఏంగెల్స్ కలిసి హోలీ ఫామిలీ గ్రంథ వెలువరించిన తరవాత ఆ గ్రంథాన్ని ప్రచురణ కర్తలు జకారియా లొవెంతాల్ 1945లో తీవ్ర వేధింపులకు గురయ్యారు. తన రచనలను వెలువరించడంలో ఎదురవుతున్న ఇబ్బందులను గురించి 1846లో రష్యా సాహిత్య విమర్శకుడు పావెల్ వసిల్యేవిచ్ అన్నెంకోవకు రాసిన లేఖలో ఇలా పేర్కొన్నారు. అప్పుడు పావెల్ పారిస్ లో ఉండే వాడు. మార్క్స్ ఇలా రాశారు: "ఈ ఉత్తరంతో పాటు రాజకీయ అర్థశాస్త్రం మీద నేను రాసిన గ్రంథం పంపాలనుకున్నాను. అయితే ఇప్పటిదాకా ఆ గ్రంథం ప్రచురించలేక పోయాను. బ్రసెల్స్ లో మీతో ప్రస్తావించిన జర్మన్ తత్వవేత్తలు, సోషలిస్టుల మీద విమర్శను కూడా ముద్రించలేక పోయాను. జర్మనీలో ఇలాంటి గ్రంథాలు అచ్చువేయడం అంటే ఎంత కష్టమో మీకు తెలియకపోవచ్చు. ఒక వేపున పోలీసులు, ఇంకో వేపున పుస్తకాలు అమ్మే వారి నుంచి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. పుస్తకాలు అమ్మే

వారందరూ నేనెవరి మీద విమర్శలు గుప్పిస్తానో వారికి అనుయాయులే. మా పార్టీలో కూడా పేదలే కాదు, చాలా మంది నేను ఊహాజనిత అంశాలను దుయ్యబడ్తున్నందుకు నా మీద అసూయ, ద్వేషం వ్యక్తం చేస్తుంటారు. ఈ ఇబ్బందులు పెరుగుతూనే వచ్చాయి. మార్క్స్ ఈ విషయం రాసిన నాలుగేళ్లకు హెర్మన్ హీన్రిచ్ బెకర్ మార్క్స్ వ్యాసాల సంకలనం ప్రచురించారు. ఆ తరవాత ఎనిమిదేళ్లకు ఫ్రాంజ్ డంకెర్ మార్క్స్ రాసిన క్రిటీక్ ఆఫ్ పొలిటికల్ ఎకానమీ ముద్రించారు. ఈ పుస్తకం మొదటి వాక్యంలోనే "తాను బూర్జువా ఆర్థిక వ్యవస్థను పెట్టుబడి, ఆస్తిగా భూమి, వేతన కార్మికులుబీ రాజ్యం, విదేశీ వాణిజ్యం, ప్రపంచ మార్కెట్ దృష్టితో పరిశీలించడమే తన విధానం" అని మార్క్స్ చెప్పారు. లాసాల్‌కు రాసిన లేఖల్లో 1858 ఫిబ్రవరిన, మార్చ్ 11న రాసిన లేఖల్లో నాలుగు సార్లు తన ఉద్దేశాన్ని మళ్లీ విడమర్చారు. మార్క్స్ పరిశీలించదలుకున్న పై ఆరు అంశాల్లో మొదటి అంశాన్ని మాత్రమే అంటే పెట్టుబడినే తన జీవిత కాలంలో సమగ్రంగా పరిశీలించగలిగారు. మిగతా అయిదు అంశాలకు సంబంధించిన సామాగ్రి మార్క్స్ రాత ప్రతుల్లో, రాసి పెట్టుకున్న నోట్స్ లో, ఇతర పుస్తకాల నుంచి ఎత్తి రాసిపెట్టుకున్న సామాగ్రిలో కనిపిస్తాయి. ఓటో కార్ల్ మీబ్నెర్ మార్క్స్ కాపిటల్ గ్రంథం మొదటి సంపుటాన్ని 1867లో ప్రచురించారు. ఈ సంపుటి ఫ్రెంచి అనువాదాన్ని మార్క్స్ చదవడమే కాక దానిలో సవరణలు చేసి ఆమోదించారు. ఇది పారిస్ లో అచ్చుయింది. అదీ 1872 నుంచి 1875 దాకా అనేక భాగాలుగా వెలువడింది.

ఫెర్డినాండ్ లాస్సల్లే 1863లో నెలకొల్పిన జర్మనీ కార్మికుల సంఘం జర్మనీలోని సోషల్ డెమొక్రాటిక్ వర్కర్స్ పార్టీలో విలీనం అయింది. సోషల్ డెమొక్రాటిక్ వర్కర్స్ పార్టీని ఆగస్ట్ బెంబెల్, విల్ హెల్మ్ లీబ్నెక్ట్ నెలకొల్పారు. 1875లో గోథాలో జరిగిన మహాసభలో ఇదే జర్మనీ సోషలిస్ట్ వర్కర్స్ పార్టీగా అవతరించింది. గోథా మాహాసభ కార్యక్రమ ముసాయిదాను మార్క్స్ తీవ్రంగా దుయ్యబట్టారు. అయితే ఆ మహాసభకు హాజరైన ప్రతినిధులు మార్క్స్ విమర్శలను పట్టించుకోలేదు. ఆ తరవాత కొద్ది రోజులకు ఏంగెల్స్ రాసిన ఆంటీ డుహ్రింగ్ 1877 జనవరి మూడు నుంచి 1878 జులై ఏడు దాకా వోర్వార్ట్స్ లో ధారావాహికంగా వెలువడింది. వివిధ రకాల మార్క్సిజం, దాని నుంచి ఏర్పడిన మార్క్సిస్టు సిద్ధాంతాలు అవతరించడంలో ఏంగెల్స్ రచన నిర్ణయాత్మక పాత్ర నిర్వహించింది. 1883లో మార్క్స్ మరణించారు. జర్మనీ సోషలిస్ట్ వర్కర్స్ పార్టీ పేరు 1890లో జర్మన్ సోషల్ డెమోక్రాటిక్ పార్టీగా మారింది. గోథా కార్యక్రమంపై మార్క్స్ రాసిన గ్రంథాన్ని ఎడిట్ చేసి ఏంగెల్స్ 1890-91లో ప్రచురించారు. 1890ల నుంచి 1950ల దాకా జర్మనీలోని సోషల్ డెమోక్రాట్లు అధికారం చేపట్టడానికి, పారిశ్రామికీకరణకు గురైన పెట్టుబడిదారీ విధానాన్ని నిర్వహించడానికి, తమ రాజ్య వ్యవస్థను దిద్ది తీర్చడానికి వివిధ రకాల మార్క్సిస్టు సిద్ధాంతాలు అనుసరించారు. మిగతా దేశాల్లోని సోషల్ డెమోక్రాట్లు కూడా ఇదే విధానాన్ని అనుసరించారు.

## 1883 తరవాత

మార్క్స్ మరణం తరవాత ఆయన రచనలను వెలికి తెచ్చే బాధ్యత ఏంగెల్స్ బుజాన వేసుకున్నారు. కాపిటల్ గ్రంథం రెండవ, మూడవ సంపుటాలను పరిష్కరించి ప్రచురించారు. రెండో సంపుటం 1885లో, మూడో సంపుటం 1894లో వెలువడ్డాయి. ఇది మార్క్స్ రచనల పరిష్కరణ సుదీర్ఘ ప్రస్థానానికి ఆరంభం. శాస్త్రీయ దృక్పథంతో పరిశోధించి మార్క్స్ అసంపూర్ణంగా వదిలి వెళ్లిన రచనలను వెలువరించడం మొదలైంది. అయితే సోషల్ డెమోక్రాటికి పార్టీ రాజకీయ, సంస్థాగత, సైద్ధాంతిక సాహిత్య అవసరాలకు అనుగుణంగాబీ ప్రచార సామాగ్రి కోసం, ఉద్యమాల కోసం కావలసిన రీతిలోనే అవి వెలువడ్డాయి.

వివిధ వన్నెల మార్క్సిస్టులు మార్క్స్ రచనలను విమర్శనాత్మకంగా చూడలేదు. లేదా ఆయన ప్రారంభించిన శాస్త్రీయ పరిశోధనను కొనసాగించనూ లేదు. ప్రస్తుత పరిస్థితులకు, కొత్తగా అవతరిస్తున్న రంగాలకు మార్క్సిజాన్ని వర్తింప చేసి మానవాళి విముక్తి కోసం తగిన ప్రయత్నం చేయనూ లేదు. శాస్త్ర పరిశోధనను ముందుకు తీసుకెళ్లనూ లేదు. చేసిందల్లా ఊహాజనిత, స్థానభ్రంశ తాత్విక, సైద్ధాంతిక ఊహాగానాలే. మూస విధానాలను తయారు చేయడమే. ఆచరణలోనూ మార్క్స్ రచనలను తమకు అనువైన రీతిలోనే ఉపయోగించుకున్నరు. అందుకే వివిధ రకాల మార్క్సిస్టు సిద్ధాంతాలు అవసరానికి అనుగుణంగా అవతరించాయి. దీనివల్ల మార్క్స్ రాసిందానికి పాఠాంతరాలు వచ్చాయి. అకడమిక్ పండితులు, పత్రికా రచయితలు 20వ శతాబ్దంలో చేసిన పని ఇదే. ఆ తరవాత కూడా ఇదే ధోరణి కొనసాగుతోంది.

మార్క్స్ రచనలను, తన రచనలను జర్మనీ వెలుపల ప్రచురించడానికి ఏంగెల్స్ చాలా ఆలోచనలు చేశారు. ఆగస్ట్ బెబెల్, ఫ్రాంజ్ మేరింగ్, రిచర్డ్ ఫిషర్ తో సంప్రదిస్తూ తాను మరణించే దాకా ఏంగెల్స్ ఈ ప్రయత్నాలు చేస్తూనే వచ్చారు. ఈ ప్రతిపాదనలేవీ ఆచరణలోకి రానే లేదు. "మార్క్స్ రచనలను, నా రచనలను వాయిదాల పద్ధతిలో కాకుండా ఒకే సారి వెలువరించడానికి నాకు ఓ పథకం ఉంది. సంపుటాలుగా వెలువరించాలనుకుంటున్నాను. ఈ విషయమై ఆగస్ట్ బెబెల్ కు లేఖ కూడా రాశాను. ఇంకా చర్చిస్తూనే ఉన్నాను. ఆయనతో మీరు మాట్లాడవచ్చు. ఇంత భారీ పని మీరు మోయగలరని నేను అనుకోవడం లేదు. వోర్వార్ట్స్ కూడా ఈ పని చేయగలరో లేదో తెలియదు. పత్రికల్లో వస్తున్న విమర్శలు చూస్తే పరిస్థితి అనుకూలంగానే లేదు. అందుకే జర్మనీ సామ్రాజ్యానికి వెలుపల ప్రచురించాలనుకుంటున్నాను" అని 1895 ఏప్రి 15న రిచర్డ్ ఫిషర్ కు రాసిన ఉత్తరంలో ఏంగెల్స్ రాశారు. మార్క్స్, ఏంగెల్స్ రచనలను అన్నింటినీ ఒకే సారి వెలువరించడానికి వ్యక్తం అయిన మొదటి ఆలోచన ఇదే. 1895లో ఏంగెల్స్ మరణించిన తరవాత మార్క్స్, ఏంగెల్స్ రాత ప్రతులు ఎస్.డి.పి.జి. లిఖిత పత్రాలలో భాగమైనాయి. మెగా-1, మెగా-2 సంపాదకులు ఈ పథకాన్ని తరవాత అమలులోకి తెచ్చారు. కొంత మంది మార్క్సిస్టులు 1917 కన్నా ముందు వీటిని ఎడిట్ చేశారు.

కార్ల్ మార్క్స్, ఫ్రెడరిక్ ఏంగెల్స్, ఫెర్డినాండ్ లాసాల్ రచనలను, ఉత్తరాలను ఫ్రాంజ్ మెహ్రింగ్ సంకలితం చేసి 1902లో నాలుగు సంపుటాలుగా ప్రచురించారు. ఇందులో మొదటి మూడు సంపుటాలు 1841-1850 మధ్య మార్క్స్, ఏంగెల్స్ రాసినవి ఉన్నాయి. నాల్గవ సంపుటంలో మార్క్స్, ఏంగెల్స్ కు 1849-1862 మధ్య లాసాల్ రాసిన లేఖలున్నాయి. అదనపు విలువకు సంబంధించి మార్క్స్ ప్రతులను 1905-1910 మధ్య మూడు సంపుటాలుగా కార్ల్ కాట్స్కీ వెలువరించారు. 1910 డిసెంబర్ 30న వియన్నాలో జరిగిన సమావేశంలో డేవిడ్ బొరిసోవిచ్ రియజనోవ్, కార్ల్ రెన్నర్, మాక్స్ అడ్లెర్, అడోల్ఫ్ బ్రావున్, ఓట్టో బాయర్, రుడోల్ఫ్ హిల్ఫెడింగ్, గుసావ్ ఎక్స్టీన్ లాంటి కొంతమంది మార్క్సిస్టు సాహిత్య పరిష్కర్తలు 1913లో మార్క్స్ 30వ వర్ధంతి సందర్భంగా ప్రచురించాలని తలపెట్టారు. ఈ ప్రతిపాదన కూడా ఆచరణలోకి రాలేదు. ఓ దశాబ్దం తరవాత రియజనోవ్ ఈ పథకాన్ని మరింత విస్తృతం చేసి ఏంగెల్స్ రచనలు కూడా కలిపి ప్రచురించాలని ప్రయత్నించారు. 1844-1883 మధ్య మార్క్స్, ఏంగెల్స్ రాసిన ఉత్తరాలు నాలుగు సంపుటాలు ఫెర్డినాండ్ ఆగస్ట్ బెబెల్, ఎడ్వర్డ్ బెర్న్‌స్టీన్ సంపాదకత్వంలో 1913లో వెలువడ్డాయి. 1852-1856 మధ్య మార్క్స్, ఏంగెల్స్ ఇంగ్లీషులో రాసిన రచనలను లూయిూ కాట్స్కీ అనువదించారు. వీటికి సంపాదకత్వం వహించింది డేవిడ్ రియజనోవ్. ఆయన ఎన్. రియజనోవ్ పేరు అన్న మారు పేరుతో ఈ పని చేశారు. 1917లో ఇవి రెండు సంపుటాలుగా వెలువడ్డాయి.

మార్క్స్ రచనలు విడిగానూ లేక ఇతర రచయితలతో కలిపి 1883 నుంచి 1917 మధ్య మార్క్సిస్టు రాజకీయ ప్రాధాన్యాలకు అనుగుణంగా జర్మనీ, రష్యాలోని సోషల్ డెమోక్రాట్లు ప్రచురించారు.

## మెగా-1

రష్యన్ సామ్రాజ్యవాదుల నుంచి బోల్షెవిక్ లు అధికారం స్వాధీనం చేసుకున్న తరవాత జర్మన్ సోషల్ డెమోక్రాట్ల పారిశ్రామిక-నిర్వహణా పరమైన మార్క్సిజాలు లెనినిజం, స్టాలినిజం, ట్రాట్స్కీయిజంగా విడిపోయాయి. అక్కడ స్థానిక పెట్టుబడి సమకూరిన తరవాత రష్యన్ సిద్ధాంతాలు ఆ సామ్రాజ్యంలో భవిష్యత్తులో పారిశ్రామికీకరణ కోసం ఆకాంక్షించాయి. అప్పుడు రియజనోవ్ ఆర్థిక, పరిపాలనా సంబంధమైన వనరులు సమకూర్చుకోగలిగారు. లెనిన్ లాంటి కొత్త పాలకులు మార్క్స్, ఏంగెల్స్ రచనల ప్రచురణకు తోడ్పడ్డారు. రియజనోవ్ మార్క్స్, ఏంగెల్స్ రచనల ప్రతులను సేకరించడానికి, వాటి నకళ్లు తయారు చేసుకోవడానికి ఆమోదం పొందారు. ఫ్రాంక్ ఫర్ట్ లోని కొందరు మార్క్సిస్టుల సహకారంతో వాటిని క్యాటలాగ్ చేసి, ఫొటో కాపీలు సేకరించగలిగారు. వీటిని పరిష్కరించి ప్రచురించే ప్రయత్నమే మెగా-1 కి దారి తీసింది. ఆ సమయంలో ఈ బాధ్యత చేపట్టడానికి సమర్థుడు, అత్యంత అర్హుడు రియజనోవే. ఆయన ఈ కింది నాలుగు విభాగాలుగా ఎంపిక చేసిన రచనలను ప్రచురించడానికి తగిన ఏర్పాట్లు చేశారు.

**అవి:**

1. కాపిటల్ మినహా మార్క్స్, ఏంగెల్స్ మిగతా రచనలు, వాటి ముసాయిదాలు (17 సంపుటాలు). 2. కాపిటల్, దాని

ముసాయిదాలు (13 సంపుటాలు). 3. లేఖలు (10 సంపుటాలు). 4. ఒకటవ విభాగం నుంచి మూడవ విభాగం దాకా వాటి సాధారణ సూచీ. అందులో ఈ విభాగంలో ప్రచురించిన సకల అంశాలూ ఉన్నాయి. అవి రెండు సంపుటాలు.

మార్క్స్, ఏంగెల్స్ రచనలను మూడు విభాగాలుగా ముద్రించడానికి వీలైంది. అవి: మార్క్స్ రచనలు, ఏంగెల్స్ రచనలు, మార్క్స్, ఏంగెల్స్ కలిసి రాసిన రచనలు. ఒక్కొక్క విభాగంలో మళ్లీ అనేక భాగాలు ఉన్నాయి. అవి: ప్రచురిత రచనలు, ప్రచురితం కాని రాత ప్రతులు, ముసాయిదాలు, నోట్స్, ఇతర రచనల నుంచి ఎత్తి రాసుకున్న భాగాలు, ఉత్తర ప్రత్యుత్తరాలు. వీటినన్నింటినీ కాలానుగుణంగా వర్గీకరించారు. రైజనోవ్ 1895 నాటి ఏంగెల్స్ సంకలనం చేయదలుచుకున్న పద్ధతిలోనే రైజనోవ్ ఆ పని చేశారు. మేరింగ్ బాబెల్, బెర్న్‌స్టీన్ లాంటి సీనియర్ మార్క్సిస్ట్ ఎడిటర్ల లాగే సంకలితం చేశారు. కాపిటల్ గ్రంథానికి సంబంధించిన ప్రతులు, ముసాయిదాలను ఏంగెల్స్ అనుసరించిన పద్ధతిలోనే రియజనోవ్ వరస క్రమంలో ఒక్కో సంపుటంగా వెలువరించాలనుకున్నారు. వాటికి కాలక్రమ పద్ధతి అనుసరించారు. ఇది మార్క్సిస్టు సిద్ధాంత ప్రవక్తలు మార్క్స్, ఏంగెల్స్ ను విడివిడిగా చూడకుండా ఉమ్మడిగా రూపొందించిన సిద్ధాంతంగానే పరిగణించడానికి వీలైంది. అయితే ఇది మార్క్స్ చేపట్టి అసంపూర్ణంగా మిగిల్చిన సశాస్త్రీయ పరిశోధనకు ఆటంకంగా తయారైంది. ఇది చారిత్రకతకు విరుద్ధంగా, ఆదర్శవాదంగా, మార్క్సే మొదటి మార్క్సిస్టు అన్నట్టు భావించే వాదనలకు బలం చేకూర్చడానికి దారి తీసింది. దీనివల్ల ఏంగెల్స్ రచనలను విడిగా సవిమర్శనాత్మకంగా బేరీజు వేయడం సాధ్యపడలేదు.

రియజనోవ్ ఏంగెల్స్ ముసాయిదాలను "డైలెక్టిక్స్ ఆఫ్ నేచర్" (ప్రకృతి గతి తర్కం) విడిగా ప్రచురించడానికి ప్రాధాన్యం ఇచ్చారు. ఇది తరవాతి మార్క్సిస్టుల ఊహాగానాలకు తావిచ్చింది. అందువల్ల ఈ ప్రచురణ అయిదేళ్ల పాటు నిలిపి వేశారు. ప్రచురించలేదు. అదీ కాకుండా రియజనోవ్ ప్రణాళికలో మార్క్స్ రాసుకున్న వివిధ నోట్స్ కు, వివిధ అంశాలపై ఇతర గ్రంథాలలోంచి ఎత్తి రాసుకున్న భాగాలకు అవకాశం లేకుండా పోయింది. 1881లో భూగర్భ శాస్త్రాన్ని మార్క్స్ చేసిన అధ్యయనాన్ని రియజనోవ్ 63 వ ఏట చేసిన పాండిత్య ప్రకర్షగా భావించారు.

ఆ రకంగా రియజనోవ్, ఆయన బృందం రూపొందించిన ప్రణాళిక మొదటి దశలోనే చారిత్రక-సవిమర్శనాత్మక ప్రచురణల మీద ఆశలకు భిన్నంగా తయారైంది. ఇలాంటి పథకాలను చేపట్టే సంపాదకులకు చారిత్రక, విమర్శనాత్మక దృక్పథం రెండూ ఉండాలి. అది (ఎ) ప్రచురిత, ప్రచురితం కాని రచనలు, వాటి రచయితలకు సంబంధించిన సమాచారాన్ని చరిత్ర రచనకు మౌలిక ఆధారంగా పరిగణించాలి. (బి) ఆ రచనలను, వాటి రచయితలను అమలులో ఉన్న అద్భుతమైన కట్టుకథలకు, పురాగాథలకు, మిథ్యలకు, వాటి పురాణ గాథలకు అతీతంగా ఉండాలి. సిద్ధాంత వక్రీకరణకు చోటివ్వకూడదు.

ఆ పథకం డైరెక్టర్ గా రియజనోవ్ ఎక్కువ కాలం ఉండలేదు. మొత్తం 42 సంపుటాలలో ఆయన అయిదు సంపుటాలనే పరిష్కరించగలిగారు. 1931లో మెగా- 2 నుంచి ఆయనను తొలగించారు. 1938 జనవరి 21 న ఆయనను కాల్చి చంపారు. యు.ఎస్.ఎస్.ఆర్. సుప్రీంకోర్టు సైనిక కొలీజియం ఆయన మీద నిర్వహించిన బూటకపు విచారణ ఆయనను హతమార్చడానికి కారణం. రియజనోవ్ ను తొలగించిన తరవాత స్టాలిన్ మద్దతుదారైన సిద్ధాంత వేత్త గా మారిన వ్లాదిమిర్ విక్టొరోవిచ్ అదొరాట్స్కీ ని ఈ పథకానికి సంపాదకుడిగా నియమించారు. ఆ తరవాత కొద్ది సంవత్సరాలకు అధికార పార్టీ సిద్ధాంతానికి వత్తాసు పలికే అధికార వర్గాల వారు ముందు పార్టీ ఆమోదించిన మార్క్స్, ఏంగెల్స్ రచనల రష్యన్ అనువాదాలు అచ్చయ్యే దాకా మెగా ప్రచురణలు కొనసాగించకూడదని నిర్ణయించారు. ఇందులో ఎలాంటి వ్యత్యాసాలూ ఉండకూడదనుకున్నారు. మెగా-1 ప్రచురణలు 1935లో ఆగిపోయాయి.

1934లో జర్మనీలో హిట్లర్ అధికారంలోకి వచ్చిన తరవాత ఎస్.డి.పి.జి. లిఖిత ప్రతులను బెర్లిన్ నుంచి తొలగించవలసి వచ్చింది. మొదట వీటిని కోపెన్ హాగన్ లో ఓ సురక్షిత ప్రాంతంలో భద్రపరిచారు. ఆ తరవాత ఆర్థిక ఇబ్బందులవల్ల ఎస్.డి.పి.జి. నాయకత్వం వాటిని అమ్మేయాలని నిర్ణయించింది. ఇవి కొనడానికి రెండు సంస్థలు ముందుకొచ్చాయి. ఒకటి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మార్క్స్, ఏంగెల్స్, లెనిన్

(ఐ.ఎం.ఇ.ఎల్.). ఇది మాస్కోలో ఉంది. రెండవది ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ హిస్టరీ (ఐ.ఐ.ఎస్.హెచ్.). ఇది ఆం స్టర్ డాం లో ఉన్నది.

తరవాత ఐ.ఎం.ఇ.ఎల్. స్టాలిన్ ఆదేశాల మేరకు ఈ సామాగ్రి కొనాలన్న ఆలోచన విరమించుకుంది. 1938 మే 19వ తేదీన ఐ.ఐ.ఎస్.హెచ్. వీటిని దక్కించుకుంది.

అప్పుడు ఎస్.డి.పి.జి. దగ్గర ఉన్న పత్రాలలో కార్ల్ మార్క్స్, ఫ్రెడరిక్ ఏంగెల్స్, ఆగస్ట్ బెబెల్, ఎడ్వర్డ్ బెర్న్ స్టీన్, విల్ హెల్మ్ లీబ్నెట్ తో సహా మరి కొందరికి సంబంధించిన ప్రతులు ఉన్నాయి.

రెండో ప్రపంచ యుద్ధం తరవాత మెగా ప్రచురణలు కొనసాగించాలని పశ్చిమ యూరప్, రష్యా లోని కొన్ని వర్గాలు గట్టిగా కోరాయి. యు.ఎస్.ఎస్.ఆర్., జి.డి.ఆర్. (మునుపటి తూర్పు జర్మనీ) మెగా ప్రచురణలకు ఆమోదం తెలిపింది. (దీనినే మెగా-2 అంటున్నారు). మాస్కోలోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మార్క్సిజం-లెనినిజం బెర్లిన్ ప్రభుత్వం ఈ పథకాన్ని ఉమ్మడిగా చేపట్టాయి.


## మెగా-2

మెగా యాజమాన్యం సం యోజన, చారిత్రక-సవిమర్శనాత్మక అన్న మాటలను తన ప్రచురణల శీర్షికల నుంచి తొలగించింది. కొత్త ప్రచురణల వరస చూస్తే పాత పద్ధతిలో మార్క్స్, ఎంగెల్స్ మధ్య తేడా చూపడం అన్న పాత సంప్రదాయాన్ని కొనసాగించినట్టయింది.

వారి మీద కొత్త బాధ్యత వచ్చి పడింది. అదేమంటే సంపాదకత్వ పనిలో అధికారంలో ఉన్న వారి మార్క్సిజం-లెనినిజం సిద్ధాంతాన్ని సమర్థించడం. మొదటి మెగాలోని మొదటి మూడు విభాగాలను సవరింపులతో అలాగే కొనసాగించారు. నాల్గవ విభాగంలో ఇతర చోట్ల నుంచి ఎత్తి రాసుకున్న భాగాలు, నోట్స్, గ్రంథాలలోని మార్జిన్లలో రాసుకున్న భాగాలు చేర్చారు. జి.డి.ఆర్., యు.ఎస్.ఎస్.ఆర్. పతనం తరవాత ఇన్స్టిట్యూట్ ఆఫ్ మార్క్సిజం-లెనినిజం కూడా అంతరించింది. అప్పుడు కొత్త యాజమాన్యం మెగా-2 బాధ్యత చేపట్టింది. కొత్త సంపాదక సూత్రాలు రూపొందించారు. అయితే అంతకు ముందే ప్రచురితమైన సంపుటాలను మార్చలేదు. పాత మార్క్సిస్టు సంపాదకులలో చాలా మందిని కొనసాగించారు. మరింత సామర్థ్యం ఉన్న కొందరు సంపాదకులను నియమించారు. వారికి మార్క్సిజం సిద్ధాంత బాదరబందీ లేదు. వారిలో చాలా మందికి మార్క్స్ అంటే తెలియదు. వారంతా ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో యూరప్ లో పెరిగి పెద్ద వారైన వారు. సహజంగానే వారికి సైద్ధాంతిక పక్షపాతాలు, విలువలు ఉన్నాయి. దానికి వారు పెరిగిన వాతావరణం కారణం. దానికి తోడు మార్క్సిస్టు, మార్క్సిస్టేతర, మార్క్సిస్టు వ్యతిరేక సంపాదకులకు వారి చదువు, సంస్కృతి, పారిశ్రామిక విప్లవ ప్రబావం మొదలైన పరిమితులన్నీ ఉన్నాయి.

ఏదో ఒక రోజు మెగా-2 ప్రచురణలు అన్నీ వెలువడడం పూర్తయిన తరవాత ప్రస్తుతం కొనసాగుతున్న పారిశ్రామిక విప్లవ నేపథ్యంలో పెరిగిన, మార్క్స్ శాస్త్రీయ పరిశోధనను ముందుకు తీసుకెళ్లాలన్న ఆసక్తి ఉన్న కొత్త తరం పరిశోధకులు వీటిని మళ్లీ కొత్తగా సంకలితం చేయవచ్చు. అప్పుడే ఈ రచనలకు మెగా-2 సంపాదకులు మోపిన సిద్ధాంతం మోత బరువు బాదరబందీ నుంచి విముక్తి కలుగుతుంది. ■

**(మెయిన్ స్ట్రీం పత్రికలో ప్రదీప్‌బక్షీ వ్యాసానికి సరళానువాదం)**



History calls those men the greatest who have ennobled themselves by working for the common good; experience acclaims as happiest the man who has made the greatest number of people happy.


**Marx** **(Reflections of a Young Man - 1835)**

# "పెట్టుబడి"- ఫ్రెంచి అనువాదమే ప్రామాణికమైన మౌలిక పాఠం!



- మందలపర్తి కిషోర్

"ఉత్తమ రచన అనేదేదీ వుండదూ ఉత్తమ పునఃరచన అనేది మాత్రమే వుంటుం"దన్నాడు ప్రపంచ ప్రసిద్ధ ఐరిష్ కవి, నవలా రచయిత, విమర్శకుడు, పరిశోధకుడు రాబర్ట్ గ్రేవ్స్. ఇదేదో కవిత్వానికీ, నవలకూ, విమర్శకూ, పరిశోధనపత్రాలకే పరిమితమైన వాస్తవం కాదు! అన్ని రచనా రూపాలకూ సమానంగా వర్తించే ఈ సూత్రం, సిద్ధాంత గ్రంథాలకూ అంతే చక్కగా వర్తిస్తుంది. సామాన్యంగా ముఖ్యాంశాలతో తొలిప్రతి రూపొందించడం చాలామంది రచయితలు చేసే పనే. క్రమంగా, చర్చనీయాంశానికి మినహాయింపులుగా వుండగల విషయాలు గానీ, అదనంగా చేర్చవలసిన సమాచారం, లేదా వివరణ గానీ రచయితకు తట్టవచ్చు. అలాగే వాక్యనిర్మాణంలో మార్పుచేర్పులు చెయ్యడం ద్వారా చెప్పదల్చుకున్న విషయాన్ని మరింత సూటిగానూ, శక్తిమంతంగానూ చెప్పొచ్చు ననిపించవచ్చు. కొన్ని సందర్భాల్లో విరామ చిహ్నాలూ వాక్యాంత చిహ్నాలను అటూఇటు చెయ్యడం ద్వారా అస్పష్టత తొలగించవచ్చు. ఇలాంటివాటిని కూడా మూలప్రతికి చేరిస్తేనే లోపరహితమైన మేలిప్రతి తయారవుతుంది! ఈ విషయం బాగా తెలిసినవాళ్ళలో – రాబర్ట్ గ్రేవ్స్‌కన్నా మూడు దశాబ్దాలు ముందే పుట్టిన–కార్ల్ మార్క్సు ఒకరు! ఏళ్ళ తరబడి జర్మన్ – ఫ్రెంచ్ ఇంగ్లిష్ భాషల్లో పుంఖానుపుంఖాలుగా వ్యాసాలూ వెలువరించినవాడు మార్క్స్. తత్వశాస్త్రరా అర్థశాస్త్రరాచరిత్ర తదితర రంగాల్లో లోతైన పరిశోధనలతో కూడిన చరిత్రాత్మక గ్రంథాలనూ వెలువరించాడాయన. అటువంటి రచయిత, విద్వాంసుడూ తన గ్రంథాలన్నిటికీ తలమానికమయిన రచన పాఠం విషయంలో చెప్పిన మాటకు ప్రత్యేకాచారిత్రక ప్రాధాన్యం వుండడం సహజం!




రెండు దశాబ్దాలకు పైగా బ్రిటిష్ మ్యూజియం గ్రంథాలయాన్ని అక్షరాలా జల్లెడపట్టి, **"పెట్టుబడి"** తొలి సంపుటం తుది పాఠాన్ని రూపొందించాడు మార్క్స్. అదే 1867సెప్టెంబర్‌లో వెలువడిన జర్మన్ ముద్రణ **'దాస్ కపిటాల్–1'**లో చేరింది. అచ్చయిన మొదటి జర్మన్ ముద్రణ అది. అయిదేళ్ళ తర్వాత రెండో ముద్రణకూడా వెలువడింది. 1883, నవంబర్‌లో వెలువడిన జర్మన్ ముద్రణను మార్క్స్ చూడనేలేదు; ఎందుకంటే, అప్పటికి ఆయన కన్నుమూసి ఏడెనిమిది నెలలు కావచ్చింది! ఇక, 'దాస్ కపిటాల్–1' పాఠం పట్ల జరిగిన చర్చోపచర్చల, సుదీర్ఘ సమీక్షల నేపథ్యంలో మార్క్సు దాన్ని పదేపదే పునస్సమీక్షించుకుంటూ, గ్రంథపాఠాన్ని తరచు తిరిగి రాసుకుంటూనే వున్నారని ఆయన ఈ ముద్రణకు రాసిన వెనకమాట చెప్తోంది. తన రచనలన్నిటికీ తలమానికమని ప్రపంచమంతా ఇప్పుడు గుర్తించిన–**"పెట్టుబడి"** గ్రంథం జర్మన్ పాఠాన్ని లోపరహితంగా రూపొందించే ప్రక్రియను, తొలిమలి ముద్రణల అనంతరం కూడా మార్క్సు కొనసాగించాడు. మార్క్సు రాతప్రతులు చూసినవాళ్ళూ, పరిష్కరించినవాళ్ళూ, ఆ నోట్స్ ఆధారంగా పుస్తకాలు రాసినవాళ్ళూ అందరూ చెప్పిన మాట ఒకటివుంది. రష్యన్‌తో సహా ఎన్నో యూరపియన్ భాషలు మార్క్సుకు తెలుసు. బహుభాషావేత్త అయిన మార్క్సు తన నోట్స్‌ను ఒకే భాషలో రాసుకోలేదు. సాధారణంగా ఒకే వాక్యం

జెర్మన్–ఫ్రెంచ్–ఇంగ్లీష్ భాషల్లో ఉండడం కద్దు. ఆ మూడు భాషల్లోనూ ఆయన పండితుడనే విషయం మార్క్స్ రచనలు చదివినవారికి తెలుసు. అయినప్పటికీ, ఆయన 1875 నాటి **"పెట్టుబడి"** తొలిసంపుటం ఫ్రెంచ్ పాఠం మాత్రమే ప్రామాణిక–మౌలిక పాఠంగా పరిగణించడం గమనార్హం! ఆ మాటను మార్క్స్ రచనల ప్రచురణకర్తలు ఖాతరు చెయ్యకపోవడం విడ్డూరమే మరి!!

## "పెట్టుబడి" ప్రచురణలు – కథా కమామిషు!

"పెట్టుబడి" తొలిసంపుటం మార్క్స్ జీవితకాలంలోనే నాలుగు సార్లు ప్రచురితమయింది–రెండు సార్లు జెర్మన్ భాషలోనూ ఓ సారి రష్యన్ భాషలోనూ, ఓ సారి ఫ్రెంచ్ భాషలోనూ ఈ సంపుటి ప్రచురితమయింది. 1867లో వెలువడిన తొలి జెర్మన్ ప్రచురణ వెయ్యి కాపీలు వెలువడగా అమ్ముడవడానికి అయిదేళ్ళు పట్టిందట! 1872లో మొట్టమొదటి రష్యన్ అనువాదం మూడువేల కాపీలతో వెలువడి రెండు నెలల్లో వెయ్యికాపీలు అమ్ముడయా ఏడాదిలోపే మొత్తం ప్రతులు అమ్ముడైపోవడం మార్క్స్‌నే చకితుణ్ణి చేసింది. రష్యన్ అనువాదం సందర్భంగా మార్క్స్ తీసుకున్న శ్రద్ధ ఆయన కార్యదీక్షకు నిదర్శనం. అప్పటికే ఆ భాషలో మార్క్స్ తగినంత విద్వత్తు సంపాదించివున్నప్పటికీ, **"పెట్టుబడి"** తొలిసంపుటం రష్యన్ అనువాదానికి ఉత్సాహంగా ముందుకొచ్చిన నికలాయ్ దానియెల్సన్, మిహాయీల్ బకూనిన్, జెర్మన్ లొపాటిన్‌లకు అనునిత్యం లేఖలు రాస్తూ, వారికి అవసరమయిన మార్గదర్శకత్వం సమకూర్చాడు మార్క్స్. ఇక, 1872 అగస్ట్ నుంచి '75 మే మధ్యకాలం వరకూ సాగిన ఫ్రెంచ్ పాఠం తయారీలో మార్క్స్ నిర్వహించిన పాత్ర చారిత్రక ప్రాధాన్యం కలిగివుంది. ఈ సందర్భంగా, మార్క్స్ **'పెట్టుబడి'** తొలిసంపుటం ప్రామాణిక ప్రతిని రూపొందించేందుకు చాలా శ్రమతీసుకున్నాడు. 44విడతలుగా ప్రచురితమైన ఈ అనువాదపాఠంలోని అనేక భాగాలను మార్క్స్ పదేపదే తిరగరాస్తూ వచ్చాడు. మార్క్స్ స్వహస్తం రూపొందించిన చిట్టచివరి, ప్రామాణిక, మౌలిక ప్రతి ఇది! పదివేల ప్రతులతో విడుదలైనఈ ముద్రణ తాలూకు పాఠానికి చారిత్రక ప్రాధాన్యంవున్న విషయాన్ని –ఫ్రెంచ్ అనువాదానికి సమకూర్చిన వెనకమాటలో– స్వయంగా మార్క్స్ స్పష్టంగా పేర్కొన్నాడు!

## ప్రామాణిక పాఠరా దాని మౌలికత!

ఫ్రెంచ్ భాషలో కూడా గొప్ప పండితుడయిన మార్క్స్ ఫ్రెంచ్ ప్రతిలో అచ్చుతప్పులు స్వయంగా సరిదిద్దడం మొదలుకుని గ్రంథ పాఠాన్ని మొత్తంగా తిరగరాస్తూ పోయాడు. సీరియల్‌గా వెలువడిన ఈ పాఠం ప్రచురణ క్రమాన్ని కూడా మార్క్స్ అడుగడుగునా పర్యవేక్షిస్తూ, తగిన సలహాలూ సూచనలూ అందచెయ్యడం గమనార్హం. 1872 అగస్ట్‌లో మొదలయి 1875 మే వరకూ 44 విడతలుగా వెలువడిన ఈ ముద్రణను ఒకే సంపుటంగా, పదివేల ప్రతుల్లో ప్రచురించి విడుదల చేశారు– అప్పటికి అది ఓ రికార్డు! ఒక మహామేధావి తన సకల సామర్థ్యాలనూ ధారపోసి మన కోసం రూపొందించిన ప్రామాణిక పాఠం అది. **"కీలకమైన, ప్రసిద్ధమైన, తిరుగులేని"** పాఠంగా ఈ ప్రతిని రాయ దునయేఫ్స్కయ పేర్కోడానికి ఓ ప్రధానమైన కారణం వుంది. 1875 ఏప్రిల్లో ఈ ముద్రణకు **'వెనకమాట'** రాస్తూ, ఈ పాఠానికి **"మూలపాఠం నుంచి స్వతంత్రమైన శాస్త్రీయ మూల్యం వుంది. జెర్మన్ తెలిసిన పాఠకులు కూడా ఈ పాఠాన్నే సంప్రతించా"**లని సూచించాడు మార్క్స్. సరుకు రూపం, పెట్టుబడి కేంద్రీకరణ–సాంద్రీకరణ సూత్రం లాంటి భావనలవిషయంలో చోటుచేసుకున్న మార్పులను మార్క్స్ ఈ సందర్భంగా విశ్లేషించాడు. జెర్మన్‌లో వెలువడిన **"పెట్టుబడి"** తొలి సంపుటం తర్వాతి ముద్రణల పాఠాన్ని ఫ్రెంచ్ ప్రామాణికపాఠం ఆధారంగా సవరించాలనికూడా మార్క్స్ తలపోశాడు. అయితే, అనేక కారణాల వల్ల –ముఖ్యంగా అనారోగ్యం కారణంగా– అది సాధ్యం కాకపోయింది. అంచేత, ఈ పాఠమే, మూల రచయిత స్వహస్తం రూపొందించిన చిట్టచివరి, సమగ్ర–మౌలిక–ప్రామాణిక పాఠంగా మిగిలివుంది! అలాంటి ప్రామాణిక పాఠమొకటి అందుబాటులో వుండగా దాన్ని పక్కనపెట్టి, అంతకుముందు, ఆ తర్వాతా రూపొందించిన జెర్మన్‌పాఠాలనే ప్రాతిపదిక పాఠంగా తీసుకుని దాదాపు శతాబ్దంనర కాలంపాటు పున్నఃపున్న ప్రచురించడం ఎంతవరకూ సమంజసమో –ఇప్పటికైనా– సమీక్షించుకోవాలి మనం!!

## ప్రామాణిక పాఠం అసలెందుకు?

ఇంతకీ, **"పెట్టుబడి"** తొలి సంపుటం (ఫ్రెంచ్ ప్రతిలో) ప్రామాణిక పాఠం ఎందుకు రూపొందించాల్సి వచ్చిందో మార్క్స్ అదే ప్రతికి సమకూర్చిన **'వెనక మాట'** లో సూటిగానే

చెప్పాడు. విడతలవారీగా ప్రచురితమైన ఫ్రెంచ్ అనువాద పాఠం తయారీలో **''ఆద్యంతం ఒకే స్థాయిలో శ్రద్ధ''** కనపర్చివుండకపోవచ్చుననీ, శైలిలో పొందిక వ్యక్తమైవుండకపోవచ్చుననీ అంటూనే మార్క్స్ ఏమన్నాడో చూడండి-'' **ఫ్రెంచ్ పాఠాన్ని సంస్కరించి రచించే పని మొదలుపెట్టిననాటి నుంచీ, ఆ సంస్కరణలను మూలప్రతికి ప్రాతిపదికగా వుండే పాఠానికి ("పెట్టుబడి" తొలి సంపుటం రెండో జెర్మన్ ముద్రణ పాఠానికి) కూడా అనువర్తింప చేస్తూ వచ్చాను. కొన్ని వాదనలను సరళతరం చేస్తూ వచ్చాను; మరి కొన్నింటిని ఓ కొలిక్కి తీసుకువచ్చాను; కొన్ని సందర్భాల్లో అదనపు చారిత్రక గణాంక సమాచారం అందచేస్తూ వచ్చాను; కొన్ని విమర్శనాత్మక సూచనలు పొందుపరుస్తూ వచ్చా**"నని వివరించాడు మార్క్స్. అక్కడితో ఆయన ఆగలేదు! **"ఈ ఫ్రెంచ్ పాఠరారచనాపరమయిన లోపాలతో కూడివుంటే వుండొచ్చు కానీ, ఇది మూలప్రతికి స్వతంత్రమైన శాస్త్రీయ మూల్యాన్ని సంతరించుకోగలిగింది. జెర్మన్ తెలిసిన పాఠకులు సైతం దీన్నే సంప్రతించాల్సి వుంటుం**"దని మార్క్స్ 1875 ఏప్రిల్ 28న రాసిన ఈ వెనకమాటలో తేల్చిచెప్పాడు. ఇది జరిగిన తర్వాత దాదాపు ఎనిమిది సంవత్సరాలకాలం మార్క్స్ జీవించేవున్నాడు! కానీ, తన దృష్టిలో, ప్రామాణికమూ, మౌలికమూ అనుకున్న ఈ ఫ్రెంచ్ పాఠాన్ని ఆయన తిరిగి రాయలేదు. అందుకే ఈ పాఠాన్నే మార్క్స్ స్వహస్తం రూపొందించిన చిట్టచివరి మౌలికాప్రామాణిక పాఠం అనేది!

ఇంతకీ, **"పెట్టుబడి"** తొలి సంపుటానికి ఓ ప్రామాణిక పాఠం రూపొందించాల్సిన అవసరమేముంది? 1848లో రాసిన

**"కమ్యూనిస్ట్ పార్టీ ప్రణాళిక"** మొదలుకుని మార్క్స్ రచనల్లో మరే గ్రంథానికీ అలాంటి ప్రామాణిక పాఠం రూపొందించలేదు కదా, **''పెట్టుబడి''** తొలి సంపుటానికి మాత్రం అలాంటి ప్రామాణికపాఠం రూపొందించాల్సిన ప్రత్యేక అవసరం ఏం వచ్చింది?

మిగతా రచనలకూ **"పెట్టుబడి"** తొలి సంపుటానికీ వున్న తేడా సుస్పష్టం! మార్క్స్ తనకు పూర్వీకులూ-సమకాలికులయిన రాజకీయఅర్థశాస్త్రజ్ఞులు అప్పటికే ప్రతిపాదించివుండిన విషయాలను విశ్లేషిస్తూ తన సిద్ధాంతాన్ని ప్రతిపాదించే నిమిత్తం రాసిన గ్రంథమే **"పెట్టుబడి"**. తన ఆర్థిక సిద్ధాంతాల తాత్వికతను వివరిస్తూ, మానవాళి చారిత్రక గమనం ఏ దిశగా సాగుతోందో రుజువుచేసేందుకే మార్క్స్ **"పెట్టుబడి"** రచించారు. అయితే, ఈ ఉద్గ్రంథం తాలూకు తొలి సంపుటానికి మాత్రమే ఆయన తుదిరూపం ఇవ్వగలిగారు. అప్పటికే -యాభయ్యేళ్ళ నడివయసులోనే- మార్క్స్ ఆరోగ్యం బాగా దెబ్బతినేసింది. కుటుంబ సంబంధమైన బాదరబందీలూ, ఆర్థికపరమైన చిక్కుల విషయం సరేసరి- ప్రతిరోజూ గంటల తరబడి పుస్తకాలను చదవడం, వాటిలోని విశేషాలను నోట్‌బుక్స్‌లో నమోదు చేసుకోవడం, సందర్భం వచ్చినప్పుడల్లా వాటికి సమాధానాలు రాసి అచ్చు వెయ్యడంలాంటి కార్యకలాపాల్లో మార్క్స్‌కు ఊపిరాడేది కాదు. అయినప్పటికీ, రెండుదశాబ్దాల తన పరిశోధనకు అక్షర రూపం ఇచ్చే సమయం వచ్చేసరికి పళ్ళబిగువున పని పూర్తిచేశాడు. ఒకసారి ఇచ్చిన "తుదిరూపం"తో తృప్తిపడిపోయే తత్వంకాదు మార్క్స్‌ది! అందుకే, తన మాతృభాష కాకపోయినప్పటికీ బాగా తెలిసిన ఫ్రెంచ్ అనువాద ప్రతిని లోపరహితమయిన ప్రామాణిక పాఠంగా తీర్చిదిద్దడానికి నడుంకట్టాడాయన. రష్యన్ అనువాదం సందర్భంగా బకునిన్‌తోనూ, ఫ్రెంచ్ అనువాదం సందర్భంగా ప్రొధాన్, మోజెస్ హెస్ తదితరులతోనూ ఎదురయిన అనుభవాల ఆధారంగానే మార్క్స్ ఈ ప్రామాణిక పాఠం ఖరారు చేసేపనికి స్వయంగా పూనుకుని వుంటాడనిపిస్తోంది.

## ప్రామాణిక పాఠం-అభ్యంతరాలు

కార్ల్ మార్క్స్ స్వయంగా రూపొందించిన **"పెట్టుబడి"** తొలి సంపుటం (ఫ్రెంచ్ ప్రతిలోని) ప్రామాణిక పాఠంపట్ల అభ్యంతరం చెప్పినవారిలో ప్రముఖుడు ఫ్రెడ్రిక్ ఎంగెల్స్. ఎంగెల్స్, మార్క్స్‌కు ఆజీవన సహచరుడు; ఆయనతో కలిసి **"కమ్యూనిస్ట్ పార్టీ ప్రణాళిక''** లాంటి ఎన్నో చరిత్రాత్మక రచనలకు సహరచయితగా వున్నవాడు; తాత్విక-సామాజిక-రాజకీయ-వైజ్ఞానిక రంగాల్లో స్వయంగా ఎన్నో రచనలు చేసినవాడు; మార్క్స్ మరణానంతరం అపురూపమయిన మార్క్స్ నోట్‌బుక్స్ గురించి ప్రపంచానికి వెల్లడించినవాడు. అసంపూర్ణమయిన నోట్స్ రూపంలో వుండిన మార్క్స్ రాతప్రతులను పరిష్కరించి **"పెట్టుబడి"** మలి సంపుటం మొదలుకుని అనేక ప్రామాణిక గ్రంథాలను వెలువరించినవాడు; మానుష శాస్త్రంపై లూయీ హెన్రీ మోర్గన్ వెలువరించిన

ఉద్గ్రంథం **"ప్రాచీన సమాజం"** ఆధారంగా మార్క్స్ రూపొందించిన నోట్స్ ఆధారంగా **"కుటుంబం, వ్యక్తిగత ఆస్తి, రాజ్యాంగాల పుట్టుక"** లాంటి ప్రామాణిక రచన చేసినవాడు; **"న్యూయార్క్ ట్రిబ్యూన్"** పత్రికలో మార్క్స్ పేరిట ప్రచురితమయిన కొన్ని వ్యాసాల రచయిత ఎంగెల్సే. ఒకే **ఆత్మ**– రెండు దేహాలుగా బతికిన ప్రాణమిత్రులు వారిద్దరూ. అయితే, వాళ్ళిద్దరి వ్యక్తిత్వాలూ ఎల్లప్పుడూ పరస్పరం స్వతంత్రం. తాము తొలిసారి కలిసేనాటికే, ఎవరికి వారు స్వతంత్రంగా ఒకే అభిప్రాయానికి చేరుకుంటూ వున్నామని ఎంగెల్స్ రాసిన సంగతి సువిఖ్యాతమే!

**"పెట్టుబడి"** తొలి సంపుటం ఫ్రెంచ్ ప్రతిలో మూలరచయిత రూపొందించిన విస్తృత పాఠం, ప్రామాణిక పాఠం కాజాలదని ఎంగెల్స్ –మార్క్స్‌కు రాసిన ఓ లేఖలోనే– ప్రకటించడం విడ్డూరమనిపించే విశేషమే మరి! **"పెట్టుబడి"** తొలి సంపుటం ఫ్రెంచ్ ప్రతిలోని ప్రామాణిక పాఠాన్ని–జెర్మన్ పాఠాన్ని పోల్చుతూ ఎంగెల్స్ చేసిన వ్యాఖ్యలు, **"పెట్టుబడి"** చరిత్రలో నమోదయ్యాయి. మార్క్స్ రూపొందించిన జెర్మన్ పాఠంలోని జీవశక్తినీ, శక్తిమంతమయిన భావప్రకటననూ అలాంటి వాటికి తావివ్వని కరకు, మొరకు (స్ట్రెయిట్‌జాకెట్) ఫ్రెంచ్ అనువాద పాఠం ప్రతిఫలించలేక పోయిందన్నదే ఎంగెల్స్ అభ్యంతరం. రచయిత వ్యక్తం చేసిన తాత్విక దృక్పథానికి ఈ కరకు, మొరకు శైలి ప్రాతినిధ్యం వహించలేకపోయిందని ఎంగెల్స్ భావన. అదే అభిప్రాయాన్ని నిష్కర్షగా ప్రకటిస్తూ, జెర్మన్ పాఠంలోని మగటిమిని ఫ్రెంచ్ అనువాదపాఠం తొలగించిందనడం మరీ విడ్డూరం!! తీవ్రమయిన ఎంగెల్స్ వ్యాఖ్యలపట్ల మార్క్స్ ప్రకటించిన ఉదాశీనత గమనార్హం. (మార్క్స్–ఎంగెల్స్ ఉత్తరప్రత్యుత్తరాలు నెట్‌లో దొరుకుతున్నాయి–ఆసక్తివున్నవారు గమనించవచ్చు!) ఫ్రెంచ్ ముద్రణ పాఠాన్ని అనువదించిన జోసెఫ్ రాయ్ అనువాద శైలి గురించి ఫ్రెంచ్‌ప్రతికి సమకూర్చిన వెనకమాటలోనే మార్క్స్ వ్యాఖ్యానించడం విశేషం. **"రాయ్ సాధ్యమైనంత కచ్చితంగానూ, మూలవిధేయంగానూ అనువదించే లక్ష్యానికి బద్ధులయి ఆదినుంచీ కృషిచేశారు. ఆ లక్ష్యాన్ని ఆయన చిత్తశుద్ధితో పరిపూర్తి చేశారు కూడా. అయితే, ఆయన చిత్తశుద్ధి మోతాదు మరీ ఎక్కువయి పోవడంతో ఈ సంపుటి పాఠాన్ని కొన్ని చోట్ల సంస్కరించక తప్పలేదు. ఈ సవరణల వల్ల గ్రంథ పాఠం పాఠకులకు మరింత సుబోధకంగా మారిం"**దని మార్క్స్ చెప్పడం విశేషం. ఎంగెల్స్‌కు మార్క్స్ సమాధానం అదే! అది ఎంగెల్స్‌కి కూడా ఒకమేరకు అర్థమైనట్లుంది.

అందుకే, తర్వాతి కాలంలో వెలువడిన పెట్టుబడి అనువాద పాఠాలు కొన్నింటిలో, ఫ్రెంచ్ ప్రామాణిక పాఠం నుంచి కొన్ని అంశాలను స్వీకరించినట్లు కనిపిస్తుంది. ఇటువంటి అరకొర సవరణలవల్ల ప్రయోజనం లేదు. "అత్యంత మహత్తరమైన ఆలోచనశక్తి కలిగిన సజీవ మేధావి" మనకోసం సృష్టించిన చరిత్రాత్మక రచనపట్ల మనం ప్రకటించవలసిన గౌరవం మరింత హుందాగా వుండితీరాలి! ఎంత స్పష్టంగా ప్రకటించినప్పటికీ, మార్క్స్ మనసు మనవాళ్ళకి పూర్తిగా అర్థమయినట్లు తోచదు. ఇప్పటికైనా, పెట్టుబడి అనువాదానికి సంకల్పించిన సంస్థలు, ఈ విషయంలో మూలగ్రంథ రచయిత సూచనలను ఔదల దాల్చడం ఉత్తమం!! ■

(కెవిన్.బి.యాండర్సన్ వ్యాసం ఆధారంగా రాసిన రైటప్ ఇది. ఆ వ్యాసం చదవాలనుకునేవారు ఈ లింక్ ప్రయత్నించండి. ***https://imhojournal.org/articles/the-originality-of-marxs-french-edition-of-capital-an-historical-analysis/***)

## ఫ్రెంచ్ ముద్రణకు చివరి మాట

**జె.**రాయ్ సాధ్యమైనంత కచ్చితంగా మక్కీకి మక్కీగా అనువదించాలనే లక్ష్యం పెట్టుకున్నారు. ఆ సూత్రానికి ఆయన నిష్కర్షగా కట్టుబడి అనువదించారు. అందువల్లనే పాఠకునికి మరింత సులభంగా వుండటం కోసం ఆయన రాతప్రతిని నేను మార్చాల్సి వచ్చింది. అయితే ఈ మార్పులు ఏ రోజు కారోజు, ఏ భాగాని కాభాగం ప్రచురణ జరుగుతుండగా చేయటం వల్ల వాటన్నిటి మీదా సమానమైన శ్రద్ధ చూపించడం సాధ్యపడలేదు. కనుక శైలిలో పొందిక లేకపోవటం తప్పనిసరి.

ఈ రాతప్రతిని మొత్తంగా మార్చాల్సి రావటంతో దీని మూల గ్రంథాన్ని (రెండో జర్మన్ ముద్రణను) కూడా మార్చాను. దానిలో కొన్ని వాదనలను సరళం చేశాను. మరి కొన్నిటిని పరిపుష్టం చేశాను. అదనపు చారిత్రక, గణాంక వివరాలూ, విమర్శనాయుత సూచనలూ, మొదలైనవి చేర్చాను. కనుక ఈ ఫ్రెంచి ముద్రణలో శైలీ దోషాల మాట ఎట్లా ఉన్నప్పటికీ, మూల గ్రంథంతో ప్రమేయం లేకుండానే దీనికొక స్వతంత్ర శాస్త్రీయ విలువ వుంది. కనుక జర్మన్ భాష తెలిసిన పాఠకులు సైతం దీన్ని చదవాలి.

జర్మనీలో రాజకీయ అర్థశాస్త్ర అభివృద్ధి గురించి, గ్రంథంలో నేనుపయోగించిన పద్ధతి గురించి రెండో జర్మన్ ముద్రణ చివరి మాటలో ప్రస్తావించాను. ఆ ఖండికలను ఈ దిగువ యిస్తున్నాను. **కార్ల్ మార్క్స్, లండన్, ఏప్రిల్ 28, 1875**

# చారిత్రక అభివృద్ధి-బహుముఖ ధోరణులు




- **వై వి రమణా రావు,** మార్క్స్ రచనల అనువాదకులు

**(మార్క్స్ 'గ్రండ్రిస్సే' నుండి 'పెట్టుబడి' వరకు)**

**"మార్క్స్ 'గ్రండ్రిస్సే'(1857-58)లో చరిత్రపై ఒక బహుముఖీన సిద్ధాంతాన్ని రేఖామాత్రంగా ఇస్తాడు. అతని ఆలోచనలోని ఒక ముఖ్యమైన మలుపును ఇది సూచిస్తుంది. ఈ ధోరణులు మళ్ళీ 'పెట్టుబడి', సంపుటి-1 (1872-75) {అంటే, 'పెట్టుబడి' ఫ్రెంచి ప్రతిలో} తీసుకోబడ్డాయి, మరింతగా అభివృద్ధిచెయ్యబడ్డాయి, కానీ 'గత చరిత్ర యొక్క' దానికంటే 'సమకాలీన సాధ్యతల యొక్క' సైద్ధాంతీకరించటంగా అలా చేయబడ్డాయి.**

**- కెవిన్ బి. ఆండర్సన్**

* * *




(ఈ వ్యాసం నా <u>పుస్తకం</u> : 'మార్క్స్ ఎట్ ది మార్జిన్స్' లేదా 'మార్క్స్ రచనల్లో <u>ముఖ్యంకాని తేడాలు</u>' (**Marx at the <u>Margins</u>**) : జాతీయవాదం, జాతిపర సిద్ధాంతం (Ethnicity), పశ్చిమ దేశాలు-కాని సమాజాలు (యూనివర్సిటీ ఆఫ్ చికాగో ప్రెస్, మే 2010)లోని అధ్యాయం-5 లోని భాగాలపై ఆధారపడింది. **- కెవిన్ ఆండర్సన్**)

* * *

<u>రాడికల్ ఆలోచనల్లోపల మార్క్స్‌కు ఎదురయ్యే అడ్డంకులు</u> :

ఈ రోజుల్లో మార్క్స్ పేరు పైకి వచ్చినప్పుడు, అభివృద్ధికరమైన, రాడికల్/(తీవ్ర-విప్లవకర) బృందాల్లో తరచుగా ఏమని చెప్పుకుంటారంటే, "పెట్టుబడిదారీ వ్యవస్థ ఆర్థిక నిర్మాణంపై మార్క్స్ కొంత చక్కని విశ్లేషణ చేసివున్నప్పటికీ, సమాజంపై మొత్తంగాచూస్తే వుండేదైన అతని సైద్ధాంతీకరణ నేటి రాడికల్ ఆలోచనలకి ఒక నమూనా కానే కాదు, ఎందుకంటే, ప్రాథమికంగా అది 'యూరపు- కేంద్రీయుత (Euro-centric) దృష్టికలది, ఏక-ముఖీనమైనది (unilinear), నిశ్చయవాదపుది (determinist).' మార్క్స్ చేసిన ఆలోచనల్లో తీవ్రంగా నిమగ్నమవటం నుండి ఎందరో 21 వ శతాబ్దపు ఆలోచనాశీలురను, క్రియాశీలురను నిరుత్సాహపరచటంలో ఈ వైఖరి తక్కువ పాత్రనేమీ పోషించలేదు. మార్క్స్ సమస్త రచనల తోనూ, అతని విమర్శకులపై (విశిష్టంగా, వామపక్షంవైపు గలవారైన **డెల్యూజ్, ఫౌకాల్ట్, ఎడ్వార్డ్ సెడ్** వంటి వారిపై) ఒక గుణదోష-విశ్లేషణ చేయటానికీ--ఈ రెంటిలోనూ--లోతుగా నిమగ్నమవటానికి ప్రోత్సహించటానికై, ఈ పై వైఖరిని సవాలుచేసేందుకు వాదనల్ని మార్క్స్ రచన లోపలినుండే ఈ వ్యాసం ఇస్తుంది. అలా చేయటంలో, 'సనాతన లేదా 'మార్క్స్ తర్వాత వచ్చిన మార్క్సిజాన్ని'--చారిత్రక దశలపై దాని నిశ్చయవాద వరుసక్రమం పైననూ, 'మార్క్స్, ఎంగెల్స్ మధ్య వ్యత్యాసాల్ని ఒప్పుకోవటంలోని విఫలత' పైననూ--కూడా నేను సవాలుచేస్తాను.

ఆరంభంగా, నేను పంచుకోనివైన రెండు సమస్యాత్మక దృక్పథాల్ని పేర్కొనాలని నాకున్నది.

1) కొందరు సనాతన/ఛాందసవాద మార్క్సిస్టులు, ప్రత్యేకించి భారత్‌లోని వారు, ఏమని వాదించారంటే, **'గ్రండ్రిస్సే'లో 'అసియా-తరహా ఉత్పత్తి విధానం'** అనే భావంతో మార్క్స్ తడబడ్డాడనీ, కానీ, **'పెట్టుబడి'** గ్రంథంలో 'బానిసత్వంనుండి భూస్వామ్య వ్యవస్థ వరకు, దీన్నుండి పెట్టుబడిదారీ స్వామ్యం వరకు జరిగిన పురోగతిలో', 'అతని ఒకేఒక అభివృద్ధి నమూనాకు తిరిగొచ్చాడు' అనీ. మార్క్స్ మొత్తం రచనలపై ఎవరైనా దృష్టి

సారించినప్పుడు, ఈ దృక్పథం చెల్లదు.

2) ఇతరులు--'విప్లవానికి ఒక మూల వనరుగా' 'రష్యన్ సాముదాయిక గ్రామాలపై మార్క్స్ చివరి రచనలు' పై ఆధారపడేట్లుగా స్వయంగా వారిని చేసుకుంటూ--ఏమని వాదించారంటే, '''పెట్టుబడి' గ్రంథంలో (ఉన్నాయని వాళ్ళు పరిగణించేవైన) మార్క్స్ నిశ్చయవాద దృష్టికోణాలు, అతని చివరి రచనల్లో మరింతగా 'అభివృద్ధికి/మార్పుకి/చర్చకి ఎప్పటికీ దార్లు తెరిచే వుండేదైన' (open-ended), బహుముఖీనమైన (multi-linear) విధానానికి దారిచ్చాయి ", అని.

అయినప్పటికీ, 'గతితార్కిక పరిశోధనలు '(1993)లో **బెర్టెల్ ఓల్‌మాన్** దృక్పథం ఐన ' **మార్క్స్ చరిత్రను వెనక్కు చదువుతాడు**, అంటే: **ఆధునిక కాలానికి-పూర్వపు సమాజాల్ని ఆధునిక పెట్టుబడిదారీ వ్యవస్థ పట్టకం గుండా చూస్తాడు** ' అనేదాన్ని నేను అవలంబిస్తాను. 'గ్రండ్రిస్సే', 'పెట్టుబడి' లను 1877-82 ల నాటివైన తదనంతర రచనల(విశిష్టంగా, **'జాతిపరమైన విషయాలపై నోటు పుస్తకాలు ', ' రష్యాపై ఉత్తరాలు '**) గుండా అధ్యయనంచేస్తూ, నేను దీన్ని స్వయానా మార్క్స్ కొరకే చేస్తాను....

సామాజిక, రాజకీయ సిద్ధాంతంలో సాధారణంగానూ, మార్క్స్ విషయంలో ప్రత్యేకంగానూ 'ఏకముఖీన వాదం' (బృహత్ కథనం (grand narrative)), 'జాతికేంద్రీయతా-వాదం' లోని సమస్యలకి సంబంధించి ఇటీవలి దశాబ్దాల్లో ఎంతో సిరా వృధాచెయ్యబడింది. మార్క్స్ విషయంలో 1850 ల తొలినాళ్ళలోనూ, కమ్యూనిస్టు మేనిఫెస్టో(1848)ల కాలంలో భారతదేశంపై అతని వ్యాసాల చుట్టూనూ ఎంతో చర్చ తిరిగింది. " ' నేటికాలపు అత్యంత పురోగమించిన సమాజంగా ఇంగ్లండు వుంటూండే', 'ఇష్టంగానో, అయిష్టంగానో పెట్టుబడి-తరహా భవిష్యత్తులోకి ఆ సమాజాన్ని ఆవశ్యకంగా అనుసరిస్తూండేవిగా ఇతర దేశాలుంటూండేదైన' 'సామాజిక అభివృద్ధి యొక్క ఏకముఖీన నమూనా 'గా అంతర్లీనంగానే వుండేదానికి ఈ పై రెండు జతల రచనలూ రుజువునిస్తాయి.

**ఎడ్వార్డ్ సెడ్, జీన్ ఫ్రాంకోయిస్ ల్యోటార్డ్, రాబర్ట్ టక్కర్**, ఇంకా అటువంటి ఇతర మార్క్స్ విమర్శకులు ఈ సందర్భాన్ని 1970 ల నుండి తయారుచేశారు. మీదుమిక్కిలి, భారతదేశం (చరిత్రే లేని ఒక సమాజం అంటూ) లేదా చైనా(బర్బరతతో కూడినది అంటూ)లపై మార్క్స్ తొలి వర్ణనలు కొంత 'జాతి కేంద్రీయత' కల్గివున్నదాన్ని ఋజువుగా చూపించాయి. ఈ సమస్యలపై తక్కువగా-చర్చించబడినవైన మార్క్స్ తదనంతర రచనల్లో--మరియు 1856-59ల్లో చైనాపై, భారతదేశంపై రచనల్లో సైతం కొంతమేరకు--ఈ సమస్యల్లో కొన్నింటిని అధిగమించినట్లు ఆయన తరచుగా కన్పడతాడు. ఈ స్థాన మార్పు 1881 లో **వేరా జెసూలిచ్**కి రాసిన లేఖలోనూ లేదా ' 1882 కమ్యూనిస్టు మేనిఫెస్టోకి ఉపోద్ఘాతం 'లోనూ(వీటిలో పెట్టుబడిదారీవి-కాని సమాజాలకు బహు-ముఖీన అభివృద్ధి పథాన్ని అతను సూచిస్తాడు) చాలా స్పష్టంగా చూడగలం. ఈ పట్టింపుల వెలుగులో ఇక్కడ నేను రాజకీయార్థిక శాస్త్రంపై మార్క్స్ రాసిన రెండు ముఖ్యమైన విశ్లేషణలైన **'గ్రండ్రిస్సే', 'పెట్టుబడి'** లను క్లుప్తంగా చూస్తాను.

**(1) <u>గ్రండ్రిస్సే : చరిత్ర గురించిన ఒక బహుముఖ సిద్ధాంతాన్ని 'గ్రండ్రిస్సే' ఇస్తుంది</u>** :

రాజకీయార్థిక శాస్త్రంపై అతని మొత్తం గుణదోష విశ్లేషణ యొక్క ఒక చిత్తు ప్రతిగా ఒప్పుకోబడేదైన 'గ్రండ్రిస్సే' (ఇది 1939 వరకు ప్రచురించబడలేదు)లో " 'పెట్టుబడిదారీ-పూర్వపు సమాజాల' లోని (ఈ విషయాన్ని మార్క్స్ మధ్యమధ్యలో మాత్రమే 'పెట్టుబడి-1' లో తడిమాడు) 'సామాజిక <u>వ్యవస్థాగత నిర్మాణం</u> యొక్క తొలి గణ(clan), సాముదాయిక (communal) రూపాలు' 'వర్గ-సమాజాల్లో' కి ఎలా రూపాంతరం చెందాయో" ఒక దీర్ఘమైన విశ్లేషణలో 'పశ్చిమ యూరపుకు వ్యతిరేకంగా ఆసియాలో ఈ అభివృద్ధులు తీసుకున్న భిన్న మార్గాన్ని' మార్క్స్ పరిశీలించాడు.

'గ్రండ్రిస్సే' తరువాత వెంటనే 1859 నాటి 'రాజకీయార్థికశాస్త్ర విమర్శకు ఒక చేర్పు' లోని ఉపోద్ఘాతంలో మార్క్స్, "సమాజ అభివృద్ధిని ముద్రించే/(గుర్తుగా చూపించే) శకాలుగా పేర్లు ఇవ్వవచ్చు అనేవైన 'ఆసియా-తరహా, ప్రాచీన, భూస్వామ్య, ఆధునిక బూర్జువా ఉత్పత్తి విధానాల్ని' గురించి రాశాడు.

ఆధునిక పెట్టుబడిదారీ వ్యవస్థను "చివరి శతృవైరుధ్యపూరిత రూపం" గానూ, "మానవ సమాజ చరిత్ర-పూర్వపు దానిలో" భాగంగానూ అతను లక్షణీకరించాడు కనుక, ఆసియా- తరహా, ప్రాచీన ఉత్పత్తి విధానాలకు ముందే వుండినదైన '**తొలి రాజ్యరహిత**' రూపం యొక్క ఏదో రకపుది

వుండినట్లుగానే, 'ఒక సోషలిస్టు భవిష్యత్తు' కూడా ఉంటుంది అనే అర్థాన్నీ ఆ లక్షణీకరణ ఇచ్చింది (MECW 29, పేజీలు : 263,64). అర్థంచెప్పనక్కరలేని ఈ రెండు రూపాలకి జతచేస్తే, అవి మనకు 6 రకాల ఉత్పత్తి విధానాల్ని ఇస్తాయి :

(1) తొలి రాజ్యరహిత వ్యవస్థ, (2) ఆసియా-తరహాది, (3) ప్రాచీన గ్రీకో-రోమన్ తరహాది, (4) భూస్వామ్య వ్యవస్థ, (5) బూర్జువా వ్యవస్థ, (6) సోషలిస్టు వ్యవస్థ(భవిష్యత్తులో).

మరో విధంలో పశ్చిమేతర అభివృద్ధిపై కేంద్రీకరించేదైన ఒక ' ఏకముఖీన నమూనా' అయ్యుండే- దైన ఈ అభివృద్ధి దశల క్రమం, 'ఆసియా-తరహా'ని మధ్యలో పెట్టటం ద్వారా, ఒక రకమైన 'బహు ముఖీనత' కూడా అర్థంఇచ్చేట్లు ఇలా అయ్యింది : (1) తొలి రాజ్య-రహిత గణ సమాజాల నుండి, (2) బానిస-శ్రమపై ఆధారపడిన ప్రాచీన గ్రీకో-రోమన్ వర్గ సమాజాలకీ, (3) యూరపు-తరహా మధ్య యుగాల్లోని భూస్వామ్య వ్యవస్థకీ,(4) బూర్జువా సమాజానికీ, (5) దాని వారసురాలు సోషలిజానికి.

ఈవిధంగా, చారిత్రక అభివృద్ధిపై 'మార్క్స్, ఎంగెల్స్‌లు ఒక దశాబ్దం ముందరే "**జర్మన్ భావజాలం**" (1846)లో విపులీకరించినదాని 'కంటే మరింత క్లిష్టమైన లెక్కను 1857-58 నాటికి ఆసరికే మార్క్స్ అభివృద్ధిచేసివున్నాడు. అక్కడ {**జర్మన్ భావజాలంలో**}, ఆసియా-తరహా రూపాల గైర్హాజరీలో, (1) "గణ లేక తెగ" నుండి (2) " ప్రాచీన గ్రీకో-రోమన్ " నుండి (3) "భూస్వామ్య వ్యవస్థ"కీ, (4) ఇకప్పుడు, ఆధునిక బూర్జువా సామాజిక రూపాలకి కాలాను- క్రమంగా సాగిన పశ్చిమ-యూరపు చరిత్ర ఒక్కదానిపైనే ఆధారపడిన ఏకముఖీన నమూనా నిలిచింది (MECW 5, పేజీలు : 32-35).

(1) ఈ ' ఏకముఖీన, యూరపు-కేంద్రీయుత నమూనా 'పై అవ్యక్తఅర్థాన్ని గలదైన 'గ్రండ్రిస్సే' లోని గుణదోష విశ్లేషణనూ, (2) భారతదేశంపై 1879 నోటు పుస్తకాల్లో ఆ తర్వాత తేటతెల్లంగా బహిర్గతపరిచినదాన్నీ నాటు/అపరిపక్వ మార్క్సిస్టులు ఈరోజుకీ పట్టించుకోరు. అటువంటి ఒక ఏకముఖీన నమూనా యొక్క నిరంతరాయ వాడుకకి ఒక వర్తమాన ఉదాహరణే, ' టిబెట్-తరహా సంస్కృతిని "భూస్వామ్య స్వభావపుదిగా", అందుకనే వెనకబడ్డదిగా' 'చైనా రాజ్య ప్రచారపు యంత్రం' తర్జుమా (dub) చేసినప్పుడు వుండేది.

వేటిలో అయితే సాముదాయక సామాజిక వ్యవస్థాగత నిర్మాణాలు (organisations) "కమ్యూనిటీ యొక్క ఆస్తిగా" భూమితో సంబంధం కల్గివుంటాయో, వాటిని('ఆసియా-తరహా సామాజిక వ్యవస్థలు ఏర్పడటాలు' అని వాటిని అతను పిలిచేవాడు) '**గ్రండ్రిస్సే** 'లో మార్క్స్ చర్చించాడు ('**గ్రండ్రిస్సే**', పేజీ-472). అయినప్పటికీ, చివరికి, 'సాముదాయిక గ్రామస్తుల నుండి ఒక అదనపు-ఉత్పాదితాన్ని వెలికితీసినవాడైన భూ-యజమానిగా' ఒక పైస్థాయిలో వుండే అస్తిత్వం దాన్ని స్వయంగా స్థాపించుకుంది. ఈ సామాజిక దశలు ఏర్పడటం/(రూపుదిద్దు- కోవటం) గురించిన చారిత్రక ఉదాహరణల పరంగా చూస్తే, అతని {మనో} వలని ఆసియాకంటే చాలా దూరంగా విసిరాడు (ఇక్కడ, భారతదేశంలోనివే కాక, రుమేనియా, మెక్సికో, పెరూ, తొలి లోహయుగపు నాటి ప్రాంతాల (Celts) నాటి సాముదాయిక రూపాల్ని కూడా పేర్కొంటూ).

"ప్రాచ్య ప్రాంతాల సంపూర్ణ నిరంకుశత్వాన్ని" మాత్రమే అతను పేర్కొన్నటువంటి 'భారతదేశంపై 1853 నాటి అతని రచనల్లో' చేసినదానికి వ్యతిరేకంగా, 'ఈ సాముదాయిక వ్యవస్థ యొక్క మరింత సంపూర్ణ నిరంకుశయుతమైన లేదా మరింత ప్రజాస్వామ్యయుతమైన రూపం' యొక్క సాధ్యతని ప్రస్తావిస్తూ, మార్క్స్ ఇప్పుడు మరింత బహిర్ముఖీనమైన స్థితిని తీసుకున్నాడు (**గ్రండ్రిస్సే**, పేజీ-473, వక్కాణింపు జతచేయనైనది). బ్రిటీషు సామ్రాజ్యవాదానికి భారతీయుల, చైనీయుల నిరోధంతో 'మునుపెన్నడూ చేయనంతగా అతన్ని సంఘీభావంతో పనిచేసేట్లు చేసినవైన' 'భారతదేశంలో 1857-58 నాటి సిపాయీల తిరుగుబాటు', 'చైనాలో 1856-60 నాటి రెండవ మత్తుమందు యుద్ధం' జరిగిన కాలాల్లో అతను అలా చేశాడు.

ఆసియాలోని, ఇతర పెట్టుబడిదారీ-పూర్వపు రూపాల్ని రేఖామాత్రంగా చూపిన తర్వాత, 'వాటికీ, ఆధునిక బూర్జువా వ్యవస్థకీ మధ్య గల పదునైన విలక్షణతను రాబట్టడానికి' మార్క్స్ '**గ్రండ్రిస్సే**'లో మొదలెట్టాడు. {అతనంటాడూ :} పెట్టుబడిదారీ-పూర్వపు రూపాలన్నీ వాటి "ఆర్థిక లక్ష్యం" గా "ఉపయోగపు-విలువల ఉత్పత్తి " ని కల్గివుండినాయి (**గ్రండ్రిస్సే**, పేజీ-485). మీదుమిక్కిలి, ఆధునిక "స్వేచ్ఛా-కార్మికుడు" కల్గిన ఏదైనా "బిందువు వంటి ఒంటరితనం" వంటి దాన్ని వాటిలో ఏదీ ఎన్నడూ అభివృద్ధిచేయలేదు. ఆధునిక బూర్జువా

ఆస్తి-యజమానినీ అవి అభివృద్ధిచేయలేదు.

**(2). <u>'పెట్టుబడి' : మార్క్స్, ఎంగెల్స్‌లు మరియు 'పెట్టుబడి', సంపుటి-1 యొక్క వివిధ ప్రతులు (1867-1890)</u>** :

మార్క్స్ **గ్రండ్రిస్సే** రాసిన ఒక దశాబ్దం తర్వాత మొదటగా ప్రచురితమైనదైన మార్క్స్ మేథోరచనల్లో అతిగొప్పదైన 'పెట్టుబడి', సంపుటి-1 లో, 'పెట్టుబడి యొక్క అనిర్దిష్ట, వ్యక్తిగతం- కాని శక్తే' దానికదే ఒక చారిత్రక పాత్రధారి, స్వీయాభివృద్ధిచెందే విషయం. ఏకంగా 'పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క ఒక భావనాపరమైన, అనుభవాత్మకమైన అధ్యయనం' గుండా పారకుదు తోడ్కొని- పోబడిన తర్వాత, **"పెట్టుబడి ఆదిమ సంచయనం"** అనే అభివర్గం క్రింద, ఆ పుస్తకం చివర్లో '<u>పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క చారిత్రక మూలాల</u>' పై మార్క్స్ చేసిన విస్తృతమైన వ్యవహరింపు ఉంచబడింది. మార్క్స్ తొలి రచనల్లో వలెనే, <u>ఇక్కడ ఒక ప్రశ్న ఉత్పన్నమైంది</u> (విశిష్టంగా, రష్యన్ భాషలోకి 1872 లో దాని అనువాదం తర్వాత విస్తృతంగా 'పెట్టుబడి' గ్రంథం చర్చించబడుతూ వుండిన 'వ్యవసాయిక రష్యా' లోపలినుండే). {అదేమంటే,} '<u>పశ్చిమ-యూరపు</u>లోని ఏ పెట్టుబడిదారీ-పూర్వపు భూస్వామ్య వ్యవస్థ నుండి ఆధునిక పెట్టుబడిదారీ వ్యవస్థ ఏ పథంగుండా పైకొచ్చిందో, <u>దాన్ని ఇతర అన్ని సమాజాలు ఒక ఏకముఖీన సరళిలో అనుసరించాలా</u> (సాంకేతికంగా ఎక్కువ పురోగమించిన ఈ సమాజాలకు మిగతా ప్రపంచం ఏదో కొద్దిగా వెనుకబడి వుంటూ)?'

ఇక్కడ నేను ముందుకుతెచ్చే వాదన, "ఇంకనూ అనువాదంకాని, ఎక్కువగా తెలియనటు- వంటి కొన్ని ప్రాముఖ్యమైన అచ్చు భాగాలతో కూడిన 'పెట్టుబడి', సంపుటి-1 <u>ముద్రిత భాగం</u> (text) పై మార్క్స్ తిరిగి రచించిన తదనంతర దశల" పై 'ఒక కీలు (hinge) వలె ఆధారపడుతుంది.' మార్క్స్ మరణానంతరం ఎంగెల్స్ 'పెట్టుబడి', సంపుటి-1 కి గణనీయమైన సంపాదక వ్యాఖ్యల్ని చేశాడని .... కొందరు పండితులకు మాత్రమే తెలుసు. .....

**<u>'పెట్టుబడి', సంపుటి-1 యొక్క మొత్తం 6 ప్రతులు</u> (మార్క్స్, ఎంగెల్స్‌లు జీవించిన కాలంలో) ఈ క్రిందివి :**

(1) 1867 (మొదటి జర్మన్ ప్రతి, (2) 1873 (రెండవ జర్మన్ ప్రతి), **(3) 1872-75 (ఫ్రెంచి ప్రతి)**, (4) 1883 (మూడవ జర్మన్ ప్రతి), (5) 1886 (మొదటి ఆంగ్ల ప్రతి), (6) 1890 (నాల్గవ జర్మన్ ప్రతి).

వీటిలో **<u>మూడవదాన్ని</u> జోసెఫ్ రాయ్** రెండవ జర్మన్ ప్రతి (edition) నుండి అనువదించాడు. <u>ఏ భాషలోనైనా ముద్రణకై మార్క్స్ తయారుచేసిన ఆఖరు ప్రతి ఇదే</u>. మార్క్స్ దీనిలో ఎన్నో మార్పులు చేశాడు. పై ప్రతుల్లో 1 నుండి 3 వరకు గల ప్రతుల్లో ఎంగెల్స్ కనిష్టంగా దోహదం-చేశాడు. **<u>ఐదవదైన</u>** 1886 లోని మొదటి ఆంగ్ల ప్రతి(దీన్ని మూడవ జర్మన్ ప్రతి నుండి **శామ్యూల్ మూర్, ఎడ్వర్డ్ ఎవలింగ్**లు అనువదించారు)లో ఎంగెల్స్ ఎంతో చేర్చాడు. **ఎలియనార్ మార్క్స్** దీన్ని సరిచూసింది, ఆంగ్ల మూలాధారాలనుండి ఇచ్చిన ఉటంకింపులను సరిచేసింది. **<u>ఆరవదైన</u>** <u>నాల్గవ జర్మన్ ప్రతి</u>--కొన్ని మార్పులతో--<u>ఈ రోజుకీ ప్రామాణిక ప్రతి.</u> దీన్ని ఎంగెల్స్ ప్రచురించాడు (ఆంగ్ల, ఫ్రెంచి ప్రతుల్లోని తదనంతర అంశాల్ని లెక్కలోకి తీసుకుంటూ). <u>1890 నాటి నాల్గవ జర్మన్ ప్రతి(ఇదే అన్ని ఆంగ్ల ప్రతులకు మూలం)ని తయారుచేయటానికై ఎంగెల్స్ 1872-75 ఫ్రెంచి ప్రతి నుండి ఎంతో విషయాన్ని వదిలేశాడు</u>. 1873 నవంబరు 29 న మార్క్స్‌కి రాసిన లేఖలో, "ఆంగ్ల ప్రతికి ఒక నమూనాగా ఫ్రెంచి ప్రతిని తీసుకోవటం ఒక పెద్ద తప్పు, వగైరా ......" అంటూ ఎంగెల్స్ రాశాడు. దానికి మార్క్స్ ఇలా అన్నాడు (దీన్ని మనం ఫ్రెంచి ప్రతిలోని మలిమాటలో చూడవచ్చు) : **"ఈ ఫ్రెంచి ప్రతి మూల-ప్రతి(రెండవ జర్మన్ ప్రతి)తో స్వతంత్రంగా వుండే ఒక శాస్త్రీయ విలువను కల్గివుంటుంది, జర్మన్ ప్రతితో సుపరిచితులైన పాఠకులు సైతం దీన్ని తప్పక చదవాలి"** ('పెట్టుబడి', సంపుటి-1, **ఫౌక్స్** (**Fowkes**) అనువాదం, పేజీ-105). ఈ తేడాల్ని చూసినవారిలో మొట్టమొదటివారు **రాయ దునయెవ్‌స్కయా** (ఆమె రచనలు : **'రోజా లక్సెంబర్గ్ ', 'స్త్రీ విముక్తి', 'మార్క్స్ విప్లవ తాత్వికత'** (1982)).

(3) **<u>' పెట్టుబడి ' ఫ్రెంచి ప్రతిలో గల ' భవిష్యత్తుకై బహుముఖ దృష్టికోణాలు '</u>** :

'పెట్టుబడి', సంపుటి-1{<u>ఫ్రెంచి ప్రతికి పూర్వపు ప్రతుల్లో</u>} చివరి అధ్యాయం ఐన **'పెట్టుబడి ఆదిమ సంచయనం'** లో <u>మార్క్స్ ఇలా నిర్ధారిస్తాడు</u> : **"వ్యవసాయిక ఉత్పాదకుల్ని, వ్యవసాయదారుల్ని '<u>ఆస్తిహీనుల్ని చేసి</u> భూమినుండి <u>తరిమేయటమే</u>'** (expropriation) **<u>మొత్తం</u> ప్రక్రియకి ఆధారం.**

**ఈ తరివేసే చరిత్ర వివిధ దేశాల్లో వివిధ విధాల్ని అందుకుంటుంది**, భిన్న వరుసక్రమాల్లో వచ్చే దాని వివిధ దశలగుండా భిన్న చారిత్రక శకాల వద్ద సాగుతుంది. మనం ఉదాహరణగా తీసుకునే ఇంగ్లండులో మాత్రమే అందుకనే అది దాని సాంప్రదాయిక రూపాన్ని కల్గివుంటుంది " ('పెట్టుబడి', సంపుటి-1, పేజీ-876, వక్కాణింపు జోడించబడింది).

పై పేరా మార్క్స్ యొక్క ఏకముఖీన నిశ్చితవాదానికి ఒక ఉదాహరణగా తరచుగా అధ్యయనం చేయబడుతోంది. అయినప్పటికీ, తదనంతరపుదైన, ఇంకనూ చాలా ఎక్కువగా తెలీనిదైన **ఫ్రెంచి ప్రతిలో--' పెట్టుబడి ' యొక్క ఏ ఆంగ్ల ప్రతిలోకీ ఇంకనూ చేరని ఒక పేరాలో అతని విశ్లేషణను "పశ్చిమ యూరపు" కి స్పష్టంగా పరిమితం చేస్తూ**--ఈ పేరాను ఈ క్రింది విధంగా మార్క్స్ విస్తృతపరచాడు, చాలా మేరకు **తిరిగి రచించాడు** :

" కానీ, ఈ సమస్త అభివృద్ధికీ సాగుదార్లను తరిమేయటమే మూలాధారం. ఇంతవరకూ ఇది **ఇంగ్లండులో మాత్రమే ఒక రాడికల్ శైలిలో సాధించబడింది**; కనుకే ఈ దేశం ఆవశ్యకంగానే మన నమూనాలో నాయకత్వ పాత్ర పోషిస్తుంది. కానీ, **పశ్చిమ యూరపు దేశాలన్నీ అదే అభివృద్ధి గుండా పోతున్నాయి**--దాని స్థానానికి అనుగుణంగా దాని స్థానిక రంగుని అది మార్చుకుంటున్నప్పటికీ లేదా దానిని అది మరింత సంకుచిత రంగానికి పరిమితం చేసుకుంటున్నప్పటికీ లేదా తక్కువ ప్రముఖమైన లక్షణాన్ని చూపుతున్నప్పటికీ లేదా ఒక భిన్న వరుసక్రమాన్ని అనుసరిస్తున్నప్పటికీ."

ఈ మార్చిన పేరా, మార్క్స్‌కి సంబంధించి వుండినంతవరకు, " ఆదిమ సంచయనంపై అతని గతితార్కికత అనేది పశ్చిమ యూరపు-తరహా అభివృద్ధి యొక్క ఒక వర్ణన అనే అర్థాన్నే ఇచ్చింది, అంతకంటే ఎక్కువనేమీ కాదు " అనేదాన్ని స్పష్టంచేసింది. 'ఆ కాలపు ఎన్నో యూరపేతర మరియు పశ్చిమేతర సమాజాలకు ఒక ప్రత్యామ్నాయ పథాన్ని సాధ్యం చేస్తూ', ఇది, ఏక ముఖీన నమూనా కానే కాదు. ఇంకా, 'గ్రండ్రిస్సే'లో వలె కాకుండా, 'పెట్టుబడి' యొక్క ఫ్రెంచి ప్రతిలో కేంద్రీకరణ అంతా గతంపై కంటే **భవిష్యత్తు మీదనే** ఉండింది.

**ఈ రోజు దీనికి గల ప్రాముఖ్యత ఏమిటి?**

మొదటగా, మార్క్స్ చేసిన ఈ అన్వయింపు/వ్యాఖ్యానం అతని రచనను మరింత సమకాలీనమైనదిగాకూడా ఒక ప్రక్క చేస్తూనే, అతని సమకాలీన విమర్శకుల్ని ఎదుర్కొనేందుకు మనకు మరింత చక్కగా సహాయకారి కావచ్చు.

రెండవదిగా, ఇది తప్పక గుర్తుంచుకోవాలి : 21 వ శతాబ్దానికల్లా మార్క్స్ కాలానికంటే ఎంతో ఎక్కువ విస్తృతంగా పెట్టుబడి సంబంధం చొచ్చుకుపోయింది. అందుకనే, అభివృద్ధి యొక్క ప్రత్యామ్నాయ పథాల గురించిన అతని చర్చలో కొంత, 'నేటి విప్లవాత్మక' కార్యాచరణకు ఒక రోడ్ మాప్‌గా కంటే గతితార్కిక పరిశోధనా పద్ధతికి ఒక ఉదాహరణగానే ఎక్కువగా చూడాల్సి ఉంటుంది.

మూడవదిగా, తప్పక గుర్తుంచుకోవాల్సింది అసలుకి ఏమిటంటే, 'పెట్టుబడిదారీ సంబంధాలు సాంకేతికంగా అభివృద్ధి చెందిన దేశాల్లో చొచ్చుకుపోయిన స్థాయికి' చొచ్చుకుపోని దేశాలు, ఇంకనూ ఎన్నో ప్రాంతాలూ ఉన్నాయని. వాటిలో రైతాంగం ఇంకనూ ఒక స్థాయిలోని సాముదాయిక సామాజిక వ్యవస్థీకృత నిర్మాణాన్ని నిలుపుకుంటున్నవైన **చియాపస్, మెక్సికో,** లేదా **బొలీవియా** వంటి కొన్ని నేడు విప్లవకరంగా పక్వంలో వున్నాయి. ఒకవేళ--మార్క్స్ అతని జీవిత చరమాంకంలో రాసినట్లే--అభివృద్ధిచెందిన ప్రపంచంలోని వాటితో ఈ రకాల ఉద్యమాలు లంకె కల్గివుండ గల్గేట్లయితే, సృజనాత్మక విప్లవాత్మక ఫలితాలు సాధ్యం కావొచ్చేమో.[@] ఈ కారణాలన్నింటి దృష్ట్యా, మార్క్స్‌ను ఒక బహుముఖీన, గతితార్కిక ఆలోచనాశీలిగా తిరిగి పరిగణించటం నేడు మన కార్యక్రమంగా ఉండాల్సిన అవసరముంది."

--{**ఆండర్సన్** వ్యాసం కొద్దిగా సంక్షిప్తీకరించబడింది}.

* * *

**ఒక విమర్శ** :

{Source : Internet Essay :} "Marx at the Margins : Towards a Multilinear Theory of History"--{A small review} by Andreas Bieler(May 21, 2019). {and a Comment by Chris Araujo}.

**కెవిన్ ఆండర్సన్** రాసిన పుస్తకంలోనూ, పై వ్యాసంలోనూ వున్నదైన " 'పెట్టుబడిదారీ వ్యవస్థ నుండి సాగకుండానే కమ్యూనిజానికి పోగల అవకాశం గల ఏదైనా దేశం

కమ్యూనిజానికి సాగగలదు' అని చెప్పటం" (అతను ఇతరులచే సరిచేయబడిన తర్వాత కూడా) తప్పు అంటూ **క్రిష్ అరౌజో** (C. Araujo) సెప్టెంబరు 18, 2021 న అన్నాడు, ఈ విషయంలో **కెవిన్ ఆండర్సన్** పొరబడ్డాడని ఇలా అంటాడు **క్రిష్ అరౌజో**(భారతదేశపు ఉత్పత్తి విధానంపై **ఆండర్సన్** వ్యాఖ్యల్ని ఇతను ఖండిస్తాడు) : 'ఎందుకంటే, మార్క్స్ ఈ పరివర్తనకు సాధ్యతని **రష్యాకు మాత్రమే** ఎన్నో ఎంతో–నిర్దిష్టమైన కారణాల రీత్యా అన్వయిస్తాడు... గనుక' అని **అరౌజో** అంటూనే, 'మార్క్స్ దీన్ని ఇతర దేశాలకు కూడా ఈ విషయంలోని సాధ్యతని పొడిగిస్తాడు' అని **కె. ఆండర్సన్** పొరబడతాడంటాడు **క్రిష్ అరౌజో**. మార్క్స్ ఇతర దేశాలకు దీన్ని వర్తించకపోవడానికి కారణాలు ఈ క్రిందివి అనంటాడు **క్రిష్ అరౌజో** :

(1) ఇతర దేశాల్లోనివి అని **కె. ఆండర్సన్** చెప్పే ఆ సాముదాయిక రూపాలు వలసవాదం (colonia-lism) ద్వారా ఆసరికే ధ్వంసంచేయబడ్డాయి (మరేమో, రష్యా వలసగా చేయబడలేదాయె),

(2) పశ్చిమ–యూరపుతో రష్యాకు గల సామీప్యం యొక్క అర్థం ఏమై ఉండిందంటే, రష్యా భయంకరమైన యుద్ధాల (Caudine forks––రోమన్లు ఓడిన భయంకర యుద్ధాలివి) గుండా సాగకుండానే పెట్టుబడిదారీ ఉత్పత్తి యొక్క రూఢమైన ఫలాల్ని అది స్వాయత్తంచేసుకుని ఉండగల్గెడిది కనుకా, అక్కడి కార్మికుల విప్లవాలచే మద్దతు చేయబడగల్గెడిది కనుకనూ,

(3) రష్యా సాముదాయిక వ్యవస్థ అసలుకి, "కాలంచెల్లిన" కమ్యూన్ విధానపు గొప్పగా అభివృద్ధి– చెందిన రూపం మరియు ' అన్ని సమాజాల చరిత్రలు మేల్కొన్న చోట ప్రపంచవ్యాప్తంగా/సార్వత్రికంగా వుండేది కాదు ' కనుకనూ.

(దాని ' "ద్వైదీయత", ప్రైవేటు–ఆస్తి అభివృద్ధి' దాన్ని భారతదేశం, ఇండోనేషియా, వగైరాల నుండి విలక్షణీకరించింది, దానికి చారిత్రక ఓజస్సును/(గొప్ప బలాన్ని) (vigor) ఇచ్చింది).

* * *

## లెనిన్

మనమిప్పుడు, '**సామ్రాజ్యవాదం గొలుసులోని బలహీనమైన లింకును లెనిన్ బద్దలుకొట్టాడు**' అనేదాన్ని చూద్దాం. ముందుగా, '**సామ్రాజ్యవాదం** ' అంటే లెనిన్ ప్రకారం, '**ఫైనాన్స్ కాపిటల్**.' అంటే, అది **మరింత నగ్నంగా, తేటతెల్లంగా దోపిడీ చేస్తుందనీ**, అదొక '**సోమరి జనసమూహ ఉత్పాదక యంత్రం**' అనీ, '**యుద్ధం**' అనేది దాని అసలైన అర్థం కాదనీ, అది **దాని బూచి** అనీ. ఇక ఇప్పుడు, 'సామ్రాజ్యవాదం' ప్రధాన లక్షణమైన '**వలసల స్థాపన, వలసల దోపిడీ**' కి **ఆస్కారమివ్వని రాజకీయ, భౌగోళిక, సాంస్కృతిక, సామాజిక స్థితిలో గల** '**నాటి రష్యా**' ప్రజలు ప్రపంచ సామ్రాజ్య–వాద యుద్ధాల్లో ఆరితేరి, దాన్ని గెలిచారు కనుక, అటువంటి స్థితిని 'సోషలిజాని' కి ఒక పరివర్తన విప్లవంగా మార్చే అవకాశాన్ని లెనిన్ చూసి, ప్రజల సహకారంతో దాన్ని విజయవంతం చేశాడు. అందుకనే, **ప్లెఖనోవ్** పార్టీకి మద్దతు ఇవ్వొద్దనీ, అది జాతీయ బూర్జువాల తప్పుల్ని దాస్తూ, వాటిని సామ్రాజ్యవాద దేశాలపైకి తోసేస్తుందనీ అంటూ, 'కార్మికవర్గాని'కి జాతీయత కంటే అంతర్జాతీయత ముఖ్యమనీ ('పెట్టుబడి' అంతర్జాతీయమైనదంటూనే) అంటాడు **లెనిన్**. అంటే, ఒకవేళ 'విప్లవకర పార్టీ ఐన బోల్షివిక్ పార్టీ'కి మద్దతివ్వక, 'ప్లెఖనోవ్ పార్టీ'కి మద్దతిస్తే, కుళ్ళిపోయిన చైతన్య స్థితిలో వున్న ఆ పార్టీ, దాని నాయకులు 'దళారీలుగా' సామ్రాజ్యవాద దేశాల ముందు మోకరిల్లి, రష్యాను, **సామ్రాజ్యవాద లక్షణానికి (**ఇతర దేశాల్లో అది నాటివరకూ చేస్తున్నదైన '**వలసగా మార్చటం**', '**తమ దళారీల ద్వారా పాలించటం**') తగ్గట్లుగా 'వలసగానో లేదా తమ తైనాతీగాళ్ళ పాలన క్రిందికో' నెట్టి, దోస్తుందంటాడు లెనిన్. కాబట్టి, అటువంటి స్థితికి అవకాశం ఇవ్వనిదైన 'సామ్రాజ్యవాద గొలుసు యొక్క బలహీనమైన లింకు' వద్ద బద్దలుకొట్టాడు **లెనిన్**. ఎందుకంటే, దశాబ్దం క్రితమే, **ఇరాక్, లిబియా, ఈజిప్టు, ఆఫ్ఘనిస్తాన్**, వగైరాల్లోని పాలకుల్ని, '**వారు నియంతలు**' అంటూ ప్రచార మాధ్యమాల్లో ఊదరగొట్టి, '**అరబ్బు దేశాల విప్లవం**' (2011) అంటూ తేనెపూసి, అమెరికా సారథ్యంలోని సామ్రాజ్యవాద(ఫైనాన్స్ కాపిటల్) దేశాలు తమ తైనాతీగాళ్ళను పాలకులుగా ప్రతిష్టించి, ఆ చిన్న దేశాల సంపద(ముఖ్యంగా, ఆయిల్)ను ఎలా దోచుకున్నాయో మనం చూశాం. కాబట్టి, రష్యా దేశానిది విలక్షణ స్థితే.

అయితే, లెనిన్ సోషలిజ స్థాపన చేసిన క్రమాన్ని అతని సమకాలీకులు కొందరు, ఆ తర్వాత చాలా మంది విమర్శించారు. అయితే, '**విప్లవం ఎప్పుడు చేయాలి?**' అనే దానికి లెనిన్

ఆలోచనను చూద్దాం. "ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో రష్యా వెనుకబడి ఉంది కాబట్టి, ముందుగా అది పెట్టుబడిదారీ పరిస్థితుల్లో ఒక నిర్దిష్ట సాంస్కృతికాభివృద్ధి స్థాయిని అందుకోవాలనీ, ఆ తర్వాతే సోషలిస్టు విప్లవానికి పూనుకోవాలనీ" కొందరు మార్క్సిస్టులు అన్నారు. రష్యా వెనుకబాటుతనాన్ని లెనిన్ గుర్తించాడు. అయినా, <u>విప్లవం జరపాలంటే ఒక నిర్దిష్ట సాంస్కృతిక స్థాయిని అందుకునే వరకూ వేచివుండాలన్న అభిప్రాయం పూర్తిగా అసంగతమైనదని</u> ఆయన పరిగణించాడు. **<u>"అలా వేచి వుండడం అంటే, రష్యా బాధాకరమైన, సుదీర్ఘమైన పెట్టుబడిదారీ దశను గడపాలన్నమాట"</u>** అనంటాడు. రష్యాలోని జాతులకు లెనిన్ వేరొక విధమైన మార్గాన్ని ప్రతిపాదించాడు. పార్టీ దీనినే బలపరచి, అమలు జరిపింది. శాస్త్రీయ సిద్ధాంతంలోనూ, ప్రజానీకానికి సారథ్యంవహించే కళలోనూ ఆరితేరిన విప్లవ శ్రామికవర్గ అగ్రదళం సోషలిస్టు విప్లవానికి ప్రజలను మేల్కొలిపింది.

**<u>'సోషలిజంలో ఏం చెయ్యాలి?'</u>** : "అదే సమయంలో, సోవియట్ రిపబ్లిక్ యువజనులు ఒక యావత్తు యుగం యొక్క మానవ సంస్కృతికి దూరమై, పూర్తిగా కమ్యూనిస్టు విలువలకు మాత్రమే పరిమితమైతే, వారు అజ్ఞానులై, జీవితానికి పనికిరాకుండా పోతారని లెనిన్ ఎంతో భయపడ్డాడు. నవసమాజ నిర్మాణంలో బూర్జువా మేధావులు పాల్గొనేలా చేయడం అవసరమని కూడా ఆయన భావించాడు. విజ్ఞాన శాస్త్రానికీ, ఇంజనీరింగుకూ చెందిన వివిధ రంగాల్లోని ప్రవీణులు అందులో పాల్గొనకపోతే, సోషలిజానికి పరివర్తన అసాధ్యమని ఆయన నొక్కిచెప్పాడు. అందువల్ల, తటస్థంగా వున్న ప్రవీణులనూ, ఆ మాటకొస్తే, విప్లవ వ్యతిరేకులైన ప్రవీణులను కూడా, వారికి నవచైతన్యం కల్గించి, నూతన సామాజిక వ్యవస్థకు గల మహోజ్వల భవిష్యత్తును వివరించి, వారి మనసుల్ని ఆకట్టుకోవడం ద్వారా ఉపయోగించుకోవడం అవసరమయింది."

– లెనిన్ : '**విద్యపై లెనిన్** ' పుస్తకంలో,

**పి.డి.ఎస్.యు.** ప్రచురణ.

* * *

**<u>ముగింపు</u>** : ఈ వ్యాసం ప్రధానంగా ఆధారపడినదైన '**కె. ఆండర్సన్** పుస్తకంలోని అతని సంక్షిప్త సారంతో గల వ్యాసం 'లో చెప్పినదానితో ఈ తెలుగు వ్యాసకర్తకు పూర్తి ఏకీభావం లేదు. ఈ వ్యాసంలో { } మధ్య గల పదాలు, <u>'ఆండర్సన్ వ్యాసంలో లేని ' ', " ", అండర్‌లైన్‌లు, ఒత్తు అక్షరాలు'</u> ఈ తెలుగు అనువాదకునివి. **ఆండర్సన్** తక్కువ ఆధారాలే చూపించాడు. అయినా ఇదే దృక్పథానికి '**ఎ డిక్షనరీ ఆఫ్ మార్క్సిస్ట్ థాట్** ' పుస్తకంలోనూ సమర్థన ఉంది ('Stages of Development' అనే అంశం క్రింద).

'బహుముఖీన <u>అభివృద్ధి' ( 'విప్లవం' కాదు)</u> అనే అంశంపై ఇంకా ఎంతో రూఢమైన చారిత్రక ఋజువులు, వర్తమాన ప్రపంచ స్థితి యొక్క విశ్లేషణ, దీనిలోని కార్యాచరణల్లోని లోపాలు, 'నాయకుల, కార్యకర్తల, ప్రజల' చైతన్య స్థితులు, ఇంకా రాజకీయపరమైన, సాంస్కృతికమైన ఎన్నో ముడివడిన విషయాలను కలిపి ఎంతో అధ్యయనం, చర్చలు అవసరం. భవిష్యత్తులో అటువంటి ఆధారాలు మార్క్స్ విషయంలో అతని 'అముద్రిత రచనలు' నుండి మనం ఇంకా కొన్ని వెలికితీయగల్గినా, ఈ అంశంపై ఎందరో కమ్యూనిస్టు ఆలోచనాశీలుర కృషి జరగాల్సి వుంది. ఆ దృష్టితో చూస్తే, భిన్న దేశాల్లో చారిత్రక అభివృద్ధి దశల విశ్లేషణకు ఈ వ్యాసంలోని కృషి, ఆధారాలు కేవలం ఆరంభమే, బ్లూ ప్రింట్ కాదు, సమగ్రం కాదు. కానీ, <u>పైన ఆండర్సన్</u> **<u>అతని వ్యాసం చివర్లో చెప్పినది</u>**{@} జరగాల్సిన అవసరమైతే ఉంది.

సంవత్సరాల తరబడి ప్రతిరోజూ ఒకే విధమైన మూసపోసిన బతుకులు బతుకుతూ, 'పాచిపోయిన బూర్జువా–మానవీయత' ను సంతరించుకున్న మన ఈ జీవితాలను కమ్యూనిస్టు చైతన్యంతో మార్చుకుంటూ,'పాకుడు దరిచేరని పెను ప్రవాహాలవలె, జలపాతాలవలె' జీవిద్దాం. ■

మీ

**–<u>వై.వి.</u> రమణారావు (<u>వై.వి.ఆర్.</u>)**




# మానవజాతి పరిణామాలు : కారల్ మార్క్స్ పరిశీలనలు

- కొండూరి వీరయ్య , మార్క్సిస్టు విశ్లేషకులు

ఆయా దేశాల్లో ఉనికిలో ఉన్న వ్యవస్థలను తీర్చిదిద్దటంలో పాత్ర పోషించిన సంస్థలు, సామాజిక సంబంధాలను ఎదుర్కొన్న పెట్టుబడిదారీ విధానం ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో వేర్వేరు మార్గాల ద్వారా ప్రయాణించింది. మరో రకంగా చెప్పాలంటే పెట్టుబడి వివిధ పెట్టుబడిదారీ పూర్వపు సమాజాల్లోకి వేర్వేరు పద్ధతుల్లో ప్రవేశించినప్పుడు పెట్టుబడి ఆధిపత్యం, మిగులును కైంకర్య క్రమం వేర్వేరు రూపాల్లో వ్యక్తీకరించబడ్డాయి. పెట్టుబడిదారీ పూర్వపు సమాజాల్లోని ఆధిపత్య వ్యవస్థలతో ఈ పెట్టుబడి వాహకులు ఒకవైపున ఘర్షణ పడుతూనే మరో వైపున రాజీపడాల్సి వచ్చింది. ఫలితంగా అటువంటి సామాజిక ఆర్థిక నిర్మాణాలు, వ్యవస్థలు బలహీనపడటమో లేదా ఆయా సమాజల్లో పెట్టుబడిదారీ సంబంధాలు చొచ్చుకుపోయే కొద్దీ వేర్వేరు అర్థాలు సంతరించుకోవటమో జరిగింది.



ప్రొ॥ అర్చనా ప్రసాద్




పెట్టుబడిదారీ విధానం దాని పూర్వపు సమాజాల్లోని పెట్టుబడి, సామాజిక వ్యవస్థలతో సంబంధ బాంధవ్యాలు నెలకొల్పుకునే చారిత్రక వాస్తవం నేపథ్యంలో అనుసరించిన విధి విధానాలు, పద్ధతులు గురించి చర్చించటం ఈ వ్యాసం లక్ష్యం. ఓ వైపున (వివిధ పెట్టుబడిదారీ పూర్వ సమాజాలతో) నిర్దిష్ట పరిస్థితుల్లో పెట్టుబడి ఏ విధంగా వ్యవహరిస్తుంది, మరోవైపున ఈ పెట్టుబడిదారీ పూర్వపు సమాజాలకు చెందిన వ్యవస్థలు, సంస్థలను పెట్టుబడి ఏ విధంగా మారుస్తుంది అన్న గతితార్కిక క్రమాన్ని అర్థం చేసుకునేందుకు మార్క్స్ అసంపూర్ణంగా వదిలిన మానవావరణ శాస్త్ర రచనల ఆధారంగా ఈ ప్రయత్నం చేస్తున్నాము. ఈ వ్యాసం మూడు భాగాలుగా ఉంటుంది. మార్క్స్ చనిపోయే ముందు 1883లో మానవజాతి పరిణామం గురించి ప్రారంభించిన అధ్యయనాలు అర్థాంతరంగా ఆగిపోయాయి. లూయీ హెన్రీ మోర్గాన్ (పురాతన సమాజం),

జాన్ బుడ్ పెహర్ (ది ఆర్యన్ విలేజ్), హెన్రీ సమ్మర్ మెయిన్ (వ్యవస్థల తొలి చరిత్ర గురించిన ఉపన్యాసాలు) గ్రంథాలపై మార్క్స్ రాసుకున్న నోట్సే మానవజాతి పరిణామం గురించిన మార్క్స్ అసంపూర్ణ రచనగా నేడు మన ముందుంది. ప్రధానంగా జర్మనీ భాషలో ఉన్న ఈ నోట్సు ను ఇంగ్లీషులోకి అనువదించి తన వ్యాఖ్యానాన్ని జోడించి 1974లో తొలిసారి లారెన్స్ కేడర్ ప్రపంచానికి అందించారు. నెదర్లాండ్ కేంద్రంగా పని చేసే సామాజిక శాస్త్రాల అంతర్జాతీయ సంస్థ ఈ గ్రంథాన్ని ప్రచురించింది. కేడర్ ప్రచురించిన ఈ గ్రంథం ఆధారంగా ఈ వ్యాఖ్య రాశాను. తర్వాతి కాలంలో కెవిన్ ఆండర్సన్, మౌరిస్ బ్లాక్ వంటి పరిశోధకులు కేడర్ రచన ఆధారంగా పెట్టుబడిదారీ పూర్వపు సమాజాలు, ప్రాచ్య సమాజాల (తూర్పు దేశాలు) గురించి మార్క్స్ అవగాహనలో వచ్చిన మార్పులను క్రోడీకరిస్తూ పరిశోధనాత్మక రచనలు ప్రచురించారు. ఈ రచనలు పరిశీలిస్తే మార్క్స్ చనిపోయేనాటికి పెట్టుబడిదారీ పూర్వ సమాజాల గురించిన తన అవగాహనను గణనీయంగా మార్చుకున్నట్లు అర్థమవుతుంది. తద్వారా ఈ సమజాల్లోని నిర్మాణాలను, వాటిలో వచ్చే మార్పులను, గతితార్కికంగా అధ్యయనం చేయటానికి అనుసరించాల్సిన పద్ధతుల విషయంలో

సరికొత్త కోణాలను మన ముందుకు తెచ్చారు. ఈ వివరాలు పెట్టుబడిదారీ పూర్వ సమాజాలు ఓ వైపున పెట్టుబడిదారీ సమాజాలుగా మారే క్రమం గురించి, మరో వైపున చరిత్ర ఆరంభం నుండీ పునాది ఉపరితలం మధ్య ఉన్న సంబంధాల్లో వస్తున్న మార్పుల గురించి కొత్త విషయాలను ఈ సమాచారం ఆధారంగా జరుగుతున్న చర్చలు వెలుగులోకి తేనున్నాయి. పెట్టుబడిదారీ పూర్వపు సమాజాల్లో చోటుచేసుకున్న సామాజిక మార్పులను అర్థం చేసుకోవటానికి మార్క్స్ ఈ నోట్స్ లో అనుసరించిన గతితార్కిక పద్ధతి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. అంతేకాదు. పెట్టుబడిదారీ వ్యవస్థ పరిధిలో పెట్టుబడిదారీ పూర్వపు సమాజాల స్థానం ఏమిటన్నది అర్థం చేసుకునేందుకు కూడా ఈ నోట్స్ దోహదం చేస్తుంది. –

పై వివరణ నేపథ్యంలో ఈ వ్యాసాన్ని మూడు భాగాలుగా విభజిస్తున్నాను. మొదటి భాగంలో పెట్టుబడిదారీ పూర్వపు సమాజాలు పెట్టుబడిదారీ సమాజాలుగా మారే పరిణామంపై కేంద్రీకరించాను. రెండో భాగంలో పెట్టుబడిదారీ పూర్వపు సమాజాల గురించిన చర్చలో పునాది ఉపరితలం మధ్య ఉన్న సంబంధం మీద దృష్టి కేంద్రీకరించాను. మార్క్స్ మానవావరణ శాస్త్రం గురించి రాసుకున్న నోట్స్ లో అనుసరించిన పద్ధతులు పెట్టుబడిదారీ పూర్వపు సమాజాలు, పాశ్చాత్య సమాజాలను అర్థం చేసుకోవటానికి ఎలా ఉపయోగపడతాయో వివరించేందుకు ప్రయత్నం చేశాను. ఈ రెండు భాగాల్లో చర్చకు పెట్టిన అంశాల ఆధారంగా మూడో భాగంలో మానవావరణ శాస్త్రాన్ని అధ్యయనం చేసే క్రమంలో మార్క్స్ రాసుకున్న నోట్స్ సమకాలీన సమాజంలోని కార్మికవర్గపు చైతన్యాన్ని, దాని రాజకీయ పర్యవసానాలను అర్థం చేసుకోవటానికి ఏ మేరకు దోహదం చేస్తున్నాయో చర్చించాను.

ప్రాచ్య దేశాల్లో పెట్టుబడిదారీ సంబంధాలు చొచ్చుకుపోవటం గురించి మార్క్స్ ప్రాథమిక అభిప్రాయాలు, అంచనాలు సమాజంలోని అన్ని పార్శ్వాలను మార్చటంలో పెట్టుబడిదారీ విధానపు సామర్థ్యం గురించి తీవ్రమైన చర్చలు జరిగాయి (1978లో హిల్టన్ రచనను చూడండి). మరోవైపున పెట్టుబడిదారీ పూర్వపు సమాజాలను మౌలికంగా మార్చటంలో సహకార వ్యవస్థ, రాజ్య ప్రాయోజిత పెట్టుబడిదారీ వ్యవస్థల పాత్ర గురించి లెనిన్ చేసిన ప్రయోగాలు ప్రతిఘటనకు కావల్సిన పునాదులు వేశాయి. (లెనిన్, 1917, 2000). మరోవైపున పెట్టుబడిదారీ వ్యవస్థ తన లాభాల రేటు పెంచుకునేందుకు గాను పెట్టుబడిదారీ పూర్వపు సామాజిక రూపాలను కూడా తనలో ఇముడ్చుకుంటున్న తీరు గురించి రోజా లగ్జెంబర్గ్ నొక్కి చెప్పారు. పెట్టుబడిదారీ పూర్వపు సమాజాల పై పెట్టుబడిదారీ సంబంధాన్ని రుద్దడంతో పూర్వపు సమాజాల్లోని సంబంధాలు పెట్టుబడిదారీ వ్యవస్థతో పాటు వచ్చే సామాజిక సంబంధాల్లో అంతర్భాగంగా మారిపోయాయి. ఇంకా చెప్పాలంటే పెట్టుబడిదారీ పూర్వపు సమాజాల్లోని పెట్టుబడిదారీ మూలాల ద్వంద్వ స్వభావం పెట్టుబడిదారీ గతిశీలతతో ఎలా పెనవేసుకుపోతున్నాయో గమనించాలని లక్సెంబర్గ్ హెచ్చరిస్తున్నారు (1913,2003). పెట్టుబడిదారీ విధానం విశ్వవ్యాప్తమైన తర్వాత కూడా పెట్టుబడిదారీ పూర్వపు రూపాలు ఎలా కొనసాగుతున్నాయన్న ప్రశ్నకు ఈ విశ్లేషణ చక్కని సమాధానమిస్తున్నప్పటికీ కార్ల్ పొలాని వంటి ఉదారవాద ఆర్థికవేత్తలు పెట్టుబడిదారీ విధానమే సమాజం రాజకీయాల ముందు మోకరిల్లుతుందని విశ్లేషించటానికి అవకాశం ఇచ్చింది. ఉదాహరణకు కార్ల్ పొల్యాని 'అతుక్కుపోయే తత్వం' (విడదీయరాని అంతర్భాగం) అన్న భావనను ప్రతిపాదిస్తారు. ఈ ప్రతిపాదన ప్రకారం స్వయంప్రతిపత్తితో కూడిన మార్కెట్ ఊహాజనితమే. పెట్టుబడి మతానికి, సమాజానికీ, రాజకీయాలకు లొంగి ఉంటుంది (పొల్యాని 1944,2001).

ఈ అవగాహన ముఖ్యమైనదే అయినా ఏకపక్షమైనది కావటంతో రాజకీయ ఆర్థిక వ్యవస్థలో వివిధ రంగాల్లో పరస్పర విరుద్ధమైన అభివృద్ధి ధోరణులు ఎలా సాధ్యమన్న ప్రశ్నకు ఇది సమాధానం చెప్పలేకపోయింది. ఈ ప్రశ్నను మరింత లోతుగా పరిశీలించిన లియో హ్యూబర్మెన్ భూస్వామ్య వ్యవస్థ నుండి పెట్టుబడిదారీ వ్యవస్థకు పరిణామం చెందే క్రమంలో పెట్టుబడిదారీ పూర్వపు రూపాలను ఎలా వెంట తెచ్చుకుంటుంది, ఎలా లొంగిపోతుందో విపులంగా విశ్లేషించారు. (1936,2008). పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధి చెందే కొద్దీ కొన్ని సాంప్రదాయాలు ధ్వంసమైనా మరికొన్ని కొనసాగుతున్నాయని అయితే పాత సామాజిక నిర్మాణంలో గుర్తించదగిన మార్పులు వచ్చాయని హ్యూబర్మెన్ విశ్లేషించారు. ఫ్రెంచి విప్లవం తర్వాత

పుట్టుకతో సిద్ధించే హక్కులు స్థానంలో స్వయం కృషితో హక్కులు సిద్ధింపచేసుకోవటం ఓ వ్యవస్థాగత లక్షణంగా మారింది. ఈ మార్పుల తర్వాత కూడా రైతాంగం కప్పం కట్టాల్సి వచ్చేది. రాజు, పూజారి, కులీనుల ఆర్థికావసరాలు తీర్చే భారాన్ని రైతాంగం మోయాల్సి వచ్చేది. ఫ్రాన్స్ వంటి దేశాల్లో ఈ పరిణామ క్రమం రక్తసిక్తమైనదిగా ఉంటే ఓ శతాబ్దం క్రితం ఇంగ్లాండ్ లో రక్త రహిత విప్లవం ద్వారా కులీన వర్గం బూర్జువా వర్గంలో అంతర్భాగంగా మారింది. ఈ క్రమం 'పాత వ్యవస్థలను' ధ్వంసం చేసి మౌలికంగా నూతన వ్యవస్థలను నిర్మించింది (హ్యూబర్మెన్, 1936, 2008, అధ్యాయం 13).

హ్యూబర్మెన్ ఆలోచనా విధానం కూడా 1850 దశకం నాటి భూస్వామ్య వ్యవస్థ కాలగర్భంలో కలిసిపోతుందన్న మార్క్స్ ఆలోచనా విధానాన్ని పోలి ఉంది. ఈ సమయంలోనే మార్క్స్ లూయీ బోనపార్టీ 18వ బ్రూమెయిర్ రచన ముగించారు. ఈ రచనలో 'బూర్జువా విప్లవం గతంతో తెగతెంపులు చేసుకునే సామాజిక విప్లవం' అని వ్యాఖ్యానిస్తారు. అంతేకాదు. ' 19వ శతాబ్దంలో జరిగే సామాజిక విప్లవపు సాహిత్య నేపథ్యం గతం నుండి స్వీకరించలేదు. భవిష్యత్తు నుండి మాత్రమే స్వీకరించాలి. గతానికి సంబంధించిన మూఢనమ్మకాలన్నింటినీ వదిలించుకోకుండా భవిష్యత్తు మొదలు కాదు. పూర్వపు విప్లవాలు నూతన జవసత్వాలు సమకూర్చుకునేందుకు గతకాలపు చరిత్రనంతా వడపోయాలి. 19వ శతాబ్ది విప్లవాలు గతాన్ని పూర్తిగా భూస్థాపితం చేయటం ద్వారా మాత్రమే తమకంటూ సరికొత్త నేపథ్యాన్ని ముందుకు తేగలుగుతాయి. అక్కడ పదాలు దాని సారాన్ని మించిన అవగాహన కలిగి ఉంటాయి. కానీ ఇక్కడ పదాలు అవగాహన కన్నా లోతైనవిగా ఉంటాయి' (మార్క్స్ 1851-52, పేజి 6). భారతదేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థ చొరబాటు పర్యవసానాల గురించి కూడా మార్క్స్ ఇదే అవగాహనను కొనసాగిస్తారు. 1853లో భారతదేశంలో బ్రిటిష్ పరిపాలన అన్న వ్యాసంలో ప్రాచ్య దేశాల జడత్వానికి నిదర్శనం గ్రామ సమజాలు, (ఈ గ్రామ సమాజాల్లో) బ్రిటిష్ పరిపాలన ఈ పాతకాలపు వ్యవస్థలను కూలదోయటం ద్వారా విప్లవాత్మక మార్పులు తెస్తోంది. 'బ్రిటిష్ పరిపాలనలో భారతదేశం ఎదుర్కొంటున్న ఈతిబాధలు గతంలో ఎన్నడూ ఎదుర్కోలేదన్న' వాస్తవాన్ని కూడా మార్క్స్ గమనిస్తారు. అదే సమయంలో తీవ్రమైన అణచివేతకు దారితీస్తున్నప్పటికీ గ్రామ సమజాల వ్యవస్థలో బందీ అయిన దోపిడీ వ్యవస్థను బద్దలు కొట్టడంలో కీలకమైన సాధనంగా మారుతుందన్న విషయాన్ని పాఠకులకు గుర్తు చేశారు మార్క్స్. (1853, మార్క్స్). వలసవాదపు ఉద్దేశ్య రహిత పర్యవసానాలు అన్న ఈ భావన వలసవాద దశలోని పెట్టుబడిదారీ విధానం కులం, ఇతర సామాజిక విభజనలతో ఎలా పెనవేసుకుపోతుందన్న విషయాన్ని గుర్తించలేకపోయిందిది. పెట్టుబడిదారీ పూర్వపు సమాజాల్లో విస్తృత వ్యవస్థలను వాటికనుగుణంగా రూపొందే చైతన్యాన్ని అధ్యయనం చేసేందుకు అనుసరించి పద్ధతులనే 1880 దశకంలో రాసుకున్న మానవవారణ శాస్త్ర అధ్యయన పత్రాల్లో మార్క్స్ వివరించారు.

పెట్టుబడిదారీ పూర్వపు సమాజ నిర్మాణాల్లోని అంతర్గత వైరుధ్యాలు ఆయా సమాజాలు ఓ దశ నుండి మరో దశకు పరిణామం చెందే క్రమంలో పోషించే పాత్ర, దాని ప్రాధాన్యతల గురించి మార్క్స్ ఈ నోట్స్‌లో వక్కాణిస్తారు. ఉదాహరణకు సామూహిక చైతన్యం గురించి తీసుకుంటే, ప్రాథమిక దశలోనే వ్యక్తి ప్రకృతి నుండి పరాయీకరించబడ్డాడు. నాగరిక సమాజంలో వ్యక్తి ప్రకృతి నుండే కాక తాను నివశించే సమాజం నుండి కూడా పరాయీకరించబడ్డాడు. ఈ రకమైన స్వతంత్ర రూపొందే క్రమం (పరాయీకరణ చెందే క్రమం) అత్యంత వ్యవ ప్రయాసలతో కూడిన క్రమం. ఈ ప్రయత్నంలో పుట్టుకొచ్చేదే వ్యక్తి యొక్క స్వతంత్రత మరియు నాగరిక సమాజం.. (కేడర్, 1976, పేజీ 60) మార్క్స్ అభిప్రాయంలో వ్యక్తిత్వం అన్నది సామాజిక చైతన్యం రూపంలో ప్రతిఫలిస్తుంది. ఈ సామాజిక చైతన్యం నిర్దిష్ట వర్గ చైతన్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ విధంగా చూసినప్పుడు ఆసియా తరహా సమాజాల్లో వ్యక్తీకరించబడే నిరంకుశత్వం కేవలం ఓ వ్యక్తి నిరంకుశత్వమో లేదా ఓ కుటుంబ నిరంకుశత్వమో కాదు. అది ఆయా వ్యక్తులు ప్రాతినిధ్యం వహించే వర్గపు నిరంకుశత్వం. ప్రాచ్య దేశాల నిరంకుశత్వం నుండి ప్రయోజనాలు పొందే సామాజిక వర్గాల అధికారానికి ఈ ఓరియంటల్ డెస్పాటిజం ఓ ఉదాహరణ. ఆసియా తరహా సమాజాల్లో రాజు, రైతాంగం మధ్య ఉన్న వర్గ విభజన సుస్పష్టమే. ఈ విభజనకు పునాది ఆయా రాజులు, వారు ప్రాతినిధ్యం వహిస్తున్న సామాజిక తరగతుల ఆధిపత్యాన్ని కొనసాగించటానికి అవసరమైన

సామాజిక శ్రమే. (ఈ విషయాన్ని ఆండర్సన్ 2016 నాటి తన రచనలో 168–169 పేజీల్లో ప్రస్తావిస్తారు). ఫియర్ రాసిన ఆర్యన్ విలేజ్ అన్న పుస్తకాన్ని అధ్యయనం చేసేటప్పుడు మార్క్స్ రాసుకున్న నోట్స్ లో రైతాంగానికి జమీందార్లకు మధ్య ఉన్న వైరుధ్యాన్ని ప్రస్తావించినప్పుడు మార్క్స్ ఈ వైరుధ్యపు ప్రాధాన్యతను గుర్తించినట్లు మనకు అర్ధమవుతుంది. (ఆండర్సన్ రచన పే 213)..

సామూహిక చైతన్యం, వ్యక్తి స్వతంత్రతల మధ్య ఉన్న గతితార్కిక సంబంధమే మానవ నాగరికత పురోగమనంలో కేంద్ర స్థానాన్ని ఆక్రమించిన సమస్యగా ఉంటుంది. ఈ చైతన్యం పెట్టుబడిదారీ సమాజంలో పరాకాష్టకు చేరుకుంటుంది. మార్క్స్ దృష్టిలో గణ సమాజంలో గణాధిపతి ఉనికిలోకి రావటమే అటువంటి వ్యక్తిగత స్వాతంత్ర్యం ఘనీభవించిందని చెప్పటానికి ఉదాహరణ. ఈ తరహా వ్యక్తిగత స్వాతంత్ర్యం నాటి సమాజ చైతన్య స్థాయికి భిన్నమైనదిగా ఉంటుంది. అయితే ఈ చైతన్యం వ్యక్తీకరణ వ్యక్తిగతంగా కనిపిస్తున్నంత మాత్రాన అది సదరు వ్యక్తికి సంబంధించినదిగా భావించరాదు. ఆ వ్యక్తి ప్రాతినిధ్యం వహిస్తున్న చైతన్యంగానే పరిగణించాలి. ఈ విధంగా చూసినప్పుడు పెట్టుబడిదారీ పూర్వపు సమాజాల్లో వర్గాల ఉనికి, వాటి మధ్య అంతర్గతంగా ఉండే వైరుధ్యం లేవని కొట్టి పారేయటం సాధ్యం కాదు. ఈ అవగాహనకు డె స్టె క్రోయిక్స్ ప్రాచీన గ్రీకు సమాజంలో వర్గ పోరాటం అన్న శీర్షికతో 1989లో రాసిన గ్రంథంలో మరింత మెరుగులు దిద్దుతారు. మార్క్సిస్టు అవగాహనకు సంబంధించిన ఐదు లక్షణాలను పరిగణనలోకి తీసుకుని ప్రాచీన గ్రీకు సమాజానికి సంబంధించినంత వరకు వర్గం అన్న పదాన్ని ఉపయోగించినట్లు క్రోయిక్స్ స్పష్టం చేస్తున్నారు. మొదటి లక్షణం మనిషి సంఘజీవి. అంటే మనిషి కేవలం సమాజంలో మాత్రమే సంపూర్ణంగా అభివృద్ధి చెందగలడు. సమాజంలో మనిషి మౌలిక కర్తవ్యం ఉత్పత్తి క్రమంలో పాల్గొనటం. (పునరుత్పత్తితో సహా). సదరు ఉత్పత్తి క్రమం అనివార్యంగా సామాజిక ఆర్ధిక స్వభావాన్ని కలిగి ఉంటుంది. అందువల్లే వ్యక్తి ఉత్పత్తి క్రమంలో సామాజిక సంబంధాల్లోకి ప్రవేశిస్తాడు. ఇది మూడో లక్షణం. (గ్రీకుతో సహా అన్ని ప్రాచీన సమాజాల్లో) నాగరిక సమాజాల్లో వాస్తవికంగా సామాజిక అవసరాలకు అవసరమైన దానికంటే అదనంగా ఉత్పత్తి జరుగుతుంది ఇది నాల్గో లక్షణం. అటువంటి మిగులు ఉత్పత్తిని కైంకర్యం చేసే క్రమం మొదలై కాలాగుణంగా పుంజుకుంటుంది. ఇది ఐదో లక్షణం. ఇక్కడ క్రోయిక్స్ మాటల్లో మిగులు అంటే “ మనిషి తనంతట తాను వినియోగించుకోలేని శ్రమ ఫలితమే. ఈ మిగులు ఉత్పత్తి ఇతరుల అవసరాలు తీర్చటానికి, ప్రయోజనాలు నెరవేర్చటానికి కేటాయించ బడుతుంది. (క్రోయిక్స్ రచన 35–37 పేజీలు) ప్రాచీన గ్రీకు సమాజానికి సంబంధించిన ఈ మౌలిక లక్షణాలు అన్ని ప్రాచీన సమాజాల వర్గ విశ్లేషణకు కావల్సిన ప్రాతిపదికను ఏర్పాటు చేస్తున్నాయి. ఇదే ప్రయత్నం క్రోయిక్స్ చేశారు. ప్రాచీన గ్రీసులో రైతాంగంపై సాగుతున్న విచ్చలవిడి దోపిడీకి వ్యతిరేకంగా రైతాంగం తిరగబడటానికి, అటువంటి దాష్టీకపు వ్యవస్థలపై ఇతర దేశాలు దాడి చేస్తున్నప్పుడు ప్రేక్షకులుగా చూడటానికి దారితీసింది. అందువల్ల రైతాంగం పాలకవర్గాలకు సహకరించ నిరాకరించటం (ఓ తరహా తిరుగుబాటు) ఈ ప్రాచీన నాగరిక సమాజం పతనం కావటానికి దారితీసిన కారణాల్లో ఒకటిగా ఉంది. ఈ సహాయ నిరాకరణే ప్రాచీన గ్రీసు సమాజంలో వేళ్లూనుకున్న వర్గ వైరుధ్యం.

క్రోయిక్స్ తన పరిశోధనలో పాటించిన విశ్లేషణ పద్ధతి మార్క్స్ తన నోట్స్ లో ప్రస్తావించిన విశ్లేషణా పద్ధతికి అనుగుణంగానే ఉంది. ఈ రెండు రకాల విశ్లేషణలు ఒకే సమాజంలో వేర్వేరు స్థాయిల్లో సమోదయ్యే బహుముఖ చారిత్రక పరిణామాలను అర్ధం చేసుకోవటానికి భూమికను ఏర్పాటు చేస్తున్నాయి. ఉదాహరణకు హెన్రీ మెయిన్ రాసిన ‘వ్యవస్థల తొలి చరిత్ర గురించిన ఉపన్యాసాలు’ అన్న గ్రంథం గురించి మార్క్స్ రాసుకున్న నోటోలో చరిత్ర పూర్వపు సమాజాలను నాగరిక సమాజాలతో పోల్చి చరిత్ర సరళ రేఖగా పురోగమిస్తుందని నిర్ధారించటాన్ని తప్పు పడతారు. దీనికి బదులుగా ఆదిమ సమాజంలోని కమ్యూన్ వ్యవస్థలను, ఆధునిక రైతాంగ కమ్యూన్ వ్యవస్థలను పెట్టుబడిదారీ వ్యవస్థలోని సామాజిక నిర్మాణాలు, కమ్యూన్ నిర్మాణాలతో పోల్చి విశ్లేషించాలని మార్క్స్ ప్రతిపాదించారు. (కేడర్ 1974, పేజి 35). ఈ అంచనా సమాజ పరిణామం గురించి కనీసం మూడు కోణాలను మనముందుకు తెస్తుంది. పెట్టుబడిదారీ పూర్వపు సమాజాల నుండి ఆధునిక సమాజాలకు సాగే పరిణామం

ఏకైక ఆయా వర్గాల పరిణామ క్రమంలో వేర్వేరు రూపాలు తీసుకుంటుందన్న విషయం మొదటిది. పెట్టుబడిదారీ పూర్వపు సమాజాల్లోనే పెట్టుబడిదారీ వ్యవస్థను వ్యతిరేకించే మూలాలు మొదలవుతాయని, అయితే అవి నిర్దిష్ట రూపం తీసుకోవటానికి బాహ్యకారణాల తోడ్పాటు అవసరమవుతుందన్నది రెండో కోణం. వర్గ చైతన్యం సామూహిక వర్గ చైతన్య రూపాన్ని తీసుకోవటానికి ముందు అనివార్యంగా వ్యక్తిగత చైతన్యంగా ఎదగాలన్న షరతేమీ లేదన్నది మూడో కోణం. ఇంకా సూటిగా చెప్పుకోవాలంటే వ్యక్తిగత తత్వాన్ని అధిగమించగలిగితే పెట్టుబడిదారీ పూర్వపు సమాజాల్లోని సంఘ చైతన్యం ఆధునిక రైతాంగ ఉమ్మడి చైతన్యంగా అభివృద్ధి చెందగలుగుతుందన్నది ముఖ్యమైన కోణం.

ఉత్పత్తి దశల గుండా సాగే సమాజ పరిణామం అధ్యయనానికి చారిత్రక భౌతికవాద సూత్రాలు వర్తింప చేసేటప్పుడు మరింత లోతైన పరిశీలన ద్వారానే నిర్ధారణకు రావాలని ఈ చిత్తు ప్రతుల్లో మార్క్స్ క్రోడీకరించుకున్న అంశాల, వాటి ఆధారంగా తన అవగాహనను నిరంతరం తాజా పర్చుకుంటూ వచ్చిన తీరు ద్వారా మనకు అర్థమవుతుంది. అంతర్గత వైరుధ్యాలు, బాహ్య పరిస్థితుల ప్రభావాల మధ్య ఉన్న సంబంధం గురించి మార్క్సిస్టు మానవావరణ శాస్త్రవేత్తలు లేవనెత్తే ప్రశ్నలను సాధారణ సందేహాలుగా కొట్టిపారేసే పరిస్థితి ఉంది. నిజానికి ఈ వైరుధ్యాలే పెట్టుబడిదారీ పూర్వపు సమాజాల్లో పునాదికి ఉపరితలానికి మధ్య ఉన్న పరస్పర సంబంధం గురించి అనేక ప్రశ్నలు ముందుకు తెస్తోంది.

1953లో మౌరిస్ గోడెలీర్ “ ఉత్పత్తి విధానాల గురించిన సిద్ధాంతం ఇంకా నిర్దిష్టత తీసుకోలేదు. బయటికి కనిపించే ఉత్పత్తి సంబంధాల స్వభావం ఆధారంగా సామాజిక సంబంధాలను అంచనా వేయటం సాధ్యం కాదు. సర్వకాల సర్వావస్థల్లోనూ మనుగడలో ఉన్న పునాది, ఉపరితలాల గురించి మార్క్స్ కూలంకషంగా చర్చించలేదనే నిశ్చితాభిప్రాయాన్ని ఇక్కడ చెప్పకతప్పదు. ఉత్పత్తి సంబంధాలు ఫలానా ఉత్పత్తి సంబంధాలు ఫలానా రూపంలో ఫలానా పరిస్థితుల్లో అనివార్యంగా ఫలానా రూపం తీసుకుంటుందని మార్క్స్ ప్రతిపాదించలేదు. ఆయా సమాజ దశల్లో ఉద్భవించే నిర్మాణాల్లోని వ్యత్యాసాలను అనుసరించి ఉత్పత్తి సంబంధాలు వేర్వేరు విధాలుగా నిర్మితమవుతాయన్న విషయాన్ని మార్క్స్ స్పష్టం చేశారు. తెగల నాటి కుటుంబ సంబంధాలు ఉత్పత్తి సంబంధాలు కాదన్న విషయాన్ని స్వయంగా మార్క్స్ స్పష్టం చేశాడంటూ ఆయన మీద ఏ మార్క్సిస్టులు నెపం మోపినా అంగీకరించకూడదు. (గోడెలీర్, 1977, పేజి 3). ఫ్రాన్స్‌కు చెందిన మార్క్సిస్టు మానవవావరణ శాస్త్రవేత్త గోడెలీర్ ఈ విధంగా వ్యాఖ్యానించటం ద్వారా పెట్టుబడిదారీ పూర్వ సమాజాల్లో ఉపరితలం, పునాది మధ్య ఉన్న సంబంధాల గురించిన చర్చ మరోసారి మొదలైంది. సమిష్టిగా భూవినియోగాన్ని, శ్రమ వినియోగాన్ని నియంత్రించే తెగల దశ నాటి కుటుంబ సంబంధాలు అనివార్యంగా పునాదిలో అంతర్భాగమే అన్నదే గోడెలీర్ వ్యాఖ్యకు అర్థంగా పరిగణించాలి. దీన్నే గోడెలీర్ వంశపారంపర్యపు ఉత్పత్తి నమూనాగా నామకరణం చేశారు. ఈ దశలో కుటుంబ బాంధవ్యాలే ఉత్పత్తి, పంపిణీ, వినిమయాలను నియంత్రించటంలో కీలక పాత్ర పోషించాయి.

ప్రచురణకు రాని పెట్టుబడి మొదటి సంపుటాల ప్రతులను అధ్యయనం చేసిన మీల్లస్సోక్స్ అనే మరో రచయిత ఈ విషయాన్ని మరింతగా ధృవీకరిస్తూ ‘కుటుంబ ఆధారిత సమాజాలే ఈ ఉత్పత్తి దశలో మౌలిక కేంద్రాలు. అటువంటి కుటుంబ ఆధారిత సంబంధాలు అనేకం కలిసి సమాజంగా ఆవిర్భవిస్తాయి. అటువంటి సమాజంలో ఇవే కుటుంబ ఆధారిత సంబంధాలు ఉత్పత్తి, సామాజిక పునరుత్పత్తిని నియంత్రిస్తాయి. ప్రత్యేకించి స్థానిక అవసరాల కోసం సాగే ఉత్పత్తిని, దాంతో పాటు నిర్మితమయ్యే ఉత్పత్తి సంబంధాలను నియంత్రిస్తాయి’ అని వ్యాఖ్యానించారు. (1981 రచన నుండి) కుటుంబ సంబంధాల ప్రాతిపదికన ఏర్పడే సమాజాల్లో సామాజిక సారూప్యతతో పాటు మన్నికైన స్వభావం కూడా ఉంటుందన్న మార్క్సిస్టు మానవవావరణ శాస్త్రజ్ఞుల అభిప్రాయాలను ఈ అంచనాలు ప్రభావితం చేసింది. ఇటువంటి సమాజాలు తమ సంతానాన్ని విస్తరించటం ద్వారా మన్నికత్వాన్ని సాధించాయి. అయితే ఇటువంటి విస్తరణతో పాటు సరుకులు ఇచ్చిపుచ్చుకోవటంలో విస్తరించాల్సిన సంబంధాలు మాత్రం ఉత్పత్తి సామర్థ్యానికి లోబడే ఉన్నది. ఇటువంటి సమాజాల్లో స్త్రీ పురుష సంబంధాల్లో మార్పులు సైతం ఆదిమ సంచయానికి దారితీసే భౌతిక పరిస్థితులపై అంటే అధికార వ్యవస్థల ఆధారపడి ఉంటుంది. ఈ అధికార వ్యవస్థల్లో ప్రధానంగా నాయకత్వం స్థానంలో ఉన్న వయోజనులు (పెద్దలు) తమ తమ ప్రయోజనాలకు

అనుగుణంగా స్థానిక తెగలను అజమాయిషీ చేస్తుంటారు. ఈ తెగలతో కూడిన స్థానిక సమాజాల్లో ఓ మౌలిక వైరుధ్యం ఉంది. పైన చెప్పిన విధంగా ఇచ్చిపుచ్చుకునే సంబంధాల ద్వారా ఈ సమాజాలు విస్తరిస్తూ పోయే క్రమంలో స్థానిక తెగ పెద్దల ఆధిపత్యం, దానికి పునాదిగా ఉన్న భౌతిక పరిస్థితులు కృశించుకుపోతూ వచ్చింది. క్రమంగా ఉత్పత్తి, పునరుత్పత్తి వలయాలు వేరవుతాయి. తెగ పెద్దల సేవలు భౌతిక విషయాలు, వనరుల యాజమాన్యం నుండి పెళ్లిళ్లు, ఇతర ఆచార వ్యవహారాలకు పరిమితం అవుతాయి. (మెస్సిలోక్స్, 1981) ఒక సామాజిక నిర్మాణంలో వ్యక్తమయ్యే అంతర్గత వైరుధ్యాల విషయంలో ఈ విశ్లేషణ మార్క్సిస్టు అవగాహనకు అనుగుణంగానే ఉన్నప్పటికీ 1980 దశకం నాటి మార్క్సిస్టులందరి మాదిరిగానే భౌతిక వాస్తవికతకు, సామాజిక వాస్తవికతకు మధ్య ప్రత్యక్ష సంబంధం మీదనే మెస్సిలోక్స్ కూడా దృష్టి కేంద్రీకరించారు. కుటుంబ సంబంధాలు, సామాజిక సంబంధాలు పునాదిలో భాగాలనీ, పెట్టుబడిదారీ పూర్వపు సమాజాల్లో పునాది–ఉపరితలం అని విభజించటం అంత ప్రయోజనకరమైనది కాదన్న అవగాహనకు ఈ విశ్లేషణ దారితీస్తుంది. పునాది–ఉపరితలం అన్న విభజన వ్యక్తిగత ఆస్తి తెరమీదకు రావటంతో మొదలై పెట్టుబడిదారీ వ్యవస్థలో సంపూర్ణరూపం తీసుకుంటుంది. ఈ అవగాహన మరో నిర్ధారణకు కూడా దారితీస్తుంది. పెట్టుబడిదారీ పూర్వపు సమాజాల్లో సామాజిక పునరుత్పత్తే అదనపు విలువను దోపిడీ చేసే మార్గంగా ఉంది అన్నదే ఈ నిర్ధారణ. (సామాజిక పునరుత్పత్తి అంటే సామాజిక అంతరాలు, సాంప్రదాయక అధికారం).

మానవవావరణ శాస్త్రాన్ని మార్క్సిస్టు కోణంలో పరిశోధించే శాస్త్రవేత్తలు 1950 దశకం నుండి ముందుకు తెచ్చిన ఈ అవగాహనను మార్క్స్ రాసుకున్న నోట్స్ ఆధారంగా మరింత పరిపుష్టం చేయవచ్చు. మోర్గాన్ రాసిన పురాతన సమాజం గ్రంథంలో పెట్టుబడిదారీ పూర్వపు సమాజాల్లో అధికారం కేవలం వ్యక్తిగతమైనదనీ, కుటుంబం ఆధారంగా నిర్మితమయినదని సూత్రీకరిస్తారు. ఈ సూత్రీకరణతో మార్క్స్ విభేదిస్తారు. కుటుంబ స్థాయి సంబంధాల్లోని సమానత్వం, గణ సమాజాల్లో సమానత్వం విచ్ఛిన్నమైన ఫలితంగానే కుల వ్యవస్థ ముందుకొచ్చిందన్న మోర్గాన్ సూత్రీకరణతో కూడా మార్క్స్ విభేదిస్తారు.

దీనికి భిన్నంగా మార్క్స్ గణాలను ఆమూర్త (నిగూఢమైన) సామాజిక నిర్మాణం మరియు కుల నిర్మాణంలో భాగమని ప్రతిపాదిస్తారు. (ఇక్కడ మార్క్స్ కులం అన్న పదాన్ని సామాజిక అంతరాలుతో కూడిన నిర్మాణం – నిచ్చెనమెట్ల నిర్మాణం అన్న అర్థంలో ఉపయోగించారు) ఈ రెండూ నిర్దిష్ట భౌతిక వాస్తవాలే. అంటే గణం – ఘనీభవించిన కులం, నిచ్చెన మెట్ల నిర్మాణం, స్వాధీనతలకు మధ్య వైరుధ్యం ఉంది. గణ వ్యవస్థలో సమానత్వ సూత్రం పని చేస్తుంది. కుల వ్యవస్థలో సమానత్వ సూత్రం ఉండదు. ఇదే రెండింటి మధ్య ఉన్న వైరుధ్యం. ఆదిమ సమాజం నుండి నాగరికత దశకు ప్రయాణించే సమాజం సమానత్వంతో కూడిన నిర్దిష్ట గణాల సమూహం దశ నుండి ఆమూర్త గణ సమాజాలు మీదుగా ఘనీభవించిన గణ సమూహాల దశలు దాటి ప్రయాణిస్తుంది. (ఈ దశలోనే ఒక్కో గణం ఒక్కో సామాజిక అస్తిత్వంగా రూపుదిద్దుకుంటుంది) ఆ దశ నుండి మరో దశకు పరిణామం చెందుతుందని మార్క్స్ అర్థం చేసుకున్నట్లు కేడర్ వ్యాఖ్యానిస్తారు. అంటే ప్రతి సమాజంలోనూ రెండు రకాల పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మొదటి పరిణామం కులీనస్వామ్యం ఏర్పాటు. రెండోది కుల వ్యవస్థ. 'సామాజిక సంపద అనేక రెట్లు పెరగటం ఫలితంగా ఆవిర్భవించే వ్యవస్థ కులీన స్వామ్యం. ఈ విధంగా సామాజిక సంపద పోగుపడటం కేవలం ఆయా సమాజాల పరిధిలో జరిగే పరిణామ ఫలితమే కాదు. సమాజానికి వెలపల జరిగే పరిణామాలు – యుద్ధం, ఆక్రమణ వంటివి కూడా ఆయా సమాజాల్లో సంపద పోగుపడటానికి కారణాలవుతాయి. రెండో పరిణామం కులాలు. ఆమూర్త గణ సమాజాల నుండి కులాలు అభివృద్ధి అయ్యాయి. గణ సమాజం దశలో సమానత్వం మౌలిక సూత్రంగా ఉన్న భౌతిక స్థితి నుండి వైదొలగుతాయి. అయితే ప్రతి కులమూ ఓ సమాజంగా ముందుకొచ్చినప్పుడు ఈ గణ సమాజపు దశ నాటి (సమానత్వం) ప్రాతిపదికనే ఆదర్శవంతమైన సమాజంగా చూపించే ప్రయత్నం జరుగుతుంది. నిజానికి ఇవి ఆదర్శవంతమైన సమాజాలు కాదు. అనుసరణీయం కానే కాదు. (కేడర్ 1974)

ఈ విధంగా పెట్టుబడిదారీ పూర్వపు సమాజాల దశ నుండి ఒక్కో సమాజంలో నిచ్చెన మెట్ల వ్యవస్థ అభివృద్ధి కావటం అన్న పరిణామం పునాది – ఉపరితలం మధ్య ఉన్న సంబంధాన్ని అర్థం చేసుకోవటానికి ఉపకరిస్తుందా? ఈ ప్రశ్నకు క్రింది

కారణాల ఆధారంగా సానుకూల సమాధానమే ఇవ్వొచ్చు. పాలక వర్గాలు సమాజంలోని అసమానతలను సమర్ధించుకోవటానికి ప్రయత్నం చేయటంతో ఒక్కో గణం ఆధిపత్య స్వభావాన్ని సంతరించుకుంటుందని మార్క్స్ అభిప్రాయపడ్డారు. మోర్గాన్ గ్రంధాన్ని అధ్యయనం చేసే క్రమంలో రాసుకున్న నోట్స్ లో ప్రాంతాల వారీగా : ఆస్తిపరమైన వ్యత్యాసాలు ఉనికిలోకి రావటంతో ఆయా గణాల్లోని ఐక్యత కాస్తా సభ్యుల మధ్య వైరుధ్యంగా మారింది: పశువులు, భూమితో పాటు బానిసత్వం అభివృద్ధితో పాటు పెట్టుబడి రూపం తీసుకున్న ధనం కూడా కీలకమైన పాత్ర పోషిస్తోంది." అని రాసుకున్నారు. (కేడర్ 1974, పేజీ 74). మోర్గాన్ ప్రతిపాదనకు అదనంగా పశువులు, భూమి, బానిసలను సంపదగా మార్క్స్ జోడించటంతో వివిధ స్థాయిల్లో రూపు దిద్దుకుంటున్న అంతరాలు అసమానంగా ఉంటాయని, ఫలితంగానే గణాల్లో సంఘీభావం ఘనీభవించిపోతాయన్న అవగాహనకు వచ్చినట్లు అర్ధమవుతుంది. వంశపారంపర్య ఆధిపత్యాన్ని అమల్లోకి తేవటానికి గణాలను సైద్ధాంతిక సూత్రంగా ఉపయోగించుకున్నాయన్న నిర్ధారణకు రావటానికి ఈ సమాచారం దోహదం చేస్తుంది.

ఈ అవగాహన ప్రకారం పెట్టుబడిదారీ సంబంధాలు గణ సమాజాలను ఘనీభవింపచేసినట్లే కులం వ్యవస్థ ఘనీభవించటానికి దోహదం చేసిందా అన్న ప్రశ్న కూడా మనం వేసుకోవచ్చు. అవును అంటే ఈ తరహా ఘనీభవించిన పెట్టుబడిదారీ పూర్వపు సమాజాల్లోని సామాజిక నిర్మాణాలు పెట్టుబడిదారీ వ్యవస్థలోనూ ఉన్నాయని చెప్తోందా? ఈ ప్రశ్నలకు ఇచ్చే సమాధానం ఇప్పటి వరకు మార్క్సిస్టు మేధావులు, పరిశోధకులు ఇచ్చిన సమాధానం కంటే చాలా సంక్లిష్టమైనదని చెప్పటానికి సందేహించనక్కర్లేదు. మోర్గాన్ రచన గురించి మార్క్స్ రాసుకున్న నోట్స్ పరిశీలిస్తే వర్గ సంబంధాలు అభివృద్ధి చెందే క్రమంలో ఘనీభవించిన కుల వ్యవస్థ అనేక పరస్పర సంబంధాల్లో వ్యక్తమవుతుందన్న అంచనాకు రావచ్చు. అటువంటి రూపాల్లో కోశాంబి చెప్పినట్లు ఆధిపత్య కుల వ్యవస్థ నిర్మాణాన్ని లొంగదీసుకోవటం ద్వారా పరిపాలన సాగించేందుకు ఆధిపత్య వ్యవస్థలు వాడుకుంటున్నాయన్న అంచనా మొదటిది. (1965 నాటి కోశాంబి రచన నుండి). ఆధునిక శ్రమ విభజన కాలంలో బ్రాహ్మణాధిపత్యంతో కూడిన అగ్ర కుల వ్యవస్థలు తమ ప్రాభవాన్ని కోల్పోయినప్పటికీ పెట్టుబడిదారీ వ్యవస్థలో సామాజిక పునరుత్పత్తి కొనసాగించటానికి ఈ సంబంధాల ఉనికిని కొనసాగించటం, వినియోగించుకోవటం ఓ ముఖ్యమైన షరతుగా ఉంది. ఈ భావజాలం పెట్టుబడిదారీ వ్యవస్థలో సంపద కేంద్రీకరణను కొనసాగించే క్రమానికి చట్టబద్ధత సంపాదించటానికీ, ఈ క్రమాన్ని సామాజీకరించటానికి ఉపయోగించుకుంటున్నారు. రెండో విషయం రూపు దిద్దుకుంటున్న సామాజిక వర్గాల ఆధిపత్యాన్ని కొనసాగించటానికి పాతకాలపు సామాజిక నిర్మాణాలను వినియోగించుకోవటం. ఇక్కడ కులాన్ని ఓ సాధారణమైన సామాజిక నిర్మాణంగా పరిగణించటం ఆచరణలో కనిపిస్తున్న నూతన తరహా నిచ్చెనమెట్ల నిర్మాణానికి భిన్నమైనదిగా ఉంటుంది. ఇక్కడ ఘనీభవించిన కుల వ్యవస్థ లాభాల సంచయానికి కావల్సిన విధంగా సామాజిక పునరుత్పత్తి సంబంధాల పాత్ర పోషించినప్పటికీ భారతీయ సమాజంలో కనిపించే శ్రమ విభజన కేవలం కులవ్యవస్థకు పరిమితమైనది కాదు.

ఇక్కడ మార్క్స్ ప్రస్తావించిన నిట్టనిలువు మరియు సమాంతర స్వభావంతో కూడిన సంబంధాలు మరియు ఈ రెండింటి మధ్య ఉన్న పరస్పర సంబంధం గురించి తెలుసుకోవటం అవసరం. గణ వ్యవస్థ ఉనికితో తర్వాతి కాలంలో కూడా మనుగడ సాగించగల సంఘీభావ ధోరణులు ఉద్భవిస్తాయి. (సంఘీభావం సమాంతర స్వభావం కలిగినది) దీనికి భిన్నంగా సామాజిక తరగతుల ఆవిర్భావం నిచ్చెనమెట్ల స్వభావాన్ని కలిగి ఉంటుంది. కుల సంఘీభావం ద్వారా ద్వంద్వ ఆధిపత్యాలు రాజకీయ నిర్మాణాలు, ప్రతిఘటనోద్యమాల మీద ప్రభావం చూపుతున్నాయి. మార్క్స్ అభిప్రాయపడినట్లు ఉపరితలం కేవలం ఆధిపత్య వర్గాల స్వభావాన్ని కాకతాళీయంగా ప్రతిబింబించేది కాదు. ఇది గతితార్కిక స్వభావాన్ని కలిగి ఉంటుంది. మారిన సామాజిక నిర్మాణంలో పాతకాలపు సాంస్కృతిక సంబంధాలను జొప్పించే సాత్విక పద్ధతే ఇది. ఇక్కడ ఆర్థిక ఉపరితలంతో పాటు రాజ్యాంగ యంత్ర సంబంధమైన, న్యాయ సంబంధమైన ఉపరితలం గురించిన చర్చ జరిగింది. హెన్రీ మెయిన్ రచనపై రాసుకున్న నోట్స్ లో మార్క్స్ గ్రామీణ సమాజంలో వివిధ సామాజిక తరగతుల మధ్య తలెత్తే పరస్పర విరుద్ధ స్వభావాల గురించి వివరంగా ప్రస్తావించారు. అదే సమయంలో మార్క్స్ ప్రస్తావించిన

సమూహం, సమాజం రాజకీయ సమూహం మాత్రమే కాదు. న్యాయపరమైన సమూహం కూడా. సాత్విక పద్ధతుల్లో దీనికి సంబంధించిన ఆలోచనలు, అభిప్రాయాలు, నిర్ధారణలు ప్రజల్లోకి జొప్పించబడతాయి. దీన్నే సైద్ధాంతిక క్రమం అని నిర్ధారించుకోవచ్చు. అందువల్లనే ఈ సమాజాల్లో పరస్పర విరుద్ధ ప్రయోజనాలు అన్నప్పుడు అవి ఉమ్మడి ప్రయోజనాలు వ్యక్తిగత ప్రయోజనాల మధ్య ఉన్న వైరుధ్యం కావచ్చు. పట్టణ గ్రామీణ ప్రాంతాల మధ్య ఉన్న వైరుధ్యం కావచ్చు. లేదా మరే రకమైన వైరుధ్యమైనా కావచ్చు. నిర్దిష్ట శ్రమ నైపుణ్యాలు పెరిగే కొద్దీ, ఒక్కో సామాజిక వర్గం రూపొందే కొద్దీ ఈ వైరుధ్యాలు వాటితో సహజీవనం సాగిస్తూ వస్తాయి. ప్రతి సామూహిక అస్తిత్వాల్లోనూ ఈ లక్షణాలు అంతర్లీనంగా కొనసాగుతూ వస్తాయి. ఈ క్రమంలో ఓ వైపున తమలో తాము పరస్పర సంబంధాల్లోకి ప్రవేశించటమే కాక సమాజంతో కూడా తమదైన సంబంధాల్లో ప్రవేశిస్తాయి. ఈ విధంగానే ఓ వైపున ఆవిర్భవిస్తున్న రాజకీయ సమూహాలు మరోవైపున సామాజిక తరగతుల మధ్య గతితార్కిక సంబంధాలు నెలకొంటాయి. దీన్నే మార్క్స్ ప్రతి వ్యక్తి స్వాతంత్ర్యమైనా ఎండమావే. ఎందుకంటే ఏ వ్యక్తికీ వర్గం బయట తనదైన స్వతంత్రత ఉండదు.

ఈ రకమైన సంబంధాలు ఆస్తి పంపిణీ, నియంత్రణల ద్వారానే నిర్మితమవుతాయి. ఈ రకమైన వ్యవస్థలు కుటుంబ వ్యవస్థ బయట ప్రత్యేకించి రాజ్యాంగ యంత్రం ద్వారా ఉనికిలోకి వస్తాయి. సార్వభౌమత్వం అన్న భావనే అమూర్త భావన అని మార్క్స్ ప్రతిపాదిస్తారు. రాజ్యాంగ యంత్రం బయటికి మాత్రమే స్వతంత్రమైనదిగా కనిపిస్తుంది. ఆచరణలో అది ఓ వర్గపు స్వాతంత్ర్యాన్ని, వర్గతత్వాన్ని ప్రతిబింబిస్తుంది. హెన్రీ మెయిన్ రచనలపై తాను రాసుకున్న నోట్స్ లో మార్క్స్ లో ఆధిపత్య స్వభావం కలిగిన సార్వభౌమత్వం అన్న భావన గురించి విపులంగా చర్చిస్తారు. ఇది అమూర్త భావన అనీ, సార్వభౌమాధికారి అంటే సాధారణ జనం కంటే భిన్నమైనవాడిగా ఉండాలన్న భావనేననీ ప్రతిపాదిస్తారు. అదే సమయంలో ఆ సార్వభౌమత్వం కేవలం బల ప్రయోగం పైనే ఆధారపడి ఉండదనీ, తమ మాట నెగ్గించుకోవటానికి భావజాలం, నైతికత వంటి అస్త్రాలు కూడా ప్రయోగిస్తుందనీ ప్రతిపాదిస్తారు. అంటే రాజ్యాంగ యంత్రపు నైతిక అధికారం సదరు రాజ్యాంగ యంత్రం ఆవిర్భావానికి గల భౌతిక పునాదికంటే భిన్నమైనదిగా ఈ సార్వభౌమత్వపు అమూర్త భావన వ్యక్తమవుతుంది. అంటే భౌతికంగా కనిపించే పాలకవర్గం కంటే భిన్నమైనదిగా ఉంటుంది. తమ బల ప్రయోగాన్ని కప్పిపుచ్చుకునేందుకు మతం, నైతికత, సిద్ధాంతాలను అడ్డు పెట్టుకునే రాచరికాల విషయంలో కూడా ఇది అక్షరాలా నిజం. తద్వారా రాజ్యాంగ యంత్రపు నైతిక ఆధిపత్యం అన్న మెయిన్ భావనను మార్క్స్ తిరస్కరిస్తాడు. తర్వాత ఈ భావననే ఆంటోనియో గ్రాంస్కీ మరింత వివరంగా చర్చిస్తారు.

నిర్దిష్టత నుండి అమూర్తతను వేరు చేసేందుకు మార్క్స్ అనుసరించిన పద్ధతి సామాజిక రాజకీయ ఆర్థిక వ్యవస్థల మధ్య ఉన్న వ్యత్యాసాలు, ప్రత్యేకతలు వైరుధ్యాలను అధ్యయనం చేయటానికి ఎంతగానో ఉపకరిస్తుంది. సామాజిక రాజకీయ ఆర్థిక అధికారానికి పునాదిగా ఉన్న బూర్జువా వర్గం తన దాష్టీకాన్ని ప్రదర్శించానికి ఉపయోగించే బలప్రయోగానికి, సంక్లిష్టమైన చట్టాలు, మతం, నైకతికల ద్వారా విశాల జన బాహుళ్యాన్ని అదుపులో ఉంచటానికి రాజ్యాంగ యంత్రం చేసే ప్రయత్నానికి మధ్య వైరుధ్యం ఉంటుంది. రాజ్యాంగ యంత్రపు సాపేక్ష స్వయంప్రతిపత్తిని మార్మికమైన వ్యవస్థగా మార్చే ప్రయత్నాలను ఆయా నిర్దిష్ట సందర్భాలకు అనుగుణంగా అధ్యయనం చేయటం ఉద్యమ సన్నాహాల్లో ఓ కీలకమైన కర్తవ్యంగా ఉంటుంది. ఒక్కో వర్గంలోనే సమిష్టి తత్వాలు, స్వభావాలు గురించి ముందరి పేజీల్లో చర్చించుకున్న నేపథ్యంలో ఈ ప్రతిపాదన అస్తిత్వాలు, వాటి స్వభావాలు, అమూర్త సార్వభౌమత్వాన్ని మార్మికమైన భావనగా మార్చటంలో వాటి పాత్ర గురించి అధ్యయనం చేయటంలో కీలకమైన ప్రశ్నలను ముందుకు తెస్తుంది. వర్గాలు రూపొందటంలో సమాంతర పరిణామాలు చూపించే ప్రభావంపైనే ఆయా అస్తిత్వాల లక్షణం, స్వభావం ఆధారపడి ఉంటుంది. ఇంటి పని చేసే వాళ్లల్లో అత్యధికులు మహిళలే ఎందుకు ఉంటారు? పారిశుద్ధ్య కార్మికుల్లో అత్యధికులు అట్టడుగు కులాలకు చెందిన వాళ్లే ఎందుకు ఉంటారు ? దళితుల్లోనే అత్యధికులు వ్యవసాయ కార్మికులుగా ఎందుకు ఉంటారు వంటి సమకాలీన చర్చలను ఈ నేపథ్యంలో పరిశీలించాల్సి ఉంది. ఇది

మొదటి ప్రశ్న. అస్తిత్వాలు (అమూర్త సమిష్టి తత్వాలు) వర్గ చైతన్యం అభివృద్ధి రూపొందే క్రమాన్ని మరింత లోతుగా అధ్యయనం చేయాలి. కేవలం వర్గానికి అస్తిత్వానికి మధ్య పోటీకి దీన్ని పరిమితం చేయకూడదు. ఇది రెండో ప్రశ్న. ఇక్కడ అస్తిత్వం స్వతంత్ర ఉనికిని కలిగినది కాదు. సామాజిక ఉత్పత్తి సంబంధాల్లో మార్పులు తేవటంలో ఈ అస్తిత్వాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. అందువల్ల ఈ అస్తిత్వాల భౌతిక వాస్తవికతకు అమూర్త రాజకీయ వ్యక్తీకరణలకు మధ్య ఉన్న గతితార్కిక సంబంధాలపైనే ఆయా అస్తిత్వాల లక్షణాలు, స్వభావాలు ఆధారపడి ఉంటాయి. మెయిన్ రచన నుండి రాసుకున్న నోట్స్ లో మార్క్స్ వర్గాలు లేదా సమిష్టి స్వభావం ఉన్న సమూహాల ప్రయోజనాలు, మొత్తం సామాజిక అవగాహనల మధ్య ఉన్న వైరుధ్యాన్ని, ప్రత్యేకించి రాజ్యాంగ యంత్రంతో పోల్చి చూసినప్పుడు కనిపించే వైరుధ్యాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తారు. అంటే కార్మికవర్గంలోనే అంతర్గతంగా ఉన్న వైరుధ్యాలను పరిష్కరించాలంటే కార్మిక వర్గంలోనే ఉన్న వేర్వేరు తరగతుల ప్రయోజనాలను సమిష్టి ప్రయోజనాలు ప్రతిబింబించేవిగా ఉండాలి. ఆయా తరగతుల ప్రత్యేక అవసరాలను కూడా తమ డిమాండ్లలో ప్రతిబింబించాలి. ఈ కర్తవ్యాన్ని చేపట్టాలంటే అస్తిత్వాలను ప్రజాతంత్రీకరించటమే కాక వర్గ సంఘాల్లో సామాజిక శక్తులను ఇముడ్చుకునే ప్రయత్నం కూడా జరగాలి. కార్మికవర్గంలోనే వివక్ష ఎందుర్కొంటున్న తరగతుల నుండి నాయకత్వాన్ని అభివృద్ధి చేయటం మరింత ప్రాధాన్యత కలిగిన కర్తవ్యంగా ఉంటుంది. కార్మికవర్గ చైతన్యం కేవలం ఆర్థికపరమైన కోర్కెల సాధనకే పరిమితమైతే మనం అనుకుంటున్న కార్మికవర్గ చైతన్యం వేళ్లూనుకోదు. పెట్టుబడిదారీ వ్యవస్థ సామాజిక పునరుత్పత్తి క్రమాన్ని పెట్టుబడి సంచయాన్ని ముందుకు తీసుకెళ్లే క్రమంలో ఎదురయ్యే అనుభవాల నేపథ్యంలో కార్మికవర్గ చైతన్యాన్ని మరింత రాటు దేల్చాలి. మరో మాటగా చెప్పాలంటే పెట్టుబడిదారీ విధానపు వేర్వేరు వ్యక్తీకరణలు కార్మికవర్గంలో వేర్వేరు చైతన్యాలను పెంపొదిస్తాయి. ఆయా చైతన్యాన్ని సవాలు చేసే పరిస్థితులను కూడా ముందుకు తెస్తాయి. ఈ వైవిధ్యాన్ని అధ్యయనం చేయటానికి కావల్సిన ఆయుధాలను మానవవావరణ శాస్త్రంపై మార్క్స్ నోట్స్ అన్న గ్రంథం మనకందిస్తుంది. ■

Source:: కొందూరి వీరయ్య గారు చేసిన ఈ అనువాదం “భారతదేశ చరిత్ర–మార్క్సిస్టు అవగాహన “అన్న పుస్తకం నుండి సేకరించబడింది

## తన రచనల కంటే ఎంతో గొప్పవాడు!

చరిత్రలోనివీ, ప్రకృతి శాస్త్రంలోనివీ, తాత్విక సిద్ధాంతాల లోనివీ వాస్తవాలు నమ్మశక్యం గానంత విస్తారంగా ఆయన మెదడులో వుండినాయి. యేండ్ల తరబడి సాగిన బౌద్ధిక కృషిలో ఆయన సేకరించిన జ్ఞానాన్నీ, గమనించిన విషయాలనూ ఉపయెగించుకోవడంలో ఆయనకు అసాధారణమైన ప్రజ్ఞ వుండింది. యెప్పుడు యే విషయం మీద ఆయన్ను ప్రశ్న అడిగినా, అత్యంత సవివరమైన జవాబు మనకు లభించగలదు, దాని వెంట సార్వత్రికంగా వర్తించే తాత్విక అభిప్రాయాలు కూడా యెప్పుడూ వుంటాయి. ఇంజను ఆడుతూ రేవులో నిలిచి వుండే యుద్ధ నౌకలాంటిది ఆయన మెదడు – యే ఆలోచనా రంగంలోకైనా సరే బయలుదేరడానికి అది యెప్పుడూ సిద్ధంగా వుంటుంది.

అచ్చెరువు కలిగించే శక్తి, గొప్ప జ్ఞానమూ గల మేధ “పెట్టుబడి”లో కనపడుతుందనడంలో సందేహం లేదు. కానీ నా దృష్టిలో, మార్క్సుతో సన్నిహిత పరిచయం గల వాళ్లందరి దృష్టిలో లాగే, “పెట్టుబడి”లో గానీ, ఆయన రచనల్లో దేనిలో గానీ, ఆయన మేధా పరిమాణం గానీ, జ్ఞాన విస్తృతి గానీ పూర్తిగా వెల్లడి కాదు. ఆయన రచనల కంటె ఆయన యెంతో గొప్పవాడు.


**– పాల్ లఫార్గే**

# ఇక, మార్క్సు మనకు మరింత చేరువ!



- హెచ్చార్కె

"మార్క్సిజం పందొమ్మిదో శతాబ్ది ఆలోచనల నీళ్ళలో చేప, ఆ నీళ్ళకు బయట అది శ్వాసించలేదు" అని ప్రముఖ ఉత్తరాధునిక మేధావి మిషెల్ ఫుకో అనేశాడు. ఫుకో మార్గంలో నడిచాడని పేరున్న ఎడ్వర్డ్ సయీద్ తన సుప్రసిద్ధ సిద్ధాంత గ్రంథం 'ఓరియెంటలిజం" లో... మార్క్స్ ఆలోచనలు ఐరోపా కేంద్రక మనీ, తూర్పు దేశాలపై అయనది 'ఓరియెంటలిస్టు' దృక్పథ మనీ అన్నాడు. ('ఓరియెంటలిస్టు' దృక్పథ మంటే తూర్పు దేశాల మీద పాశ్చాత్యుల దృక్పథం).




ఆ ఇద్దరి మాటలూ పాక్షిక సత్యాలే. అవి ఎలా పాక్షికాలో నిరూపించే పుస్తకం కెవిన్ బి. ఆండర్సన్ "మార్క్స్ ఎట్ ది మార్జిన్స్'. ఈ పుస్తకంలో ఆండర్సన్... మార్క్స్ లో మరో కోణం చూపించాడు. ఈ మరో కోణం వల్ల మార్క్స్... స్థలం, కాలం రెండింటి రీత్యా... మనకు మరింత చేరువ అవుతాడు.

స్థలం ఎలాగంటే... మార్క్సు హిందూదేశం, రష్యా వంటి తూర్పు దేశాల ప్రత్యేకతలను తగినంతగా పట్టించుకోలేదని, పట్టించుకున్నా ఒక యూరోపియన్ గా తెలిసీ తెలియని తూష్ణీభావంతోనే పట్టించుకున్నాడని మునుపటి ఒక అభిప్రాయం ఆండర్సన్ పుస్తకంతో తొలగిపోతుంది. మార్క్సు ఈ దేశాల గురించి, వీటి చరిత్ర, వర్తమానాల గురించి మార్క్సు పట్టించుకున్నాడు. మనకు మనం ఆలోచించుకోడానికి మంచి దినుసులెన్నో అందించాడు.

రెండో అంశం కాలం. మార్క్స్ తన కాలానికి బాగా స్పష్టత ఉన్న వర్గాలు, వర్గపోరాటాల గురించే ఆలోచించాడని, దరిమిలా చారిత్రక ప్రగతిలో, విప్లవాల్లో కార్మిక వర్గం పాత్రను తప్ప మరిదేన్నీ చూడలేదని మరొక అభియోగం. కాని, ఐర్లాండ్, పోలెండ్, ఇండియా వంటి దేశాల్లో జాతి విముక్తి పోరాటాల్ని, అమెరికాలో బానిసత్వ-వ్యతిరేక పోరాటాన్ని... మార్క్సు లోతుగా అధ్యయనం చేశాడు. చారిత్రక పురోగతిలో, శ్రామిక వర్గ విముక్తిలో ఆ పోరాటాల ప్రాముఖ్యాన్ని విశ్లేషించాడు. నిన్న మొన్నటి వరకు గ్లోబ్ అంతటా కళపెళలాడి, నేటికీ రగులు తున్న జాతీయ విముక్తి కాంక్షలపై ఈనాడు మనం స్వయంగా ఆలోచించడానికి ఆండర్సన్ పుస్తకం బాగా తోడ్పడుతుంది. అమెరికాలో నల్లజాతి ప్రజల కష్టాలు ఇంకా వైదొలగలేదు. ఇండియాలో కుల వివక్ష కూడా అలాంటిదే.

మార్క్స్ మీద మరొక అభియోగం కూడా ఉంది. ఆయన ఆలోచనల్లో చారిత్రాక చలనం పూర్తిగా ఏక-రేఖగా (యునిలినియర్ గా) ఉంటుందని విమర్శ. మార్క్స్ ప్రపంచ చరిత్ర గతిని ప్రాచీనత, బానిసయుగం, (కొన్ని చోట్ల) ఆసియా సరళి, భూస్వామ్యం(ఫ్యూడల్), పెట్టుబడిదారీ అని ఒకే రేఖలో (యునిలినియర్ గా) భావించాడని, కాని చరిత్ర అలా ఒకే రేఖలో సాగదని మార్క్స్ మీద విమర్శ ఉంది. అది నిజం కాదు మార్క్స్ అలా ఏక రేఖకు భిన్నమైన చారిత్రక రేఖలను కూడా సూచించాడని ఆండర్సన్ ఈ పుస్తకంలో చూపించారు.

అలాగని, మార్క్స్ మీద మిషెల్ ఫుకో, ఎడ్వర్డ్ సయీద్ తదితర మేధావుల అభియోగాల్ని ఆండర్సన్ పూర్తిగా త్రోసి రాజనడు. వాళ్లకు తెలిసిన మార్క్సులో ఆ ఛాయలున్నది నిజమే నంటాడు. కాని, వాళ్ళకు తెలియని మార్క్సు కూడా ఉన్నాడని అంటాడు. ఊరక అనడం కాదు. రెండో ఎడిషన్లో సుమారు మూడొందల పేజీలున్న ఈ పుస్తకం 'మార్క్స్ ఎట్ ది మార్జిన్స్'

లో ఆ మాటను నిరూపించాడు. నిరూపించే క్రమంలో ఆండర్సన్ ఎక్కడా పిడివాదానికి లోను కాలేదు. 'ఆయ్, మా మార్క్స్‌ని అట్టా అంటారా' అని విమర్శకుల మీద ఒంటికాలి మీద లేవలేదు. కమ్యూనిస్టు మేనిఫెస్టో కాలపు మార్క్స్‌లో, ఆ తరువాత కూడా కొంత కాలం ఆయన రచనల్లో కాస్త 'యూరోపా కేంద్రకత్వం', ఏక-రేఖ చరిత్ర గతి ఉన్నాయని ఆండర్సన్ అంగీకరిస్తాడు. తరువాతి కాలంలో, ముఖ్యంగా తన స్వస్థలం నుంచి బహిష్కృతుడై లండన్ లో ఆశ్రయం తీసుకుని, ఆమరణాంతం జీవించిన కాలంలో మార్క్స్ బహు-రేఖా (మల్టీలినియర్) చరిత్ర చలనాన్ని గుర్తించాడు. దాని విస్తృతిని, పరిమితిని కూడా గుర్తించాడు. తన ఆలోచనలకు పదును పెట్టాడు.

ఆ కోవలో సాగిన మార్క్స్ ఆలోచనలు, రచనలు ఇటీవలి వరకు వెలుగు చూడలేదు. స్వయంగా 'పెట్టుబడి' ఫ్రెంచ్ అనువాద ప్రక్రియలో కల్పించుకుని, మార్క్స్ వెలిబుచ్చిన అభిప్రాయాల వంటివి కూడా లోకానికి తెలిసి రాలేదు. ఆయా రచనలను, ఆయన వదిలి వెళ్లిన నోట్సును, ఆ కాలపు పలువురు మేధావులకు ఆయన రాసిన ఉత్తరాలను, చదివిన పుస్తకాల నుంచి ఎత్తి రాసుకుంటూ మధ్యలో ఆయన రాసుకున్న తన మాటలను... అన్నిటినీ కలిపి చూస్తే... మనకు కొత్తగా తెలిసి వచ్చే మార్క్స్ భలే అబ్బుర పరుస్తాడు. ఇటీవలి మనకు చాల చేరువగా కనిపిస్తాడు. మార్క్స్ మీద, మార్క్సిజం మీద మనకు ఏర్పడే ఈ కొత్త దృష్టే ఆండర్సన్ పుస్తకం ప్రత్యేకత. అదే ఈ పుస్తక పఠనం వల్ల ఒనగూడే ప్రత్యేక ప్రయోజనం.

ఆండర్సన్ పుస్తకం పేరు 'మార్క్స్ ఎట్ ది మార్జిన్స్'. అంటే 'ఉపాంతాలలో మార్క్స్'. జాతీయ విముక్తి పోరాటాలు, బానిసత్వ వ్యతిరేక పోరాటాలు, వలసవాద వ్యతిరేక పోరాటాలు, స్త్రీ విముక్తి పోరాటాలు... ఇవన్నీ వర్గపోరాటానికి ఉపాంతాలే (మార్జిన్స్) అవుతాయి. అందరికీ తెలిసిన మార్క్సిజం ప్రకారం వర్గపోరాటమే మానవ చరిత్ర పురోగతికి కేంద్ర బిందువు. మిగిలినవన్నీ మార్జినల్ (ఉపాంతాలు). అది సరైందే గాని, ఒక్కోసారి ఆ ఉపాంత పోరాటాలే కేంద్ర విషయాలవుతాయి. వాటిని పరిష్కరించకుండా, మౌలిక కేంద్ర విషయమైన వర్గపోరాటం పదునెక్కదు, ముందుకు సాగదు. మార్క్స్ ఆలోచనల్లో ఆయా ఉపాంత విషయాలకు లభించిన ప్రాముఖ్యం మీద వెలుగు ప్రసరించడమే ఈ పుస్తకం ఉద్దేశం. అందుకే దీనికి ఆ టైటిల్.

అంతే కాదు. మరో విధంగా కూడా ఈ టైటిల్ సమర్థనీయ మంటాడు కెవిన్ ఆండర్సన్. మార్క్స్ జర్మనీ నుంచి బహిష్కృతుడై 1849 లో లండన్ వెళ్లిపోవలసి వచ్చింది. ఇక, 1883లో ఆఖరి శ్వాస వదిలే వరకు లండన్ లోనే జీవించాడు. పాశ్చాత్య బుద్ధిజీవుల ప్రపంచంలో మార్క్స్ మార్జినల్ స్థితిలో, ఒక కాందిశీకుడిగానే జీవించాడని ప్రముఖ పోస్ట్ మోడర్న్ తత్వవేత్త జాక్విస్ డెరీడా వ్యాఖ్యానించాడు. "మార్క్స్ మన మధ్య ఒక ఇమ్మిగ్రాంట్ (వలస వచ్చిన మనిషి) గానే జీవించాడు. కీర్తించదగిన, పవిత్రమైన, శప్తుడైన, అయినా రహస్యమైన ఇమ్మిగ్రాంట్ గానే ఆయన జీవించాడు" అనే డెరీడా మాట లండన్ లో మార్క్స్ ప్రవాస జీవితానికి చక్కగా నప్పుతుంది. అయితే, దాని వల్ల మరొక ప్రయోజనం ఒనగూడింది. ఆనాడు లండన్ అంతర్జాతీయ రాజకీయార్థిక చలనానికి కేంద్ర బిందువు. అలాంటి చోటు నుంచి, ఇంగ్లీషు పార్లమెంటు పనులను దగ్గరగా చూస్తూ మార్క్స్ పని చేశాడు. దీని వల్ల ఘటనలను పూర్తి భౌగళిక దృష్టితో చూడ్డానికి వీలయ్యింది. ఆండర్సన్ పుస్తకంలో ప్రస్తావించే రచనలు, ఆలోచనలు దాదాపు అన్నీ ఈ కాలానికి చెందినవే. ఉపాంతాలు (మార్జిన్స్) అనే మాట పుస్తకంలో ప్రస్తావించిన ఆలోచనలకే కాదు, ఆ ఆలోచనల సమయంలో మార్క్స్ జీవితానికి కూడా వర్తిస్తాయి.

'న్యూయార్క్ ట్రిబ్యూన్' పత్రికకు రాసిన వాటిలో కొన్ని వ్యాసాలూ నివేదికలు, 1879-82 కాలంలో తన అధ్యయనంలో భాగంగా మార్క్స్ రాసుకున్న నోట్సు నిన్న మొన్నటి వరకు ప్రపంచానికి పెద్దగా తెలియవు. నోట్సులో కొంత భాగం అసలింతవరకు అచ్చు కాలేదు. అలాంటివన్నీ 'మార్క్స్-ఎంగెల్స్ గెజాంట్ ఆస్గాబ్' (M.E.G.A) సంపుటాల్లో మెల్లమెల్లగా వెలుగు చూస్తున్నాయి. వీటిలో మార్క్స్ తన జీవితం చివరి భాగంలో పరిశీలించిన ఇండియా, ఇండొనీషియా, అల్జీరియా, పోలండ్, ఐర్లాండ్ జాతీయ విముక్తి పోరాటాలు, అమెరికాలో బానిసత్వ వ్యతిరేక పోరాటం... ఇలా పెట్టుబడిదారీయేతర (నాన్ కేపిటలిస్ట్), పాశ్చాత్యేతర (నాన్ వెస్టర్న్) సమాజాలపై లోతైన విశ్లేషణలు దొరుకుతాయి.

రష్యా అప్పటికి మౌలికంగా వ్యావసాయిక దేశం. ఆ

వ్యవసాయం కూడా%ా% మునుపటి ఇంగ్లాండ్, ఫ్రాన్స్ వంటి దేశాల మాదిరి భూస్వామ్యం (ఫ్యూడల్) కాదు. ఒక రకమైన ఊరుమ్మడి కమ్యూన్ పద్ధతిలో రైతులు వ్యవసాయం చేశారు. ఈ కమ్యూన్ వ్యవస్థను పరిశీలించాక మార్క్సు చరిత్ర పురోగతికి సంబంధించి తన దృక్పథాన్ని కొం త మార్చుకున్నట్టు కనిపిస్తుంది. రష్యాలో పెట్టుబడిదారీ విధానం నెలకొనే వరకు ఆ దేశంలో విప్లవం ఆగనవసరం లేదని మార్క్సు అభిప్రాయపడ్డాడు. ఆ కమ్యూన్ వ్యవస్థ పునాది మీదనే రష్యా కమ్యూనిజం దిశగా పయనించవచ్చని భావించాడు. అయితే, మిగతా పాశ్చాత్య దేశాల్లో కార్మిక వర్గం సోషలిస్టు విప్లవం సాధించే క్రమంలోనే ఇది సాధ్యమవుతుందన్నాడు.

మరొక మాటలో చెప్పాలంటే, మిగతా ప్రపంచంలో కార్మిక వర్గం విజయవంతంగా పురోగమించే కొద్దీ... రష్యా, ఇండియా వంటి దేశాల్లో పెట్టుబడిదారీ విధానం నెలకొని, కూలిపోయే ఏక–రేఖా చలనానికి భిన్నంగా... పాత కమ్యూన్ వ్యవస్థ నుంచి నేరుగా కమ్యూనిజం వైపు నడవడం సాధ్యమేనన్నాడు. ఆదిమ–బానిస–భూస్వామ్య– పెట్టుబడిదారీ–సోషలిస్ట్ దశల చలన క్రమం అలాగే సాగాల్సిన ఆవసరం లేదని, తూర్పు దేశాలు తమదైన మార్గంలో... పెట్టుబడిదారీ విధానం అనే దశతో పని లేకుండా ముందుకు పోవచ్చని అభిప్రాయపడ్డాడు.

భవిష్యత్తులో రానున్న దశలే కాదు, ఆయా సమాజాలు కడచి వచ్చిన దశల విషయంలోనూ ఈ తేడా ఉన్నట్లు మార్క్సు భావించాడు. పశ్చిమ దేశాలు భూస్వామ్యానికి ముందు బానిస వ్యవస్థను, దానికి ముందు ప్రాచీన (ఏన్షియెంట్) దశను చవి చూశాయి. రష్యా, ఇండియా వంటి దేశాల్లో బానిస వ్యవస్థ అనే దశ లేదు. దానికి బదులు ఈ దేశాల్లో ఏసియాటిక్ ఉత్పత్తి విధానం కనిపిస్తుంది. ఒకరకం ఊరుమ్మడి సేద్యాలు, ఊరుమ్మడి ఆస్తులే గాని వ్యక్తిగత ఆస్తి, వ్యక్తిగత కమతాల సేద్యం... వలసవాదులు బలవంతాన ప్రవేశపెట్టే వరకు... లేవు.

అంటే గత చరిత్ర, భవిష్యత్ గమనం... ఎలా చూసినా ప్రపంచమంతా ఒకే విధంగా లేదు, ఒకే విధంగా ఉండక్కర్లేదు అన్నదే మార్క్సు తన నోట్స్ లో, జర్నలిస్టిక్ రచనల్లో, ఉత్తరాల్లో పేర్కొన్న విశేషం.

ట్రిబ్యూన్ కు రాసిన మొదటి రచనల్లో మార్క్సు "ఏ ప్రతిఘటన లేకుండా బయటి నుంచి దండయాత్రలకు గురికావడం" తప్ప "ఇండియాకు ఒక చరిత్ర లేదు, కనీసం అందరికి తెలిసిన చరిత్ర లేదు" అనేశాడు. ఈ సమాజం "మహమ్మదీయులు, హిందువులు అనే కాకుండా తెగలుగా, కులాలుగా చీలిపోయి ఉండడమే ప్రతిఘటన రాహిత్యానికి కారణమ"ని విశ్లేషించాడు. వందల ఏండ్లుగా ఒక ప్రాచ్య నిరంకుశత్వం (ఓరియెంటల్ డెస్పాటిజం) కింద, ఏ మార్పు లేకుండా పడి వున్న సమాజంగానే ఇండియాను చూశాడు. బ్రిటిష్ వలసవాదం ఎంత క్రూరమైనదో చెబుతూనే, అది ఇండియా అనే జడపదార్థాన్ని కుదిపేసి, ముందుకు కదిలించిందని భావించాడు.

మరొక మాటలో చెప్పాలంటే, తనకు తాను పెట్టుబడిదారీ పంథాలో అడుగుపెట్టలేక 'ప్రాచ్య నిరంకుశత్వం' కింద పడి ఉన్న సమాజం బ్రిటిష్ వలసవాదం వల్ల ఆ జడత్వాన్ని వీడి ముందుకు కదిలిందని భావించాడు. ఇదంతా 'కమ్యూనిస్టు మేనిఫెస్టో'లో చిత్రించిన ఏకరేఖా చలనానికి లోబడిన ఆలోచనే. దీని మీద ఆధారపడే ఎడ్వర్డ్ సయీద్ వంటి వారు మార్క్సు లో ఐరోపా కేంద్రకత్వం (యూరో సెంట్రిజం) అనే అంశాన్ని ఎత్తి చూపించారు.

ట్రిబ్యూన్ వ్యాసాల వరుసలోనే చివరికి వచ్చే సరికి మార్క్సు మాటల్లో మార్పు కనిపిస్తుందని ఆండర్సన్ అంటాడు. భారత ప్రజల విముక్తి, పురోగతి కేవలం వలసవాదం వల్ల జరిగేది కాదు. "బ్రిటన్ లో పాలక వర్గం మారి పారిశ్రామిక శ్రమ వర్గం రాజ్యాధికారం చేపట్టడం లేదా ఇండియాలో హిందువులు బలం పెంచుకుని తమ మెడల మీద బ్రిటిష్ వలసవాదం కాడిని వొదిలించుకోవడం ఏదో ఒకటి జరిగితే తప్ప... బ్రిటిష్ బూర్జువజీ వెదజల్లిన నూతనాంశాల ఫలితాల్ని ఇండియా సాధించుకోలేదు" అని 1853 ట్రిబ్యూన్ సిరీస్ ('ఇండియాలో బ్రిటిష్ పాలన భవితవ్యం') చివరి వ్యాసంలో స్పష్టం చేశాడు.

1857 'సిపాయిల తిరుగుబాటు' దరిమిలా ఇండియా మీద మార్క్సు కు గౌరవం పెరిగింది. వలసవాదం తన కోసం తాను సృష్టించిన కొత్త శక్తుల చేతిలోనే పతనమవుతుందని భావించాడు. 1858 జనవరి 16 న ఎంగెల్సు కు ఉత్తరంలో

" ఇండియా ఇప్పుడు మన ఉత్తమ సహచరి (బెస్ట్ అలీ)" అని రాశాడు. తిరుగుబాటు కాలంలో సిపాయిల అత్యాచారాలు అంటూ వలసవాదులు చేసిన ప్రచారాన్ని తిప్పి కొట్టాడు. మీ అత్యాచారాలతో పోలిస్తే అవి ఏ మూల అని ఇంగ్లీషు వాళ్ళను అధిక్షేపించాడు.

ఒక్క ఇండియానే కాదు. 'యునైటెడ్ కింగ్డమ్' లోపల ఇంగ్లీషు భూస్వాముల దోపిడి, అణిచివేతల నుంచి విముక్తికై ఐరిష్ ప్రజలు సాగించిన పోరాటాలను గొప్పగా విశ్లేషించాడు. ఇంగ్లాండులో కార్మిక వర్గం విముక్తి ఐరిష్ ప్రజల విముక్తిపై ఎలా ఆధారపడి ఉందో పకడ్బందీగా వివరించాడు. అందుకు ఆనాటి ఇంటర్నేషనల్ ను, బ్రిటిష్ కార్మికుల ప్రతినిధులను ఒప్పించాడు. అలాగే, జారిస్టు పెత్తనం నుంచి విముక్తికై పోలిష్ ప్రజలు సాగించే పోరాటాన్ని సమర్థించాడు. పశ్చిమ ప్రజాస్వామ్యం రష్యాకు వ్యతిరేకంగా పోలిష్ ప్రజల పక్షాన ఏ మేరకు నిలబడుతుందో ఆమేరకే అది మనగలుగుతుందని స్పష్టం చేశాడు. ఆనాటి బ్రిటిష్ ప్రధాని లోపాయికారీ రష్యా-అనుకూలతను ఎండగట్టాడు.

అంతే కాదు, అమెరికాలో బానిసల విముక్తిని అడ్డుకుంటూ దక్షిణ ప్రాంత భూస్వాములు' యుద్ధానికి దిగినప్పుడు, బానిసల విముక్తి కోసం, అమెరికా సమైక్యత కోసం అబ్రహాం లింకన్ నాయకత్వంలో సాగిన పోరాటాన్ని మార్క్సు ప్రత్యేకించి సమర్థించాడు. ఈ పోరాటంలో మొదట లింకన్ మెతకదనం చూపితే విమర్శించి, తరువాత్తరువాత అయన ఎత్తుగడలను సమర్థించాడు.

ఒక్క మాటలో మార్క్సు తన కాలంలో వలస వాదానికి (ఇండియా), రేసిజానికి (అమెరికా), పరాయి దేశాల పెత్తనానికి (పోలెండ్, ఐర్లాండ్) వ్యతిరేకంగా దేశాలు, నల్ల ప్రజలు, జాతులు సాగించిన అన్ని పోరాటాలను సమర్థించాడు.

మార్క్స్ తన ఆలోచనలకు చివరి దాక పదును పెడుతూనే ఉన్నాడు. గతంలో రాసిన మాటలు సరైన అర్థాన్ని ఇవ్వడం లేదనుకుంటే, ఏమాత్రం వీలైనా ఆ మాటలను మార్చడానికి ప్రయత్నించాడు. సత్యం డిమాండ్ చేసినా తనను తాను మార్చుకోడానికి ఇష్టపడని మడమ తిప్పని యోధుడిగా మార్క్సును కుదించే ప్రయత్నాలకు విరుగుడుగా కెవిన్ ఆండర్సన్ చూపించిన ఉదాహరణలు చాల ఆసక్తికరం. 'పెట్టుబడి' మొదటి వాల్యూం ఫ్రెంచి అనువాదం సమయంలో మార్క్సు స్వయంగా కల్పించుకుని, మొదటి జర్మన్ ప్రతిలోని వాచికాన్ని కొంత మార్చాడు. కేవలం మార్చడమే కాదు, ఆ వాల్యూం రష్యన్ తదితర అనువాదాలకు ఫ్రెంచి అనువాదంలోని వాచికాన్నే తీసుకోవాలని కోరాడు. అంటే, ఫ్రెంచి అనువాదంలో తను (చెప్పకుండా) చేసిన మార్పులను అంతిమ పాఠాలుగా తీసుకోవాలని కోరాడు. 'పెట్టుబడి' ప్రామాణిక పాఠాల్ని సిద్ధం చేసే సమయంలో మార్క్స్ కోరికను ఎంగెల్స్ పక్కన పెట్టేశాడని ఆండర్సన్ పేర్కొన్నారు.

మార్క్సు ఫ్రెంచి అనువాద సమయంలో చేసిన మార్పులను చూస్తే... కమ్యూనిస్టు మేనిఫెస్టో నాటి ఏక-రేఖా చరిత్ర గతి నుంచి కాస్త వైదొలగి, చరిత్ర గమనంలో ఉన్న బహు-రేఖా చలనాన్ని మార్క్సు గమనించాడని అర్థమవుతుంది. ఆయనలో నియతి వాద (డిటెర్మినిస్టు) వైఖరి తగ్గిందని అనిపిస్తుంది. ఉదాహరణకు 'పెట్టుబడి' మొదటి వాల్యూం, తొలి జర్మన్ ఎడిషన్ లో ఒక వాక్యం ఇలా ఉంటుంది. "ఎక్కువ అభివృద్ధి చెందిన దేశం మాత్రమే (ఒక అద్దం లా) తక్కువ అభివృద్ధి చెందిన దేశానికి ఆ దేశ ప్రతిబింబాన్ని చూపిస్తుంది" ఈ వాక్యమే ఎంగెల్స్ ప్రచురించిన ప్రామాణిక జర్మన్, ఇంగ్లీషు అనువాదాల్లో ఉంటుంది. పలువురు మేధావులు మార్క్సు ఆలోచనల్లోని ఏకరేఖా చలనానికి ఈ వాక్యాన్ని ఉదాహరణగా పేర్కొన్నారు. పారిశ్రామికంగా పురోగమించిన దేశాల దారిలోనే, ఆ దశల గుండానే వెనుకబడిన దేశాలు పయనించక తప్పదనడం వట్టి నియతివాదమని విమర్శించారు. తరువాత కొందరు మార్క్సిస్టులు దాని అర్థం అదొక్కటే దారి అనడం కాదని, అది ఇంగ్లాండును జర్మనీతో సహా పశ్చిమ దేశాలతో పోల్చడం మాత్రమేనని చెప్పడానికి ప్రయత్నించారు.

ఫ్రెంచి అనువాదం సమయంలో మార్క్సు (పైకి చెప్పకుండానే) ఆ వాక్యాన్ని మార్చేశారు. మార్చిన వాక్యం ఇలా ఉంటుంది: "పారిశ్రామికంగా ఎక్కువ అభివృద్ధి చెందిన దేశం మాత్రమే, పారిశ్రామిక నిచ్చెన మీదుగా తనను అనుసరించే దేశాలకు, ఆ దేశాల ప్రతిబింబాన్ని చూపిస్తుంది". అంటే, మార్క్సు కాలానికి పారిశ్రామిక నిచ్చెన మీద లేని రష్యా,. ఇండియా వంటి దేశాలకు ఆ వాక్యం వర్తించదు. ఈ దేశాలు తమ మార్గంలో తాము పురోగమించడానికి అవకాశం తెరిచి

ఉంటుంది. అభివృద్ధికి అప్పటి పారిశ్రామిక దేశాల దారి ఒక్కటే దారి కాదు అని అర్థం.

కేవలం భవిష్యత్ చలనమే కాదు, గతం విషయంలోనూ మార్క్స్ ఆలోచనల్లో బహురేఖా చలనం కనిపిస్తుంది. వర్గ విభజన వల్లనే ప్రతి నెగటివ్ మార్పు సమాజంలో జరిగిందన్నట్లు ఎంగెల్స్ తన 'కుటుంబం పుట్టుక వ్యక్తి ఆస్తి, రాజ్యం' లో చెబుతాడు. దీన్ని ప్రామాణిక మార్క్సిజంగా తీసుకుని, మార్క్సిజాన్ని విమర్శిస్తుంటారు. ఇదే సైమన్ డిబావర్ వంటి ఫెమినిస్టులు మార్క్సిజం మీద చేసే విమర్శ కూడా. మోర్గాన్ నుంచి మార్క్స్ తీసుకున్న నోట్సు తన పుస్తకానికి మూలం అని ఎంగెల్స్ చెప్పడం వల్ల, ఎంగెల్స్ పుస్తకంలో ఉన్నదే మార్క్స్ మాటగా ఉండిపోయింది.

మోర్గాన్ నుంచి మార్క్స్ తీసుకున్న నోట్సు ను ప్రముఖ అమెరికన్ ఆంత్రొపాలజిస్టు లారెన్స్ క్రేడర్ "ఎత్నొలాజికల్ నోట్ బుక్స్ అఫ్ కార్ల్ మార్క్స్' పేరిట ప్రచురించారు. వర్గవిభజనకు ముందే... మనుషులు ఆటవిక జీవితాన్ని వొదిలి తెగ (క్లాన్) జీవితంలో ప్రవేశించినప్పుడే.. సమాజంలో స్త్రీల పాత్రపై నియంత్రణలు మొదలయ్యాయని 'ఇరఖోయన్' (ఉత్తర అమెరికా ఆదివాసి తెగ) వంటి తెగలలో, ప్రాచీన గ్రీకు తెగలలో మోర్గాన్ చూపించిన ఉదాహరణలను మార్క్స్ తన నోట్సులో పేర్కొన్నాడు. మార్క్స్ ఆలోచనల్లో బహురేఖా (మల్టీలినియర్) చలనానికి చాల చోటు ఉండిందని, మార్క్సిజం మనకే కాదు, మార్క్స్ కాలంలో మార్క్స్ కు కూడా మూసిన పుస్తకం కాదని అర్థం చేసుకోడానికి ఇవన్నీ ఉదాహరణలే నంటాడు కెవిన్ ఆండర్సన్.


రాజకీయార్థికానికి సంబంధించి క్యాపిటల్ తరువాత అంతగా చెప్పుకోదగిన పుస్తకం 'గ్రండ్రిస్సే'. అది పూర్తయిన పుస్తకం కాదు. 'ముసాయిదా' గానే ఉండిపోయింది గనుక,. ఆ పుస్తకాన్ని చదవడం "అచ్చంగా మార్క్స్ ఆలోచిస్తున్నప్పుడే ఆయన ఆలోచనలను అనుసరించినట్లుగా ఉంటుంద"ని సుప్రసిద్ధ బ్రిటిష్ చరిత్రకారుడు ఎరిక్ హాబ్స్ బాన్ అన్నారు. కెవిన్ ఆండర్సన్ 'మార్క్స్ ఎట్ మార్జిన్స్' చదువుతున్నప్పుడు కూడా అలాంటి భావనే కలుగుతుంది. మార్క్స్ మనకు బాగా చేరువగా వచ్చి మాట్లాడుతున్నట్టు అనిపిస్తుంది. స్థల కాలాల రీత్యా మార్క్స్ కు చేరువ కావడానికి, మనకు మనం ఆలోచించుకోడానికి తగిన దినుసులను ఈ పుస్తకం అం దిస్తుంది.

మార్క్స్ ఆలోచనల్లో చరిత్ర ఏక–రేఖా బాటసారి కాదు గాని, చరిత్ర ప్రయాణాన్ని సూచించే ఒక స్పష్టమైన రేఖ మాత్రం మార్క్స్ లో ఉంది. ఆ రేఖ వర్గపోరాటమే. అదనపు విలువ ప్రేరణతో ఏర్పడిన వర్గసమాజం వర్గరహితమయ్యే క్రమంలోనే కమ్యూనిజం, నిజమైన మానవ స్వేచ్ఛ సాధ్యమవుతాయి. జాతీయ విముక్తి, వర్ణవివక్షా, కుల వివక్షా వ్యతిరేక పోరాటాలన్నీ... అవి పురోగమించే కొద్దీ, వర్గపోరాటాన్ని మరింత పదునెక్కిస్తాయని ఆండర్సన్ పుస్తకం సారాంశం. ■



History does nothing, it 'possesses no immense wealth', it 'wages no battles'. is is man, real, living man who does all that, who possesses ad fights; 'history' is not, a it were, a person apart, using man as a means to achieve its own aims; history is nothing but the activity of man pursuing his aims...

**Marx** The Holy Family - 1846



# మార్క్స్ రచనలలో పాశ్చాత్యేతర, పెట్టుబడిదారీ పూర్వ సమాజాలు

- కెవిన్.బి.యాండర్సన్

**1850** దశకంలో మార్క్స్ పాశ్చాత్యేతర సమాజాల గురించి–ముఖ్యంగా భారత దేశం గురించి చేసిన రచనలు, 1872 తర్వాతికాలపు రచనల కన్నా ప్రచురమనే చెప్పాలి. ఈ తదుపరి రచనల్లో కొన్ని ఇప్పటికీ అముద్రితాలుగానే ఉండిపోయాయి. మార్క్స్ తన రచనల్లో ఒకే తరహా మూసకట్టు అభివృద్ధి పథం గురించిన, సాధారణంగా యూరప్ కేంద్రకమయిన, అవగాహన ప్రదర్శించాడనే విమర్శ, కొందరు విమర్శకుల రచనల్లో వినిపించడం కద్దు. మార్క్స్ తదుపరి రచనలు చదివితే, ఆయన ఈతరహా అవగాహనకు దూరంగా జరిగాడనే అభిప్రాయం బలపడే అవకాశం ఉంది. దురదృష్టవశాత్తూ, ఈ తదుపరి రచనలు ఇప్పటికీ అముద్రితాలుగానే వున్నాయి. మార్క్స్ ఎంగెల్స్ సర్వరచనల సంకలనంరామెగా2లో భాగంగా వీటిని చేర్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

చైనా, భారత దేశం, రష్యాలపై 1848–59 మధ్యకాలంలో మార్క్స్‌చేసిన రచనల్లో

## మూసకట్టు అభివృద్ధి పథం, యూరప్ కేంద్రక ఆలోచనవిధానం, అంతకు మించిన విషయాలు

మార్క్స్ ప్రధాన అధ్యయన రంగం పాశ్చాత్య పెట్టుబడిదారీ విధానమే. అయితే, ఆయన రెండు సందర్భాల్లో పాశ్చాత్యేతర– పెట్టుబడిదారీ పూర్వ సమాజాల గురించి విస్తృతంగా రచనలు వెలువరించారు. యూరపియన్ కార్మికోద్యమం నిష్క్రియాపరత్వంలో కూరుకునివుండిన దశల్లోనే మార్క్స్ ఈ తరహా రచనలు చేసివుండడం కాకతాళీయం అయివుండదు. వాటిల్లో మొదటి దశ 1853–59 మధ్యకాలానికి చెందినది. అంతకు కొద్దికాలం ముందే మార్క్స్ లండన్ మహానగరానికి – ఒక అంతర్జాతీయ మహాసామ్రాజ్యం యొక్క బహుళజాతి కేంద్రానికి – మకాం మార్చివున్నారు. అక్కడి బ్రిటిష్ మ్యూజియం లైబ్రరీలోనే మార్క్స్ భారత దేశం గురించీ, చైనా గురించీ, టర్కిష్ ఆటమాన్ సామ్రాజ్యం గురించీ, రష్యా గురించీ విస్తృతంగా అధ్యయనం చెయ్యడం మొదలుపెట్టారు. ఆయా సమాజాల గురించి మార్క్స్ వేలాది పేజీలకు విస్తరించిన విశ్లేషణాత్మక వ్యాసాలను 'న్యూయార్క్ ట్రిబ్యూన్' పత్రికలో ప్రచురించారు. ఈ వ్యాసాలను యూరప్ కేంద్రక అవగాహనతో చేసిన రచనలుగా తరచు పేర్కొనడం కద్దు. ఈ కోవకు చెందిన విమర్శనాత్మక వ్యాసాల సంకలనాల్లో అత్యంత ప్రచురమయిన పుస్తకానికి ష్లోమో అవినేరీ పరిచయ వాక్యాలు రాశారు. "యూరపేతర ప్రపంచం గురించి సామాన్యంగా మార్క్స్ వ్యక్తంచేసే అభిప్రాయాలు, 1848నాటి కమ్యూనిస్టు మ్యానిఫెస్టోలోనే, రూపుదిద్దుకోవడం జరిగిం"దని అవినేరీ అంటారు. 'మ్యానిఫెస్టో'లో, సామ్రాజ్యవాదం గురించి క్లుప్తంగా వ్యాఖ్యానం చేశారు మార్క్స్. ఆసియా వెనకబాటుతనం గురించీ, పాశ్చాత్య పెట్టుబడిదారీ విధానం యొక్క ప్రగతిశీలత గురించీ – పాశ్చాత్య ఆధునికతావాదులు మాట్లాడే ధోరణిలోనే – మార్క్స్ వ్యాఖ్యానం కూడా సాగింది. ఆ వ్యాఖ్యానాన్ని ఒక్కసారి చూద్దాం:

"సకల ఉత్పత్తి పరికరాలను అత్యున్నత స్థాయికి చేర్చడం ద్వారానూ, సమాచార – రవాణా వనరులను అపారంగా అందుబాటులోకి తీసుకురావడం ద్వారానూ, బూర్జువావర్గం అత్యంత అనాగరిక జాతులను సైతం నాగరికంగా మారుస్తుంది.

సరుకుల చవకధరలు బూర్జువావర్గం దగ్గిర వున్న భారీ ఫిరంగులు; వాటితో వాళ్లు చైనాగోడలను పేల్చిపారేస్తారు. ఈ ఫిరంగులతో, విదేశీయుల పట్ల అనాగరికులలో పాతుకుపోయిన అసహ్యాన్ని సయితం బూర్జువావర్గం బలవంతంగా లంగదీస్తుంది. ప్రతి ఒక్క జాతీ బూర్జువా ఉత్పత్తివిధానాన్ని అవలంబించక తప్పని స్థితిని–లేదంటే, సమూలంగా అంతరించిపోవలసిన దుస్థితిని–వాటి నెత్తినరుద్దుతుంది బూర్జువా వర్గం. తాము నాగరికత అనిపిలిచే జీవనవిధానాన్ని ఆయా సమాజాల్లో ప్రవేశపెట్టి, వాళ్లు కూడా బూర్జువాలుగా మారక తప్పని పరిస్థితి సృష్టిస్తుంది.

ఒక్కమాటలో చెప్తే, బూర్జువావర్గం మొత్తం ప్రపంచాన్ని తనకి ప్రతిరూపంగా సృష్టిస్తుంది.”

ఈ వ్యాఖ్య చూస్తే, బ్రిటన్ చైనాపై 1842లో చేసిన మొదటి నల్లమందు యుద్ధాన్ని మార్క్స్ సమర్ధిస్తున్నట్లు కనిపిస్తోంది. 1853లో “న్యూయార్క్ ట్రిబ్యునల్” వ్యాసాల్లో, భారత దేశం విషయంలో, మార్క్స్ ఇదే వైఖరి ప్రదర్శించినట్లు అనిపిస్తుంది. భారత దేశానికి, తనకంటూ ఓ వాస్తవ చరిత్ర కూడా కొరవడేటంతగా, ఆ దేశం స్తంభించిపోయిందన్నారు మార్క్స్. “భారత దేశంలో బ్రిటిష్ పాలన: భవిష్యత్ పర్యవసానాలు” పేరిట జులై 22న రాసిన వ్యాసలేఖలో ఆయన భారత్‌ను “లంగుబాటునే తలరాతగా కలిగివున్న అభాగ్య”గా అభివర్ణించారు. అనైక్యత కారణంగానే దానికా దుస్థితి ఎదురయిందన్నారు మార్క్స్. “భారత దేశం మహమ్మదీయులు, హిందువులుగా మాత్రమే చీలిపోయి లేదు; అక్కడ ఉండే ఒక తెగకు మరో తెగకూ మధ్య, ఒక కులానికీ మరో కులానికీ మధ్య ఆ దేశం చీలిపోయివుం”దన్నారు మార్క్స్. “అంచేత, భారత దేశ చరిత్ర, ఒకదానివెంట ఒకటిగా సంభవించిన లంగుబాట్లూ, ఓటముల చరిత్ర” అన్నారు మార్క్స్. అంతేకాదు– తీవ్రమయిన యూరప్ కేంద్రక వైఖరి ప్రదర్శిస్తూ, “భారత సమాజానికి చరిత్రేలేదు; కనీసం నలుగురికి తెలిసిన చరిత్ర భారత్‌కి లే”దని చెప్తూ, భారతదేశం “దేన్నీ ప్రతిఘటించలేని, మార్పూచేర్పూ లేని సమాజంగా” తేల్చేశారు మార్క్స్. 1968లో అవినేరీ విమర్శ వెలువడిన దశాబ్దకాలానికి, 1978లో ఎడ్వర్డ్ సయీద్ ఈ వ్యాసాల్లో వ్యక్తమయిన యూరప్ కేంద్రక వైఖరిపైనా, జాతిపరమయిన దురభిమానం పైనా తన విమర్శను కేంద్రీకరించారు.

“భారత్‌లాంటి పాశ్చాత్యేతర సమాజాలు ఆధునిక యూరపియన్ చరిత్రలో కనిపించిన రీతిలోనే పెట్టుబడిదారీ విధానాన్ని అనుసరించక తప్పదన్నదే మార్క్స్ విశ్వాస”మని రాబర్ట్ టకర్ సూత్రీకరించారు. ఇటీవలివరకూ పరిశోధక పండితుల్లో అత్యధికులు టకర్ సూచించిన ఈ సూత్రీకరణనే ఆమోదిస్తూ వచ్చారు. మార్క్స్ ఒకేతరహా అభివృద్ధి పథాన్ని మాత్రమే గుర్తించాడనే చర్చకు పోస్ట్ మోడర్న్ మెరుగులు దిద్దారు జ్యా ఫ్రాన్స్‌వా లయటార్డ్. నిర్దిష్టత–విశిష్టతలను దిగమింగే, ఆధునికీకరణకు సంబంధించిన మహత్తర సిద్ధాంతం ఉచ్చులో మార్క్స్ చిక్కుకుపోయాడని లయటార్డ్ ఆరోపించారు.

అయితే, రాజకీయ జాతీయవాదం, సాంప్రదాయిక–జాతిపరమయిన–అస్తిత్వం, వలసవాదంలాంటి విషయాలపై మార్క్స్ అవగాహన గురించి సాధారణంగా వ్యక్తమయ్యే అభిప్రాయాల గురించి ఎరికా బెనర్‌లాంటి నిపుణులయిన పరిశోధకులు కొన్ని హెచ్చరికలు చేశారు. ఈ విషయాల గురించిన మార్క్స్ రచనల్లో అనేక అర్థచ్ఛాయలున్నాయని ఎరికా బెనర్ వివరించారు. 1853లో భారత దేశం గురించి మార్క్స్ రాసిన వ్యాసాలపై ఎన్నో విమర్శలచ్చాయి. అయితే, వాటిని ఆసాంతం అధ్యయనం చేస్తే,అప్పటి మార్క్స్ వైఖరి ఏకపక్షంగా ఉందనే సాధారణ అభిప్రాయానికి భిన్నమయిన అభిప్రాయం కలుగుతుంది. ఇంతకు ముందు ప్రస్తావనకి వచ్చిన ‘ట్రిబ్యూన్’ వ్యాసంలో మార్క్స్ ఇలాకూడా రాశారు మరి: ***“బ్రిటిష్ పెట్టుబడిదారులు, భారత సమాజంలో వెదజల్లిన నూతన సమాజ జీవన బీజాల ఫలాలను, అక్కడి ప్రజలు ఇప్పట్లో అనుభవించజాలరు. బ్రిటన్‌లో ప్రస్తుతం పెత్తనం వెలగబెట్టే పాలకవర్గాల స్థానంలో పారిశ్రామిక కార్మికవర్గం అధికారంలోకి వచ్చేటంతవరకూ, లేదా హిందువులు (అంటే, భారతీయులు) స్వయంగా బలం పుంజుకుని ఇంగ్లిష్ పెత్తనం కాడిని విదిలించుకునేటంతవరకూ, భారతీయుల చేతికి ఆ ఫలాలు అందవు! ఏదిఎలా జరిగినప్పటికీ, సుదూర భవిష్యత్తులో ఆసక్తిని రేకెత్తించే ఆ మహత్తర దేశం తిరిగి జవజీవాలు పుంజుకోగలదని మాత్రం నమ్మకంగా చెప్పుకోవచ్చు’*** **(ఇంగ్లిష్‌లో వచ్చిన ‘మార్క్స్–ఎంగెల్స్ సంపూర్ణరచనలు’ 12వ సంపుటం, 221 పేజీ)**

భారతదేశం పట్ల మార్క్స్ వైఖరి గతితార్కికమయినదని దీన్నిబట్టి అర్థమవుతోంది. బ్రిటిష్ పాలకులు భారతీయ సమాజంలో పెట్టుబడిదారీ పూర్వ వ్యవస్థను కూలదోసి, ప్రగతి నెలకొల్పినమాట నిజమే. కానీ, “పెట్టుబడిదారీ నాగరికతలో అంతర్భాగమయిన అనాగరికతతో నిండివుండే, ఈ ప్రగతి”ని భారతీయులు తమంత తామే అధిగమించాలని కూడా మార్క్స్ చెప్పారు. ‘మ్యానిఫెస్టో’లో ప్రకటితమయిన ‘అనాగరిక’ ప్రాచ్యం, నాగరిక పాశ్చాత్యం అనే జాతిపరమయిన వైరుధ్యం ఇందులో పల్చబడిన మాట నిజమేకానీ, ఈ ప్రకటనలోనూ ఒకేతరహా అభివృద్ధి వైఖరే సూచితమయివుంది. భారతదేశం పెట్టుబడిదారీ అభివృద్ధిపథంలో ముందుకుసాగడం సామాజిక విమోచనకు ఒక షరతులాంటిదని మార్క్స్ ప్రకటించడం గమనార్హం.

1856-59 సంవత్సరాల మధ్య చైనీయులూ, భారతీయులూ బ్రిటన్‌ను ప్రతిఘటించడాన్ని మార్క్స్ బలంగా సమర్థించిన వాస్తవాన్ని గుర్తించినవారు తక్కువే. ఈ విషయంపై మార్క్స్ విస్తృతంగా రాశారు. 1842నాటి మొదటి నల్లమందు యుద్ధం గురించి 'మ్యానిఫెస్టో'లో రాసినదానికి విరుద్ధమయిన అభిప్రాయం ఈ దశలో ప్రకటించారు మార్క్స్. చైనీయులను అనాగరికులుగానూ, బ్రిటిష్ వారిని నాగరికులుగానూ అందులో రాసిన దానికి పూర్తి విరుద్ధమయిన భావాలను 1857నాటి ట్రిబ్యూన్ వ్యాసాల్లో మార్క్స్ ప్రకటించారు. మొదటి నల్లమందు యుద్ధం గురించి పునఃప్రస్తావిస్తూ మార్క్స్ ఇలా రాశారు: ***"ఆ యుద్ధంలో ఇంగ్లిష్ సైనికులు, కేవలం తమ పైశాచికానందం కోసం, జుగుప్సాకరమయిన దారుణాలకు తెగబడ్డారు. వారి దురాగతాలు, మతవిద్వేషం కారణంగా పెచ్చరిల్లినవి కావు; బలప్రయోగంచేసి, తమను పాదాక్రాంతం చేసుకుంటూన్న జాతిపై రేగిన ద్వేషమూ కాదది; శత్రువును ధైర్యంగా ప్రతిఘటించిన ప్రత్యర్థి కలగజేసిన కోపమూ కాదు; స్త్రీలపై అత్యాచారాలు సాగించడం, పిల్లలపై ఖాండ్రించిఉమ్మేయడం, ఊళ్లకు ఊళ్లను మలమల మాడ్చిపారేయడం, ఇవన్నీ కేవలం వినోదక్రీడలు మాత్రమే! వాటికి సంబంధించిన సమాచారాన్ని నమోదుచేసింది కూడా చైనీయులు కాదు స్వయంగా బ్రిటిష్ సైన్యాధికారులే ఈ విషయాలను చరిత్రకెక్కించారు."*** <u>(ఇంగ్లిష్‌లో వచ్చిన 'మార్క్స్-ఎంగెల్స్ సంపూర్ణరచనలు' 15వ సంపుటం, 353-354 పేజీలు.)</u>

1857నాటి 'సిపాయి పితూరీ' గురించిన వ్యాసాలు రాస్తూవుండిన సందర్భంగా, భారతదేశం విషయంలో కూడా, మార్క్స్‌వైఖరిలో ఇటువంటి మార్పే కనిపించింది. నాగరికతనూ, అభివృద్ధినీ ప్రసాదించిన వనరుగా వలసవాదాన్ని చూపించే ప్రస్తావనలు మార్క్స్ వ్యాసాల్లో చాలామట్టుకు అంతరించి పోయాయి.

ఇదే రోజుల్లో మార్క్స్, యూరపియన్ నాగరిక ప్రపంచానికి అంచునవున్న, భారీ వ్యావసాయిక దేశం రష్యా గురించి తన వైఖరిని కూడా మార్చుకోవడం మొదలుపెట్టారు. 1840 దశకం మొదలుకుని 50 దశకం మధ్య వరకూ కూడా మార్క్స్ రష్యాను ఘోరమయిన అభివృద్ధి నిరోధక సమాజంగానే అభివర్ణిస్తూ వచ్చారు. "పద్దెనిమిదో శతాబ్దపు రహస్య దౌత్య చరిత్ర" లాంటి రచనల్లో ఈ ధోరణి కొట్టచ్చినట్లు కనిపించేది. రష్యన్ సమాజానికి విప్లవం తీసుకువచ్చే సామర్థ్యం కొరవడిందనీ పైపెచ్చు -1848లో లాగా- ఇతరత్రా యూరప్‌లో ఎక్కడయినా విప్లవ శక్తులు తలెత్తితే, రష్యా వాటిని అణచిపారేసే ప్రమాదం కూడా వుందనీ అప్పట్లో రాశారు మార్క్స్. అయితే, 1850దశకం చివర్లో రష్యాలో వ్యావసాయిక సంక్షోభం తలెత్తడం, పర్యవసానంగా జార్ చక్రవర్తి రష్యన్ రైతులకు దాస్యం నుంచి విముక్తి కల్పించడం జరిగిన తర్వాత, రష్యాపట్ల మార్క్స్ దృక్పథంలో మార్పు మొదలయింది. 1858లో ఆయన 'ట్రిబ్యూన్'కి రష్యన్ రైతుల దాస్య విమోచన గురించి ఓ వ్యాసం రాశారు. రష్యాలో సామాజికవిప్లవం తలెత్తితే అది "రష్యన్ చరిత్రలో రెండో మూలమలుపు కాగలదు. చివరికది, అక్కడ పీటర్ ద గ్రేట్ ప్రవేశపెట్టిన బూటకపు, డాబుసరి నాగరికత స్థానంలో సార్వత్రిక నాగరికతను సంస్థాపించగల"దని ఆ వ్యాసంలో మార్క్స్ రాశారు.

(ఇంగ్లిష్‌లో వచ్చిన 'మార్క్స్-ఎంగెల్స్ సంపూర్ణరచనలు' 16వ సంపుటం, 147వ పేజీ.)

ఇక్కడ గమనార్హమయిన విషయం ఏమిటంటే, 'మ్యానిఫెస్టో' ఒక్కటి తప్ప, భారత్ - చైనా - రష్యాలపై రాసిన వ్యాసాలన్నీ ఇంగ్లిష్‌లో రాసినవే; జెర్మన్‌లో రాసినవి కావు! 1849లో, లండన్‌కి మకాం మార్చిన తర్వాత ప్రపంచ నాగరికతలూ సంస్కృతుల వైవిధ్యం పట్ల మార్క్స్ మెరుగయిన పరిజ్ఞానం సమకూర్చుకున్నారనే వాస్తవంతో, ఈ మార్పు ముడిపడివుంది.

1857-58 సంవత్సరాల నాటి 'రాజకీయ అర్థశాస్త్ర సమగ్రరేఖా చిత్రం' (గ్రాంట్‌రిసా)లో మార్క్స్ పెట్టుబడిదారీ పూర్వ ఉత్పత్తి విధానాల గురించి రాశారు. లారెన్స్ క్రేడర్‌లాంటి పరిశోధకులు వాటిపై విస్తృతంగా చర్చించారు. మార్క్స్ ఒకేతరహా ఉత్పత్తి విధాన వైఖరి నుంచి దూరం జరగడంఅది కూడా విస్పష్టమయిన సైద్ధాంతిక స్థాయిలో జరగడం ఈ విభాగాలతో మొదలైందని క్రేడర్ తదితరులు అన్నారు. అయితే, అప్పట్లో అనేక తరహాల ఉత్పత్తివిధానాలు ఉండగల అవకాశాలపై చేసిన సూచనాత్మక క్లుప్త వ్యాఖ్యలపై చర్చ కొనసాగించలేదు. దానికి బదులు తర్వాత 'రాజకీయ అర్థశాస్త్ర సమగ్ర రేఖాచిత్రం'లో ఆధునిక పెట్టుబడిదారీ విధానం గురించిన విభాగాన్ని దశాబ్దంపాటు విస్తృతంగా అభివృద్ధి చేశారు. చివరికి, 1867లో 'పెట్టుబడి' తొలిసంపుటాన్ని జెర్మన్‌లో ప్రచురించారు.

**బహుళ అభివృద్ధి పథాల దిశగా; సరికొత్త కేంద్రీకరణ వైపు:**

**మార్క్స్ జీవితంలోని చిట్టచివరి దశాబ్దంలో – 1872–83 మధ్య కాలంలో– మూడు ఆలోచన స్రవంతులు**

1871 మే చివరి వారంలో, ప్యారిస్ కమ్యూన్ పతనం పర్యవసానంగా, పాశ్చాత్య దేశాల్లో కార్మికోద్యమం కుప్పకూలి పోయింది. ఈ నేపథ్యంలో మార్క్స్ మరోసారి పాశ్చాత్యేతర సమాజాలపై కేంద్రీకరించారు. 1872–83 మధ్యకాలంలో, మార్క్స్ జీవితంలోని చిట్టచివరి దశాబ్దంలో, ఆయన ఆలోచనలో మూడు మార్గాలు, లేదా స్రవంతులు ఏర్పడ్డాయి. ఆ రోజుల్లోని మార్క్స్ రచనలు చూస్తే ఈ మార్పు గోచరిస్తుంది. ఆ మూడు స్రవంతులూ ఇవి: 1.'పెట్టుబడి' తొలి సంపుటం ఫ్రెంచ్ ప్రచురణలో చేసిన సవరణలు. ఒకే తరహా అభివృద్ధి పథానికి సంబంధించిన సూచనలను తొలగించే నిమిత్తం ఈ సవరణలను చేశారాయన. 2. రష్యాపై చేసిన కొత్త రచనలు. అక్కడి ఉమ్మడి గ్రామీణ వ్యవస్థ, సోషలిస్ట్ అభివృద్ధికి తొలిఅడుగు కాగలదని సూచించడం. 3. 1879–82 మధ్యకాలంలో మార్క్స్ రాసుకున్న నోట్‌బుక్స్. ఇవి ఇప్పటి వరకూ ఏ భాషలోనూ ముద్రితం కాలేదు. ఈ నోట్‌బుక్స్‌ను, మొత్తంగా, 'మెగా2,×ు/27సంపుటి'లో చేరుస్తున్నారు.

ఈ పుస్తకాలలో విస్తృత పరిధిలో, విభిన్న సమాజాల గురించిన అధ్యయనాలు ఉన్నాయి. భారత చరిత్ర గురించి, గ్రామీణ సంస్కృతి గురించిన అధ్యయనాలు సైతం ఈ నోట్‌బుక్స్‌లో ఉన్నాయి. ఇండోనీసియాలో డచ్ వలసవాదం గురించీ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ గురించీ అటు అమెరికన్ మూలవాసులలోనూ, ఇటు ప్రాచీన గ్రీకు–రోమన్ నాగరికులలోనూ స్త్రీ పురుష సంబంధాలు, బంధుత్వ వ్యవస్థల గురించీ అల్జీరియా, లాటిన్ అమెరికా దేశాల్లో వలసవాదం ప్రవేశించకపూర్వం, వలనలు ఏర్పడిన తర్వాతా ఉండిన ఉమ్మడి–వ్యక్తిగత ఆస్తుల విధానాల గురించీ మార్క్స్ ఈ నోట్‌బుక్స్‌లో రాసుకున్నారు.

వీటిల్లో మొట్టమొదటివి 'పెట్టుబడి' తొలి సంపుటం ఫ్రెంచ్ ప్రచురణలో చేసిన సవరణలు. 1872–75 సంవత్సరాల మధ్యకాలంలో, వాయిదాల పద్ధతిలో అచ్చయిన ఈ ప్రచురణ తాలూకు ప్రతిని మార్క్స్ స్వయంగా అచ్చుకు సిద్ధం చేశారు. 1872లోనే, 'పెట్టుబడి' తొలి సంపుటం జెర్మన్ ప్రచురణ కూడా వెలువడింది. 1867లో అచ్చయిన 'పెట్టుబడి' తొలి ప్రచురణ ప్రతితో పోల్చి చూస్తే, ఈ రెండు ప్రతులలోనూ మార్క్స్ విస్తృతమయిన సవరణలను చేశారని తెలుస్తుంది. 1872–75 మధ్యకాలంలో వెలువడిన 'పెట్టుబడి' తొలి సంపుటం ఫ్రెంచ్ ప్రచురణలో చేసిన సవరణలను, ప్రామాణిక జెర్మన్, ఇంగ్లిష్ ప్రతులలో ఇప్పటికికూడా చేర్చలేదు! అయితే, సరుకు పూజ గురించిన ప్రత్యేక విభాగాన్ని మాత్రం ప్రామాణీకరించి, ఈ ప్రతుల్లో చేర్చారు.

'పెట్టుబడి' ఫ్రెంచ్ ప్రచురణలో బహుళ అభివృద్ధిపథాల గురించి మార్క్స్ చేసిన రెండే సవరణలకు నేనిక్కడ పరిమితం అవుతున్నా. ఇవి, ప్రామాణిక ఇంగ్లిష్, లేదా జెర్మన్ ప్రతుల్లో కనిపించవు.

పెట్టుబడిదారీ సమాజాలకు, తద్భిన్నమయిన సమాజాలతో కలిగివుండే సంబంధాల గురించిన ఈ ప్రకటన సుప్రసిద్ధం. 1976 నాటి ఆంగ్ల ప్రతిలో ఉన్న ప్రకటన అర్థమిది: "పారిశ్రామికంగా ఎక్కువ అభివృద్ధి చెందివున్న దేశం, **అంతకన్నా తక్కువ అభివృద్ధిని సాధించిన దేశానికి,** తన భవిష్యత్ చిత్రాన్ని ప్రదర్శిస్తుంది." 'పెట్టుబడి' తొలి సంపుటాన్ని నిర్ధారణాంధత్వంతో కూడినదిగా విమర్శించే వారిలో కొందరు, ఇదే ప్రకటనను ఉట్టంకించడం కద్దు. మానవ సమాజాలన్నీ ఒకే అభివృద్ధిపథాన్ని –19వ శతాబ్దంలో ఇంగ్లండ్ అనుసరించిన పెట్టుబడిదారీ అభివృద్ధి పథాన్నే– అనుసరించాల్సిందేనని మార్క్స్ భావించాడని భాష్యం చెప్పడానికి ఈ ప్రకటననే విమర్శకులు పేర్కొంటున్నారు. (ఉదాహరణకి 1983లో షానిన్ చేసిన విమర్శ.) అయితే, 'పెట్టుబడి' ఫ్రెంచ్ ప్రచురణలో దీన్ని మార్క్స్ ఎలా సవరించి, వివరించారో చూడండి: "పారిశ్రామికంగా ఎక్కువ అభివృద్ధి చెందిన దేశం, **అదే పారిశ్రామిక పథాన్ని అనుసరించే దేశానికి మాత్రమే,** తన భవిష్యత్ చిత్రాన్ని ప్రదర్శిస్తుంది"

ఒకానొక దేశం అమలుచేసే అభివృద్ధిపథాన్ని అనుసరించే మరో దేశానికి –పారిశ్రామికీకరణ దిశగా అభివృద్ధి చెందే వేరే దేశానికి– మాత్రమే ఈ ప్రకటనను స్పష్టంగా పరిమితం చెయ్యడం కనిపిస్తోంది. ఆ రోజుల్లో పారిశ్రామికేతర సమాజాలుగా ఉండిన రష్యా, భారతదేశం లాంటి దేశాలను ఈ ప్రకటన పరిధిలోకి రానివ్వకుండా మార్క్స్ చేసిన సవరణ నివారిస్తోంది.

తద్వారా, ఆయా సమాజాలు ప్రత్యామ్నాయ అభివృద్ధి పథాలను అనుసరించగల అవకాశం ఉందని చెప్పినట్లయింది.

'పెట్టుబడి' గ్రంథం తొలిసంపుటంలోనే, 'ఆదిమ పెట్టుబడి సంచయనం' గురించి చర్చించిన మరోభాగంలో కూడా మార్క్స్ ఇదే మాదిరి సవరణలు చేశారు. రైతాంగం చేతిలోంచి సంపదను స్వాయత్తం చేసుకుని, పెట్టుబడిదారీ విధానం పుట్టుకురావడం గురించి చెప్పే భాగమది. ఇంగ్లిష్‌లోనూ, జెర్మన్‌లోనూ దొరికే ప్రామాణిక ప్రతులలో ఇలా ఉంటుంది: "రైతుల నుంచి సంపదను స్వాయత్తం చేసుకోవడమే, మొత్తం పెట్టుబడి సంచయన క్రమానికి మూలమైవుంటుంది. *ఒక్క ఇంగ్లండ్‌లో మాత్రమే ఇది ప్రామాణిక రూపం తీసుకునివుండడం వల్లనే, మనం దాన్ని ఉదాహరణగా తీసుకున్నాం*" అయితే, తర్వాత రూపుదిద్దుకున్న ఫ్రెంచ్ ప్రచురణలో ఇదే భాగాన్ని మార్క్స్ ఇలా సవరించారు: "కానీ, రైతుల నుంచి సంపదను స్వాయత్తం చేసుకోవడమే, మొత్తం పెట్టుబడి సంచయన క్రమానికి మూలం. *ఇంతవరకూ, ఇంగ్లండ్ ఒక్కటే ఈ క్రమాన్ని పూర్తిగా అమలుచేసింది.... కానీ, పశ్చిమ యూరప్‌లోని దేశాలన్నీ ఇదే దారిలో సాగుతున్నాయి.*" అలా సవరించడం ద్వారా, రష్యాలోనూ, పాశ్చాత్యేతర దేశాల్లోనూ ఇందుకు భిన్నమయిన అభివృద్ధి పథం అనుసరించే అవకాశం ఉందని చెప్పినట్లయింది.

పాశ్చాత్యేతర, పెట్టుబడిదారీ పూర్వ వ్యవస్థలను కలిగివున్న సమాజాల గురించిన మార్క్స్ తదుపరి రచనల్లో రెండో స్రవంతి రష్యాపై చేసిన రచనలకు సంబంధించినది. 1872లో 'పెట్టుబడి' గ్రంథాన్ని రష్యన్‌లోకి అనువదించడంతో, ఆ దేశంపట్ల ఆయనలో ఆసక్తి తిరిగి పుంజుకుంది. జెర్మన్‌లో కాకుండా, మరో భాషలో 'పెట్టుబడి' ప్రచురించడం అదే మొదలు. అన్నిటికీ మించి, రష్యాలో 'పెట్టుబడి' గ్రంథంపై విస్తృతంగా చర్చ జరగడం మార్క్స్‌లో ఆశ్చర్యాన్ని రేకెత్తించింది. 'రష్యా, ఆసియాలోని వ్యవసాయ సమాజాలు, పాశ్చాత్య వ్యవస్థల మాదిరిగానే ఆధునికతను సాధించి తీరాలా?' అనే అంశాన్ని మార్క్స్ పున్ణపరిశీలించారు. రష్యా గురించి మార్క్స్ చేసిన ఈ రచనలను థియోడర్ షానిన్ తదితరులు –ఆయా సందర్భాల పూర్వరంగంలో– విశ్లేషించారు. 1877లో రష్యన్ రచయిత ఎన్.కే. మిఖయిలోఫ్‌స్కియ్ 'పెట్టుబడి' గ్రంథంపై విమర్శనాత్మక విశ్లేషణతో కూడిన ఓ లేఖను మార్క్స్‌కు రాశారు. 'పెట్టుబడి'లో మార్క్స్ ఒకే తరహా అభివృద్ధి పథం ఉంటుందన్న వైఖరి ప్రదరిశంచారన్నది మిఖయిలోఫ్‌స్కియ్ విమర్శలలో ఒకటి. కాగా, 'పెట్టుబడి' ఫ్రెంచ్ ప్రచురణ నుంచి, ఇంతకు ముందు ఉట్టంకించిన సవరణను చూపించే, మార్క్స్ తనవాదం వినిపించారు. "'ఆదిమ పెట్టుబడి సంచయనం' అధ్యాయం పరిమిత ప్రయోజనం కోసమే ఉద్దేశించినది. ఫ్యూడల్ ఆర్థిక వ్యవస్థ గర్భంలో నుంచే పశ్చిమ దేశాల్లోని పెట్టుబడిదారీ వ్యవస్థ ఆవిర్భవించిన మార్గం ఏ తీరున ఉందో చిత్రించడానికి మాత్రమే ఈ అధ్యాయం పరిమితమయిం"దని మార్క్స్ స్పష్టీకరించారు. ప్రపంచమంతటా ఒకే తరహా అభివృద్ధి మార్గం ఉంటుందన్నదే తన వైఖరి అనే ఆరోపణకు సమాధానమిస్తూ, "అన్ని దేశాల ప్రజల నెత్తినా బలవంతంగా రుద్దబడిన సార్వత్రిక అభివృద్ధి క్రమానికి సంబంధించిన చారిత్రిక–తాత్విక సిద్ధాంతాన్ని తాను రూపొందించా"ననే ఆరోపణను మార్క్స్ బలంగా తిరస్కరించారు. అయితే, ఈ లేఖ మిఖయిలోఫ్‌స్కియ్‌కి పంపలేదనడం స్పష్టం.

1881లో, మార్క్స్, రష్యన్ విప్లవకారిణి వేర జసూలిచ్‌కి ఒక లేఖ రాశారు. అందులో చర్చించిన విషయం కూడా ఇదే. పశ్చిమ యూరప్ దేశాల్లో సాగుతున్న పెట్టుబడిదారీ అభివృద్ధి పథాన్నే రష్యా కూడా అనుసరించి తీరవలసిందేనా? ఈ ప్రశ్నకు సమాధానం ఇచ్చే సందర్భంలో కూడా మార్క్స్ తిరిగి 'పెట్టుబడి' ఫ్రెంచ్ ప్రచురణలోని సవరణనే ప్రస్తావించారు. "అంచేత, ఈ తరహా అభివృద్ధి క్రమాన్ని అనుసరించడమనేది *పశ్చిమ యూరప్ దేశాల విషయంలో మాత్రమే* ఓ 'చారిత్రిక అనివార్యత'గా మారుతుం"దని ఆయన వివరించారు. ఈ పాశ్చాత్య పారిశ్రామిక అభివృద్ధి పథానికి ప్రత్యామ్నాయ అభివృద్ధిపథాలు రూపుదిద్దుకోవడం సాధ్యమేనని మార్క్స్ ప్రకటించారు. సాముదాయక సంపదతో కూడి వుండే రష్యన్ గ్రామీణ వ్యవస్థకూ – మధ్యయుగాలనాటి పశ్చిమ దేశాల గ్రామీణ వ్యవస్థకూ మధ్య కొట్టచ్చినట్లు కనబడే భిన్నత్వం ప్రాతిపదికగానే, ఆయన తన విశ్లేషణను–ప్రధానంగా–నిర్మించారు. అంతేకాదు– ఇటీవల తను రష్యన్ సమాజం గురించి సాగించిన అధ్యయనాల ఆధారంగా "రష్యన్ సమాజం తిరిగి శక్తిసామర్థ్యాలు పెంపొందించుకునే క్రమానికి అక్కడి సముదాయమే (కమ్యూన్) ప్రాతిపదిక కాగలదని" తాను గట్టిగా నమ్ముతున్నట్లు కూడా

మార్క్స్ పేర్కొన్నారు. ఈ లేఖకు ముసాయిదాల్లాంటి సుదీర్ఘమయిన ఉల్లేఖనాల్లో మార్క్స్, భారతదేశంలాంటి పాశ్చాత్యేతర సమాజాల్లో కూడా రష్యన్ గ్రామీణ సామాజిక సంబంధాల్లాంటివి కనిపిస్తాయని పేర్కొనడం గమనార్హం.

1882లో వెలువడిన 'మ్యానిఫెస్టో' రష్యన్ ప్రచురణకు -ఎంగెల్స్‌తో కలిసి మార్క్స్- ఓ ముందుమాట రాశారు. అందులో, ఆయన రష్యన్ గ్రామాల్లోని సాముదాయిక వ్యవస్థ-అబ్‌షీన లేదా కమ్యూన్-గురించి ఇలా పున్నప్రస్తావించారు.

"రష్యన్ సాముదాయిక సంపద వ్యవస్థ, అబ్‌షీన. ఈ లక్షణం క్రమంగా అంతరించిపోతో వున్నప్పటికీ, భూమిపై ఉమ్మడి యాజమాన్యానికి సంబంధించిన ఆదిమ సముదాయసమాజ లక్షణమది. ఈ లక్షణాన్ని, కమ్యూనిస్టు సాముదాయిక స్వామ్యంగా ఆధునిక సమాజానికి అందించడం సాధ్యమా? లేదా, ముందుగా ఉమ్మడి స్వామ్యాన్ని రద్దుచేసి, పశ్చిమదేశాల చరిత్రలో జరిగినట్లుగా అదే క్రమాన్ని అనుసరించి తీరాల్సిందేనా? ఈ దశలో ఈ ప్రశ్నకి చెప్పగలిగిన సమాధానం ఒక్కటే. రష్యన్ విప్లవం పశ్చిమయూరప్ దేశాల్లోని కార్మికవర్గ విప్లవానికి సూచిక కాగలిగే పక్షంలో, అవి రెండూ పరస్పరం దోహదం చేసుకునే పక్షంలో, రష్యాలోని రైతాంగ సాముదాయిక భూ యాజమాన్య విధానం కమ్యూనిస్టు అభివృద్ధికి నాందీవాచకం కాగలదు!"

వేర జసూలిచ్‌తో మార్క్స్ ఉత్తరప్రత్యుత్తరాలు ప్రచురమే. కానీ, 'పెట్టుబడి' ఫ్రెంచ్ ప్రచురణ గురించిగానీ, 1879-82 మధ్య కాలంలో - 1883లో మరణించడానికి కొద్దికాలం ముందూ ఆయన రాసుకున్న నోట్స్ గురించిగానీ, తెలిసినవాళ్ళు అరుదు. తన జీవితకాలంలోని చిట్టచివరి దశకంలో, పాశ్చాత్యేతర సమాజాల గురించి ఆయన రాసుకున్న ఈ నోట్స్ మార్క్స్ రచనల్లో మూడో స్రవంతిగా వున్నాయి. మార్క్స్ మరణానంతరం ప్రచురితమయిన 'గ్రాంట్‌రిసా'తోనూ, '1844 నాటి అర్థశాస్త్ర, తత్వశాస్త్ర రాతప్రతులు'తోనూ పోల్చి చూస్తే, ఈ నోట్స్ చిత్తుప్రతుల రూపంలోనే వున్నాయని చెప్పాలి. వాటిల్లోని భాష మెరుగుపెట్టనిది; వ్యాకరణ బద్ధంకానిది; దానికి తోడు మార్క్స్‌కు ఏకకాలంలో అనేక భాషలు ప్రయోగించే అలవాటుంది. చీమలబారులా ఉండి, చదవజాలనిరీతిలో వుంటుంది మార్క్స్ చేతిరాత. ఈ కారణాలన్నింటిచేతా, మార్క్స్ రాసుకున్న నోట్స్‌కు శుద్ధ ప్రతి తయారు చెయ్యడం పెనుసవాలుగా పరిణమించింది. అవి, తన రచనల యొక్క ముసాయిదాలో, చిత్తుప్రతులో కావు; తను చదువుతూ ఉండిన పుస్తకాల నుంచి సంగ్రహరూపంలో ఎత్తిరాసుకున్న భాగాలవి. నిజానికి అవి ఆయా పుస్తకాల సంగ్రహరూపాలను మించినవని చెప్పాలి. మార్క్స్ ఆలోచనలను పట్టిచ్చే అనేక లక్షణాలు ఆ నోట్స్‌కి వున్నాయి. మొదటిది, మార్క్స్ సొంత గొంతులో, అతి ముఖ్యమయిన వ్యాఖ్యలను అవి మనకి అందిస్తాయి. రెండోది, ఈ నోట్స్ మార్క్స్‌ను ఓ పాఠకుడిగానూ, అధ్యయన శీలిగానూ మనకి చూపిస్తాయి. తను చదివే రచయితల అభిప్రాయాలూ అంచనాలపై మార్క్స్ ప్రత్యక్ష, పరోక్ష వ్యాఖ్యలను మాత్రమే కాదూ ఆ పుస్తకాలతో ఆయన ఎలా లీనమయ్యే వాడో, వాటిలోని పాఠాలకు భిన్నమయిన విషయాలను ఆయన ఎలా ప్రస్తావించేవాడో కూడా ఈ నోట్స్‌లో చూడొచ్చు. మూడోది, మార్క్స్ దృష్టిలో పాశ్చాత్యేతర, పెట్టుబడిదారీ పూర్వ సమాజాల అధ్యయనంలో ఆసక్తికరమయిన ఇతివృత్తాలూ, సమస్యలూ, సమాచారం ఏమిటో ఈ నోట్స్ సూచిస్తాయి. ఒక్కముక్కలో చెప్తే మార్క్స్ కొత్తబాటల దిశగా అడుగులు వేస్తున్నదశలో ఆయన ఆలోచనలు ఎలావుండినాయనే విషయాన్ని మనకి తెలియచేస్తాయి నోట్స్. తన జీవితంలో చిట్టచివరి దశాబ్దంలో పాశ్చాత్యేతర సమాజాల గురించిన మార్క్స్ నూతన ఆలోచనవిధానం ఎలా వుందన్నదే ఈ మూడు స్రవంతులలోకీ అత్యంత కీలకమయింది. వాటిని పొందు పరచుకున్న ఈ నోట్‌బుక్స్‌ను ప్రచురించడానికి సంబంధించిన ప్రణాళికల గురించి తర్వాతి అధ్యాయంలో చర్చిస్తా.

పాశ్చాత్యేతర, పెట్టుబడిదారీ పూర్వ సమాజాల గురించీ, స్త్రీపురుష సంబంధాల గురించీ చర్చించిన

1879-82 మధ్యకాలం నాటి మార్క్స్ నోట్‌బుక్స్ - ఒక పిట్టచూపు

1972లో. లారెన్స్ క్రేడర్ మార్క్స్ "జాతిపరమయిన అధ్యయనాలపై నోట్‌బుక్స్"ను ప్రచురించారు. ఈ నోట్‌బుక్స్ ఒకే భాషలో లేవూ మార్క్స్‌కు ఎన్ని భాషలచ్చో అన్ని భాషల్లోనూ ఇందులోని నోట్స్ ఉన్నాయి! లూయీ హెన్రీ మోర్గన్ హెన్రీ సమ్నర్ మైనే జాన్ బడ్ ఫియర్ జాన్ లబ్బాక్ తదితరుల

మానవశాస్త్ర పరిశోధన గ్రంథాలపై, 1880–82 సంవత్సరాల మధ్యకాలంలో, మార్క్స్ రాసుకున్న నోట్స్ ఇవి. ఈ నోట్స్ వందలపేజీలకు విస్తరించి వున్నాయి. వాటినే క్రేడర్, బహుభాషా గ్రంథం రూపంలో అచ్చు వేశారు. త్వరలోనే, ఈ ప్రచురణ యొక్క ఆంగ్లానువాదరావిపులమయిన సంపాదక వివరణలతో సహా విడుదల కానున్నది. ఇంతకీ, పాశ్చాత్యేతర, పెట్టుబడిదారీ పూర్వ సమాజాల గురించీ, స్త్రీపురుష సంబంధాల గురించీ చర్చిస్తూ 1879–82 మధ్యలో మార్క్స్ రాసుకున్న నోట్‌బుక్స్‌లో సగం మాత్రమే క్రేడర్ ప్రచురణలో చోటు సంపాదించుకోగలిగాయి. రష్యా, అమెరికా, నెదర్లండ్స్, జెర్మనీ దేశాల్లోని మార్క్స్ పరిశోధకులూ నిపుణుల సహకారంతో –మెగా2 ప్రాజెక్టులో భాగంగా– ఈ నోట్స్‌ను పూర్తిగానూ, సందర్భోచితమయిన వ్యాఖ్యలతోనూ రూపొందించాలని మేం సంకల్పిస్తున్నాం. ఈ నోట్స్ సాధారణంగా జెర్మన్–ఇంగ్లిష్ కలగలిసిన భాషలో కనిపిస్తాయి. ఇవి, మూల ప్రతుల్లో ఎలావున్నాయో అలాగే, బహుళ భాషల్లోనే, 'మెగా2,×ు/27సంపుటి'లో చేరుస్తున్నాం. అంతేకాక పూర్తిగా ఇంగ్లిష్‌లోనే ప్రచురితమయిన తన "జాతిపరమయిన అధ్యయనాలపై నోట్‌బుక్స్"లో క్రేడర్ చేర్చని నోట్స్‌ను వీలయినంత ఎక్కువగా ఈ బహుభాషా ప్రచురణలో చేర్చాలని కూడా మేం అనుకుంటున్నాం.

తన జీవితంలోని చిట్టచివరి దశకంలో, 1879–83మధ్యకాలంలో, మార్క్స్ ప్రచురించింది అతి పరిమితం. 'పెట్టుబడి' రెండు–మూడు సంపుటులను మార్క్స్ పూర్తిచెయ్యలేదు; వాటిని ఆయన మరణానంతరం ఎంగెల్స్ ప్రచురణకు సిద్ధం చేశారు. ఆయన ఈ దశలోఅనారోగ్యంతో బాధపడుతూ, గంభీరమయిన మేధోకృషి కొనసాగించే సామర్ధ్యం కొరవడి వున్నారనే మార్క్స్ జీవితచరిత్రల్లో పేర్కొన్నారు. కానీ, 1960 దశకం తర్వాత, ఈ ప్రకటనను సవాలుచేస్తూ, మార్క్స్ తదుపరి రచనల గురించి విశ్లేషిస్తూ, చర్చలూ, ప్రచురణలూ కూడా వెలువడ్డాయి. అయినప్పటికీ, మార్క్స్ జీవితచరిత్రల్లో పేర్కొన్న అభిప్రాయమే ప్రచురంగా వుంది. అయితే, తన "జాతిపరమయిన అధ్యయనాలపై నోట్‌బుక్స్"లో మార్క్స్ పద్ధతిప్రకారం కృషి చేశారని అర్థమవుతుంది. ఉదాహరణకి, ఈశాన్య అమెరికా ప్రాంతానికి చెందిన ఇరాక్వాయ్స్ ప్రజల గురించీ, కొలంబియా పెత్తనానికి ముందటి మెక్సికన్ తెగ అజ్టెక్ ప్రజల గురించీ ఆస్ట్రేలియా మూలవాసుల గురించీ, ఉత్తర భారత దేశానికి చెందిన గ్రామీణుల గురించీ, ప్రాచీన ఐర్లండ్ తెగకు చెందిన సెల్ట్ ప్రజల గురించీ –ఒక్క మాటలో చెప్తే– యూరపియనేతర ప్రజల వైవిధ్యం గురించి మార్క్స్ వ్యవస్థీకృత అధ్యయనం కొనసాగించారు. విభిన్న పెట్టుబడిదారీ పూర్వ సమాజాల్లో రక్తసంబంధం, గ్రామీణ సంస్కృతుల ప్రాధాన్యం గురించి మార్క్స్ నొక్కిచెప్పడానికి ఈ అధ్యయనం దారితీసింది. ప్రపంచమంతటా విస్తరించే పెట్టుబడిదారీ విధానం పరిధి ఏమిటో తెలుసుకోవాలనే మార్క్స్ తపనకు అన్నివిధాలా తగినట్లు ఉంది ఈ అధ్యయనం. మూడు కీలకమయిన సైద్ధాంతిక సమస్యలను పరిష్కరించే ప్రయత్నం ఈ నోట్స్‌లో ఉంది: (1) సామాజిక అభివృద్ధి ఒకే రూపంలో, ఒకే తరహాలో జరిగిందా? లేక బహురూపాల్లో జరిగిందా? (2) విభిన్న సామాజిక సంస్కృతులలో కుటుంబం, స్త్రీపురుష సంబంధాలు ఎలా వున్నాయి? (3) ఆటవిక తెగల సమాజ జీవనంలో సామాజిక వర్గాలు ఎలా తలెత్తాయి? (4) సాముదాయిక –వ్యక్తిగత ఆస్తి రూపాల చరిత్ర ఏమిటి? మార్క్స్ రచనల్లో ఈసమస్యల గురించి, చెదురుమదురుగా క్లుప్తమయిన ప్రస్తావనలే తప్ప, ఏ దశలోనూ విపులమయిన అధ్యయనం జరగలేదు.

"జాతిపరమయిన అధ్యయనాలపై నోట్‌బుక్స్"లో మార్క్స్ ఇతరులు కనిపెట్టిన విషయాలను గురించి మాత్రమే ప్రస్తావించి ఊరుకోలేదు. ఉదాహరణకి, అమెరికన్ మానవ శాస్త్రవేత్త మోర్గన్ రచనలపై నోట్స్ రాసుకునే సందర్భంగా, ఆదిమ అమెరికన్ సమాజం గురించిన మోర్గన్ కాల్పనిక భావనలనుంచి మార్క్స్ తనంతట తాను దూరంగా నిలబడ్డారు. అలాగే, ఇంగ్లిష్ న్యాయశాస్త్ర చరిత్ర పరిశోధకుడు ఎచ్.ఎస్.మైనే రచనలపై నోట్స్ తీసుకునే సందర్భంగా కూడా మార్క్స్ కొన్ని కీలకమయిన వ్యాఖ్యలు చేశారు. "తమ సొంత ఆస్తికి సంబంధించిన కొన్ని అంశాలపై భర్తలను సంప్రదించకుండానే నిర్ణయాలు తీసుకునే అధికారం, హక్కు ఐరిష్ స్త్రీలకు కల్పించింది ప్రాచీన ఐర్లండ్ న్యాయశాస్త్రం. అయితే, మందబుద్ధులయిన ఇంగ్లిష్ న్యాయమూర్తులు 17వ శతాబ్ది మొదట్లో ఈ హక్కులవ్యవస్థను, మరికొన్ని వ్యవస్థలతోసహా, చట్టవ్యతిరేకంగా ప్రకటించి రద్దుచేశా"రని –జెర్మన్, ఇంగ్లిష్ కలగాపులగం శైలిలో–

వ్యాఖ్యానించారు మార్క్స్. మోర్గన్‌పై వ్యాఖ్యానించే మరో సందర్భంలో –ఇది, ప్రాచీన గ్రీక్ వ్యవస్థను గురించిన సందర్భం– మార్క్స్‌తిరిగి స్త్రీపురుష సంబంధాల గురించిన ప్రస్తావన చేశారు. "కావాలనే గ్రీకు పురుషులు, స్వార్థబుద్ధి ప్రదర్శించారు; తద్వారా, స్త్రీల స్థితిగతులను తక్కువచేసే దిశగా ఇది జరిగిం"దని మార్క్స్ మోర్గన్ రాసిన దాన్ని ఉట్టంకించారు. దానికి తన వ్యాఖ్య జోడిస్తూ ఆయన ఇలా అన్నారు: ''గ్రీకు దేవతల నివాసస్థానమయిన ఒలింపస్‌పై స్త్రీల స్థితిగతుల గురించిన వర్ణనలు, మరింత శక్తిమంతులయిన ఒక నాటి స్వేచ్ఛాయుత గ్రీకు స్త్రీల స్థితిగతుల గురించిన తలపోతలకు నిదర్శనలు."

"జాతిపరమయిన అధ్యయనాలపై నోట్‌బుక్స్" గురించి క్రేడర్‌ను మినహాయిస్తే ప్రస్తావించి, చర్చించిన పరిశోధకులు చాలా అరుదు. వారిలో జెర్మన్ చరిత్ర పరిశోధకుడు హన్స్‌పీటర్ హార్‌స్టిక్ ఒకరు. అల్జీరియా, భారత్, కొలంబియా పెత్తనానికి పూర్వపు అమెరికా ప్రాంతాలో 'సాముదాయిక సంపద' గురించి రష్యన్ మానవశాస్త్రవేత్త మక్సీమ్ కవలేఫ్స్కియ్ రాసిన పుస్తకంపై మార్క్స్ –1879లో– రాసుకున్న నోట్స్‌ను హార్‌స్టిక్ ప్రచురించారు. "మార్క్స్ దృష్టి, యూరప్ మీంచి ఆసియా, లాటిన్ అమెరికా, ఆఫ్రికాల వైపు మళ్లిం"దని హార్‌స్టిక్ వ్యాఖ్యానించారు. పాశ్చాత్యేతర, పెట్టుబడిదారీ పూర్వ సమాజాల గురించీ, స్త్రీపురుష సంబంధాల గురించీ చర్చించిన ''జాతిపరమయిన అధ్యయనాలపై నోట్‌బుక్స్"నూ, తదితర మార్క్స్ 'తదుపరి రచనల'నూ మరింత ఎక్కువమంది దృష్టికి తీసుకువచ్చిన మార్క్సిస్ట్ మానవతావాద పరిశోధకురాలు రయా దునయేఫ్స్కయా. స్త్రీపురుష సంబంధాల గురించి మార్క్స్ ఈ రచనల్లో కేంద్రీకరించడం గురించి ఆమె నొక్కిచెప్పారు. ఏడ్రియెన్ రిచ్, దంగా విలీయ్‌సిస్, లాంటి స్త్రీవాద పరిశోధకులూ, పరేష్ చట్టోపాధ్యాయ్ లాంటి ఆర్థికవేత్తలూ కూడా ఈ చర్చలో పాల్గొన్నారు. మార్క్స్ నోట్‌బుక్స్‌ను 'తృతీయ ప్రపంచంపై వెలువరించిన రచనలు'గా పీటర్ హడీస్ అభివర్ణించగా, అమెరికన్ ఆదివాసులకు సంబంధించిన వాటి ప్రాధాన్యాన్ని ఫ్రాంక్లిన్ రోజ్‌మాంట్ నొక్కి చెప్పారు. కాగా, ఈ నోట్‌బుక్స్‌ను, రోజా లగ్జెంబర్గ్ కృషితో పోల్చారు డేవిడ్ నార్మన్ స్మిత్.

ఇంతకుముందు చెప్పినట్లుగా, క్రేడర్ ప్రచురించిన "జాతిపరమయిన అధ్యయనాలపై నోట్‌బుక్స్"లో చేర్చని నోట్స్ దాదాపు అన్నే పేజీలకు విస్తరించివుంటుంది. అవి 1879–82 సంవత్సరాల మధ్యకాలంలో రాసుకున్న నోట్స్. పాశ్చాత్యేతర, పెట్టుబడిదారీ పూర్వ సమాజాల గురించీ, స్త్రీపురుష సంబంధాల గురించీ చర్చించిన నోట్‌బుక్స్‌లో అత్యధికం ఇంతవరకూ వెలుగు చూడలేదు. ఈ నోట్స్‌లో, అప్పుడప్పుడు, మార్క్స్ ప్రత్యక్ష వ్యాఖ్యలూ, ఈ విషయంలో ఆయన సొంత ఆలోచనలూ, అభిప్రాయాలూ కనిపిస్తాయి. అల్జీరియా– భారతదేశం– లాటిన్ అమెరికా సమాజాల గురించి రష్యన్ పరిశోధకుడు కవలేఫ్స్కియ్ రాసిన పుస్తకంపై 1879లో మార్క్స్ రాసుకున్న నోట్స్‌లో ఆయన రష్యన్ పరిశోధకునితో విభేదించారు. యూరప్ కేంద్రక భూస్వామ్య వ్యవస్థలోని వర్గాలనూ అభివర్గాలనూ, కొలంబియా పెత్తనానికి పూర్వపు లాటిన్ అమెరికా సమాజాలపై రుద్దే ప్రయత్నాన్ని మార్క్స్ వ్యతిరేకించారు. రోమన్ల కుటుంబ వ్యవస్థ గురించి, లుడ్విగ్ లాంగ్ రాసినదానితో కూడా మార్క్స్ ఇదేవిధంగా విభేదించారు. "వ్యక్తిగత ఆస్తినే ఆదిబిందువుగా చేసుకుని తన చర్చ ప్రారంభించి, తద్వారా సాముదాయిక ఆస్తి ప్రాధాన్యాన్ని తగ్గించడం ద్వారా లాంగ్ వాస్తవాలను వక్రీకరించా"రని మార్క్స్ విమర్శించారు.

ఇటువంటి వ్యాఖ్యల వల్ల ఈ నోట్స్ ప్రాముఖ్యం తగ్గకపోగా పెరుగుతోంది. తన చివరిదశలో మార్క్స్ ఏయే విషయాలపై కేంద్రీకరించి, అధ్యయనం కొనసాగించారో, తను చదివే పుస్తకాల్లోంచి విషయాలను ఎలా జల్లెడపట్టి, ఏరికూర్చి, ఎలా వాటిని పునర్నిర్మించారో ఈ నోట్స్ చూపిస్తాయి. లాంగ్ రచనపై ఆయన నోట్స్ చూస్తే, పితృస్వామ్య రోమన్ కుటుంబవ్యవస్థలోని వివాహ వ్యవస్థ యొక్క భిన్న ముఖాలు గోచరిస్తాయి. అవి వర్గపరమయిన, జాతిపరమయిన వ్యవస్థలకే పరిమితంకావు. రోమన్ పితృస్వామ్య కుటుంబ వ్యవస్థ కాలక్రమంలో ఎలా బలహీనపడి దిగజారిపోయిందనే చారిత్రిక పరిణామాన్ని కూడా మార్క్స్ నోట్స్ వివరిస్తాయి. రోమన్ బానిసల తిరుగుబాట్లు ఇతివృత్తంగా అర్థశాస్త్ర చరిత్రవేత్త కార్ల్ బూఖర్ పుస్తకంపై రాసుకున్న నోట్స్‌లో, రోమన్ కుటుంబాన్ని విస్తృతార్థంలో తీసుకున్నారు మార్క్స్. పితృస్వామ్య కుటుంబ వ్యవస్థలోని బాంధవ్యాలను, బానిసకూ బానిస యజమానికీ వుండే సంబంధంతో పోల్చారు మార్క్స్. ఇదే నోట్‌బుక్స్‌లో, మరోచోట, మరో సందర్భంలో మార్క్స్ చేసిన ఓ వ్యాఖ్యకు ఇది అన్నివిధాలా అనుగుణంగానే ఉంది. "కుటుంబ వ్యవస్థలో బానిసత్వమే కాదు అర్థబానిసత్వం కూడాబీజప్రాయంగా నెలకొనివుంటుం"దని,

ఆ సందర్భంలో ఆయన వ్యాఖ్యానించారు. బూఖర్ పుస్తకంపై రాసుకున్న నోట్స్‌లోనే, క్రీస్తుకుపూర్వం రెండోశతాబ్దంలో జరిగిన బానిసల తిరుగుబాట్ల గురించి మార్క్స్ కొన్ని వ్యాఖ్యలు చేశారు. గ్రాకై కాలంలో రోమ్‌లోని స్వేచ్ఛాయుత పౌరులలో తలెత్తిన వర్గ కలహాల నేపథ్యంలో, ఏయేటికాయేడు జరుగుతూ వచ్చిన బానిసల తిరుగుబాట్లను విశ్లేషించారు మార్క్స్. భారతీయచరిత్ర గురించిన నోట్స్‌లో కూడా మార్క్స్ వలసవాద వ్యతిరేక తిరుగుబాట్లపైనే కేంద్రీకరించారు. భారత దేశీయులలో విదేశీయుల దురాక్రమణలను నివారించే లక్షణం కొరవడిందని 1853నాటి ట్రిబ్యూన్ వ్యాసాల్లో మార్క్స్ చేసిన వ్యాఖ్యలకివి వ్యతిరేకంగా వున్నాయన్నది గమనార్హం. జావా గురించిన నోట్స్‌లో కూడా ఆయన గ్రామీణ సామాజిక వ్యవస్థపైనే కేంద్రీకరించారు. అదేకాలంలో భారత, రష్యా సమాజాలపై తాను రాసుకునివుండిన నోట్స్‌కు, జావా నోట్స్ అనుగుణంగానే వున్నాయి.

ఇండోనేసియా, రోమ్‌లపై మార్క్స్ అముద్రిత నోట్స్ ఈ వ్యాసాన్ని ముగిస్తూ, నేను రెండు పాఠాల గురించి సవివరంగా ప్రస్తావించదల్చుకున్నాను. వాటిని కూడా తొలిసారిగా 'మెగా2,IV/27సంపుటి'లో చేర్చనున్నాం. ఇవి ఇంతవరకూ ఏ భాషలోనూ ప్రచురితం కాలేదు!

1880-81 మధ్యకాలంలో మార్క్స్ ఇండోనేసియాలో డచ్ వలసవాదం గురించి నోట్స్ రాసుకున్నారు. అక్కడి సమాజం పట్లా, ప్రపంచమార్కెట్ యంత్రాంగానికి ఆ దేశం తొలి రోజుల్లోనే అనుసంధానమయిన తీరుపట్ల మార్క్స్‌కు కలిగిన ఆసక్తికి -ఇరవైవేల పదాలకు విస్తరించినా ఈ నోట్సే నిదర్శనం. సాంప్రదాయిక జావనీస్ గ్రామీణ వ్యవస్థపై మార్క్స్ కేంద్రీకరించారు. ***"వలసలను నియంత్రించి, నిర్వహించడమెలా? బ్రిటిష్ వలసగా ఉన్న భారత దేశంలో ఎదురయ్యే సమస్యలకు ఆచరణాత్మక పరిష్కారం"*** పేరిట జేమ్స్ విలియం బేలీ మనీ 1861లో రాసిన పుస్తకం ఆధారంగా మార్క్స్ తన నోట్స్ రూపొందించారు. మనీ భారత దేశంలో పుట్టిన ఓ బ్రిటిష్ బారిస్టర్. భారతదేశంలో సిపాయి తిరుగుబాటు పతాకస్థాయికి చేరుకున్న తరుణంలో మనీ జావా వెళ్లాడు. సదరు యాత్ర ద్వారా తనకు సంక్రమించిన అనుభవం ఆధారంగానే మనీ ఈ పుస్తకం రాశాడు. సిగ్గూ ఎగ్గూ లేకుండా డచ్ వలస పాలకుల కీర్తి గానం చేసే స్తోత్రపాఠకుడు ఈ బారిస్టర్ మహాశయుడు. వలస పూర్వ జావా సమాజంలో మార్పుచేర్పులు పెద్దగా చెయ్యలేదు డచ్ వలసవాదులు. భారతదేశంలో బ్రిటిష్ వలసపాలకుల వైఖరి అది కాదు. పర్యవసానంగా, భారతీయ సాంప్రదాయిక, సాముదాయిక గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మార్కెట్ శక్తులు ధ్వంసం చేశాయి. అయితే, డచ్ వలసవాదుల వ్యూహం ఇందుకు భిన్నంగా ఉండింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలోని భూమికౌలు ఏర్పాట్లనూ, రాజకీయ వ్యవస్థనూ, సాంప్రదాయిక, సాముదాయిక సంస్కృతినీ కొనసాగ నిచ్చారు.

జావా మీద మార్క్స్ నోట్స్ రాసుకోవడం ఇదే మొదలుకాదు! 1853లో, భారతదేశం గురించి రాసే సందర్భంలో కూడా, ఆయన జావామీద కొన్ని నోట్స్ రాసుకున్నారు. 1817లో వెలువడిన ప్రామాణిక చారిత్రిక-జాతిపరమయిన అధ్యయనం, హెన్రీ శ్టామ్‌ఫర్డ్ రాఫిల్స్ రచన 'జావా చరిత్ర' ఆధారంగా రాసుకున్న నోట్స్ అవి. ***(1850 తొలినాళ్లలో మార్క్స్ రాసుకున్న నోట్స్‌తో పాటు ఈ నోట్స్‌ను కూడా 'మెగా2'లో భాగంగా తర్వాత వెలువరించనున్నారు.)*** స్థానిక గ్రామీణజీవనం, సంస్కృతుల గురించీ -ముఖ్యంగా బాలి ప్రాంతంలో- స్త్రీపురుష సంబంధాలతో సహా రాఫిల్స్ రచనపై రాసుకున్న నోట్స్‌లో నొక్కిచెప్పారు మార్క్స్. 1880-81లో మనీ పుస్తకంపై రాసుకున్న నోట్స్‌లో, రచయిత తీసుకున్న ఇతివృత్తాన్ని పూర్తిగా పక్కనపెట్టి, అతగాడు సేకరించిన ఆర్థిక-గ్రామీణ జీవన సమాచారంపై మాత్రమే మార్క్స్ కేంద్రీకరించారు. ***(వివరాల కోసం 1983లో టిషెల్మన్ రాసింది చూడండి.)*** జావా జీవితం గురించి పైపై అధ్యయనం మాత్రమే చేసిన మనీలాంటి స్తోత్రపాఠకుడి దృక్కోణం గురించి కూడా మార్క్స్ ఎటువంటి విమర్శలూ, వ్యాఖ్యలూ చెయ్యలేదు. మనీ రచనలోని అత్యంత అనుమానాస్పదమయిన భాగాన్ని వదిలిపెట్టి, అప్పట్లో జావా జీవనవిధానాన్ని గురించి విపులంగా వర్ణించిన ఆ పుస్తకాన్ని వినియోగించుకున్నారు మార్క్స్. కొన్ని భాగాలను పూర్తిగా వదిలేస్తూ, చాలా అధ్యాయాల్లోంచి విడివిడి వాక్యాలను మాత్రమే తీసుకున్నారాయన. మనీ పుస్తకంలో పేర్కొన్న వాస్తవ సమాచారం నుంచీ గణాంకాలనుంచీ పనికొచ్చేవనిపించిన వాటిని మాత్రమే మాత్రం జల్లెడపట్టి తీసుకుని, నాటు చెక్కభజనను విసర్జించారు మార్క్స్.

మార్క్స్ మరణానంతరం, ఎంగెల్స్ మనీ పుస్తకాన్నీ బహుశా మార్క్స్ నోట్‌బుక్స్‌నీ చదివినట్లు అనిపిస్తుంది. 1884లో, ఆయన కార్ల్ కౌట్‌స్కీకి ఓ లేఖ రాస్తూ, ఇండోనేసియాలో డచ్ పాలన "స్టేట్ సోషలిజానికి నికార్సయిన యథాతథవాద నమూనా"లాంటిదనీ; ఈ నమూనా "ఆనాటి రష్యన్, భారత సమాజాల్లో మాదిరిగా గ్రామస్థాయిలో ఆదిమ కమ్యూనిజం పునాదిగా" రూపు దిద్దుకుందనీ వ్యాఖ్యానించారు (వీజుజఔ 47: 102ఉ3). ఎంగెల్స్ అభిప్రాయాలు మార్క్స్ తదుపరి రచనల్లో వ్యక్తమయిన భావాలకు భిన్నంగా ఉన్నాయి. ముఖ్యంగా రష్యన్ గ్రామీణ సాముదాయిక సంపదపై వ్యాఖ్యానిస్తూ, అక్కడినుంచే విప్లవాత్మక పరిణామాల దిశగా లంఘించవచ్చునని మార్క్స్ వ్యాఖ్యానించారు. అదే అభిప్రాయం 1882నాటి 'మ్యానిఫెస్టో' రష్యన్ ప్రచురణకు రాసిన ముందుమాటలో తామిద్దరం కలిసి ప్రకటించిన విషయాన్ని ఎంగెల్స్ విస్మరించినట్లు కనిపిస్తోంది.

1879–80 సంవత్సరాల మధ్యకాలంలోరోమ్ గురించి మార్క్స్ రాసుకున్న నోట్స్ –45 వేల పదాలకు విస్తరించివున్నవా గురించి మార్క్స్ రచనలపై నిపుణులకు అందరికీ అజ్ఞాతంగా మిగిలిపోయాయి; వాటిని ఏ భాషలోనూ ఎవ్వరూ ఎన్నడూ ప్రచురించి వుండలేదు! ఈ నోట్స్ కుటుంబవ్యవస్థ, సామాజిక వర్గాల చుట్టూ కేంద్రీకృతమయి ఉండినాయి. ఈ రెండు విషయాలు పరస్పరం సంబంధంలేని అంశాలు కావన్నదే మార్క్స్ అభిప్రాయం. 'రోమిష్చె ఆల్టర్‌తూమర్' (ప్రాచీన రోమ్ చరిత్ర) పేరిట లుడ్విగ్ లాంగ్ 1854లో మూడు భాగాలుగా వెలువరించిన ఈ (రోమ్ రిపబ్లిక్ ఏర్పడ్డానికి ముందుకాలపు) చరిత్ర గ్రంథంలో ఆ నాటి సామాజిక సంప్రదాయాలూ, ఆచారాల గురించి రచయిత విపులంగా వివరించారు. ఈ గ్రంథంపై మార్క్స్, 24 పేజీల సుదీర్ఘమయిన నోట్స్ రాసుకున్నారు. ఈ నోట్స్ ప్రధానంగా జెర్మన్‌లో ఉన్నా, ఎన్నో పేరాలు లాటిన్‌లోనూ, అక్కడక్కడా ఇంగ్లిష్ భావప్రకటనలూ కూడా లేకపోలేదు. రోమ్ రిపబ్లిక్ ఏర్పడ్డానికి ముందుకాలపు చరిత్ర పరిశోధకుల్లో లాంగ్ ముఖ్యులు. కాగా, పితృస్వామ్య కుటుంబవ్యవస్థ. వివాహ వ్యవస్థ, తెగల న్యాయవ్యవస్థ, స్త్రీలు పోషించిన సామాజిక పాత్ర, ఆస్తి చట్టాల అభివృద్ధిక్రమం తదితర అంశాలపై మార్క్స్ తన నోట్స్‌లో కేంద్రీకరించారు. రోమ్‌లో భర్త భార్యపై చెలాయించే పెత్తనం పైనే కొన్ని సందర్భాల్లో కేంద్రీకరించడం కనిపిస్తుంది. మరి కొన్ని సందర్భాల్లో రోమన్ కుటుంబ పెద్ద విశిష్టాధికారాలపైనే –సంతానం, మనవలూ మనవరాళ్లూ, స్వేచ్ఛాయుత కార్మికులూ,ఒప్పందాల ప్రాతిపదికగా తన దగ్గిర పనిచేసే కూలీలూ, బానిసలూ, పశుసంపదా, భూ సంపద వగైరాలపై కలిగివుండే హక్కులపైనే – కేంద్రీకరించడం కనిపిస్తుంది. వేరే సందర్భాల్లో –వంశం, తెగల బాంధవ్యాలూ–లాంటి అంశాలపై కేంద్రీకరించడం కనిపిస్తుంది. రోమన్ నాగరికత అభివృద్ధి చెందే కొద్దీ, వివాహ వ్యవస్థ సాంప్రదాయిక చట్టాల పరిధిలోంచి బయటపడి, రాజ్యం యొక్క లౌకిక చట్టాల పరిధిలోకి రావడం పెరుగుతూపోయిందని మార్క్స్ తన నోట్స్‌లో పేర్కొన్నారు. ఇది రోమన్ కుటుంబపెద్ద అధికారం బలహీనపడ్డానికీ, తదనుగుణంగా భార్యల అధికారాలు పెరగడానికీ –కనీసం కులీనుల వరకయినా– దారితీసిందన్నారు మార్క్స్.

1884నాటి ఎంగెల్స్ ప్రసిద్ధ రచన "కుటుంబం, వ్యక్తిగత ఆస్తి, రాజ్యాంగాల పుట్టుక"లో వ్యక్తమయిన భావాలకు భిన్నమయిన వైఖరి ఈ నోట్స్‌లో ప్రకటించారు మార్క్స్. చరిత్ర పూర్వ యుగంలో మాతృస్వామ్యమే ఉండేదనీ, అది "ప్రపంచమంతటా స్త్రీల చరిత్రాత్మక పరాజయం" పొందడానికి దారితీసిందనీ ఎంగెల్స్ తన రచనలో పేర్కొన్నారు. ఇది ఏకపక్షంగానూ, అతిసామాన్యంగానూ ఉంది. స్త్రీపురుష సంబంధాల గురించి, అనేక అర్థచ్ఛాయలతో కూడిన, గతితార్కిక అవగాహన 1879–82 నాటి మార్క్స్ నోట్స్‌లో కనిపిస్తుంది. దునయేఫ్‌స్కయ స్త్రీ పురుష సంబంధాల నేపథ్యంలో మార్క్స్–ఎంగెల్స్‌ల మధ్య తీవ్రవైరుధ్యం ఉందన్నారు. అయితే, "మహిళల నెల్లెప్పుడూ అణచివేతకు గురిచేస్తూనే వచ్చారని 1884 లోనే నొక్కిచెప్పడం ఎంతో ఘనమయిన విషయ"మని ఎంగెల్స్‌కు ఆమె నివాళులర్పించారు. అయితే, స్త్రీ పురుష సంబంధాల విషయంలో ఎంగెల్స్ "బహుపక్ష వైఖరికి బదులుగా ఏకపక్ష వైఖరినే ప్రదర్శించా"రనీ, అది "సమగ్రమూ కాదు, గతితార్కికమూ కా"దనీ ఆమె వ్యాఖ్యానించారు.

ఈ వ్యాసాన్ని ముగించే ముందు రెండు ముక్కలు మళ్లీ

మనవి చేసుకుంటున్నాను. ఇక్కడ ప్రస్తావించిన పాఠాలతో పాటు మార్క్స్ రాసుకున్న ఇతర నోట్స్ కూడా 'మెగా2' సంకలనంలో చేరనున్నాయి. భారతదేశం, ఇండోనేసియా, అల్జీరియా, లాటిన్ అమెరికా, ప్రాచీన రోమ్ తదితర పాశ్చాత్యేతర, పెట్టుబడి దారీపూర్వ సమాజాల గురించి 1879-82 సంవత్సరాల మధ్యకాలంలో, మార్క్స్ కడపటి రోజుల్లో, ఆయన ఆలోచనలు ఎలావున్నాయో 'మెగా2,IV/27సంపుటి' వెల్లడించనున్నది. అదే రోజుల్లో స్త్రీపురుష సంబంధాల విషయంలో కూడా మార్క్స్ ఆసక్తి, ఆలోచన ఎలావున్నాయో ఈ నోట్స్ వెల్లడిస్తాయి. 1848లో 'మ్యానిఫెస్టో'లోనూ, తదితర తొలినాటి రచనల్లోనూ వ్యక్తమయిన ఆధునికవాద వైఖరికి భిన్నంగా మార్క్స్ తన కడపటి రోజుల్లో ఆలోచించాడని ఈ నోట్స్ సూచిస్తున్నాయి. మొదట్లో ఆయన, పాశ్చాత్య పెట్టుబడిదారీ దేశాలు అనుసరించిన అభివృద్ధిపథాన్ని ప్రపంచంలోని అన్నిదేశాలూ అనివార్యంగా అనుసరించి తీరాలని భావించినప్పటికీ, తర్వాత ఆ అభిప్రాయం మార్చుకున్నారని ఈ నోట్స్ చెప్తున్నాయి. ■

**(అనువాదం : మందలపర్తి కిషోర్)**



## శ్రావ్యమయిన నిట్టూరుపు!

*దశదిశలా వ్యాపించే ప్రాచుర్యం ఏపాటిది?*
*తారల్లా తళతళమను నీదు తరళ నేత్రావళి*
*తొలకరించు వెలుగు ముందు దిగదుడుపే అనుకుంటా!*

*దేశాంతర సీమల సాధించే యశమేపాటిది?*
*గోర్వెచ్చని ఆనందంతో నిండిన నీ హృదయం*
*చిలకరించు ప్రేమ ముందు చిటికెడనే అనుకుంటా!*

*దిగంతాల మార్మోగే కీర్తిగాన మేపాటిది?*
*గానపారవశ్యంలో లీనమయిన నీ కన్నుల*
*పెల్లుబికిన అశ్రుకణమె విలువయినది అనుకుంటా!*

*నీ వీణియ వెలువరించు శ్రావ్యమయిన నిట్టూర్పుల*
*కడపటి ఊపిరిగా కడు సంతసమున స్వీకరింతు*
*నీ గుండెలలో దుఃఖం, నీ మనసున కానందం*
*కలిగించే భాగ్యం నా పరమయ్యే పక్షంలో,*
*అంతట అపురూపమయిన అదృష్టం కలిసొస్తే*
*విశ్వ ప్రణయ రాజ్యానికి విజేతగా మరణిస్తా*

## ప్రేమ గీతిక


*సుతిమెత్తని పాదాలకు భక్తితోడ ప్రేమాంజలి*
*స్వీకరించు నేనిచ్చే సకల ప్రణయ గీతావళి*
*హృదయ వీణ తీవెలపై తీయనయిన అనురాగం*
*నీ నీడన నా ఆత్మే పాడెను స్వేచ్ఛాగీతం*
*పాటలోని పటుత్వమే ప్రణయమూ, పలుకుతుంది*
*తియతీయని వాంఛలనే గుండెల్లో చిలుకుతుంది*
*నరాలలో రేగుతోంది నవనాడుల సంస్పందన*
*నీ ఎదలో సాగుతోంది సమ్మోహనకర నర్తన*
*నీ చూపుకు అందనంత దూరంలో దాగి వుంది*
*విజయం నీలో రేపే వెలుగుల జడి గమనిస్తా*
*బహుదూరపు సీమలలో తెగువ చూపి తలపడతా*
*సుమధురతర సంగీతం నీ కోసం వినిపిస్తా*
*ఆసాంతం మారిన నా ఆత్మ ఖంగుమని మోగును*
*హృదయవీణ మధురమైన వేదనతో చెలరేగును*



# వర్గ, లింగ, జాతి, వలసవాదాల కూడలిలో మార్క్స్

- కొప్పర్తి వెంకటరమణమూర్తి

పరాయీకరణ, దోపిడీ ల నుంచి శ్రమ ను విముక్తం చెయ్యడమనే సమస్యను మనం ఇంకా ఎదుర్కొంటూనే ఉన్నాం. మార్క్స్ భావనలో శ్రామికులంటే కేవలం యూరోపియన్ తెల్ల జాతి పురుషులు మాత్రమే కాదు. వాళ్లల్లో ఐరిష్ కార్మికులు, నల్లజాతి వాళ్లతో పాటు అన్ని జాతుల, దేశాల మహిళలు కూడా ఉన్నారు. ఆయన పరిశోధన, విప్లవ సిద్ధాంతమూ ఇండియా నుంచి రష్యా వరకూ, అల్జీరియా నుంచి అమెరికన్ స్థానిక జాతుల వరకూ ఉన్న అనేక వ్యావసాయిక సమాజాలను కలుపుకుంటూ సాగింది. ముఖ్యంగా ఆయా సమాజాల్లోని స్త్రీ పురుష సంబంధాల్ని చర్చించింది. ఇంకా పూర్తిగా ప్రచురితం కాని చివరి రచనల్లో ఆయన తన దృష్టిని తూర్పుకూ, దక్షిణానికీ మరల్చినట్టు తెలుస్తుంది. పశ్చిమ యూరప్ వెలుపలి ఈ ప్రదేశాల రైతుల్లో, అక్కడి ప్రాచీన సామ్యవాద సామాజిక నిర్మాణాల్లో ఆయన విప్లవ సాధ్యాలను గుర్తించాడు. పశ్చిమ యూరప్ కార్మిక వర్గానికీ, వీరికి మధ్య కలయికను కూడా ఊహించాడు.




## పెట్టుబడి, శ్రమ

1848 నాటి కమ్యూనిస్ట్ మేనిఫెస్టో ముగింపులో మార్క్స్, ఏంగెల్స్ లు ప్రపంచ కార్మికులందర్నీ ఏకం కమ్మని ఇచ్చిన పిలుపులో పెట్టుబడికీ, భూయాజమాన్యానికీ వ్యతిరేకంగా జాతి, ప్రాంత సరిహద్దులు దాటుకుని విశాల ప్రాతిపదికన సాగే వర్గపోరాటం ఉంది. అదే మేనిఫెస్టో లో వాళ్లే మరొక చోట 'కార్మికులకు దేశం అనేది లేదు' అంటూ ప్రపంచ పెట్టుబడిదారీ మార్కెట్ అభివృద్ధి చెందడంతో 'ప్రజల మధ్య జాతి విభేదాలూ, విద్వేషాలూ మరింత కనుమరుగౌతున్నాయి' ' అని కూడా అన్నారు. వర్గపోరాటాన్ని ఉన్నతస్థాయి లో సాధారణీకరించిన ఈ సందర్భంలో ప్రజల సంస్కృతి, జాతీయత, భౌగోళిక పరిస్థితులూ ప్రక్కకు త్రోసివేయబడ్డాయి. పశ్చిమ యూరోపియన్, ఉత్తర అమెరికన్ కార్మికుల జీవనానుభవాలే ప్రపంచ ప్రజల అనుభవాలుగా భావించారు. జాతుల సంకుచితతత్వం అంతరించి ప్రపంచ పెట్టుబడి మూలమూలలోకి ప్రాకి ప్రపంచ సంస్కృతి రూపొందుతుందని ఊహించారు. అది అనాగరిక జాతుల్ని కూడా నాగరికంగా మారుస్తుందని, అడ్డుగోడల్ని కూల్చివేస్తుందనీ, ఈ సమాజాలు బూర్జువా ఉత్పత్తి విధానాన్ని అనుసరించేట్టు చేస్తుందని శ్లాఘించారు. ప్రాచీన సమాజాలు కూలిపోయే వేదనా భరిత సందర్భంలోనే పెట్టుబడి, భారీ ఉత్పత్తి సాధనాల్నీ, శక్తుల్నీ సృష్టించే చరిత్రాత్మక పాత్రను నిర్వహిస్తుందని అన్నారు.

రెండు దశాబ్దాల తర్వాత కూడా 1867 లో తన పెట్టుబడి గ్రంథానికి ముందుమాట వ్రాసుకుంటూ ఈ నైరూప్యత (abstraction) నే పాటించాడు మార్క్స్. పెట్టుబడిదారీ ఉత్పత్తికి కేంద్రబిందువైన 'విలువ రూపం' (value form) గురించి మాట్లాడుతూ కొన్ని సరకుల ఉత్పత్తి ని అనుభవ జ్ఞానంతో అధ్యయనం చెయ్యరాదని అన్నాడు. మొత్తం శరీరాన్ని స్థూలంగా అధ్యయనం చెయ్యడం కన్నా సూక్ష్మస్థాయిలో ఉన్న కణాల్ని అధ్యయనం చెయ్యడ కష్టమైన పని అని కూడా జోడించాడు. అందువల్ల పెట్టుబడిదారీ విధానాన్ని, వస్తూత్పత్తిని, దాని విలువ రూపాన్ని సంపూర్ణంగా విశ్లేషించుకోవడానికి నైరూప్యత ను ఎంచుకోవలసిందే నని అభిప్రాయపడ్డాడు.

ఏది ఏమైనా కాపిటలిజం లో విశ్వజనీనం చేసే లక్షణం ఉంది. ప్రపంచాన్ని క్రమబద్ధీకరించి చదును చేసి అందరినీ ఏక జాతిగా మార్చే విధానం ఉంది. ఈ విశ్వజనీనక లక్షణమే ఈ వ్యవస్థలోని రెండు వర్గాల మధ్య లోతైన వైరుధ్యాల్ని సృష్టిస్తుంది. ప్రపంచ కార్మిక వర్గ అనుభవం కూడా ఒకే మూస లోకి దిగిపోతుంది. ఉత్పత్తి సాధనాలు దుల్లిపోగా రాక్షస కర్మాగారాల్లో వారు సంపదే లేని వేతన కార్మికులుగా కుదించబడతారు. కాపిటలిస్ట్ వ్యవస్థలో కార్మిక వర్గం ఏక కాలంలో దోపిడీకి పరాయీకరణకు లోనౌతుంది. 1844 నాటి వ్రాత ప్రతుల్లోనే మార్క్స్ పరాయీకరణకు గురయ్యే కార్మికుడిని ప్రస్తావించాడు. దాన్నే కాపిటల్ గ్రంథం లో విస్తరించాడు. అపేక్ష, నిరపేక్షలు తారుమారైనట్టు ఉత్పత్తి అయిన వస్తువులు ఉత్పత్తి చేసిన కార్మికుడి మీద ఆధిపత్యం చలాయిస్తాయి. ఈ కార్మికులు తమ శ్రమ ఉత్పత్తి చేసిన పెట్టుబడి అధికారానికి తామే లోనౌతారు. అప్పుడే మనుషుల మధ్య సంబంధాలు వస్తు సంబంధాలుగా మారిపోతాయి. వస్తు సంబంధాలుగా నిజంగా మారిపోతాయా లేక మారిపోయినట్టు కనిపిస్తాయా అన్నది ప్రశ్న. ప్రముఖ అమెరికన్ మార్క్సిస్ట్ తాత్వికురాలు రయా దునయేవ్ స్కయా 'అవి ఏవిగా మారాయో అలాగే కనిపిస్తాయి' అన్నారు. అంటే మారిపోయినట్టు 'కనిపించడం' కాకుండా నిజంగా మారిపోయి మారినట్టు కనిపిస్తాయి. పెట్టుబడిదారీ వ్యవస్థలో అవే నిజమైన మానవ సంబంధాలు. అదే సమయంలో కార్మికులు విపరీతమైన ఆర్థిక దోపిడీకి గురౌతారు. వారు సృష్టించిన అదనపు విలువ పెట్టుబడిగా మారి ఆధిపత్య వర్గానికి కార్మిక వర్గానికి మధ్య అగాథాన్ని సృష్టిస్తుంది. పెట్టుబడి కేంద్రీకృతమై సాంకేతికత విస్తరించే కొద్దీ ఈ దోపిడీ కూడా బహుముఖాలుగా విస్తరిస్తుంది.

## మార్క్స్ నిర్దిష్ట నైరూప్య గతితర్కం

పైన పరాయీకరణ, దోపిడీల గురించి మార్క్స్ చేసిన విశ్లేషణ ఆయన్ని మన సమకాలీనుణ్ణి చేస్తోంది. అది ఫాక్టరీల నుంచి కాల్ సెంటర్ ల దాకా విస్తరించడాన్ని మనం గుర్తించవచ్చు. అదే సమయంలో ఈ మాదిరి సూత్రీకరణల్ని సందర్భం నుంచి వేరు చేసి చూసి మార్క్స్ ను విమర్శించిన విమర్శకుల్లో సంప్రదాయ వాదులతో పాటు వామపక్ష మేధావులూ ఉన్నారు. వాళ్లంతా ఈ పెట్టుబడి , శ్రమల సిద్ధాంతం విస్తారమైన జాతి, తెగ, లింగ విబేధాలతో పాటు మానవ సామాజిక సాంస్కృతిక ప్రత్యేకతల్ని విస్మరించిందని వాపోయారు. కానీ ఈ విమర్శకుల మాటల్లో వాస్తవం లేదు. ఎందుకంటే, పైన పేర్కొన్న పెట్టుబడి, శ్రమ ల మధ్య నెలకొన్న సంబంధాలు పూర్తిగా అవగతమైతే తప్ప ఆ సమకాలీన కుటుంబ, జెండర్ సంబంధాలు, జాతి, తెగ, మత సంఘర్షణలు, పర్యావరణ సమస్యలు అర్థమయ్యే అవకాశం లేదు. ఎందుకంటే ఇవన్నీ పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం చేతనే నియంత్రించబడతాయి కాబట్టి. కానీ ఈ విమర్శకుల ప్రశ్నలు మనల్ని మార్క్స్ సైద్ధాంతిక వివరణల్ని మరింత తేరిపార చూసేటట్టు చేస్తాయి. అప్పుడు మనం పెట్టుబడి, శ్రమ ల గురించి చేసిన స్థూల స్థాయి విశ్లేషణ పై స్థాయిలో ఉన్నా మిగిలిన స్థాయిల్లో మరింత విస్తృతమైన జీవనానుభవాన్ని, సంస్కృతిని చొప్పించినట్టు స్పష్టమౌతుంది.

## మూడు అంశాలు

ప్రస్తుత వ్యాసం మూడు అంశాలను చర్చిస్తుంది:

మొదటిది, మార్క్స్ కార్మికులు కేవలం పశ్చిమ యూరొపియన్ శ్వేత జాతి పురుషులు మాత్రమే కాదు. ఆయన తన చిన్న నాటి నుంచీ చివరి దాకా చేసిన రచనల్లో మానవ జాతి వైవిధ్యాన్నంతటినీ కార్మిక వర్గంలో చూశాడు.

రెండవది, మార్క్స్ తన దృష్టిని కేవలం ఆర్థిక లేక వర్గ దృష్టికి కుదించలేదు. తన కార్యక్రమం పొడవునా వర్గ ప్రాతిపదిక లేని అనేక అణచివేతల్నీ, పెట్టుబడికీ, రాజ్యానికే కాక జాతి, తెగ,జెండర్ లకు వ్యతిరేకంగా సాగిన ప్రతిఘటనల్నీ పరిగణనలోకి తీసుకున్నాడు.

మూడవది, కమ్యూనిస్ట్ మేనిఫెస్టో తర్వాత చాలా కాలం తర్వాత ఆయన చేసిన తదుపరి రచనల కాలం నాటికి భూస్వామ్య వ్యవస్థ నుంచి పురుడుపోసుకుని దారి చూపుతుందనుకున్న పశ్చిమ యూరోపియన్ పారిశ్రామిక పెట్టుబడిదారీ వ్యవస్థ గ్లోబల్ వ్యవస్థగా విస్తరించలేదు. పర్యవసానంగా కార్మిక వర్గం పెట్టుబడుల వ్యవస్థను కూల్చివేస్తుందనే సూత్రీకరణలోకి ఇమడని అనేక ప్రత్యామ్నాయ అభివృద్ధి మార్గాలను గుర్తించాడు.

హెగెల్ గతితర్కాన్నే మార్క్స్ అనుసరించడం ఆయన తొలి రచనల నుంచి కాపిటల్ రచన దాకా స్పష్టంగానే ఉంటుంది. హెగెలియన్ వైరుధ్యమే గతితర్కానికి మూలం అంటాడు మార్క్స్. హెగెల్ గతితర్కంలో కొట్టొచ్చినట్టు కనిపించే అంశం ప్రతిదాన్నీ విశ్వజనీనం చేసే క్రమంలో కూడా కొన్ని నైరూప్య

ప్రతిపాదనలను, అనుభవవాదాన్ని తిరస్కరించడం. హెగెల్ కు ముందున్న తత్వవేత్త లెవరూ ఇట్లా చరిత్రని, సమాజ అస్తిత్వాన్నీ తత్వీకరించలేదు. ఫినొమినాలజీ ఆఫ్ స్పిరిట్ గ్రంథం లో హెగెల్ పదేపదే నైరూప్య విశ్వతత్వాన్ని ( abstract universal ) 'రాత్రి వేళ ఆవులన్నీ నల్లగానే ఉంటాయి' అనే ఉత్ప్రేక్ష తో త్రోసి వేస్తాడు. మానవ చైతన్యం ( human consciousness ) స్వేచ్ఛను పొందడాన్ని ప్రాచీన రోమన్ మేధో వికాసం నుంచి మతసంస్కరణోద్యమం ( Reformation ) మీదుగా ఫ్రెంచ్ విప్లవం దాకా జరిగిన పరిణామాల్లో చూశాడు హెగెల్. అయితే అయా సందర్భాల చారిత్రక, సామాజిక, సాంస్కృతిక పరిమితుల్ని కూడా గుర్తించాడు. హెగెల్ భావవాదంలో ముఖ్యంగా చారిత్రక గతితర్కంలో మానవ చైతన్య వికాసం నిర్వహించే పాత్రతో విభేదించిన మార్క్స్ అది అట్టడుగు నుంచి విప్లవీకరింపబడిన సమాజం లో ఆరోగ్యకరంగా అభివృద్ధి చెంది సాధించుకున్న మానవ స్వేచ్ఛ తో సమానం కాదన్నాడు. సంక్షిప్తంగా చెప్పాలంటే హెగెల్ గతితర్కం చారిత్రకమూ సామాజికమే కానీ, కొంత మేరకు అమానవీయం అని ఆయన అభిప్రాయం. అట్లా మార్క్స్ కేవల అనుభవవాదం గతితర్కాన్ని కబళించడాన్ని అంగీకరించలేదు. కాపిటలిస్ట్ వ్యవస్థలోని దోపిడీ, పరాయీకరణలను పూర్వ సమాజాలైన పశ్చిమ ఐరోపా భూస్వామ్య వ్యవస్థ, ప్రాచీన గ్రీక్– రోమన్ వ్యవస్థ, ఆసియా ఉత్పత్తి విధానం వంటి వ్యవస్థల ఆధిపత్యాలతో పోల్చలేమంటాడు మార్క్స్. దానికి బదులు ఇంకా సాకారం కాని, సాకారమయ్యే అవకాశం మెండుగా ఉన్న సహకారమూ స్వేచ్ఛ కలిగిన కమ్యూనిస్ట్ వ్యవస్థలోని కార్మికుడితో పోల్చడానికి ఇష్టపడతాడు.

## వైవిధ్య భరితమైన కార్మిక వర్గం

మొదటి నుంచీ మార్క్స్ బ్రిటన్ ను మిగిలిన దేశాలకన్నా పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం అభివృద్ధి చెందిన దేశంగా చూశాడు. కాపిటల్ గ్రంథంలో పెట్టుబడి, శ్రమ లకు సంబంధించి బ్రిటన్ కు చెందిన ఉదాహరణలు ఎక్కువ ఉండడమే అందుకు రుజువు. కానీ బ్రిటిష్ కార్మిక వర్గం ఎంతమాత్రమూ ఒకే జాతికి చెందినది కాదు. 19 వ శతాబ్దిలో మాంచెస్టర్ లో పారిశ్రామిక విప్లవం వెల్లువెత్తినపుడు అక్కడి కార్మివర్గంలో బ్రిటిష్, ఐరిష్ కార్మికుల మధ్య తీవ్రమైన జాతి భేదాలుండేవి. ఏంగెల్స్ 1845 నాటి తన పుస్తకం ' ఇంగ్లండ్ కార్మికవర్గ స్థితిగతులు' ల్లో ఈ అంశాన్ని విస్తారంగా చర్చించాడు. కాపిటల్ గ్రంథం లో మార్క్స్ కూడ 1840 నాటి 'బంగాళ దుంప కరువు' ను పెట్టుబడి సంచిత పర్యవసానంగా గుర్తించాడు. 1869–70 నాటికి మొదటి ఇంటర్నేషనల్ లో ఐరిష్ కార్మికుల్ని సమర్థిస్తూ యుద్ధమే చేశాడు. కానీ అభివృద్ధి చెందిన పారిశ్రామికీకరణ, వ్యవస్థీకృత కార్మిక వర్గమూ ఉండీ కూడ మేనిఫెస్టోలో ఊహించినట్టు బ్రిటన్ వర్గపోరాట స్థాయిని అందుకోలేకపోవడానికి వివరణ ను 1870 లో ఇంటర్నేషనల్ కు ఇచ్చిన 'విశ్వసనీయ సమాచారం' లో ఇట్లా ఇచ్చాడు.

" బ్రిటిష్ బూర్జువా వర్గం ఇంగ్లండ్ లోకి ఐరిష్ పేదవర్గాల బలవంత వలసలను ప్రోత్సహించడం ద్వారా ఇంగ్లండ్ శ్రామికుల్లో రెండు శత్రు వర్గాల్ని సృష్టించింది. ఇంగ్లండ్ కార్మికుడు తక్కువ వేతనానికి పనిచేసే ఐరిష్ కార్మికుణ్ణి తన పోటీదారుగా భావిస్తాడు. అతని రాకతో తన జీవన ప్రమాణం పడిపోతుందని భయపడతాడు. అతని పట్ల జాతి, మత వైషమ్యం కనబరుస్తాడు. ఇదంతా దక్షిణ అమెరికా లో పేద శ్వేత జాతీయుడు నల్ల జాతీయుడి పట్ల చూసే దృష్టి వంటిది. ఇంగ్లండ్ శ్రామిక వర్గం లోని ఈ విద్వేషాలు బూర్జువా వర్గం తమ ఆధిపత్యం నిలుపుకోవడం కోసం సృష్టించినవే ! "

మార్క్స్ ఐరిష్ కార్మికుడు రెండు విధాల అణచివేయబడడాన్ని గుర్తించాడు. ఒకటి శ్రామికుడిగా, రెండు శ్రామిక వర్గంలో మైనారిటీగా. అంతేకాదు, బ్రిటన్ లో విప్లవాన్ని రగల్చ గల నిప్పురవ్వగా కూడా ఆయన ఈ వర్గాన్ని చూశాడు. అట్లా 1870 లో బ్రిటన్ లో, మార్క్స్ జీవిత కాలం లోనే ఏంగెల్స్ తో కలసి మేనిఫెస్టోలో ప్రతిపాదించిన సిద్ధాంతానికి భిన్నమైన ఉదాహరణను చూడగలిగాడు. అమెరికాలో జాతి పరంగా విడిపోయిన కార్మికవర్గాన్ని కూడా మార్క్స్ ఇట్లానే చూశాడు. బానిస విధానం పట్ల ఉదాసీనంగా ఉన్న ప్రూదోన్ వంటివారిని ఖండిస్తూ కార్మికోద్యమంలో వివక్షకు తావు లేదన్నాడు. 1861–65 అమెరికా అంతర్యుద్ధం లో బానిసత్వ రద్దు కోరిన ఉత్తరాది రాష్ట్రాలనే మార్క్స్ సమర్ధించాడు. బానిసత్వం అమెరికా లో జరిగిన కార్మికోద్యమాలన్నిటినీ పక్షవాతానికి గురిచేసిందని అన్నాడు. నల్ల చర్మం మీద తాను ముద్రించిన వివక్షను తొలగించకుండా తెల్ల చర్మం క్రింద ఉన్న కార్మికుడు తనను తాను విముక్తం చేసుకోలేడు అని వ్యాఖ్యానించాడు.

అమెరికా అంతర్యుద్ధ తొలి ఫలం ఎనిమిది పనిగంటల దినంను సాధించటం. అంతర్యుద్ధం ముగిసిన మరుసటి సంవత్సరం జరిగిన జాతీయ కార్మిక సదస్సు లో మొదటిసారి ఎనిమిది పని గంటల ప్రతిపాదన చెయ్యబడడం తో సిసలైన అమెరికన్ కార్మికోద్యమం ప్రారంభమైనట్టు భావిస్తే బానిసత్వం రద్దును దాని అనివార్య పూర్వ పరిణామం గా గుర్తించవచ్చు.

మార్క్స్ కార్మిక వర్గం ఎట్లా కేవలం తెల్ల జాతీయులు కారో, అట్లానే వారు కేవలం పురుషులు కారు. 'మార్క్స్- జెండర్' అనే తన అధ్యయనాన్ని హీథర్ బ్రౌన్ ముగిస్తూ కాపిటల్ చివరి భాగాలు కార్మికుల జీవనానుభవానికి కేటాయించినట్టు చెప్పారు. ఆమె అంటారు: 'మార్క్స్ పురుష కార్మికుడి మారుతున్న పరిస్థితుల్ని చూడగలగడమే కాదు, ఆ క్రమం లో స్త్రీలు నిర్వహిస్తున్న పాత్ర ప్రాముఖ్యాన్ని కూడా గుర్తించాడు. కొన్నిసార్లు ఆయన పురుషస్వామ్యపు భ్రమల్లోకి జారిపోయినా కొందరు వాదిస్తున్నట్టు తన అత్యంత ప్రధానమైన గ్రంథం కాపిటల్ లో స్త్రీ కార్మికుల్ని పూర్తిగా విస్మరించాడనడం సత్యం కాదు.' ఈ అంశాన్ని పెట్టుబడిదారీ పారిశ్రామికీకరణ స్త్రీలనూ, పిల్లలను సంక్లిష్ట వాతావరణంలో సంపాదన కోసం ఫాక్టరీలకు తరలించడంతో కరగిపోయిన కుటుంబ సంబంధాల సందర్భంలో కూడా మార్క్స్ ప్రస్తావించాడు. అయితే గృహానికి వెలుపల ఉన్న బృహత్తర ఆర్థిక వ్యవస్థ లో స్త్రీలను చేర్చడం కొత్త ఆర్థిక వ్యవస్థ పునాదిలో భాగస్వాములను చెయ్యడమే కాక, ఉన్నతమైన సామ్యం కలిగిన స్త్రీ పురుష సంబంధాలను నెలకొల్పగల పరిణామంగా భావించాడు. మార్క్స్ కుటుంబము- జెండర్ సంబంధాలు అనే అంశానికి తన ఎత్నొలాజికల్ నోట్ బుక్స్- 1880-82 నాటికి తిరిగి వచ్చినట్టు తెలుస్తుంది. ఈ నోట్ బుక్స్ లో నిరక్షర స్థానిక అమెరికన్ లు మొదలు హెూమరిక్ గ్రీకులు, వలస పూర్వ ఐర్లాండ్, సమకాలీన ఆస్ట్రేలియన్ ఆదిమజాతుల దాకా ప్రపంచ వ్యాపితంగా ఉన్న సమాజాల లో జెండర్ సంబంధాలను పరిశోధించాడు. ఈ నోట్ బుక్సే ఏంగెల్స్ 'ఆరిజిన్ ఆఫ్ ది ఫామిలీ...' గ్రంథ రచనకు ఆధారమయ్యాయి.

## కార్మికవర్గం వెలుపల విప్లవ వర్గాలు

జెండర్ సమస్యల పట్ల మార్క్స్ ఆసక్తి కార్మికవర్గానికే పరిమితం కాలేదు. తొలి వ్రాతల నుంచే జెండర్ అణచివేత సామాజిక అసమానతలకీ ఆధిపత్యానికీ మూలంగా గుర్తించాడు. 1844 నాటి వ్రాతప్రతుల్లో ' "మనిషికీ మనిషికీ మధ్య ఏర్పడే సంబంధాల్లో సూటైనదీ, సహజమైనదీ, అవసరమైనదీ పురుషుడికి స్త్రీ తో ఉండే సంబంధమే. ఈ సంబంధం ఆధారంగానే మానవ జాతి అభివృద్ధి దశను గుర్తించగలం. ఈ సంబంధ గుణాన్ని బట్టి స్త్రీకానీ పురుషుడు కానీ ఎంతమేరకు తనను తాను జాతి వ్యక్తి (species being) గా పరిగణించుకో గలుగుతున్నారో తెలుస్తుంది. స్త్రీకి పురుషుడికీ ఉన్న సంబంధమే మనిషికీ మనిషికీ ఉన్న సంబంధాల్లో అత్యంత సహజమైంది కాబట్టి అది చేరుకున్న స్థాయిని బట్టి మానవ ప్రవర్తన ఎంతమేరకు సహజత్వాన్ని సంతరించుకుందో చెప్పగలం" అన్నాడు.

ఇక్కడ మార్క్స్ కార్మికవర్గ స్త్రీల గురించి మాత్రమే కాక, కాలరేఖ పొడవునా సాగిన మానవ సమాజ సంస్కృతులకు చెందిన అన్ని స్థాయిల స్త్రీల గురించీ మాట్లాడుతున్నాడు. 1846 నాటి వ్రాతలో ఫ్రాన్స్ లో ఉన్నత, మధ్య తరగతుల స్త్రీలు భర్తల దారుణ అణచివేతల ఫలితంగా ఆత్మహత్యలు చేసుకోవడాన్ని తీవ్రంగా నిరసించాడు. ఈ తరహా అపేక్షలు మార్క్స్ యౌవనం తో ఆగిపోలేదు. 1858 లో న్యూయార్క్ ట్రిబ్యూన్ కు లేడీ రోసినా బుల్వర్ లిట్టన్ గురించి రాస్తూ ఆమె తన భర్త రాజకీయాల గురించి బహిరంగంగా మాట్లాడినందుకు మానసిక వైద్యాలయానికి పంపడాన్ని ఖండించాడు.

అంతేకాదు, మార్క్స్ కార్మికవర్గం నుంచి రైతులను మినహాయించలేదు. ఆయన వారిని బలీయమైన విప్లవశక్తిగా గుర్తించాడు. 1852 లో రాసిన ఎయిటీంత్ బ్రూమైర్ ఆఫ్ లూయీ బోనపార్టె లో ఫ్రెంచ్ రైతాంగ సంప్రదాయికతను, మార్పు కోరనితనాన్ని వివరించాడు. కానీ 1875 నాటి క్రిటిక్ ఆఫ్ గోథా ప్రోగ్రాం లో ఫెర్డినాండ్ లాస్సెల్ రైతాంగాన్ని స్వాభావికంగానే మార్పుకోరనివారు గా వ్యాఖ్యానించడాన్ని తీవ్రంగా తప్పు పట్టాడు.

వివక్ష తో కూడిన జాతీయవాదాన్ని, సామ్రాజ్యవాద జాతీయవాదాన్ని ఖండించిన మార్క్స్ స్వేచ్ఛ కోసం సాగిన జాతీయ విముక్తి పోరాటాలకు మద్దతు నిచ్చాడు. లెనిన్ జాతీయ విముక్తి సిద్ధాంతాన్ని ప్రవచించడానికి చాలా కాలం ముందే మార్క్స్ 1844 లో 'పోలెండ్ ప్రసంగం' లో సంకుచిత జాతీయ పోరాటాలకూ, జాతీయ విప్లవాలకు ఉన్న తేడాను తెలియజేశాడు. కేవలం విదేశీ వ్యతిరేకతే కాక, ప్రజాస్వామిక భావజాలంతో దేశీయ ఉన్నత తరగతి నెదిరించి భూసంస్కరణలు చెయ్యగల

పోరాటాల్ని ఆయన జాతీయ విప్లవాలుగా అభివర్ణించాడు. రష్యా, ఆస్ట్రియా, ప్రష్యా ఆక్రమణలకు వ్యతిరేకంగా సాగిన పోలిష్ విముక్తి పోరాటంలో భూసంస్కరణలను ప్రవేశపెట్టే పార్టీనే సమర్ధించాలని అన్నాడు.

1870 నాటి 'ఐర్లండ్ మీద రహస్య సమాచారం' లో మార్క్స్ " బ్రిటిష్ భూస్వామ్యానికి ఐర్లండ్ కవచం లాంటిది. ఐర్లండ్ పతనమైతే ఇంగ్లండ్ భూస్వామ్యం పతనమౌతుంది. ఐర్లండ్ లో భూమి కోసం జరుగుతున్న పోరాటం అక్కడి జాతీయ పోరాటంతో కలిసి ఉంది ఐర్లండ్ లోని భూస్వాములంతా బ్రిటిష్ సైన్యాధికారులే. బలవంతంగా రెండు దేశాల్ని కలిపే ప్రక్రియ ఆగిపోతే వెంఠనే ఐర్లండ్ లో సాంఘిక విప్లవం వస్తుంది" అన్నాడు. అయితే 1869 డిసెంబరు 10 న ఏంగెల్స్ కు రాసిన లేఖలో 'చాలా కాలం పాటు నేను ఇంగ్లిష్ కార్మిక వర్గం అధికారంలోకి వస్తే ఐర్లండ్ ను కూల్చివేస్తుందని భావించాను, న్యూయార్క్ ట్రిబ్యూన్ లో కూడా రాశాను. లోతైన అధ్యయనం నా అభిప్రాయాన్ని తారుమారు చేసింది. ఐర్లండ్ ను వదిలించుకోకపోతే ఇంగ్లిష్ కార్మికవర్గం ఏమీ సాధించలేదు అని ఇప్పుడు అర్థమైంది.' అని అన్నాడు.

అదే సమయంలో తన అభిప్రాయంలో వచ్చిన మరొక మార్పును కూడా మార్క్స్ అంగీకరించాడు. కేంద్రంలో మొదలైన సంచలనం అంచులకు విస్తరించినట్టు తొలిదశలో శ్రామిక విప్లవం అభివృద్ధి చెందిన పారిశ్రామిక దేశాల లో మొదలై మిగిలిన దేశాలకు విస్తరిస్తుందని భావించాడు. కానీ ఈ దశలో అంతర్జాతీయ కమ్యూనిస్ట్ విప్లవం వ్యావసాయిక, గ్రామీణ, వలస రాజ్యాలలో ప్రారంభమై పారిశ్రామిక రాజ్యాలకు విస్తరించడాన్ని గుర్తించాడు. 1883 లో మార్క్స్ మరణానికి ముందు పశ్చిమ యూరప్, ఉత్తర అమెరికా వెలుపల ఈ పరిణామాలే సంభవించాయి.

### ఆఖరి దశలో మార్క్స్ ఆలోచనలు: ఇండియా, రష్యా

1846 లో రాసిన జర్మన్ ఐడియాలజీ లో మార్క్స్, ఏంగెల్స్ లు వివిధ చారిత్రక దశల్లో యూరప్ కేంద్రిత ఉత్పత్తి విధానాలను వివరించారు. అందులో ఆసియా ఉత్పత్తి విధానం లేదు. కానీ, 1857-58 లో రాసిన గ్రుండస్సె లో ఆసియాలో, ముఖ్యంగా ఇండియాలో పుట్టిన ఉత్పత్తి విధానం యూరప్ లో పుట్టిన ఏ ఉత్పత్తి విధానంతోనూ కలవదు అన్నాడు. ఆసియా ఉత్పత్తి విధానం లో బానిసత్వం లేకపోవడం, తరాలుగా గ్రామాలలో కొనసాగుతున్న సామాజిక సంబంధాలతో పాటు గ్రామానికి ఉమ్మడి ఆస్తి ఉండడం వల్ల అది గుణాత్మకంగా ప్రత్యేకమైందనీ అభిప్రాయపడ్డాడు. ఆసియా యూరప్ ఉత్పత్తి విధానాల మధ్య మార్క్స్ చూసిన ఈ వైవిధ్య భావనని మార్క్స్ మొదట చెప్పిన బానిస- ఫ్యూడల్- పెట్టుబడిదారీ వ్యవస్థల గతితర్క భావననే పట్టుకు వేలాడిన స్టాలిన్ యుగం నిషేధించింది. మొఘల్ ఇండియాని, కంఫ్యూషియస్ చైనా ని బానిస, ఫ్యూడల్ వ్యవస్థలలో దేన్లోనైనా ఇమడ్చడానికి విఫల యత్నం చేసింది. స్టాలిన్ మరణించే వరకు ప్రచురింప బడని మార్క్స్ ఆఖరి రచనల్లో ఒకటైన కోవెలోవ్ స్కీ 'కమ్యూనల్ ప్రాపర్టీ' మీది వ్యాఖ్యానంలో కేంద్రీకృత అధికార వ్యవస్థ కల్గిన మొఘల్ ఇండియా ని ఫ్యూడల్ గా పేర్కొనడాన్ని ఖండించాడు. ఆయన అన్నాడు: " కోవెలోవ్ స్కీ ఫ్యూడలిజం ను పశ్చిమ యూరప్ అర్థంలోనే చూస్తున్నాడు. ఫ్యూడలిజం కు అర్థబానిసత్వం మూలం. అది ఇండియాలో లేదు." అని స్పష్టం చేసిన ఈ రచన 1975 దాకా వెలుగు చూడలేదు. మార్క్స్ ఏంగెల్స్ ల కూర్చిన రచనల్లో కూడా చేరలేదు. ఇటీవల ప్రచురించిన 'కార్ల్ మార్క్స్ ఆన్ ఇండియా' పుస్తకం లోనూ కానరాదు. కానీ ఈ పుస్తకానికి ముందు మాట రాసిన భారతీయ మార్క్సిస్ట్ చరిత్రకారుడు ఇర్ఫాన్ హబిబ్ మార్క్స్ తన ఆఖరి రచనల్లో భారతీయ సమాజాన్ని ఫ్యూడల్ గా పేర్కొనడాన్ని నిరాకరించాడని మాత్రం రాశాడు.

1848-53 మధ్య మార్క్స్ వలసవాదాన్ని సమర్ధించాడు. చైనా ను ప్రపంచ మార్కెట్ లోకి రప్పించడం, ఇండియా ఆధునీకరణను ప్రారంభించడం ఆయనకు నచ్చిన అంశాలు. సామాజిక ఆర్థిక రంగాల్లో వెనుకబడిన ఇండియా తనకు తానుగా మార్పు చెందలేదనీ ఇండియాలో ఇంగ్లండ్ ఆసియా లోనే కనీవినీ ఎరుగని మార్పుకు అంకురార్పణ చేస్తున్నదని 1853 లో రాశాడు. ఎడ్వర్డ్ సయీద్ వంటి వారు ఈ వ్యాసాన్ని పూర్తి వలసవాద అనుకూల వ్యాసంగా హేళన చేశారు కానీ, అదే సంవత్సరం కొద్ది వారాల తర్వాత రాసిన వ్యాసాన్ని విస్మరించారు. అందులో ఆయన బ్రిటిష్ వలసవాద అనాగరికతను ఎండగట్టి, ఒకనాటికి ఇండియా బ్రిటిష్ ఆధిపత్యాన్ని కూలదోస్తుందనే ఆశను వ్యక్తం చేశాడు. 1857-58 నాటికి మార్క్స్ బ్రిటన్ కు వ్యతిరేకంగా

ఇండియాలో జరిగిన సిపాయిల తిరుగుబాటునూ, చైనాకు బ్రిటన్ తో జరిగిన రెండవ నల్లమందు యుద్ధంలో చైనాను సమర్థించాడు. అయితే మార్క్స్ ఈ వలస వ్యతిరేకతని విశాల ప్రాతిపదికన మాత్రమే ఆమోదించాడు. చైనా, ఇండియా జాతీయ పోరాటాలు ఆనాటికి ప్రజాస్వామిక లేక కమ్యూనిస్ట్ ఉద్యమాలు కాకపోవడం వల్ల పూర్తిగా ఆమోదించలేదు. అయితే ఇది రష్యా విషయంలో భిన్నంగా జరిగింది. ఆ దేశం మీద చివరిగా చేసిన రచనల్లో మార్క్స్ గ్రామ స్థాయిలో పొడసూపుతున్న స్వేచ్ఛ, సామ్యవాద ఛాయలను పసిగట్టాడు.

## విప్లవానికి అనేక దారులు

తన ఆఖరి సంవత్సరాలలో మార్క్స్ కాపిటల్ 2,3 భాగాలను పూర్తిచెయ్యలేదుకానీ మొదటి భాగాన్ని ఫ్రెంచ్ ఎడిషన్ కోసం పునః సమీక్షించుకున్నాడు. అసలు ఎడిషన్ లో ఆధునిక పెట్టుబడిదారీ రాజ్యంగా మారదలచినదేదైనా పశ్చిమ యూరప్ రాజ్యాల పద్ధతినే పాటించవలసి ఉంటుంది అని అంటూ ' పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశం, అభివృద్ధి చెందని దేశానికి తన భవిష్యత్ చిత్రపటం గా కనిపిస్తుంది' అన్నాడు. ఎంతో జాగ్రత్తగా పరిశీలించే తియోడోర్ షానిన్ వంటి మేధావులు కూడా ఈ వాక్యాల్ని ఏకరేఖాత్మక నియతివాదం (unilinear determinism) గా భావించారు. కానీ ఆఖరి రచనల్లో రష్యాలో బహురేఖాత్మక (multilinear) దారులకు ఉన్న అవకాశాన్ని మార్క్స్ గుర్తించాడు. షానిన్ తో సహా మేధావులు ఈ వాక్యానికి ఫ్రెంచ్ ఎడిషన్ లో చేసిన మార్పును గుర్తించలేదు. ఆయన దాన్ని ఇలా సరిదిద్దాడు: 'పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశం తననుసరించే దేశానికి తాను ఎక్కిన పారిశ్రామిక నిచ్చెనను, భవిష్యత్ చిత్రపటం గా చూపిస్తుంది.' ఈ మాటల ద్వారా ఏకరేఖాత్మక నియతివాదాన్ని తిరస్కరించి పశ్చిమ యూరప్ వెలుపలి సమాజాలు భిన్నమైన మార్గాలను అనుసరించే అవకాశాన్ని గుర్తించినట్టయ్యింది.

మార్క్స్ 1880-82 నాటి ఎత్నొలాజికల్ నోట్ బుక్స్ లో రష్యన్ వ్యవసాయదారుల ఆదిమ సామ్యవాదం పశ్చిమ యూరప్ కార్మిక కమ్యూనిస్ట్ ఉద్యమానికి ప్రతిబంధకం కాగలదని భావించాడు. ఈ ప్రస్తావనని 1882 నాటి కమ్యూనిస్ట్ మేనిఫెస్టో రష్యన్ అనువాదానికి రాసిన ముందుమాటలో ఇట్లా చూడవచ్చు. ' పశ్చిమ యూరప్ లో శ్రామిక విప్లవానికి రష్యా విప్లవం సూచిక అయ్యేటట్టయితే అవి పరస్పరం ఆకాంక్షించుకుంటాయి. కానీ రష్యాలో ఉన్న ఉమ్మడి యాజమాన్య విధానం వద్ద సామ్యవాద అభివృద్ధి వేరు మార్గం తీసుకుంటుంది.' అంతేకాదు, దక్షిణాసియా, ఉత్తర ఆఫ్రికా, లాటిన్ అమెరికా గ్రామాలు రష్యన్ గ్రామాల మాదిరిగానే పెట్టుబడి అభివృద్ధికీ, బలమైన కార్మిక వర్గ ఆవిర్భావానికి అడ్డంకులౌతాయని కూడా భావించాడు.

మళ్లీ ఇండియా సంగతి కొస్తే తొలుత దానిని ఉదాసీన నాగరికత గా భావించిన మార్క్స్ 1857 సిపాయీల తిరుగుబాటుతో అభిప్రాయం మార్చుకున్నాడు. 1879 లో మాస్కోలో ప్రచురించిన నోట్స్ ఆన్ ఇండియన్ హిస్టరి లో మార్క్స్, రాబర్ట్ సీవెల్ గ్రంథం అనలిటికల్ హిస్టరీ ఆఫ్ ఇండియా నుంచి స్వీకరించిన ప్రాచీన కాలం నుంచి సిపాయీల తిరుగుబాటు దాకా జరిగిన విదేశీ దాడుల మీద, దేశీయ పాలకుల మీద భారతీయులు చేసిన డజన్ల కొద్దీ ప్రతిఘటనలను ప్రస్తావించాడు.

కానీ, చివరి నోట్ పుస్తకాల్లో మార్క్స్ దక్షిణాసియా, ఉత్తర ఆఫ్రికా, లాటిన్ అమెరికా ల సామాజిక సాంస్కృతిక పరిస్థితుల మీద దృష్టి నిలపడంతో పాటు వాటిని వలసవాదం ఎట్లా పెకలించివేసిందో పరిశీలించాడు. అదే సమయంలో గతితార్కిక తత్వవేత్తగా మార్క్స్ వలసవాదం చిన్న చూపు చూసినా ఆ సమాజ శిథిలాలు పాక్షికంగా ఎట్లా మిగిలి ఉన్నాయో కూడా గమనించాడు. 1882 లో రష్యన్ గ్రామాన్ని సిద్ధాంతీకరించినట్టే ఇండియన్, అల్జీరియన్ లేదా లాటిన్ అమెరికన్ గ్రామాలు కూడా పెట్టుబడి వృద్ధికి అడ్డుగా నిలుస్తాయనే నమ్మకానికి వచ్చాడా ? సంవత్సరాల తరబడి సాగించిన ఈ నోట్ పుస్తకాల నా అధ్యయనం ఈ ముగింపుకు తీసుకొచ్చింది. అయితే ఈ 'ముగింపు' ను ఆయన ఎక్కడా విస్పష్టంగా చెప్పలేదు.

కాపిటలిస్ట్ సమాజానికి వర్తించే సాధారణీకరణలు ఒక వైపు వర్గ, లింగ, జాతి, వలసవాదాల వైవిధ్యం మరొక వైపుగా మార్క్స్ ను చూడాలి. వివిధ రేఖలు ఒకదానినొకటి ఖండించుకుంటూ పోవడ (intersectionality) మే ఆ వైవిధ్యం. ఆయన లో అంతర్లీనంగా ఉన్న విప్లవ మానవీయతే వైవిధ్యాన్ని చూడకపోవడానికీ, చూడడానికీ కూడా కారణమయ్యింది. ■


# ఆఖరి మార్క్స్ లో తదుపరి లెనిన్!



## (లెనిన్ ప్రతిబింబించిన లెనిన్‌కు తెలియని మార్క్స్)

- పి. ప్రసాద్, (ఐఎఫ్‌టియు)

పడమర కళ్ళద్దాల నుంచే తూర్పు వైపు చూశాడనే విమర్శ మార్క్స్ మీద వుంది. పడమర కళ్ళద్దాలు ధరించకుండా మసక చీకట్లో తూర్పు తచ్చాడుతున్నాడనే విమర్శ లెనిన్ మీద వుంది. తూర్పు కళ్ళకు అతకని పడమటి కళ్ళాద్దాలను ధరింప చేస్తున్నాడనే విమర్శ మార్క్స్ మీద వుంది. తూర్పుకు సరైన చూపునిచ్చే పడమటి కళ్ళాద్దాలను తూర్పు చేత ధరింపజేయలేదనే విమర్శ లెనిన్ మీద వుంది. సోషలిజం కంటే ముందున్న దశల సామాజిక విప్లవ దశల ప్రాధాన్యతను గుర్తించలేదనే విమర్శ మార్క్స్ మీద వుంది. పూర్వ దశల విప్లవాల మీద ప్రధాన దృష్టి పెట్టి, అసలు సోషలిజాన్ని కాలయాపన చేస్తున్నాడనే విమర్శ లెనిన్ మీద వుంది. విచిత్రమైన విషయమేమిటంటే మార్క్స్ పై విమర్శకులూ, లెనిన్‌పై విమర్శకులూ సైద్ధాంతికంగా మార్క్సిస్టులే కావడం! ఈ విమర్శకులందరూ కమ్యూనిస్టు సైద్ధాంతిక, తాత్విక స్రవంతులకు చెందినవాళ్ళే! వీళ్ళెవరూ వర్గ శత్రువుల కాదు. పెట్టుబడిదారీ వర్గానికి చెందిన వాళ్ళు కాకపోవడం గమనార్హం.




మొదటి కోవలోని మార్క్సిస్టు సిద్ధాంత విమర్శకులు తమ రాజకీయ తుపాకీని లెనిన్ భుజాల మీద మోపి, మార్క్స్ తలపైకి గురిపెట్టారు. రెండవ కోవలోని సైద్ధాంతిక విమర్శకులు తమ రాజకీయ తుపాకీని మార్క్స్ భుజంమీద మోపి, లెనిన్ తలపైకి గురిపెట్టారు. ఈ విధంగా ఎక్కుపెట్టిన రాజకీయ తుపాకులన్నీ వాస్తవానికి మార్క్సిస్టు సిద్ధాంత ఆయుధ భాండాగారంలోనివే. ఇలాంటి అన్ని రకాల మార్క్సిస్టు సిద్ధాంత విమర్శకులకు జవాబు యివ్వడానికి మార్క్స్ స్వయంగా ప్రత్యక్షమవుతున్నాడు. ఆయన తరపున ఆయనే కౌంటర్ యివ్వడానికి నేడు రంగప్రవేశం చేస్తున్నాడు. నిజానికి యీ 14-5-2022వ తేదీకి కారల్ మార్క్స్ భౌతికంగా మరణించి 139 ఏళ్ళు నిండుతున్నది. తన చివరి జీవితంలో రచించిన కొన్ని రచనలు యీనాటికీ ప్రపంచ మార్క్సిస్టు సిద్ధాంత పాఠక లోకానికి అందుబాటులోకి రాలేదు. మార్క్స్ మరణానంతరం 114 ఏళ్ళ తర్వాత 1997 లోనే వాటిని **'మార్క్స్ మెగా - 2'** ప్రాజెక్టు క్రింద ప్రచురించేందుకు ఒక ప్రణాళిక రూపొందింది. అంతవరకూ, అవి అలభ్యరచనలుగా లేదా ప్రచురణకు నోచులోలేని రచనలుగానే చరిత్రలో మిగిలాయి. అవి ఆయా భాషల మార్క్సిస్టు సిద్ధాంత పాఠకలోకానికి అందుబాటులోకి వస్తే, పైన పేర్కొన్న రెండు రకాల మార్క్సిస్టు విమర్శకులకు జవాబు చెబుతాయి. మార్క్స్ స్వయంగా కౌంటర్ యివ్వడమంటే, ఆయన తిరిగి భౌతికంగా పుట్టడం కాదు. ఇప్పటి వరకూ వెలుగు చూడని ఆయన అలభ్యరచనలు వెలుగు చూడటమని అర్థం! ఆ **'మార్క్స్ మెగా - 2'** గూర్చి ఇప్పుడు మనం మాట్లాడుకుందాం.

ఇప్పటి వరకూ అందుబాటులోకి రాని మార్క్స్ రచనలు 'మార్క్స్ మెగా - 2' ద్వారా ఆయా భాషల పాఠకలోకానికి అందుబాటులోకి వస్తే ఒక రాజకీయ ప్రయోజనం చేకూరుతుంది. తన మీదే కాకుండా, లెనిన్ మీద కూడా వచ్చే విమర్శలకు అది జవాబు చెబుతాయి.

'తొలి మార్క్స్' వ్యక్తం చేసిన కొన్ని సిద్ధాంత, తాత్విక ఆలోచనల నుంచి చివరలో మార్క్స్ పరిణామం చెందాడు. ఈ వాస్తవాన్ని మార్క్స్ చివరి జీవితంలో రాసుకున్న నోట్స్ వెల్లడిస్తాయి. వాటిని పరిచయం చేయడం ద్వారా తెలుగు సీమలోని మార్క్సిస్టు తాత్విక సిద్ధాంత శ్రేణులకు బాగా ఉపకరిస్తుంది...

మార్క్స్ మీద మార్క్సిస్టు సిద్ధాంత, తాత్విక మేధోవర్గాలలో

ఒక బలమైన విమర్శ ఏమిటంటే ఆయనది **'యూరప్ కేంద్రక'** సిద్ధాంతమనేది ఆసియా, ఆఫ్రికా దేశాలే కాకుండా, తూర్పు యూరప్ దేశాలలో కూడా రేపటి విప్లవాలు పశ్చిమ యూరప్ దేశాల సోషలిస్టు విప్లవాల మార్గాన్నే అనుసరించాలని మార్క్సు ఎంగెల్సులు సూత్రీకరించారనే సైద్ధాంతిక విమర్శ ఒకటుంది. భారతదేశం, చైనా వంటి దేశాలు కూడా అనివార్యంగా బ్రిటన్ తదితర దేశాల సోషలిస్టు విప్లవాల దారినే అనుసరించాలని మార్క్స్ సూత్రీకరించాడనే సిద్ధాంత విమర్శ వుంది. అలాంటి విమర్శలకు **'కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక'** తో సహా వారు రచించిన అనేక తొలి కాలపు రచనలను విమర్శకులు ఉదాహరణాలుగా చూపిస్తున్నారు. వారు చేసే విమర్శలను కొట్టివేస్తూ, మార్క్సును పూర్తిగా సమర్థిస్తున్నవారున్నారు. మార్క్సు పై సిద్ధాంత విమర్శలలో వాస్తవం వుందనే నమ్మేవాళ్ళు కూడా వున్నారు. ఈ రెండు కోవల వాళ్ళు కూడా స్థూలంగా మార్క్సిసుట సిద్ధాంత కోవకి చెందినవారే! వీళ్ళు ఎవరూ మార్క్సిస్టేతరులు కాకపోవడం గమనార్హం.

యూరప్ కేంద్రకంగానే మార్క్స్ సిద్ధాంతం వుందని చేసే మార్క్సిస్టు విమర్శకుల వాదనలను ఖండించి, మార్క్సును సమర్ధించే వారిలో తిరిగి రెండు ఉపకోవల వాళ్ళున్నారు. మార్క్సు పై చేసే విమర్శలలో పెద్దగా చెప్పుకోదగ్గ తార్కిక బలం లేదనే వాళ్ళు మొదటి ఉపకోవలోకి వస్తారు. మార్క్స్ చివరి జీవితంలో మారిన విషయాన్ని ఆధారం చేసుకొని హేతబద్ధ తర్కంతో సమర్ధించే వాళ్ళు రెండవ ఉపకోవలోకి వస్తారు. 'కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక, 'పెట్టుబడి' వంటి గ్రంధాల ఆధారంగా విమర్శలు చేయడం సరికాదని యీ రెండో ఉపకోవలోని సమర్ధకులు వాదిస్తారు. పై పుస్తకాలకు చేసిన సవరణలు లేదా ముందు మాటల్ని ప్రాతిపదిక చేసుకొని విశ్లేషించాలని కూడా వారు చెబుతారు. అది మార్క్స్ ఆఖరి కాలంలో రాసుకున్న 20 నోట్స్ వెలుగులోకి రాకముందు మాట! కానీ ఇప్పుడు ఆయన ఆఖరి రచనలు 'మెగా – 2' గా వెలుగు చూడటంతో మార్క్సు విమర్శకులకి మరెవ్వరో కాక స్వయంగా మార్క్సే జవాబు యిచ్చుకునే అవకాశం లభించింది.

మార్క్స్ అలభ్య రచనలు 'మెగా-2' క్రింద వెలుగు చూడని కాలంలోనే మార్క్స్‌లో జరిగిన పరిణామ క్రమం గూర్చి మార్క్స్ సమర్ధకులు అనేక ఉదాహరణలతో కౌంటర్ చేసేవాళ్ళు అందులో రెండు ముఖ్యమైన ఉదాహరణలను క్రింద ఉదహరించుకుందాం.

మార్క్స్ 'పెట్టుబడి' మొదటి సంపుటి 1867లో ప్రచురించారు. దాని ఫ్రెంచి ముద్రణ సమయంలో స్వయంగా మార్క్సు అందులోని కొన్ని వాక్యాలను మార్క్సు జీవించి వుండగానే సరిదిద్దారు. అదే విధంగ 1848లో రచించిన 'కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక' కు 24 ఏళ్ళ తర్వాత మార్క్స్ ఎంగెల్స్ జర్మన్ ముద్రణకు 1872లో ఒక "ముందుమాట'లో ఒక దిద్దుబాటుకు పునాది పడింది. మరో పదేళ్ళ తర్వాత 1882లో రష్యన్ ముద్రణకు మరో ముందుమాట రాశారు. అందులో అతి పెద్ద దిద్దుబుకు పునాది పడింది. పై సవరణల మరియు ముందుమాటలలో దిద్దుబాటు ద్వారా **'తొలి మార్క్స్'** నుంచి **'తదుపరి మార్క్స్'** తనను తాను వేరుపరుచుకున్నాడనేది మార్క్సు సమర్థకుల కౌంటర్ వాదన! అదే విధంగా తొలుత ఇంగ్లాండులో తొలి సోషలిస్టు విప్లవం వస్తుందని నమ్మిన 'మార్క్స్, ఎంగెల్సులు తమ జీవిత కాలంలోనే ఇంగ్లీషు కార్మికవర్గం మీదా ఆ నమ్మకాన్ని కోల్పోయారు. దాన్ని కూడా వారిది యూరప్ కేంద్రక విప్లవ సిద్ధాంత కాదని వాదిస్తారు. యూరప్ కేంద్రక సోషలిస్టు విప్లవ నమూనాను మిగిలిన ప్రపంచం అనుసరించే 'నమూనా' గా మార్క్స్ చెప్పలేదనేది వీరి కౌంటర్ వాదనగా వుంది. వాటి వివరాలను సంక్షిప్తంగా ప్రస్తావించుదాం.

'పెట్టుబడి' ఫ్రెంచి ప్రచురణ 'పారిస్ కమ్యూన్' పరిణామం తర్వాత ముద్రణకు వెళ్ళింది. అందులో చాలా ప్రాధాన్యత గల ఒక సవరణను యీ క్రింద పేర్కొంటున్నాను. తొలి ముద్రణలోని వాక్యాలు క్రింది విధంగా వున్నాయి.

**"పారిశ్రామికంగా ఎక్కువ అభివృద్ధి చెందివున్న దేశం, అంతకన్నా తక్కువ అభివృద్ధిని సాధించిన దేశానికి, తన భవిష్యత్ చిత్రాన్ని అందిస్తుంది."**

ఆ తర్వాత ఫ్రెంచి ముద్రణలో స్వయంగా మార్క్సు వాటిని తీసి క్రింది వాక్యాలను చేర్చాడు.

**"పారిశ్రామికంగా ఎక్కువ అభివృద్ధి చెందిన దేశం, అదే పారిశ్రామిక పథాన్ని అనుసరించే దేశానికి మాత్రమే, తన భవిష్యత్ చిత్రాన్ని ప్రదర్శిస్తుంది."**

దీన్నిబట్టి 'పెట్టుబడి' రచనా కాలం నాటికి ఇండియా

చైనా రష్యా వంటి పాశ్చేత్యేతర దేశాల విప్లవాలకు కారల్ మార్క్స్ ఒక నమూనాను ప్రతిపాదించాడని అర్థమవుతుంది.

ఇంగ్లాండు వంటి అత్యంత అభివృద్ధి చెందిన పారిశ్రామిక దేశంలో ఏ తరహా విప్లవం సిద్ధిస్తుందో అవి కూడాఅదే తరహాలో వస్తాయని మార్క్స్ నమ్మాడని తెలుస్తుంది. పాశ్చాత్యదేశాల విప్లవ మార్గాన్నే పాశ్చేత్యేతర దేశాల విప్లవాలు విధిగా అనుసరించాలని మార్క్స్ సూత్రీకరించాడనే విమర్శకులు తొలి ప్రచురణలోని వాక్యాలను ఉదాహరణగా చూపించేవారు. కానీ మార్క్స్ చేసిన యీ దిద్దుబాటు ద్వారా అలాంటి విమర్శకు చోటు లేకుండా పోయింది. ఒకవేళ ఇంగ్లాండు వలెనే మరో పారిశ్రామిక దేశంగా ఏదైనా ఎదిగి వుంటే, అట్టి దేశాలకు మాత్రమే అది నమూనాగా మారుతుందని మార్క్స్ దిద్దుబాటు సారం. పైగా మార్క్స్ దిద్దిన వాక్యంలో 'మాత్రమే' అనే పదం వుండటం గమనార్హం. దీంతో మార్క్సిజం యూరప్ కేంద్రక సిద్ధాంతమనే విమర్శకుల ఆరోపణలకు అవకాశం లేకుండాపోయింది.

ఇక **'కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక'** లోకి వద్దాం. అది 1848లో ఆమోదం పొందింది. 24 ఏళ్ళ తర్వాత 1872 జూన్‌లో జర్మన్ ప్రచురణకు మార్క్స్ ఎంగెల్స్‌లు **'ముందుమాట'** రాశారు.. అందులో చివరి పేరా క్రింది విధంగావుంది.

**"..ప్రణాళిక ఒక చారిత్రక పత్రం అయిపోయింది. కావున దానిని మార్చే హక్కు మాకు ఏ మాత్రం లేదు. 1847 నుంచీ ఈవాళ్టి వరకూ జరిగిన పరిణామాలను సమీక్షించే ముందుమాటతో మరో ముద్రణ వస్తే రావచ్చు. ఇప్పుడు అనుకోకుండా వచ్చిన యీ పునర్ముద్రణ రాయడానికి మాకు సరిపడు వ్యవధి లేదు."**

పై వాక్యాలను బట్టి కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక లో వ్యక్తం చేసిన సూత్రీకరణలు భావాలలో సమీక్ష చేసేవి వున్నాయని వాళ్ళు భావించినట్లు బోధ పడుతుంది. వారు లీగ్ ఆమోదించిన చారిత్రక పత్రాన్ని మార్చలేరు. అయితే సమీక్షాంశాలతో ప్రత్యేక ముందుమాట రావాల్సిన ఆవశ్యకతను వారు గుర్తించారు. అందువల్ల ప్రణాళికను ప్రాతిపదిక చేసుకొని మార్క్స్ మీద విమర్శ చేయడం సరికాదనేది మార్క్స్ సమర్థకుల వాదన!

మరో పదేళ్ళ తర్వాత 1882లో రష్యన్ ముద్రణకు 'ముందుమాట'లో అనూహ్యమైన దిద్దుబాటు చేశారు. రష్యా విప్లవ విశిష్టతను వారు ప్రస్తావించారు. పైగా ఒక చారిత్రక జోస్యాన్ని కూడా చెప్పారు.

అందులో రష్యా దేశంలో సగానికి పైగా భూమి రైతుల సమిష్టి యాజమాన్యంలో వుందని పేర్కొన్నారు. ఆ సందర్భంగా మార్క్స్ ఎంగెల్స్‌లు క్రింది ప్రశ్న వేశారు.

**ఇప్పుడు తలెత్తే ప్రశ్న యిది: భూమి మీద సమిష్టి యాజమాన్యం వున్న యీ వ్యవస్థ యిప్పటికే బాగా బలహీనపడింది. అయినప్పటికీ రష్యా దానికంటే ఉన్నతమైన కమ్యూనిస్టు సమిష్టి యాజమాన్యాన్ని చేరుకుంటుందా? లేదంటే పశ్చిమ దేశాల చారిత్రక పరిణామంలో జరిగినట్లుగానే అదే ప్రక్రియకు లోనై మొదట విచ్ఛిన్నం కాకతప్పదా? అనేదే ప్రశ్న.**

పై వాక్యాల్ని బట్టి ఒక విషయం అర్థమవుతుంది. ఇంగ్లాండు వంటి పాశ్చాత్య పారిశ్రామిక దేశాల విప్లవాల మార్గాన్నే ఒక నమూనాగా రష్యా కూడా అనుసరించి తీరాలని వారు చెప్పలేదు. యూరప్ కేంద్రక సోషలిస్టు విప్లవ మార్గాన్నే రష్యా కూడా విధిగా అనుసరించాలని సూత్రీకరించ లేదు.

పై ముందుమాటను క్రింది వాక్యాలతో వారు ముగించారు.

**"పశ్చిమ దేశాలలో శ్రామిక వర్గ విప్లవానికి రష్యన్ విప్లవం తొలి సంకేతంగా మారితే, ఆ రకంగా ఆ రెండు విప్లవాలూ ఒకదానికొకటి పూరకాలైతే భూమిమీద యీనాటి రష్యన్ సమిష్టి యాజమాన్యం అక్కడ కమ్యూనిస్టు అభివృద్ధికి నాందీవాచకం పలకవచ్చు."**

పై వాక్యాలు మార్క్స్ ఎంగెల్స్‌లలో పరిణామక్రమాన్ని చాలా స్పష్టంగా సూచిస్తున్నాయి. ప్రణాళికను 1848లో రాశారు. దానికి యీ ముందుమాటను 1882లో రాశారు ఈ రెండింటి మధ్య 34 ఏళ్ళ వ్యవధి వుంది. ఇంకా చెప్పాలంటే మార్క్స్ మరణానికి ఒక ఏడాది ముందు దీన్ని రాసింది. ఆఖరి జీవితం లో మార్క్స్‌లో మార్పుకు యీ ముందుమాట అద్దం పడుతుంది.

రష్యాలోనైనాబీ ఇండియా, చైనా, పర్షియా, అల్జీరియా దేశాలలోనైనా 1789నాటి పారిశ్రామిక విప్లవాలు అనివార్యంగా వస్తాయని మార్క్స్, ఎంగెల్స్‌లు తొలికాలపు రచనలు సూత్రీకరించాయి. 1853లో న్యూయార్క్ ట్రిబ్యూన్ పత్రికకి ఇండియాలో బ్రిటీష్ పాలన భావి ఫలితాల గూర్చి రాసిన

వ్యాసంలో కూడా రెండు అవకాశాలున్నాయని మార్క్స్ పేర్కొన్నాడు. కానీ ఇండియాకొక స్వతంత్ర్య విప్లవ మార్గం వుండొచ్చని చెప్పలేదు. కానీ తమ తొలి రచనలలోని సిద్ధాంత సూత్రీకరణలకు భిన్నంగా రష్యా విప్లవంపై రాశారు.

పైన పేర్కొన్న ముందుమాట నాటికి రష్యా ఫ్యూడల్ రాజ్యంగానే వుంది. అప్పటికి రెండు దశాబ్దాల క్రితమే అర్థబానిసత్వ వ్యవస్థను జారు చక్రవర్తి రద్దు చేశారు. అయినా అది ఫ్యూడల్ రాజ్యంగానే వుంది. (ఈ ముందు మాట నాటికి రష్యాలో ప్లెఖనోవ్ వంటి వారిచే మార్క్సిస్టు బృందాలున్నా, వాటికి చెప్పుకోదగ్గ పునాది లేదు. ఆనాటికి లెనిన్ 12 ఏళ్ళ కుర్రాడు మాత్రమే. మరో 17 ఏళ్ళ తర్వాతే లెనిన్ **"రష్యాలో పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి"** పై గ్రంథ రచన చేశాడు. అంతవరకు అది ఫ్యూడల్ రాజ్యంగానే పరిగణించబడింది.) ఒక ఫ్యూడల్ రాజ్యంగా వున్న రష్యాలో తొలుత ఫ్రెంచి బూర్జువా విప్లవదశ పూర్తి కావాలనీ, ఆ తర్వాతే తాము ఆశిస్తున్న బ్రిటీష్ సోషలిస్టు విప్లవ దశ పూర్తి కావాలనీ మార్క్స్ ఎంగెల్స్‌ల తొలి కాలపు సూత్రీకరణలు చెబుతున్నాయి. కానీ దానికి భిన్నంగా యీ ముందుమాటలో రష్యాకు మరో విప్లవ మార్గం చేపట్టే మరో అవకాశం వుందని కూడా వారు వూహించడం విశేషం.

జారిస్టు ఫ్యూడల్ రాజ్యం లూయీ ఫ్రెంచి ఫ్యూడల్ రాజ్యం వంటిదే. ఫ్రెంచి విప్లవం ఫ్రెంచి భూ ఖండాలపై చేపట్టిన విధానాన్నే రష్యా విప్లవం కూడా చేపట్టాల్సి వుంది. కానీ దానికి భిన్నంగా ఫ్యూడల్ రష్యాలోని రైతుల సమిష్టి భూ యాజమాన్య విధానమే తదుపరి కమ్యూనిస్టు సమిష్టి యాజమాన్య విధానంగా మారే అవకాశం కూడా వుందని మార్క్స్, ఎంగెల్స్‌లు వూహించారు. ఇది వారి తొలి కాలపు సిద్ధాంత భావనలకు పూర్తి భిన్నమైనది. ఫ్రెంచి బూర్జువా విప్లవ మార్గంతో పనిలేకుండా సోషలిస్టు విప్లవ మార్గం నేరుగా చేపట్టే అవకాశం ఒక ఫ్యూడల్ రాజ్యంలో సైతం వుందని భావించడం అసాధారణమైన పరివర్తనకు నిదర్శనం.

పైగా చివరి వాక్యాలలో పశ్చిమ దేశాల శ్రామిక వర్గ విప్లవానికి రష్యన్ విప్లవం **'తొలి సంకేతం'** గా మారే అవకాశాన్ని వూహించడం ఓ అద్భుత చారిత్రక జోస్యమవుతుంది. అదిఅలా మారితే రెండు రకాల విప్లవాలు పరస్పర పూరకాలుగా మారవచ్చని కూడా వారు వూహించారు. అదే జరిగితే, ఫ్యూడల్ రష్యా సోషలిస్టు రష్యాగా మారవచ్చనే భావనను వారు వ్యక్తం చేశారు. అందుకు ఫ్యూడల్ సమాజపు సమిష్టి భూ యాజమాన్య విధానం కమ్యూనిస్టు అభివృద్ధికి నాందీ వాచకంగా మారే అవకాశం వుందనడం విశేషాల్లో కెల్లా విశేషమే మరి!

మార్క్స్, ఎంగెల్స్‌ల యీ చారిత్రక జోస్యం నిజమైనది. ఫ్రెంచి బూర్జువా విప్లవ మార్గం చేపట్టకుండానే రష్యాలో సోషలిస్టు విప్లవం చేపట్టవచ్చని లెనిన్ ఆ తర్వాత భావించాడు. తదనుగుణంగా మార్క్సిజాన్ని అభివృద్ధి చేశాడు. ఆచరణలో నిరూపించాడు.

1848 నాటి **'తొలి మార్క్స్'** కూ, 1882 నాటి **'ఆఖరి మార్క్స్'** కూ మధ్య ఎందుకింత తేడా వచ్చింది? ముఖ్యంగా రష్యా పట్ల వారి వైఖరిలో ఎందుకింత మౌలిక మార్పు జరిగింది? ఇంగ్లీష్ కార్మికవర్గమే తొలి సోషలిస్టు విప్లవాన్ని సాధిస్తుందని ఆశించిన **'తొలి మార్క్స్'** లో ఆ తర్వాత యింత మౌలిక మార్పు రావడానికి కారణం ఏమిటి? పాశ్చాత్య దేశాల విప్లవ మార్గం పాశ్చాత్యేతర దేశాలలో పునరావృతం కావాలనే సూత్రీకరణకు విరుద్ధంగా ఎందుకు మారారు? పాశ్చాత్యేతర దేశాల విప్లవాలకు వేరొక నిర్దిష్ట మార్గం కూడా వుండొచ్చనే భావనకు వారు ఎలా రాగలిగారు? అందుకు దారి తీసిన కారణాలేమిటి? సహజంగానే యిలాంటి తార్కిక ప్రశ్నలు వస్తాయి. వాటికి 'మార్క్స్ మెగా-2' రచనలు సరైన సమాధానాలను చెబుతాయి.

రష్యా సమాజం గూర్చి మార్క్స్ తన చివరి జీవితంలో లోతైన అధ్యయనం చేశాడు. అందుకోసం ఆయన చివరలో రష్యన్ భాషను నేర్చుకున్నాడు. రష్యన్ విప్లవకారులతో ఉత్తర, ప్రత్యుత్తర సంబంధాలను కొనసాగించాడు. ఈ క్రమాన్ని ప్రస్తావించే ముందు ఒక మాట చెప్పాలి.

కార్మికవర్గం బాగా అభివృద్ధి చెందిన పారిశ్రామిక దేశాలలో కంటె, జారిస్టు ఫ్యూడల్ రష్యాలోనే మార్క్స్ **'పెట్టుబడి'** గ్రంథం ఎక్కువ ఆదరణ పొందడం విశేషం. అది రష్యన్ భాషల్లో 1872లో ప్రచురించారు. విద్యాధిక వర్గాల ఆదరణ పొందింది. మార్క్స్‌లో కూడా రష్యా పట్ల ఆసక్తి పెరిగింది. క్రమంగా రష్యాలో మానసికంగా లీనమయ్యాడు. విప్లవ మిత్రులు లభించారు. వారు నాటి రష్యన్ మార్క్సిస్టులు కారు. ప్రధానంగా

మార్క్స్ నిజంతో సిద్ధాంతపరంగా విబేధించే నరోడ్నిక్కు విప్లవకారులతో రాజకీయ స్నేహం ఏర్పడింది. వారితో సంబంధాల ద్వారా సాగించిన అధ్యయనమే మార్క్స్ ను రష్యా సమాజం పట్ల పునరాలోచనకు గురిచేసింది.

**'పెట్టుబడి'** గ్రంథం అధ్యయనం చేసిన రష్యన్ రచయిత ఎన్.కె. మిఖాలోవ్ స్కీ నుంచి మార్క్స్‌కి లేఖ వచ్చింది. **'ఒకే తరహా అభివృద్ధి మార్గం'**. గూర్చి పెట్టుబడి బోధించిన సూత్రీకరణ తమ రష్యా దేశానికి వర్తించదని ఆ లేఖలో విమర్శ చేశాడు. దానికి జవాబులో 1872లో 'పెట్టుబడి' ఫ్రెంచి ముద్రణకు తాను చేసిన దిద్దుబాటును ప్రస్తావించాడు. 1867 నాటి తన 'పెట్టుబడి'ని ప్రామాణికంగా తీసుకోవద్దని కోరాడు. దీన్ని బట్టి మార్క్స్ మారాడు. మరో యువ రష్యన్ మానవ శాస్త్రవేత్త మాక్సిమ్ కోవలెవ్‌స్కీ 1879లో రచించిన **'సమిష్టి భూ యాజమాన్య విధానం'** అనే గ్రంధాన్ని మార్క్స్ లోతుగా అధ్యయనం చేశాడు. ఆ రచయిత రష్యాతోపాటు భారతదేశ సమిష్టి భూ యాజమాన్య విధానాల గూర్చి లోతైన సమాచారంతో రచించాడు. సహజంగానే రష్యాతోపాటు భారతదేశం గూర్చి కూడా అనేక కొత్త విషయాలను విశేషాలనూ మార్క్స్ గ్రహించాడు. దానిపై తన వ్యాఖ్యలతో నోట్సు విస్తారంగా రాసుకున్నాడు. (అవే మెగా – 2' లో ప్రచురించేవి) అదే విధంగా బ్రిటీష్ యువ చరిత్రకారుడు రాబర్ట్ సేవెల్ 1870లో రచించి ముద్రించిన **'భారతదేశం విశ్లేషణాత్మక చరిత్ర'** గ్రంధాన్ని కూడా మార్క్స్ చదివాడు. దానిపై కూడా విస్తృతంగా నోట్స్ రాసుకున్నాడు. అది 90,000 పదాలతో కూడా నోట్స్ కావడం విశేషం.

తన మరణానికి రెండేళ్ళ ముందు రష్యన్ విప్లవకారిణి **'వెరా జసూలిచే'** తో ఉత్తర ప్రత్యుత్తర సంబంధాన్ని మార్క్స్ కొనసాగించాడు. ఆమెకు మార్క్స్ రాసిన మూడు ఉత్తరాలు నేడు అందుబాటులో వున్నాయి. (అవి కూడా 'మార్క్స్ మెగా 2'లో చేరాయి) పశ్చిమ దేశాల మాదిరిగానే రష్యాలో కూడా పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి కావాలనే నియమం లేదని ఆమె వాదించింది. ఆమెతో వాదన క్రమంలో ప్రత్యామ్నాయ మార్గం వుండొచ్చని మార్క్స్ అంగీకరించాడు. పరివర్తనా క్రమం గూర్చి 'షానిన్ థియెవర్' రచించిన **'తదనంతర మార్క్స్ – రష్యన్ మార్గం'** (Late Marx and the Russian Road) అను పుస్తకం చాలా వివరంగా చర్చించింది. అందులో వెరా జసూలిచ్‌కి మార్క్స్ రాసిన జవాబులో వాక్యాన్ని క్రింద ఉటంకిస్తున్నాను.

**"రష్యా సమాజం గూర్చి ఇటీవల చేసిన అధ్యయనం ద్వారా రష్యాలో సామాజిక పునరుద్దరణకు సమిష్టి భూయాజమాన్యం ఆధారంగా మారుతుందని నేను అంగీకరిస్తున్నాను."**

(పేజి – 123 బీ షానినె రచన నుండి)

తన 'ఏక తరహా మార్గం' మీద రష్యా విప్లవకారుల వాదనల ద్వారా మార్క్స్‌లో పరివర్తన జరగడం విశేషం! తన సిద్ధాంత ప్రత్యర్థుల వాదనల నుంచి వాస్తవాలను గుర్తించి తన తొలి రచనలలోని సూత్రీకరణల్ని దిద్దుబాటు చేసుకోవడం మార్క్స్ ఔన్నత్యాన్ని చాటుతుంది. ఈ కాలపు మార్క్సిస్టులకు ముఖ్యంగా మన దేశ మార్క్సిస్టు సంస్థల నాయకత్వ శక్తులు యీ విషయంలో మార్క్స్ నుంచి చాలా నేర్చుకోవాల్సి వుంది.

భారతదేశం పట్ల కూడా మార్క్స్ భావాలు చివరి కాలంలో చాలా మారాయి. పైన పేర్కొన్న మాక్సిమ్ కోవలెవ్‌స్కీ (1879) రాబర్ట్ సెవెల్ లు (1870) రచించిన రెండు గ్రంధాల అధ్యయనం భారతదేశం పట్ల మార్క్స్ తొలి కాలపు అభిప్రాయాలను చాలా విషయాలలో మార్చుకున్నాడు. ఆయన రాసిన నోట్స్, లేఖల ద్వారా యీ వాస్తవం మనకు అర్థమవుతుంది.

భారతదేశంలో భూమి సమస్య పై కూడా తన తొలి అవగాహనలో దిద్దుబాటు చేసుకున్నాడు. 1973లో కారన్ వాలిస్ 'శ్వాశత శిస్తు నిర్ణాయక పద్ధతి' కి ముందున్న పరిస్థితిని అధ్యయనం చేసాడు. దాని లక్ష్యంతో పాటు పర్యవసానాల్ని అర్థం చేసుకున్నాడు. అది భారతదేశ రైతాంగానికి చేసిన తీవ్ర అన్యాయాన్ని గుర్తించాడు. అంతకు ముందు **'ఆసియా తరహా ఆర్థిక వ్యవస్థ'** పై చెప్పిన అభిప్రాయాలను పునరాలోచనకు గురి చేసాడు. క్రేడర్ లారెన్స్ 1975లో రచించిన 'ఆసియా తరహా ఉత్పత్తి విధానం : దాని అభివృద్ధి, మార్క్స్ రచనలపై విమర్శ: అనే పుస్తకంలో రచయిత ఇదే విషయాన్ని పేర్కొన్నాడు.

1850 దశాబ్దంలో బ్రిటీష్ ఇండియాపై మార్క్స్ చాలా వ్యాసాలు రాశాడు. వాటిలో బ్రిటీష్ వలసవాదులు రాకముందు భారతదేశానికి ఒక చరిత్ర లేదని పేర్కొన్నారు. వారి రాక పూర్వం భారత దేశ సామాజిక వ్యవస్థలో సామాజిక పురోగతి స్థంభించిందని పేర్కొన్నాడు. అంతేకాక భారతదేశ చరిత్రను

ముస్లిమ్ పాలనకు ముందు కాలం, ముస్లిమ్ పాలనాకాలం, బ్రిటీష్ వలస పాలనా కాలంగా విశ్లేషించాడు. బ్రిటీష్ వలస పాలనకు ముందు ఉత్తుత్తి సంబంధాలలో ఎలాంటి చలనం లేని కాలంగా తాను తొలుత విశ్వసించిన అభిప్రాయాలను మార్క్స్ మార్చుకున్నాడు. తాను రెండు దశాబ్దాలక్రితం 'గ్రుండ్ రిస్సే' గ్రంథంలో పేర్కొన్న అభిప్రాయాల నుంచి మార్క్స్ మార్పు చేసుకున్నాడు.

ఆనాటికి చలనం లేని భారత సామాజిక వ్యవస్థలో బ్రిటీష్ వలస పాలన చలనం కలిగించిందని భావించి 1853 నాటి వ్యాసంలో మార్క్స్ విశ్లేషించాడు. ఏక కాలంలో ఒక ప్రగతి వ్యతిరేక, మరో ప్రగతి శీల పాత్రల్ని బ్రిటీష్ వలస పాలన పోషించినట్లు కూడా మార్క్స్ సూత్రీకరించాడు. కానీ ఆఖరి మార్క్స్ అభిప్రాయాల మారాయి. దానికి భిన్నంగా బ్రిటీస్ వలస పాలన పరమ అభివృద్ధి నిరోధక పాలనగానే మార్క్స్ చివరలో నిర్ధారణకు వచ్చాడు. ఒక ప్రగతిశీల పాత్రను పోషించిందనే తన తొలి అభిప్రాయాన్ని సవరించుకున్నాడు. భాతరదేశంలో సామాజిక పొందికను కూడా అధ్యయనం చేసాడు. ముఖ్యంగా భారతదేశంలో కూడా సమిష్టి భూ యాజమాన్య విధానాన్ని రద్దు చేయడం ద్వారా బ్రిటీష్ వలసపాల, పరమ అభివృద్ధి నిరోధక పాత్రను పోషించిందని భావించాడు.

ఇంకా జాతులు, తెగల వంటి అంశాలను కూడా మార్క్స్ చివరలో లోతుగా 'అధ్యయనం చేశాడు. ఆయన రష్యా, చైనా ఇండియా ఐర్లాండ్, పోలాండ్, పర్షియా, ప్రెష్యా, కొన్ని ఆఫ్రికా దేశాల సమాజాలను 'అధ్యయనం' చేశాడు. దాని ఆధారంగా తన పూర్వ అభిప్రాయాలలో చాలా మార్పులు చేసుకున్నాడు.

చివరి వరకూ మార్క్స్, ఎంగెల్స్‌లు విద్యార్థులు! బోధకులుగా వుంటూనే నిరంతరం అధ్యయనం చేశారు. షష్టిపూర్తిలోకి రావడానికి కొద్దిముందే మార్క్స్ పలకా, బలపం పట్టుకొని రష్యన్ భాష నేర్చుకోవడం విశేషం. మరో విశేషాంశమేమంటే, తమ సిద్ధాంత ప్రత్యర్థులతో వాదనలు చేసే క్రమంలో వారి నుంచి నేర్చుకోవడం! భారత కమ్యూనిస్టే ఉద్యమంలో కొన్ని సనాతన ధోరణలున్నాయి. 1940లోనో, 50 లోనో, 60 లోనో, 70 లోనో ఏం వాదిస్తే, నేటికీ ఆ వాదనలనే' సమర్థించే వాదనలు చూస్తాం. గతకాలపు పార్టీ 'కార్యక్రమం' 'పంథా'లను ఎప్పటికీ మార్పు చెందని వేదాలుగానే భావించే సనాతన ధోరణి తరతమ స్థాయిల్లో వుంది. 'కులం' మీద ఎప్పుడో చెప్పిన సూత్రాలే యిప్పటికీ వర్తిస్తాయని వాదించే ధోరణి వుంది. మార్క్సిజం పిడివాదం కాదు, నిర్జీవ పదార్థం వంటిది కాదు. అది నిరంతర చలన సూత్రాలకు కట్టుబడింది. అందుకు మార్క్స్ ఉత్తమ ప్రతీకగా నిలుస్తాడు. మార్క్స్ నుంచి నేర్చుకుందాం. మార్క్సిజాన్ని నిరంతర చలనశీల సిద్ధాంతంగా భావించి సంపద్వంతం చేద్దాం. కాలానుగుణంగా భౌతిక పరిస్థితులలో మార్పుల కనుగుణంగా భౌతిక పరిస్థితులలో మార్పుల కనుగుణంగా మార్క్సిజాన్ని నిరంతరం ఆచరణకు అన్వయిద్దాం. ఈ విషయంలో మహోన్నత ఆదర్శమూర్తిగా, మహోత్తమ మార్గ దర్శకునిగా మార్క్స్, ఎంగెల్స్‌లనూబీ ముఖ్యంగా మార్క్స్‌నూ గుర్తించి, అనుసరిద్దాం.

## చివరి మాట

యూరప్ కేంద్రక సిద్ధాంతగా మార్క్సిజాన్ని సృష్టించాడనే విమర్శ మార్క్స్ మీద పెద్ద ఎత్తున సాగింది. అయితే అది మార్క్స్ కాలంలో కాదు. మార్క్స్ మరణానంతర కాలంలో కూడా కాదు. 20వ శతాబ్దం ప్రారంభంలో కూడా తక్కువే. రెండో ప్రపంచ యుద్ధానంతరమే యీ తరహా విమర్శ సాగింది. కానీ 'తొలి మార్క్స్' చేసిన యూరప్ కేంద్రక విప్లవ సూత్రాన్ని పాటించకుండా, దారి తప్పాడనే విమర్శ లెనిన్ మీద ఎక్కువ స్థాయిలో సాగింది. నిజం చెప్పాలంటే, మార్క్స్ మీద కంటె లెనిన్ మీదే ముందుగా విమర్శ సాగింది. పైగా అది తీవ్రస్థాయికి చేరింది. దాన్ని ప్రస్తావిద్దాం.

సామ్రాజ్యవాద యుగ స్వభావాన్ని లెనిన్ సూత్రీకరించకముందే; అంటే మార్క్సిజం కొనసాగింపుగా లెనినిజం ఉనికిలోకి రాకముందే; రష్యా విప్లవంపై భిన్న మార్గాన్ని లెనిన్ సూత్రీకరించాడు. రైతాంగం పట్లా; భూమి సమస్య పట్లా, ముఖ్యంగా రష్యా సమష్టి భూ యాజమాన్య విధానం పట్లా లెనిన్ అధ్యయనం చేశాడు. యూరప్ కేంద్రక విప్లవ సిద్ధాంత సూత్రీకరణకు భిన్నంగా రష్యా విప్లవం వుంటుందన్నాడు. 1899లోనే **రష్యాలో పెట్టుబడిదారీ విధానం 'అభివృద్ధి'** గూర్చి తన 29వ ఏట లెనిన్ రచించిన గ్రంథం అందుకు దారి ఏర్పరచింది. అదే విషయాలను బీజ రూపంలోనైనా

అంతకంటే ఒకటిన్నర దశాబ్దం ముందే మార్క్స్ గుర్తించి, దాని నిర్దిష్టతపై సూత్రీకరించాడు. అయితే ఆఖరి మార్క్స్ రచనలు ఏవీ లెనిన్‌కు తెలియవు. లెనిన్‌కే కాకుండా ప్రపంచ మార్క్సిస్టు సిద్ధాంతవేత్తలెవరికీ తెలియదు. వాటిని పుస్తక భాండాగారాలలో భద్రపరిచి వుంచడం జరిగింది. అయినా మార్క్స్ ఆలోచించినట్లుగా, ఆ తర్వాత లెనిన్ తనంతట తానే ఆలోచించి, సిద్ధాంతాన్ని అభివృద్ధి చేయడం విశేషం.

లెనిన్ కంటె ముందు ఫ్రెంచి బూర్జువా విప్లవ పంథాను చేపట్టకుండానే రష్యా విప్లవం కొనసాగవచ్చని మార్క్స్ జోస్యం చెప్పాడు. అంతవరకూ మార్క్స్ జీవించివుంటే, లెనిన్ కంటే ఒకింత ముందే రష్యా విప్లవ భిన్నమైన సూత్రీకరణను నిర్ధారించే వాడేమో! అంతే కాకుండా లెనిన్ కంటే ముందే సామ్రాజ్యవాదంపై విశ్లేషించి సూత్రీకరించేవాడేమో! కానీ మార్క్స్ దారిలో నడవడం లేదని లెనిన్ మీద రివిజనిస్టులు నిందలు వేశారు. (వారిని చరిత్ర కాలగర్భంలో కలిపిందనుకోండి) ఒక వైపు లెనిన్‌ను అడ్డం పెట్టుకొని మార్క్స్ మీద విమర్శలు సాగాయి. మరోవైపు మార్క్స్‌ను అడ్డం పెట్టుకొని లెనిన్ మీద విమర్శలు సాగాయి. ఈ అన్ని విమర్శలకు మార్క్స్ ఆఖరి రచనలు జవాబు చెబుతాయి. వాటిని వెలికితీసి రచించే మార్క్స్ మెగా – 2 కి స్వాగతం పలుకుదాం.

తెలుగు మార్క్సిస్టు సైద్ధాంతిక పాఠకలోకానికి ఇంతరవకూ పెద్దగా తెలియని మార్క్స్ ఆఖరి రచనలను ఈ ప్రత్యేక సంచిక పరిచయం చేయడం అభినందనీయం! దాని సంపాదకులు డివివియస్ వర్మగారితో సహా సంపాదకవర్గ సభ్యులు అభినందనీయులే! మార్క్స్ మరణించాక 130 ఏళ్ళ తర్వాత ఇవి తెలుగు పాఠకలోకానికి తెలియడం బాధాకరమే. అయినా ఇప్పటికైనా వెలుగు చూస్తుండడం సంతోషకరమైనది. ఈ రచలను అధ్యయనం చేద్దాం. ■

## 1882 నాటి రష్యన్ ముద్రణకి ముందుమాట

.....ఆధునిక బూర్జువా ఆస్తి అంతంగాక తప్పదు అని ప్రకటించడమే కమ్యూనిస్టు ప్రణాళిక లక్ష్యంగా ఉండింది. ఇప్పుడు రష్యాలో వేగంగా వికసిస్తున్న పెట్టుబడిదారీ కపటాన్నీ ఇప్పుడే అభివృద్ధి కావడం ఆరంభించిన బూర్జువా ఆస్తినీ గమనిస్తాం. అయితే వాటికి ఎదురుగా దేశంలో సగానికి పైగా భూమి రైతుల సమష్టి యాజమాన్యంలో ఉండడాన్ని కూడా గమనిస్తాం. ఇప్పుడు తలెత్తే ప్రశ్న ఇది: భూమిపై సమష్టి యాజమాన్యం ఉన్న ఈ వ్యవస్థ ఇప్పటికే బాగా బలహీనపడింది. అయినప్పటికీ అది నేరుగా దానికంటే ఉన్నతమైన కమ్యూనిస్టు సమష్టి యాజమాన్యాన్ని చేరుకొంటుందా? లేదా పశ్చిమ దేశాల చారిత్రక పరిణామంలో జరిగినట్టుగానే అదే ప్రక్రియకు లోనై మొదటి విచ్ఛిన్నంగాక తప్పదా, అన్నదే ప్రశ్న.

ఇవ్వాళ ఆ ప్రశ్నకు చెప్పగలిగిన సమాధానం ఒక్కటే: పశ్చిమ దేశాల్లో శ్రామికవర్గ విప్లవానికి రష్యన్ విప్లవం తొలి సంకేతంగా మారితే, ఆ రకంగా ఈ రెండు విప్లవాలూ ఒకదానికొకటి పూరకాలయితే భూమిపైన ఈనాటి రష్యన్ సమష్టి యాజమాన్యం అక్కడ కమ్యూనిస్టు అభివృద్ధికి నాందీ వాచకం పలకవచ్చు.

కార్ల్ మార్క్స్, ఫ్రెడరిక్ ఏంగెల్స్

జనవరి 21, 1882, లండన్

■ 1869లో అని తర్వాత నిర్ధారించారు


( ఎ. గాంధి అనువదించిన కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక రష్యన్ ముద్రణకి ముందుమాటలో చివరి పేరా)

# పర్యావరణ సంక్షోభ కాలంలో మార్క్స్ జీవావరణ ఆలోచనలు



- అశోక్ కుంబము

పర్యావరణ సంక్షోభ తీవ్రత పెరుగుతున్న కొద్దీ కొత్త సాంకేతిక పరిజ్ఞానం, కొత్త సామాజిక సిద్ధాంతాలు ఆవిష్కరింపబడుతున్నాయి. అంతేకాదు అనేక సామాజిక, రాజకీయార్థిక సిద్ధాంతాలను విమర్శనాత్మక దృష్టితో పునఃపరిశీలన చేస్తున్నారు. మార్క్స్ ను కూడా ప్రకృతి విధ్వంసం, పర్యావరణ మార్పు కోణం నుండి చూడడం దాదాపు నాలుగు దశాబ్దాల క్రిందటే మొదలయ్యింది. ఈ సందర్భంలో మార్క్స్ మీద, సాంప్రదాయ మార్క్సిస్టుల మీద కొన్ని తీవ్రమైన విమర్శలు ఇటు మార్క్సిస్టు క్యాంపు నుండి అటు బయటి నుండి వచ్చాయి. అందులో ప్రధానంగా (1) మార్క్స్ తన సిద్ధాంతాన్ని కేవలం మనిషి కేంద్రంగా (anthropocentric view) నిర్మాణం చేశాడు. సంపద సృష్టింపబడటంలో, పోగెయ్యబడటంలో కేవలం మానవ శ్రమ శక్తి విలువనే పరిగణలోకి తీసుకున్నాడు కాని, ప్రకృతి విలువను, ఇతర జంతువుల పాత్రను లెక్కలోకి తీసుకోలేదు. (2) ఆయన మనిషి తన శ్రమతో, పరిజ్ఞానంతో పకృతిని తన అవసరాలకు అనుకూలంగా మార్చుకోగలడు అని భావించాడు (technological deterministic view). ఉత్పత్తి శక్తుల పురోగాభివృద్ధితో ప్రకృతిని జయించవచ్చు, ప్రగతికి బాటలు వేయవచ్చు, సమాజంలో చీకటిని పారదోలవచ్చు ( promethean view ) అని అనుకున్నాడు. ఆ అతివిశ్వాసంతోనే ప్రకృతి ఆధారిత ఉత్పత్తి పరిస్థితులు (conditions of production = nature) తెబ్బతింటే అవి ఏ విధంగా పెట్టుబడి అభివృద్ధికి, మొత్తంగా మానవ పురోగాభివృద్ధికి ఆటంకంగా మారుతాయో (nature's limits) ఆలోచన చేయలేదు. చేసినా లోతుల్లోకి పోయి వివరించలేదు. కాబట్టి ప్రకృతి విధ్యంసం, పర్యావరణ సమస్యలకు మార్క్స్ దగ్గర సమాధానం లేదు. ఇది ప్రధానమైన విమర్శ.




ఈ విమర్శకు అనేక స్పందనలు వచ్చాయి. ఈ కాలంలో రాబోయే సమస్యలన్నింటిని ముందే ఊహించి వాటికి సమాధానాలు ఎందుకు చెప్పలేదు అనేది ఆయన ఇప్పటి వరకు ఎందుకు బతకలేదు అని అడిగినట్లే అవుతుందని ఎలాంటి చర్చ చెయ్యకుండానే ఆయన మీది విమర్శను కొందరు కొట్టిపారేశారు. మరికొందరు ఆ విమర్శను సవాలుగా తీసుకొని మార్క్స్ ప్రచురిత రచనలను, ప్రచురింపబడని అనేక రచనలను ప్రకృతి దృష్టితో పరిశోధించి అతను జీవావరణం గురించి ఏమి నేర్చుకున్నాడు, తన ఆలోచనలను ఎలా నోట్స్ గా రాసుకున్నాడు, అందులోని సారాన్ని తన రచనలలోకి ఎలా తీసుకొచ్చాడు, అవి ఈనాటి పర్యావరణ సమస్యలను అర్థం చేసుకోవడానికి ఏ విధంగా ఉపయోగపడుతాయి, సోషలిస్టు సమాజంలో మనిషి–ప్రకృతి సంబంధాలు ఎలా ఉండాలని అనుకున్నాడు అనే అనేక విషయాల మీద పెద్ద చర్చ ప్రధానంగా అకడమిక్ రంగంలో చేస్తున్నారు. ఈ చర్చలను నడపడంలో మంత్లీ రివ్యూ పత్రిక, దాని ఎడిటర్ జాన్ బెల్లమీ ఫాస్టర్‌బీ జేంస్ ఓ కన్నర్ స్థాపించిన క్యాపిటలిజం, నేచర్, సోషలిజం పత్రిక ప్రముఖ పాత్ర పోషిస్తునాయి. దాని ప్రభావంతోనే (ముఖ్యంగా పాశ్చాత్య సమాజాలలో) ఎరుపు–ఆకుపచ్చ రాజకీయాలు (Red-Green politics) ముందుకొచ్చాయి.

ఇదంతా మార్క్స్ మీద మచ్చ తొలిగించడం కోసం ఆయనకు ఆకుపచ్చ రంగు పులుమడం కాదు. కేవలం మూఢభక్తితో మార్క్స్ ను సమర్థించడానికో, కొత్త సమస్యల కాలంలో మార్క్స్ ను మళ్ళీ మళ్ళీ బతికించుకోవడానికో చేస్తున్న ప్రయత్నం అంతకన్నా కాదు. నిజాయితీగా, హేతుబద్ధంగా మార్క్స్ ను తిరిగి చదువుకొని అతను పెట్టుబడిదారీ వ్యవస్థ

ఏ విధంగా శ్రామికులకే కాదు, ప్రకృతికి కూడా హానికరమయ్యిందో అనే విషయాన్ని ఎలా వివరించాడో తెలుసుకునే ప్రయత్నం. అంతేకాదు బూర్జువా, ఉదారవాద సిద్ధాంతవేత్తలు పెట్టుబడిదారీ సమస్యలకు పెట్టుబడిదారీ సాంకేతిక (technocratic), మార్కెట్ సంబంధింత పరిష్కారాలనే చూపిస్తున్న సందర్భంలో ప్రకృతి విధ్వంస సమస్యకు మార్చాల్సింది టెక్నాలజీ కాదు వ్యవస్థను అనే స్పృహను కలిపించింది కూడ మార్క్సిస్ట్ పర్యావరణ రాజకీయాలే.

అయితే ముందుగా స్పష్టం చేసుకోవాల్సిన ఒక ముఖ్యమైన విషయం ఏమంటే రెడ్-గ్రీన్ రాజకీయాలు అనగానే ఇది మార్క్సిస్టుల్లో మరో చీలిక వర్గంగానో, వర్గ రాజకీయాలను పక్కదారిపట్టే ప్రయత్నంగానో చూడకూడదు. ఇది కేవలం వర్గ దృష్టితో పర్యావరణాన్ని, అది విధ్వంసం అవుతున్న తీరును, దానిని ఆపడం/ఎదిరించడం కోసం చేయవల్సిన పోరాటాల గురించి చెప్పే ఒక జ్ఞానసిద్ధాతం, ఆచరణా మార్గం. ఇది కచ్చితంగా విశాల వర్గపోరాటంలో భాగమే అవుతుంది ఎందుకంటే రెడ్-గ్రీన్ రాజకీయాలు ఎదురించేది పెట్టుబడిదారి వర్గాన్ని, ఆకాక్షించేది సోషలిస్ట్ సమాజాన్ని. అయితే ఆ రాజకీయాలు ఆయా స్థల కాలాలకు అనుకూలంగా వివిధ పోరాట రూపాలను, ఎత్తుగడలను అవలంభిస్తున్నాయి.

ఈ సందర్భంగా మార్క్స్ జీవావరణ ఆలోచనలను సంక్షిప్తముగానైనా పరిశీలిద్దాం. ఈనాడు అనేక రూపాలాలో బయటపడుతున్న పర్యావరణ సమస్యలకు ఆనాడే మార్క్స్ సమాధానాలు రాసి పోలేదు, కాని ఈ సమస్యలకు మూలమైన పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం ఏ విధంగా ప్రకృతిని, మనిషిని ధ్వంసం చేస్తుందో చాలా స్పష్టంగా చెప్పాడు. పెట్టుబడిదారీ వ్యవసాయం గురించి విశ్లేషిస్తూ పెట్టుబడిదారుడు కేవలం శ్రామికున్నే కాదు, నేలను కూడా దొంగతనం చేస్తాడు. పెట్టుబడిదారీ వ్యవస్థలో వ్యవసాయంలో కనబడే ప్రగతి అంతా నేల సారాన్ని దోచే ప్రగతే. పెట్టుబడిదారి ఉత్పత్తి విధానంలో టెక్నాలజీ, ఇతర ప్రక్రియలతో సంపద సృష్టికి మూలమైన మనిషి (శ్రామికుడి), మట్టి (ప్రకృతి) ధ్వంసం కాబడుతాయి అని మార్క్స్ "పెట్టుబడి"లో స్పష్టం చేశాడు. (Marx, 1976. Capital Vol.1, Penguin publishers, p.637-638). శ్రామికున్ని దొంగతనం చెయ్యడం అనేది అతని/ఆమె శ్రమను పెట్టుబడిదారుడు ఏ విధంగా దోపిడీ చేస్తాడో చెప్పే ప్రక్రియకు సంబంధించింది. ఇక భూమిని దొంగతనం చెయ్యడమంటే అధిక ఉత్పత్తి కోసం భూమి సారానంతా పంట రూపంలో తీసుకొని తిరిగి ఆ భూమికి కావాల్సిన పోషకాలను (నైట్రోజన్, ఫాస్పరస్, పొటాషియం) ఇవ్వకుండ ప్రకృతి జీవక్రియలో బీటలు బారేటట్లు (metabolic rift) పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం చేస్తుంది. ఈ విషయాన్ని మార్క్స్ చాలా వివరంగా పెట్టుబడి మూడో వాల్యూంలో "The Genesis of Capitalist Ground Rent" చాప్టర్ లో స్పష్టం చేశాడు.

జీవక్రియ బీటలు బారడటం అంటే ఏమిటి? జీవక్రియ అనే భావనను మొదటగా ప్రవేశపెట్టింది జర్మన్ రసాయన, వ్యవసాయ శాస్త్రవేత్త జస్టస్ వాన్ లైబిగ్. తాను 1842లో ప్రచురించిన "Organic Chemistry and its Applications to Physiology and Pathology"అనే ప్రసిద్ధ గ్రంథంలో జీవక్రియ అనేది ఒక జీవసంబంధమైన భావన, అది ఒక జీవి మనుగడకు కావాల్సిన పదార్దాలు (materials), శక్తి (energy) ఏవిధంగా నిరంతర చలన పక్రియలో వుంటాయో అనే విషయాన్ని చెబుతుందని వివరించాడు. తనకు కావాల్సిన పదార్థాలను, శక్తిని ఏ జీవైనా ఏ విధంగా తన పర్యావరణం నుండి పొందుతుందో, తిరిగి వాటిని మరో రూపంలో (వ్యర్ధంగా) ఎలా పర్యావరణంలో భాగం చేస్తుందో అనే విషయాన్ని వివరించాడు లైబిగ్. ఈ పక్రియ నిరంతరంగా ఒక చక్రీయ పద్దతిలో (cyclical process) జరుగుతుంది. ఒకవేళ ఆ చక్రీయ పక్రియకు ఎక్కడైనా ఆటంకం జరిగితే అది పూడ్చలేని అగాధంగా మారుతుంది.

మెటాబలిక్ రిఫ్ట్ కు సంబంధించిన శాస్త్రీయతను చాలా జాగ్రత్తగా చదువుకున్న మార్క్స్ జీవిక్రియ సూత్రాలను పెట్టుబడిదారీ వ్యవసాయానికి అన్వయించాడు. పెట్టుబడిదారీ వ్యవసాయదారుడు నేల శక్తిని (అంటే భూమిలోని పోషకాలను) ఒకవైపు, శ్రామికుడి శ్రమశక్తిని మరొకవైపు కొల్లగొట్టి పంటలు పండించి ఆ పంటను పట్టణాలకు తరలించి లాభాలు పొందుతాడు. ఆ పంటల వినిమయం ద్వారా పట్టణాలలో పోగయ్యే వ్యర్థం ఏ రకంగా కూడా గ్రామాలలోని పంట భూములకు చేరవు. అంటే పంట భూమిని విడిచి పోయిన పదార్థాలు, శక్తి మరలా ఏ రూపంలో కూడా వెనకకు వచ్చి ఆ

భూమి సత్తువను పెంచే పని చేయడం లేదు. ఈ విధంగా భూసారాన్ని ఎత్తుకుపోవడాన్ని మార్క్స్ "ప్రకృతి దొంగతనం"గా భావించాడు. ప్రకృతి దొంగల (పెట్టుబడిదారుల ) మూలంగా పరిమితంగా వుండే భూసారం తరిగిపోయి ఆ నేలలోని జీవక్రియ బీటలు బారుతుంది. జీవక్రియ బీటలు బారడం అనే పక్రియ కేవలం పంట భూమికే పరిమితం కాలేదు.

మార్క్స్ జీవక్రియను పదార్థాల ప్రసరణా (circulation of matter) వ్యవస్థగా అర్థం చేసుకున్నాడు కాబట్టే ఆ పదార్థాలు చక్రీయ దిశలో ప్రయాణం చేయకపోతే ఆ జీవక్రియలో ఉండే సహజీవన సంబంధాలు (symbiotic relationships) దెబ్బతిని ఆ వ్యవస్థ ఎక్కువ కాలం కొనసాగదు అనే నిర్ధారణకు వచ్చాడు. అది పంట భూముల్లో అయినా, మరెక్కడైనా. జీవక్రియలో బీటలు పడే సూత్రాన్ని మార్క్స్ మెటఫారికల్ గా ఉపయోగించి ఉత్పత్తి సాధనాలకు, ప్రాథమిక ఉత్పత్తిదారుడుకి ఉండే సంబంధాలనుబీ గ్రామానికి పట్టణానికి వుండే సంబంధాలనుబీ సమాజానికి, ప్రకృతికి మధ్య ఉండే సంబంధాలనుబీ వలస దేశాలకు, వలసపాలక దేశాలకు ఉండే సంబంధాలను వివరిస్తూ అవి పెట్టుబడిదారీ వ్యవస్థలో ఏ విధంగా కోలుకోలేని విభజనకు (irreparable rift) దారితీస్తుందో వివరిస్తాడు. దీని కోసం బ్రిటిష్ వ్యవసాయంలో ఏర్పడిన భూసార సంక్షోభాన్ని ఉదాహరణగా తీసుకొని అది ఏవిధంగా పెట్టుబడి అభివృద్ధితో ముడిపడి వుందో స్పష్టం చేస్తాడు.

పెట్టుబడిదారీ వ్యవస్థలో హేతుబద్ధమైన వ్యవసాయం (rational agricultur) అనేది అసాధ్యమయినది, ఎందుకంటే పెట్టుబడిదారుడు తన అత్యాశతో ప్రకృతిని ఎప్పుడు ఒక ఉచిత బహుమతిగా చూస్తూ దానిని పూర్తిగా కొల్లగొట్టడానికే ప్రయత్నిస్తుంటాడు అని చెప్పాడు. ప్రకృతి పరిమితుల మూలంగా పెట్టుబడి విస్తరణకు ఇబ్బందులు ఏర్పడినప్పుడు పెట్టుబడిదారుడు దానిని ఒక పెద్ద ఆటంకంగానే భావించి ఆ సమస్య నుండి బయట పడటానికి ఉత్పత్తి శక్తుల (టెక్నాలజీ) అభివృద్ధిపై తన దృష్టి సారిస్తాడే తప్ప దానితో రాజీ పడడానికో, దానిని పునరుద్ధరించడానికో ప్రయత్నం చెయ్యడు. అందుకే ఉత్పత్తి శక్తులను నిరంతరం అభివృద్ధి చెయ్యకపోతే పెట్టిబడిదారీ వ్యవస్థ మనుగడ సాగించలేదని మార్క్స్, ఏంగిల్స్ "కమ్యూనిష్టు ప్రణళిక"లోనే ప్రకటించారు.

మార్క్స్ "దొంగ వ్యవస్థ" (robbery system) అనే మాటను లైబిగ్ ఇంగ్లిష్ వ్యవసాయం గురించి వివరిస్తూ వాడిన మాట నుండి తీసుకున్నాడు. అయితే లైబిగ్ వివరణ కేవలం సహజశాస్త్ర సూత్రాల వరకే పరిమితమయితే మార్క్స్ తన చారిత్రక భౌతికవాద సిద్ధాంతం ఆధారంగా దాని పరిధిని విస్తరింప చేశాడు. దోపిడీ/దొంగతనం మూలంగానే మనిషికి, ప్రకృతికి మధ్యవున్న సహజీవన సంబంధం దెబ్బతిని వాటి మధ్య విభజన పెరుగుతుందని, పెట్టుబడిదారీ వ్యవస్థ మనిషిని ప్రకృతి నుండి విడదీస్తుందని, పరాయీకరణ చేస్తుందని చారిత్రకంగా వివరించాడు. పెట్టుబడిదారురులు ప్రకృతిని ఎంతగా వాడుకుంటారు అనేది వాళ్ళ ఇష్టా అయిష్టాల మీద కాకుండా వాళ్ళు ఉత్పత్తి చేసిన సరుకులకు మార్కెట్ లో ఎలాంటి విలువ వుంటుంది అనే దాని మీద ఆధారపడి వుంటుంది. వాళ్ళకు ప్రకృతిని కొల్లగొట్టడం లాభసాటి వ్యవహారంగా మారినప్పుడు వాళ్ళు ఇక దేని గురించీ (కాలుష్యం, వ్యర్థం, అడవుల నరికివేత, తగ్గిపోయే భూసారం, జీవవైవిధ్యం, ప్రజల అనారోగ్యం ...) ఆలోచించరు. కేవలం లాభాలను తప్ప. ఈ క్రమంలో మార్క్స్ మానవ పురోగతి చరిత్రకు, ప్రకృతి మార్పు చరిత్రకు వుండే గతితార్కిక సంబంధాన్ని వివరిస్తూ వాటి మధ్య వుండే పరస్పర ప్రభావాన్ని సామాజిక ఉత్పత్తి సంబంధాల దృష్టి నుండి పరిశీలించాడు.

ఇంగ్లాండ్ సమాజం భూస్వామ్యం నుండి పెట్టుబడిదారీ వ్యవస్థలోకి పరివర్తన చెందిన క్రమాన్ని అధ్యనం చేసిన మార్క్స్ ఆ మొత్తం ప్రక్రియలో జరిగిన ప్రధానమైన అంశాలను ఎలా వివరించాడనేది ఇప్పుడు మార్క్సిస్ట్ పర్యావరణవేత్తలు సమాజం-ప్రకృతి దృష్టి కోణం నుండి చూస్తున్నారు. వారి దృష్టిలో మార్క్స్ మొత్తం సమాజ మార్పులో ఈ నాలుగు అంశాలను వివరించాడు. 1. ప్రకృతితో సహా ప్రతిదీ సరుకుగా మారిపోవడం. 2. సామూహిక ఆస్తి రద్దై దాని స్థానంలో వ్యక్తి ఆస్తి ఉనికిలోకి రావడం (ప్రైవేటీకరణ). 3. పరాయీకరణ సహజ పరిణామం కావడం. మనిషి మనిషి నుండి, మనిషి ప్రకృతి నుండి, ప్రకృతి ప్రకృతి నుండి పరాయీకరణ చెందడం. (ఇక్కడ మనిషి అంటే శ్రమ). 4. సామాజిక విభజన ద్వారా సమాజం నిటారుగా చీలిపోవడం. (ఉత్పత్తి సంబంధాల ఆధారంగా ప్రాథమిక ఉత్పత్తిదారులు/శ్రామికులు, పెట్టుబడిదారులుగా విడిపోవడం, సమాజం గ్రామాలుగా, పట్టణాలుగా విడిపోవడం.) అయితే వీటన్నింటిలో అంతస్సూత్రంగా జరిగే రెండు ప్రక్రియలు ఏమంటే, ఒకటి, వేరుచేయడం (rift), రెండు, లేకుండాచేయడం/

కొల్లగొట్టడం (dispossession). ఈ రెండు ప్రక్రియలు పెట్టుబడిదారీ వ్యవస్థ తొలినాళ్ళ నుండి ఇప్పటి వరకు నిరంతరాయంగా జరుగుతూనే వున్నాయి. ఈ రెండు ప్రక్రియలు జరగడానికి దోపిడీ వర్గాలు రాజ్య వ్యవస్థలోని అన్ని రంగాలను. అంగాలను తమకు అనుకూలంగా ఉపయోగించుకుంటున్నాయి. తమ దోపిడీకి సమ్మతి దొరకనప్పుడు "చట్టబద్ధంగా" బలాన్ని ప్రయోగిస్తున్నాయి.

మార్క్స్ ప్రకృతిని మనిషియొక్క జీవం లేని దేహంగా ("Nature is manμs inorganic body") అభివర్ణిస్తాడు. దీనర్థం మనిషి ప్రకృతిలో భాగంబీ ప్రకృతి మనిషిలో భాగం. ఆ మనిషి జీవంతో వుండాలంటే ప్రకృతితో నిరంతర జీవక్రియా సంబంధాన్ని కొనసాగించాలి. మనిషి మారుతున్న ప్రకృతికి అనుగుణంగా తన జీవన విధానాన్ని మార్చుకోవాలి. అంతేకాని సొంత లాభాల కోసం , పెట్టుబడి అభివృద్ధి కోసం జీవావరణ విధ్వంసం చేస్తూ కాదు. ఈ విషయాన్ని అర్థం చేయించడానికి మార్క్స్ మనిషిని ప్రకృతీకరించాడు (naturalization of human), ప్రకృతిని మానవీకరించాడు (humanization of nature). ఈ రెండిటిని భావవాదులు చెప్పే ఆధ్యాత్మిక మార్గంలో కాకుండా గతితార్కిక పద్ధతిలో వివరిస్తాడు. మనిషి ప్రకృతిని మార్చే క్రమంలో తాను కూడా ఎలా మారుతాడో/మారుతుందో విశ్లేషిస్తాడు. తాను "జర్మన్ ఐడియాలజీ " లో చెప్పినట్లు చరిత్రను రెండు వైపుల నుండి చూడొచ్చు. ఒకవైపు మానవ చరిత్ర, రెండోవైపు ప్రకృతి చరిత్ర. ఈ రెండు ఒకదానికొకటి స్వతంత్రంగా వుండవు. రెండూ ఒకదాన్ని ఒకటి ప్రభావితం చేసుకుంటూ సహ పరిణామం (coevolution) చెందుతాయి. అయితే మనిషి ప్రకృతి చలన సూత్రాలను అర్థం చేసుకోకుండా దానితో సంఘర్షిస్తే విపత్కర పరిస్థితులకే దారితీస్తాయి. అంతేకాదు సమాజ పరివర్తనకు కూడా ప్రకృతి అడ్డంకిగా మారుతుంది. అందుకోసమే ప్రకృతి మీద పూర్తి ప్రావీణ్యత (mastering nature) సాదించాలని మార్క్స్, ఏంగెల్స్ ప్రతిపాదించారు. (అయితే mastery అనే పదానికి తప్పుడు అర్థాలు తీసుకోని మార్క్స్ ప్రకృతిని లొంగదీసుకొని దాని మీద విజయం ప్రకటించమని అన్నాడనే వక్రభాష్యం చెప్పిన వాళ్ళు ఉన్నారు. అది వేరే చర్చ.)

ఈనాటి అన్ని పర్యావరణ సమస్యలకు మార్క్స్ సమాధానం చెప్పాడని అనడం కాని, చెప్పాలని కోరుకోవడం కూడా అతిశయోక్తే అవుతుంది. కాకపోతే మార్క్స్ తప్పనిసరిగా ఈ నాటి సమస్యలకు కారణభూతమైన అంశాలను ప్రస్తావించాడు. వాస్తవానికి మన సమాజం ఎంతగా మారిందో అంతగా మారలేదు కూడా. మనిషిని, ప్రకృతిని పరాయీకరణ చెందించే వ్యవస్థ రూపాలు మారాయి కాని పరాయీకరణ కాకుండా వుండే పరిస్థితి లేదు. అన్నింటిని మించి "కూర్చున్న కొమ్మనే నరుక్కుంటున్నట్లుగా" కేవలం కొన్ని సంపన్న దేశాల, దోపిడీ వర్గాల ప్రయోజనాల కోసం మొత్తం జీవావరణాన్ని ధ్వంసం చేసి మానవాళి మనుగడనే ప్రశ్నార్థకం చేసే పరిస్థితి వచ్చింది. మార్క్స్ చెప్పినట్లే అప్పుడైనా ఇప్పుడైనా ప్రకృతి సమస్య సారాంశంలో వర్గ సమస్యనే. కేవలం ప్రకృతి కోసమే పోరాటాలు చేయడం కుదురదు. "ప్రకృతి ప్రేమికులు" అలా ఎవరైనా చేసినా అది సంపూర్ణమైనది కాదు. వర్గ పోరాటాల ద్వారానే మనిషి, ప్రకృతి విముక్తి సాధ్యమవుతుంది.

మార్క్స్ తరువాత ఎందరో మార్క్సిస్టులు పర్యావరణానికి సంబంధించిన తాత్విక ఆలోచనలను, ఆచరణలను ముందుకు తెచ్చారు. సోవియట్ యూనియన్ తన తొలినాళ్ళలో (1920, 30లలో) మనిషికి, ప్రకృత్తికి మధ్య సహజీవన సంబంధాన్ని వృద్ధి చేయాడానికి కావాల్సిన సామాజిక జీవక్రియ (social metabolism) నిర్మాణం కోసం చాలా పనులు చేసింది. కాని తర్వాత కాలంలో అది కూడా ఉత్పత్తి శక్తుల అభివృద్ధి, ఉత్పత్తి పెరుగుదల మీదే తన దృష్టిని కేంద్రీకరించింది. దీని మూలంగా మొత్తం మార్క్సిస్ట్ రాజకీయాలన్నీ ఉత్పాదకత (productivist) రాజకీయాలనే విమర్శ వచ్చింది.


ఆ విమర్శ నుండి పాఠాలు నేర్చుకొని సమసమాజాన్ని కోరుకునే ప్రతి ఒక్కరు ప్రకృతికి స్నేహ హస్తాన్ని అందించే మానవ సమాజాన్ని నిర్మాణం చెసే రాజకీయాల దిశగా అడుగులు వేయాల్సివుంది. సుస్థిరమైన మానవ అభివృద్ధి జరగాలంటే జీవావరణ సుస్థిరత్వానికి అవకాశాలు ఇవ్వాలి. కానీ పెద్ద మొత్తంగా జీవావరణం సామ్రాజ్యవాద, పెద్దుబడిదారీ శక్తుల చేతుల్లో బందీ అయిపోయింది. ప్రకృతి చెరలో వుండగా మనిషి స్వేచ్ఛగా బతకడం కష్టం. కాని మనిషి పేదరికం, నిత్య శ్రమ దోపిడీ, పీడనలలో వుంటే ప్రకృతి విముక్తి ఆలోచనలు చేయడం కష్టం. కాబట్టి అంతిమంగా మనిషిని, ప్రకృతిని విముక్తి చేయగల వర్గపోరాటాలే మన ముందున్న ప్రధాన దారి. ■

# మార్క్స్ గుర్తించిన ప్రకృతిలో ప్రత్యేక జీవక్రియ



- రావు కృష్ణారావు

**మా**ర్క్స్ మానవాభ్యుదయాన్ని కోరుతూ, అందుకోసం ఉత్పత్తి, ఉత్పత్తి శక్తులు అభివృద్ధి చెందాలని, మనిషి ప్రకృతిని జయించాలని చెప్పాడని, దానివల్ల ప్రకృతి, పర్యావరణాలకు జరిగే హాని గురించి పట్టించుకోలేదనే విమర్శ బలంగా ఉంది. దీనికి ఉదాహరణగా సోవియట్ యూనియన్ లో జరిగిన పారిశ్రామికీ కరణ, "ఉత్పత్తి శక్తుల అభివృద్ధి" మంత్ర జపం చూపుతారు. ఈ విమర్శలు చేసే వారిలో, తెలివైన బూర్జువా మేధావులు, 'పర్యావరణంలో మనిషి కూడా భాగమే' అని అంగీకరించకుండా 'పర్యావరణ పరిరక్షణ పర్యావరణం కోసమే' అని వాదించే ఛాందసవాద పర్యావరణవేత్తలు, పర్యావరణ విధ్వంసం పట్ల నిజాయితీగా ఆందోళన చెందేవారు ఇలా అన్ని రకాల వారూ ఉన్నారు.




సోవియట్ కమ్యూనిస్టు పార్టీ చేసినవీ, చెప్పినవీ అన్నీ మార్క్స్ చెప్పినవే అనడం తప్పు. సమాజ అభివృద్ధికి, సామాజిక మార్పుకు ఉత్పత్తి శక్తుల అభివృద్ధి తప్పనిసరి అవసరమని మార్క్స్ చెప్పినమాట నిజమే! అయితే ఉత్పత్తి శక్తులు అనే వాటిని ఎలా అర్థం చేసుకుంటున్నామనేదే సమస్య. ఉత్పత్తి శక్తులు అంటే సైన్సు, టెక్నాలజీలుగా అర్థం చేసుకోవడం పరిపాటి. మార్క్స్ భావనలో అతి ప్రధాన ఉత్పత్తి శక్తి మనిషి. ఉత్పత్తి శక్తులు అభివృద్ధి చెందడమంటే మనుషుల శారీరక నైపుణ్యాలు, మానసిక శక్తులు పెరగడమే! అంటే సైన్సు, టెక్నాలజీలు మానవ సామర్థ్యాలలో భాగం. ఎంత గొప్ప యంత్రాలైనా వాటిని మనుషులే తయారు చేస్తారు. కేపిటలిజంలో మనిషి శ్రమశక్తిలాగానే అతని మానసిక శక్తులు కూడా ఎలియనేట్ అయిపోయి కేపిటలిస్టుల అధీనం అవుతాయి. అంటే ఇక్కడ అభివృద్ధి చెందినది మనుషుల ఎలియనేటెడ్ ఉత్పత్తి శక్తులు మాత్రమే! సైన్సు, టెక్నాలజీలను అభివృద్ధి చేసే మేధావుల మానసిక శ్రమశక్తిని కేపిటలిస్టులే వేతనాలకు కొనుగోలు చేస్తారు. కనుక సైన్సు, టెక్నాలజీల సాయంతో జరిగే కేపిటలిస్టు ఉత్పత్తి వల్ల జరిగే పర్యావరణ విధ్వంసాన్ని మనుషులందరికీ గాని, ఉత్పత్తి శక్తుల అభివృద్ధికి గాని ఆపాదించడం తప్పు. పర్యావరణ విధ్వంసానికి కారణం లాభమే ఏకైక ధ్యేయంగా పనిచేసే కేపిటలిజమే తప్ప మరోటికాదు.

ప్రకృతిని పాడు చెయ్యకుండానే మనుషుల సహేతుక అవసరాలు తీర్చుకోగల విధంగా టెక్నాలజీ అభివృద్ధి చెందింది. అయితే అలా చేస్తే ఇప్పుడొస్తున్న లాభాలు రావు. కేపిటలిజానికి అది ఆమోదయోగ్యం కాదు. ఉదాహరణకు 60 శాతం వాయు కాలుష్యానికి కారణమవుతున్న ఆటోమొబైల్ రంగాన్ని విచ్చలవిడిగా ప్రోత్సహించకుండా ప్రజా రవాణా సదుపాయాలను కల్పించవచ్చు. అలాగే అనేక పారిశ్రామిక వ్యర్థాలను శుద్ధి చేయవచ్చు. ఇవన్నీ లాభాలను తగ్గిస్తాయి. కేపిటలిజంలో జరిగే వనరుల వృధా అంతా ఇంతా కాదు. అడ్వర్టైజ్ మెంట్ మొదలుకొని ప్రభుత్వ గొడవున్లలోని లక్షలాది టన్నుల ఆహార ధాన్యాలు పాడై పోవడం వరకూ వేలాది ఉదాహరణలు చూపించవచ్చు.

గత కొన్ని దశాబ్దాలుగా మార్క్సిస్టు స్కాలర్లు చేసిన పరిశోధనలు మార్క్స్, ఆయన సిద్ధాంతం గురించి ఉన్న అపోహలు, అపవాదులు తప్పని రుజువు చేస్తున్నాయి. ముఖ్యంగా మార్క్స్ చెప్పిన 'జీవక్రియా విచ్ఛిన్నత' (metabolic rift) భావన

యొక్క అతి గొప్ప ప్రాధాన్యత తెలిసివస్తున్నది. నేటి ప్రపంచం ఎదుర్కొంటున్న పర్యావరణ సమస్యల గురించిన ప్రస్తావనలు నేరుగా మార్క్స్ రచనల్లో మనకు కనిపించవు. కేపిటలిజం విశ్లేషణ మార్క్స్ జీవితకాలపు కృషి అని చెప్పవచ్చు. పర్యావరణ విధ్వంసానికి మూలకారణాలు ఈ విశ్లేషణ ద్వారా మనకు తెలిసి వస్తాయి.

ఇటీవల జరుగుతున్న పరిశోధనల్లో మార్క్స్ రచనల గనిని తవ్విన కొద్దీ, ఆయన ఒక 'పర్యావరణ సోషలిస్టు' గా బయట పడుతున్నాడు. 1844 ఆర్థిక, తాత్విక రాతప్రతులు మొదలుకొని ఆయన జీవితపు చివరి సంవత్సరాల్లో రాసుకున్న ఎత్నలాజికల్ నోటు పుస్తకాలవరకూ అన్నింటా భౌతికవాద పర్యావరణ విమర్శ లోతుగా పాతుకొని ఉంది. ఆయన ఎలియనేషన్ సిద్ధాంతంలో ప్రకృతి ఎలియనేషన్ కూడా ఒక భాగం. అలాగే శ్రమ, ఉత్పత్తి ప్రక్రియలను ఆయన మానవాళికి, ప్రకృతికి మధ్య జీవక్రియా సంబంధంగా అర్థం చేసుకున్నాడు. ఈ విషయంలో మార్క్స్ విశ్లేషణ ఒక చారిత్రిక అవశేషం కాదు. అది ఒక సజీవ చారిత్రిక శక్తి.

మార్క్స్ 1864-1872 మధ్య ఈ నాడు మనం 'ఎకాలజీ' అంటున్న విషయం మీద రాసుకున్న నోటు పుస్తకాలని మెగా - IV 18 (2019) లో ప్రచురించారు. అవి 820 - 470 పేజీలున్నాయి. ఇంకా 1870ల నుండి ప్రచురించ వలసినవి ఉన్నాయి.

కేపిటలిజంలో ఒక సరుకు యొక్క ఉపయోగపు విలువకూ, మారకపు విలువకూ ఉన్న వైరుధ్యాన్ని మార్క్స్ విశదీకరించాడు. ఉపయోగపు విలువ లేని ఏ వస్తువుకూ మారకపు విలువ, ధర ఉండవు. కాని కేపిటలిస్టు ఉత్పత్తి విధానంలో మనుషుల అవసరాలు తీర్చే ఉపయోగపు విలువల కోసం కాక కేవలం మారకం కోసం, తద్వారా వచ్చే లాభం కోసం మాత్రమే ఉత్పత్తి జరుగుతుంది. ఎక్కువ లాభాల కోసమే జరిగే ఉత్పత్తి ప్రక్రియలో మనుషుల అవసరాలే కాక మిగిలిన అన్ని విషయాలు అప్రధానమై పోతాయి. ప్రకృతి వనరులను విచక్షణా రహితంగా దుర్వినియోగం చేస్తారు. సరుకుల ధరలను నిలబెట్టడం కోసం ఎంతో శ్రమ, వనరులను వెచ్చించి ఉత్పత్తి చేసిన వస్తువులను కూడా ధ్వంసం చేస్తారు. మన దేశంలో ఒక పక్క ఆకలి పూర్తిగా తీరని ప్రజలున్నా, ఆహార ధాన్యాల మార్కెట్ ను నిలిపి ఉంచడం కోసం (అనే సాకుతో) రెండు మూడు సంవత్సరాలు ప్రజల ఆకలి తీర్చగలిగినన్ని ఆహార ధాన్యాలను వృధా చేస్తున్నారు. ఆ ధాన్యాలలో శ్రమమాత్రమే లేదు. ఎరువులు, పురుగు మందులు, నీరు, నేలసారం మొ. ఎన్నో ప్రకృతి వనరులు ఉన్నాయి. కేపిటలిస్టు ఉత్పత్తి విధానంలోని దుర్మార్గమిది.

పర్యావరణ సమస్య కేవలం ఉత్పత్తి విధానంతోనే ముడిపడి ఆగిపోదు. అది ఒక సామాజిక సమస్యగా, సాంస్కృతిక సమస్యగా కూడా అవతరించింది. అంటే ఉత్పత్తి పరిస్థితులనుండి పుట్టుకొచ్చిన సామాజిక జీవన పరిస్థితులు కూడా పర్యావరణ హానికి ప్రధాన కారణంగా మారాయి. ఉదాహరణకు కారు సుఖ ప్రయాణానికి ఒక అవసరం కంటే చాల మందికి అదొక సామాజిక హోదాకు చిహ్నంగా, ఒక మానసిక అవసరంగా మారిపోయింది. అలాగే వస్తు వ్యామోహం, వినిమయం ఒక వ్యసనంగా, అందరినీ ఆవహించిన మానసిక రుగ్మతగా మారిపోయాయి. ఇలాంటివి పర్యావరణంపై తీవ్ర దుష్ప్రభావాన్ని కలిగిస్తున్నాయి.

ప్రకృతి, పర్యావరణాల సమస్య సామాజిక సమస్యతో ముడిపడినది. దీనికి కావలసినది పర్యావరణహిత సోషలిజం.

### 'జీవక్రియా విచ్ఛిన్నత' (metabolic rift)

చరిత్ర గురించిన మార్క్స్ భౌతికవాద భావన ప్రకృతిగురించిన ఆయన భౌతిక వాద భావనతో గతితార్కిక సంబంధంలో ఉంటూ దాన్ని పూరిస్తుంది. 'జర్మన్ ఐడియాలజీ' లో మార్క్స్, ఎంగెల్సులు ఇలా రాశారు. " మాకు తెలిసింది ఒకటే సైన్సు. అది చరిత్ర సైన్సు. దాన్ని రెండు వైపుల నుండీ చూడవచ్చు. దాన్ని ప్రకృతి చరిత్రగాను, మనిషి చరిత్ర గాను విభజించ వచ్చు. అయితే ఈ రెండు పార్శ్వాలను స్వతంత్రమైన అస్తిత్వాలుగా చూడరాదు. మనిషి ఉన్నంత కాలం, ప్రకృతి, మనిషి ఒకరిపై ఒకరు ప్రభావం చూపుతారు." అందుచేత ప్రకృతి గురించిన భౌతికవాదం చారిత్రిక భౌతికవాదంలో అంతర్భాగం.

ప్రకృతిలో ప్రత్యేకమైన జీవక్రియ ఉందని మార్క్స్ గుర్తించాడు. జీవక్రియ (metabolism) అంటే జీవులన్నీ ప్రకృతి నుండి ఆహారాన్ని,శక్తిని తీసు కోవడం, తాము జీర్ణించుకోవడంలో ఉత్పత్తి అయిన వ్యర్థాలను ప్రకృతిలోనికి విసర్జించడం. మనుషులు, జంతువులు, వృక్షాలు అన్నీ కూడా మొత్తం ప్రకృతితో, అందులోని ఇతర జీవ, నిర్జీవ వ్యవస్థలతో నిరంతరం ద్రవ్యం,

శక్తిల పరస్పర మార్పిడి ద్వారా మాత్రమే మనగలవు. మనిషి ప్రకృతి నుండి, అందులోని ఇతర వ్యవస్థలనుండి తన జీవావసరాలను పొందుతాడు. అంటే చెట్లు, మొక్కలు, జంతువులు మొ.వాటి నుండి ఆహారాన్ని, నదులు, బావుల నుండి నీటిని, గాలి నుండి ప్రాణవాయువును, ఎండనుండి వేడి, వెలుతురు, విటమిన్లు పొందుతాడు. అతని జీవక్రియలో ఉత్పత్తి అయినవాటిని ప్రకృతిలోకి విసర్జిస్తాడు. ప్రకృతి లోని ఇతర వ్యవస్థలు వాటిని గ్రహిస్తాయి. మనిషి మల మూత్రాలను కొన్ని జీవులు గ్రహిస్తాయి నేల సారవంతమై మొక్కలకు పోషణ అందుతుంది. మనిషి వదిలే కార్బన్ డై ఆక్సైడు ను మొక్కలు పీల్చుకొని ఆహారాన్ని తయారు చేసుకోవడంలో వినియోగించుకుంటాయి. అలా తయారుచేసు కోవడంలో పుట్టే ప్రాణవాయువును జీవులన్నీ ఉపయోగించుకుంటాయి. మనిషి ఎండనుండి ఉష్ణాన్ని గ్రహించడమే కాక అతని శరీరంలో పుట్టే వేడి నిరంతరం పరిసరాలకు వ్యాపిస్తుంది. చివరకు మనిషి చనిపోయిన తర్వాత అతని శరీర ధాతువులన్నీ వెంటనే, లేదా కాల క్రమంలో, ప్రత్యక్షంగా, లేదా పరోక్షంగా ప్రకృతిలో కలుస్తాయి. ఇలాగే అన్ని ప్రకృతి వ్యవస్థల మధ్య పరస్పర మార్పిడి జరుగుతుంది.

కేపిటలిస్టు వ్యవస్థ పనితీరు వల్ల ఈ జీవక్రియలో అంతరాయం వస్తున్నదని మార్క్స్ గుర్తించాడు. ప్రకృతి వ్యవస్థలు పునరుజ్జీవనం చెందకుండా కేపిటలిజం వాటిని దోచుకుంటుంది. అంటే కేపిటలిస్టు ఉత్పత్తి విధానంలో సమాజం- ప్రకృతిల మధ్య జరిగే పరస్పర మార్పిడితో కూడిన జీవక్రియకు విఘాతం కలిగిస్తుంది. కేపిటలిజం శ్రమ విభజనతో పాటు, ప్రకృతి విభజనను కూడా తెస్తుంది. గ్రామాలు-మహా నగరాలు, అడవులు, ఖనిజాలు- అత్యాధునిక పరిశ్రమలు, అత్యంత అభివృద్ధి చెందిన దేశాలు- ముడి సరుకులు, చౌక శ్రమశక్తి అందించే దేశాలు... ఇలా ప్రపంచాన్ని విభజిస్తుంది.

వ్యవసాయోత్పత్తులు గ్రామీణ ప్రాంతాల్లో జరిగితే వాటి అత్యధిక వినిమయం పట్టణ, నగర ప్రాంతాల్లో జరుగుతుంది. నేల సారం ప్రజలధికంగా నివసించే పట్టణ నగర ప్రాంతాలకు చేరుతుంది. నేలకు తిరిగి చేరవలసిన పోషకాలైన పట్టణ ప్రాంత ప్రజల వ్యర్థాలు అవి చెందవలసిన గ్రామీణ నేలలకు చేరవు. అడవుల కలప, చింత పండు, కుంకుళ్ళు వంటి ఇతర ఉత్పత్తులు ఎక్కడికో తరలి పోతాయి. విత్తులు గాని ఉప ఉత్పత్తులు గాని తిరిగి అడవికి చేరవు. అడవులు వాటంతట అవి పెరిగినవి, పెరగ గలవు కూడా. గత సమాజాలు అడవులను ఉపయోగించుకున్న విధానానికి, కేపిటలిజం అడవులను నాశనం చేస్తున్న పద్ధతికి మౌలిక భేదం ఉంది. కేపిటలిజంలో అటవీ ప్రాంతాల ఆక్రమణ అత్యధికం. గత సమాజాల్లో చెట్లను నరకడం, తరలించడం స్థానిక అవసరాల కోసం, అంటే ఉపయోగపు విలువ కోసం నెమ్మదిగా జరిగింది.అడవి తిరిగి పెరగడానికి వీలుండేది. నేడు యాంత్రిక రంపాలతో చెట్లను నరికి భారీ వాహనాలపై తరలించడం చాలా వేగంగా, మారకపు విలువ కోసం జరుగుతోంది.అడవి తిరిగి పెరిగే సమయం, స్థలం లేవు. ఖనిజాలు, సముద్ర ఉత్పత్తులు ఖండాలు దాటి అభివృద్ధి చెందిన దేశాలకు ప్రవహిస్తున్నాయి. వెనక్కు వచ్చేది విషపూరిత రసాయనిక వ్యర్థాలే. ఇలా భౌగోళికంగా జీవక్రియకు అంతరాయం కలుగుతోంది. దీని వల్ల ప్రపంచలో 400 పైగా ప్రాంతాలు ఏ పంట పండని మృత ప్రాంతాలుగా తయారయ్యాయట. ఇదంతా 'పెట్టుబడి పోగుసేత' కోసం సాగే 'పర్యావరణ సామ్రాజ్యవాదం'.

లక్షల సంవత్సరాల పాటు పోగు బడిన ఇంధన నిలవలను సుమారు రెండు వందల సంవత్సరాల్లో వాడేసింది కేపిటలిజం. తన ఇంధన అవసరాల కోసం పెట్రోలియం, బొగ్గులను విచక్షణా రహితంగా వాడేస్తూనే వాటిని మండించడం వల్ల వెలువడే కర్బన ఉద్గారాలను శోషించుకొనే అడవులను నాశనం చేస్తున్నది.మార్క్స్ ప్రకృతికి, మనిషికి మధ్య సంబంధాన్ని ఈ విధంగా తెలియచేశాడు:

"మున్ముందుగా శ్రమ అనేది మనిషికి, ప్రకృతికి మధ్య ఒక ప్రక్రియ. మనిషి తన చర్యల ద్వారా తనకూ ప్రకృతికీ మధ్య జీవక్రియకు మధ్యవర్తిత్వం నిర్వహించడం, క్రమబద్ధం చేయడం, నియంత్రించడం చేస్తాడు. ఒక ప్రకృతిశక్తిగా మనిషి ప్రాకృతిక వస్తువులను ఎదుర్కొంటాడు. అతను తన అవసరాలకు అనుగుణంగా పాదార్థిక వస్తువులను మార్చడానికి తన శరీరానికే చెందిన ప్రాకృతిక శక్తులైన అతని తల, కాళ్ళు, చేతులకు పని కల్పిస్తాడు. ఈ కదలికల ద్వారా అతను బాహ్య ప్రకృతిపై పనిచేసి దాన్ని మారుస్తాడు. ఈ విధంగా మార్చడంలో అదే సమయంలో తన స్వభావాన్ని మార్చుకుంటాడు." - మార్క్స్, కేపిటల్-1

అయితే కేపిటలిజం ఆ సంబంధాన్ని ఎలా మార్చివేస్తుందో ఆయనే ఇలా చెప్పాడు:

"పెట్టుబడి బూర్జువా సమాజాన్ని, ప్రకృతిని సార్వత్రికంగా స్వాయత్తం చేసుకోవడాన్ని సృష్టిస్తుంది. …. మొట్టమొదటి సారిగా, ప్రకృతి ఒక వస్తువుగా, ఉపయోగించుకొనే వస్తువుగా మారిపోతుంది. ప్రకృతి 'దానికదే ఒక శక్తి' గా చూడటం ఆగి పోతుంది. స్వతంత్ర ప్రకృతి నియమాలను కనుక్కోవడం కేవలం వినిమయ వస్తువుగా గాని ఉత్పత్తి సాధనాలుగా గాని మానవుని అవసరాల కోసం ప్రకృతిని వశపర్చుకొనే ఒక ఉపాయంగా కనిపిస్తుంది. ఈ ధోరణిని అనుసరించి పెట్టుబడి జాతి/ దేశ సరిహద్దులను దాటి పయనిస్తుంది." – Karl Marx, Grundrisse.

కేపిటలిజం యొక్క ప్రధాన చోదక శక్తి 'పెట్టుబడి పోగుసేత'. దీని కోసం లాభాలు తెచ్చే వాటిని మాత్రమే, అది విషమైనా సరే, భారీగా ఉత్పత్తి చేస్తుంది. అందుచేత ఉత్పత్తి విపరీతంగా పెరుగుతుంది. అలా పెరిగిన ఉత్పత్తిని చూపించి, ఆ స్థాయిలోఉత్పత్తి చెయ్యదు కాబట్టి సోషలిస్టు ఉత్పత్తి విధానం అసాధ్యమని 19వ శతాబ్దంలోనే విమర్శ వచ్చింది. దానికి ప్రముఖ చిత్రకారుడు, రచయిత, సోషలిస్టు అయిన విలియం మోరిస్ 1894లో చేసిన ఒక ఉపన్యాసంలో 'ఇప్పుడు జరుగుతున్న ఉత్పత్తిలో సగం కాదు, నాలుగవ వంతు జరిగినా మనం మరింత సంపద్వంతంగా, సుఖంగా జీవిస్తాం' అని బదులిస్తూ అప్పట్లో జరుగుతున్న వృధా, విధ్వంసకర ఉత్పత్తుల గురించి, ఇనప ముళ్ళకంచెల నుండి వంద టన్నుల బరువుండే ఫిరంగులు, వాణిజ్య ప్రకటనల బోర్డులు మొ. వాటిని ఉదహరిస్తాడు. ఇప్పుడు మనం అణు, జీవ, రసాయనిక ఆయుధాలను, వాటిని ప్రయోగించే ఖండాంతర క్షిపణులు, యుద్ధ నౌకలు, విమానాలు మొ. అనేక ఉత్పత్తులను చేర్చవచ్చు. అమ్మకాలు పెంచుకోవడానికి ఆకర్షణీయమైన పేకింగ్, ప్రచారం, రిపేరు చెయ్యడానికి వీలులేకుండా, విడి భాగాలు లభ్యం కాని విధంగా, నిర్దిష్ట కాలం మాత్రమే పనిచేసేలా వస్తువులను తయారు చేయడం, లాభాల కోసం చేసే ఘోరమైన ప్రకృతి విధ్వంసమే. ఇలా మొత్తం పెట్టుబడిదారీ ఉత్పత్తిని సమీక్షిస్తే సగానికి పైగా ఉత్పత్తి మానవ, ప్రకృతి వనరుల వృధా మాత్రమే కాక 'మానవ వ్యతిరేకమైనది' కూడా అని తేలుతుంది.

జీవక్రియలో వైరుధ్యాలు అన్ని కాలాల్లో ఉంటూ వచ్చాయని, కేపిటలిజం వాటిని తీవ్రతరం, విధ్వంసకరంగా పెంచివేసిందని మార్క్స్ అభిప్రాయం. కేపిటలిజం మృత్యు ప్రేరణతో పనిచేస్తూ, మొత్తం భూగోళాన్ని మింగేస్తూ మానవ జాతిని అంతం వైపు నడిపిస్తున్నది. కేపిటలిజాన్ని అంతం చేస్తే తప్ప ఈ ప్రమాదం నుండి బయటపడటానికి మరో దారి లేదు.

మార్క్స్ మిగిలిన భావనల లాగానే పర్యావరణ విశ్లేషణ అసంపూర్ణం. ఏ విశ్లేషణనైనా పరిపూర్ణం అని భావించి ముగించడం ఆయన స్వభావానికి విరుద్ధం. ఈ సందర్భంలో స్వీడన్ కు చెందిన మార్క్సిస్టు ఒకాయన మార్క్స్ జీవిత చరిత్రలో ఇలా రాశాడు. "మార్క్స్ చదవడం, పాఠ్యభాగాలను ఎత్తి రాసుకోవడం నిరంతరాయంగా కొనసాగించాడు…. అన్నిటినీ మించి జ్ఞానంలో ఖాళీలను అలా వదిలివేయకూడదు (అది ఆయన తపన)….. ఆయన 'తాను ఎప్పటికీ చావులేని చిరంజీవిని' అన్నట్లుగా చదవడం, నోట్సు రాసుకోవడం (చనిపోయే వరకూ) కొనసాగించాడు." - Sven-Eric Liedman, 'A World to Win' (biography of Marx) 2018.

**ఆధార రచనలు.**


1. Marx's Ecology in The 21st Century -Brett Clark and John Bellamy Foster
2. Marx and the Rift in the Universal Metabolism of Nature-John Bellamy Foster, Monthly Review
3. Marx's notebooks and the origins of Marxist ecology (August 18, 2019) [Marx-Engels Complete Works, Part IV, Volume 18 Excerpts and Notes, February 1864 to August 1868]
4. Review of "Capital, Nature, and the Unfinished Critique of Political Economy: Karl Marx's Ecosocialism" by Kohei Saito - by Adam Benden.
5. Marx's Grundrisse and the ecological contradictions of capitalism - John Bellamy Foster ■

# నూతన వ్యవసాయంపై మార్క్స్

## (జీవావరణ అంశాలపై లండన్ నోటు పుస్తకాల నుండి సేకరణ)

## కోహియో సయిటో, హంబోర్ద్ విశ్వవిద్యాలయం, బెర్లిన్




- డా॥ సోమ మర్ల

పెట్టుబడిదారీ ఆర్థిక పరిస్థితులపై అధ్యయనం చేసేటప్పుడు కార్ల్‌మార్క్స్ అనేక విలువైన గ్రంధాలను, పత్రాలను పఠించి, వాటిలోని ముఖ్యమైన అంశాలను లండన్ నోటు పుస్తకాల్లో క్లుప్తంగా వ్రాసుకొనేవాడు. పెట్టుబడి గ్రంధ రచన సాగే క్రమంలో ఈ నోటు పుస్తకాలలో పొందుపర్చిన ఆధునిక వ్యవసాయం, పర్యావరణం తదితర అంశాల ప్రభావం మార్క్స్ ఆలోచనలపై ఎలాంటి ప్రభావం కలిగించేవో తెల్సుకోవాలనే ఉత్సుకత సహజం.



కోహియో సయిటో




కార్ల్ మార్క్స్ వివిధ రచనలు పెట్టుబడిదారీ వ్యవస్థను చారిత్రిక, సాంఘిక, ఆర్థిక కోణాల్లో చేసిన లోతైన మహోన్నతమైన విశ్లేషణ సర్వత్ర ప్రశంసలు పొందింది. కాగా పర్యావరణం గూర్చి, నూతన వ్యవసాయం పై దాని ప్రభావంపై మార్క్స్ ఆలోచనలు పాఠకులకు పెద్ద తెలియవు.

ఇటీవల మెగా 2 (మార్క్స్ ఏంగెల్స్ 'గెసాంతసగా బె') పేరుతో మార్క్స్ లండన్ నోట్ పుస్తకాలు ప్రచురింపబడినవి. ఈ నోట్ పుస్తకాల్లోని విషయాలను కార్ల్ మార్క్స్ "పెట్టుబడి" గ్రంధ రచన సమయంలో పెద్దగా ఉదహరించకపోవటాన్ని గమనించాలి.

ఐరోపా, ఉత్తర అమెరికాల్లో పందొమ్మిది శతాబ్దపు మధ్యభాగంలో వేళ్ళూనుకుంటున్న పెట్టుబడిదారీ వ్యవసాయంపై పర్యావరణం యొక్క పాత్రను విశ్లేషించేక్రమంలో ఆనాటి ఇద్దరు వ్యవసాయ రసాయన శాస్త్రవేత్తలు జస్టిస్ ఓన్ లీబర్గ మరియు జాన్‌స్టన్‌ల రచనలు మార్క్స్ ఆలోచనా సరళిపై తీవ్రమైన ప్రభావం చూపాయి. వీరి రచనలను అర్థం చేసుకొనే నేపథ్యంలో మార్క్స్ జీవశాస్త్రంను క్షుణ్ణంగా అధ్యయనం చేసేడు. మొదటలో (1850 సంవత్సరాల్లో) ఉత్పాదకతను వృద్ధిచేయటంలో నూతన వ్యవసాయ యొక్క పాత్రను మార్క్స్ ప్రశంసించినా శాస్త్రజ్ఞులు అభిప్రాయాలు, విజ్ఞానశాస్త్రంలోని నూతన ఆవిష్కరణనలను (1860 క్రమంలో శ్రద్ధగా పరిశీలించిన తర్వాత మార్క్స్ తన అభిప్రాయాలను మార్చుకొన్నాడు. ముఖ్యంగా నూతన సాగు పద్దతులు నిత్యం ప్రకృతితో సంబంధం కలిగిన మానవుడ్ని "జీవప్రక్రియ" లో వచ్చిన మార్పులు (మెటబాలిక్ రిఫ్ట్) పెట్టుబడిదారీ ఉత్పత్తి ప్రకృతి నుండి ఏ విధంగా వేరు చేస్తుందో సువివరంగా పేర్కొంటాడు.

### మార్క్స్ పై శాస్త్రవేత్త లీబర్గ్ ప్రభావం :

'పెట్టుబడి' గ్రంథంలో "నూతన పరిశ్రమలు మరియు వ్యవసాయం" అనే అధ్యాయంలో మార్క్స్ ఇలా పేర్కొంటాడు.

పెట్టుబడిదారి ఉత్పత్తి క్రమంలో జనాభా పట్టణ ప్రాంతాల్లో అధిక సంఖ్యలో సమీకరింపబడుతుంది. అసంఖ్యాకంగా సమీకరింపబడిన ప్రజానీకం సృష్టించే రెండు లక్షణాలను పేర్కొనాలి. సమాజంలో చోదకశక్తిని పట్టణాల్లో సృష్టించటం, రెండవది మానవ వినియోగం ద్వారా ఉత్పత్తయిన వస్త్రాలు ఆహార తదితర వ్యర్థాలు తిరిగి పంట పొలాలకు చేరకుండా

ప్రకృతిలో సహజమైన జీవప్రక్రియ (మెటబాలిక్ రిఫ్ట్) కు భంగం కల్పించటం పంటల ద్వారా సుదూర పట్టణ ప్రాంతాలకు చేరవేయబడిన పోషకాలు తిరిగి, వ్యవసాయ భూములకు వెనక్కిరాకపోవటం వలన పోషకాల లోపంతో నేల సారం ఏ విధంగా కోల్పోతుందో వివరిస్తాడు.

పట్టణ గ్రామీణ ప్రాంతాలను విడదీయటం వలన సంభవించే దుష్పరిమాణాలు అధిక లాభాన్వేషణతో సాగే పెట్టుబడిదారీ ఉత్పత్తి అభివృద్ధి ఫలితాలని వివరిస్తాడు. సాంకేతికతతో అభివృద్ధి చేసిన సాగు పద్ధతులు ఆహారుత్పత్తి పెరగటానికే తోడ్పడతాయి కానీ మానవుడి స్వేచ్ఛకు అవరోధాలు కల్పిస్తాయని పేర్కొంటాడు. అతడిని జీవప్రక్రియలో సాగిన అనుచిత మార్పులు ప్రకృతి నుండి పరాయికరిస్తుందని వివరిస్తాడు.

పద్దెనిమిదవ శతాబ్ద మధ్య భాగంలో జర్మనీలో వ్యవసాయ రసాయనిక శాస్త్రవేత్త లీబిగ్ ప్రచురించి గ్రంధం "వ్యవసాయ రసాయన శాస్త్రం" ప్రాచుర్యం పొందింది. వ్యవసాయంలో ప్రవేశపెట్టిన (ఆనాటి) నూతన సాగు పద్ధతుల వలన ప్రకృతికి కలిగే దుష్పరిణామాలను లీబర్గ్ వివరిస్తాడు. ఆర్థికాభివృద్ధి కన్నా ప్రకృతిని, నేలలోని పోషకాల సారాన్ని రక్షించటం అత్యావశ్యకమని లీబర్గ్ రచనను మార్క్స్ ప్రశంసిస్తాడు. కార్ల్ మార్క్స్ పర్యావరణంపై సమగ్రమైన ఆలోచనాధోరణి ఏర్పరుచుకొనే క్రమంలో లీబర్గ్ రచనలు ఎలా ప్రభావితం చేసాయో గుర్తించాలి.

గత పదిహేనేళ్ళలో పాఠకులకు మార్క్స్ యొక్క పర్యావరణంపై అభిప్రాయాలను పరిచయం చేయటంలో ప్రముఖ శాస్త్రవేత్త బెలామిఫాస్టర్ రచించిన (2000 సం॥) "జీవావరణంపై మార్క్స్" పాల్ బుర్కెటు రచించిన మార్క్స్ మరియు పర్యావరణం" (1999) గ్రంధం ఎంతగానో తోడ్పడ్డాయి. ముఖ్యంగా ఏ విధంగా పెట్టుబడిదారీ ఉత్పత్తి ద్వారా భూసారాన్ని కోల్పోయి పోషకాల లోపంతో నిష్ప్రయోజకం కావటంపై మార్క్స్ పేర్కొన్న అంశాలను "మెటబాలిక్ రిఫ్ట్గా పేర్కొని సుపరిచితం చేశాడు బెలోమి ఫాస్టర్. ఈ అంశాలను మార్క్స్ పెట్టుబడి గ్రంథం 3వ సంపుటిలో ప్రముఖంగా ప్రస్తావిస్తాడు.

### లా ఆఫ్ డిమినిషింగ్ రిటర్న్స్

స్వదేశం నుండి బహిష్కరణకు గురై 1849లో లండన్ నగరానికి చేరాడు మార్క్స్. అతి బీదరికాన్ని అనుభవిస్తూ కూడా నిత్యం బ్రిటీషు మ్యూజియంలో అధ్యయనాన్ని కొనసాగిస్తాడు.

ఆ సమయంలో 'లా ఆఫ్ డి మినిషింగ్ రిటర్న్స్" అనే సిద్ధాంతం ప్రాచుర్యం పొందింది. ఇన్పుట్లను మార్చకుండా నిరంతరంగా ఉత్పత్తిని కొనసాగిస్తే ఫలితంగా వచ్చే దిగుబడులు క్రమంగా తగ్గుతూంటాయనేది దీని తాత్పర్యం.

ఈ సిద్ధాంతాన్ని వ్యవసాయానికి రికార్డో అనే ఆర్థికవేత్త ఆపాదించి, పంటలను నిర్విరామంగా అదే పొలంలో పండించటం వలన భూమి తన సారాన్ని కోల్పోయి దిగుమతులు క్రమంగా తగ్గుతూపోతాయి. మాల్తాస్ అనే మరో శాస్త్రవేత్త మరింత ముందుకు వెళ్ళి జనాభా పెరుగుదలతో అవసరాలకు సరిపడా ఆహారోత్పత్తి సాగదని, తత్ఫలితంగా మానవ మనుగడ కష్టసాధ్యమవుతుందని పేర్కొంటాడు.

ఈ వాదనలను వ్యతిరేకిస్తూ దీనిలోని డొల్లతనాన్ని తెలియచెప్పటానికి మార్క్స్ వ్యవసాయ రసాయన శాస్త్రాలను లోతుగా అధ్యయనం చేయనారాంభించేడు.

పెరుగుతున్న జనాభా ఆహార అవసరాలను నిస్సారమైన భూములు తీర్చలేవు కాబట్టి, వాటిని అభివృద్ధి చేయటానికి అధికంగా పెట్టుబడులు పెట్టాలి. వస్తుమార్పిడి విలువలు విస్తారమైన భూముల నుండి ఉత్పత్తులపై ఆధారపడి వుంటాయి కనుక పెట్టుబడిదారులు అధికంగా కౌలు (అద్దె) వసూలు చేయటానికి మేలైన సాగు పద్ధతులను అవలంభిస్తారని రికార్టో సూత్రీకరిస్తాడు.

కౌలు చెల్లింపుల్లో వ్యత్యాసాలను అంగీకరిస్తూనే అధిక ఫలసాయాన్ని పొందటానికి రికార్డో లా ఆఫ్ డి మినిషింగ్ రిటర్న్స్ సిద్ధాంతాన్ని ప్రాతిపదికగా తీసుకోవటాన్ని మార్క్స్ అంగీకరించాడు. ఈ సందర్భంలోనే మరొక ఆర్థికవేత్త వెండర్సన్ (1779) భూసారా పెంపుదలకు సేంద్రీయ ఎరువుల వినియోగం తప్పనిసరి అని పేర్కొనటాన్ని మార్క్స్ ప్రస్తావిస్తాడు. ఈ అంశాన్ని మార్క్స్ 1861-63 సం॥ ల మధ్య లండన్ నోట్ పుస్తకాల్లో పేర్కొంటాడు. రికార్డో ప్రతిపాదించిన కౌలు చెల్లింపుల్లో వత్యాసాలను తిరస్కరిస్తూ, సేంద్రీయ ఎరువుల ద్వారా భూసారం పెంచుకోవచ్చని తద్వారా ఆహారోత్పత్తుల విలువ స్థిరంగా నుండవచ్చు లేదా తగ్గవచ్చని మార్క్స్ పేర్కొంటాడు.

పంథొమ్మిదవ శతాబ్ద మధ్యకు అమెరికాలో నిర్విరామ గోధుమ సాగుతో భూసారం తగ్గి దిగుబడులు తీవ్రంగా పడిపోతాయి. ఎకరాకు గోధుమ దిగుబడి 20 బుష్‌ల్స్ (దాదాపు అరటన్ను నుండి మూడవ వంతుకు పడిపోతుంది. నష్టాలను భరింపలేక రైతాంగం నిస్సారమైన భూముల్ని వదిలి పశ్చి ప్రాంతాలకు వలసపోయి అక్కడి సారవంతమైన భూముల్లో సాగు కొనసాగిస్తారు.

ఈ భూముల్లో సారాన్ని పెంచుకోవటానికి రసాయన శాస్త్ర ప్రాతిపదికగా నూతన సారాన్ని పెంచుకోవటానికి రసాయన శాస్త్ర ప్రాతిపదికగా నూతన సాగు పద్ధతులను అవలంభించి భూసారాన్ని పెంచుకోవచ్చని ప్రతిపాదించిన జాన్‌స్టన్ అనే మరొక శాస్త్రవేత్త అభిప్రాయాలతో మార్క్స్ ఏకీభవిస్తాడు.

అదే సమయంలో హెన్రీ కేరీ రచించిన 'గతం, ప్రస్తుతం, భవిష్యత్" (1848) గ్రంధాన్ని మార్క్స్ తన నోట్ పుస్తకాల్లో ప్రముఖంగా పేర్కొంటాడు. న్యూయార్క్ రాష్ట్రంలో రైతులు లాభాపేక్షతో గోధుమలను, గడ్డిని, చివరకు జంతువుల ఎముకలను సైతం సుదూర ప్రాంతాలకు తరలించటంతో, పోషకాలు తిరిగి వెనక్కి రాని కారణంగా భూములు క్రమంగా నిస్సారమైనవనే కేరి మరియు జాన్‌స్టన్ వాదనలతో మార్క్స్ ఏకీభవిస్తాడు.

అదే సమయంలో మరొక శాస్త్రవేత్త జోనన్ తూనెన్ మొక్కలు సేంద్రీయ పదార్థాలను పీల్చుకొని పెరుగుతాయనే "హ్యూమస్'8 సిద్ధాంతాన్ని ప్రతిపాదిస్తాడు. కాగా లీబెర్గ్ అనేక ప్రయోగాలు నిర్వహించి హ్యూమన్ సిద్ధాంతాన్ని అంగీకరించాడు. మొక్కలు సేంద్రీయ పదార్థాలను ప్రత్యక్షంగా పీల్చుకొనలేవని, అవి కుళ్ళిన తర్వాత విడుదలయ్యే కొన్ని లవణాలను మాత్రమే పీల్చుకొనగలదని ప్రతిపాదిస్తాడు. పెరుగుదలకు సేంద్రీయ పదార్థాల కంటే మొక్కలు గాలి నుండి కర్బన్ ఆమ్లాన్ని, నేల నుండి అమ్మోనియా లవణాలను పీల్చుకుని కిరణజన్య సంయోగక్రియ (ఫోటో సింథసిస్) ద్వారా పెరుగుతాయని పేర్కొంటాడు. భూమిలో లవణాల రక్షణకు పంట మార్పిడి, బీడుగా వదిలివేయటం, మురుగు నీటిని బయటికి పంపటం వంటి సాగు చర్యలను చేపట్టాలని సూచిస్తాడు. అదే విధంగా అవసరమయిన లవణాలను పొలాలకు నిరంతరం సరఫరా చేస్తూ భూసారాన్ని కాపాడుకోవాలని కూడా సూచిస్తాడు.

లీబర్గ్ ప్రతిపాదించిన లవణాల సిద్ధాంతాన్ని అంగీకరిస్తూనే సమీప భవిష్యత్‌లో భాస్వరపు లవణాలు, పొటాష్ పొడి తదితర పోషకాలను ఉత్పత్తి చేసే కర్మాగారాలు త్వరలో వస్తాయని మార్క్స్ పేర్కొంటాడు. ఈ విధంగా కృత్రిమ ఎరువుల వినియోగంతో భూసారాన్ని కాపాడుకొంటూ అవసరాలకు సరిపడా ఆహారోత్పత్తి సాగించవచ్చని లా ఆఫ్ డి మినిషింగ్ రిటర్న్స్ సిద్ధాంతాన్ని నిర్విద్దంగా ఖండిస్తాడు కార్ల్ మార్క్స్.

## పంట భూముల సారాన్ని దోపిడీ పై లిబిగ్ విమర్శ:

పెట్టుబడిదారీ వ్యవసాయం 'పెట్టుబడి' కి మానవునికి ప్రకృతికి శ్రమ ద్వారా వుండే సంబంధాలను ఉత్పత్తిపై ఏ విధంగా తన లాభార్జనకై ఉపయోగించకూడదో వివరిస్తూ మార్క్స్ ఇతర రంగాలలో జరిగే ఆర్థిక దోపిడీతో పోల్చితే స్వాభావికంగా ఏమీ తేడా లేదని పేర్కొంటాడు.

లీ బెర్గ్ ప్రతిపాదించిన లవణాల దోపిడీ సుత్రీకరణ ప్రకారం భూములు తమ సారాన్ని, కేవలం ఫలసాయాన్ని సుదూర ప్రాంతాలకు ఎగుమతి చేయటం వల్లనే కాదు పట్టణ ప్రాంతాల్లో ఆహార పదార్థాల వినియోగం తర్వాత విపరీతంగా పేరుకుపోయిన పోషకాలు లేదా లవణాలు పంట పొలాలకు తిరిగి రాక పట్టణ ప్రాంతాల్లో తీవ్రమైన కాలుష్యానికి కారణమవుతున్నాయని పేర్కొంటాడు. ఫల సాయాన్నే కాకుండా గడ్డి, ఎముకలను (పశువుల) సైతం సుదూర ప్రాంతాలకు ఎగుమతి చెయ్యటంతో నేలకు తిరిగి చేరవలసిన పోషకాలు లభించక అవి పూర్తిగా నిస్సారంగా సేద్యానికి పనికి రానివిగా వున్నాయి. పెట్టుబడిదారీ ఉత్పత్తి ఈ విధంగా పంట భూములు తమ సారాన్ని, తిరిగి పొందకుండా చేసే దోపిడీ సంస్కృతి. ప్రకృతి నుండి ఉచితంగా దోచుకుని తన పెట్టుబడులను పెంచుకుంటున్నదని లీ బెర్గ్ సూత్రీకరిస్తాడు. లీ బెర్గ్ రచించిన "వ్యవసాయ రసాయన శాస్త్రం" 7వ ప్రచురణలో పేర్కొన్న అంశాలతో మార్క్స్ పూర్తిగా ఏకీభవిస్తూ ఏంగెల్స్‌కు వ్రాసిన ఉత్తరంలో ఈ అంశాలు తను "పెట్టుబడి" గ్రంధ రచనలో పేర్కొన్న భూమి కౌలు (అద్దె) సమస్యను విశదీకరించటంలో ఎలా ఉపకరించాయో పేర్కొంటాడు. కేవలం వ్యవసాయ పంటల సాగు వల్లనే కాదు కోల్పోయిన లవణాల లేదా పోషకాలలోపంతో కూడా భూములు ఎలా సారాన్ని కోల్పోతాయన్న వాదనతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని మార్క్స్ పేర్కొంటాడు.

### గ్వానో సామ్రాజ్యవాదం పర్యావరణ సంక్షోభం

పంతొమ్మిదవ శతాబ్ద ప్రారంభానికి ఐరోపా, అమెరికాల్లోని పంట పొలాలు చాలా నిర్విరామ సాగుతో తమ సారాన్ని కోల్పోయాయి. గ్వానో దీవుల్లో సముద్రపు పక్షులు వ్యర్థాలు (రెట్టలు) గుట్టలు గుట్టలుగా పడి ఉన్నాయి. 'భాస్వరం, పొటాష్ పంటలకు అవసరమైన పోషకాలతో కూడిన ఈ వ్యర్థాలు పంట పొలాల సారాన్ని సేంద్రీయ ఎరువులగా సారావంతం చెయ్యగలవు. గ్వానో ఎరువులను సముద్రపు ఓడల్లో ఐరోపా, అమెరికాలకు తరలించే వ్యాపారం ఊపందుకున్నది. అతికొద్ది సంవత్సరాల్లోనే గ్వానో సేంద్రీయ ఎరువులు తరిగిపోయి, సరఫరా లేక తిరిగి పంట పొలాలు నిస్సారం కావచ్చాయి. మరొక ప్రక్క దక్షిన అమెరికాలో ఈ ఎరువును తరలించటానికి స్థానిక ప్రజలను గురి చేసిన హింస, నిర్బంధాలు అతి దారుణమని, ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదని లీబెర్గ్ పేర్కొంటాడు.

ఈ సంఘటనను గుర్తు చేస్తూ ఇటీవల బెలోమీ ఫాస్టర్ మరియు బ్రెటాక్లార్క్ దీనిని పర్యావరణ సామ్రాజ్యవాదం సృష్టించిన ప్రపంచ జీవన క్రియ వైరుధ్యంగా పేర్కొంటారు.

దిగుమతి చేసుకొన్ని గ్వానో ఎరువుల వ్యర్థాలతో థేమ్స్ నది (లండన్ నగరంలో) ఏ విధంగా కాలుష్యానికి గురయిందో మార్క్స్ వివరిస్తాడు. గ్వానో ఎరువుల అంతర్జాతీయ వాణిజ్యాన్ని మార్క్స్ సామ్రాజ్యవాదపు నిర్లక్ష్యంగా పేర్కొని పంట భూముల నుండి లవణాల దోపిడీగా అభివర్ణిస్తాడు.

నూతన విజ్ఞాన ఆవిష్కణలు కొత్త రసాయన ఎరువులను కనుగొనటానికి పొలాల నుండి మురుగు నీరును తొలగించటానికి సహకరిస్తాయని పేర్కొంటాడు మార్క్స్. ప్రకృతితో మమేకమై ఉత్పత్తిదారులు సమిష్టిగా సాగించే సాగుతోనే సోషలిస్టు సమాజంలో పర్యావరణ సమస్యలు పరిష్కారం కాగలవని మార్క్స్ పేర్కొంటాడు. పంటల మార్పిడితోను, సేంద్రీయ పోషకాలను తిరిగి పంట పొలాలకు వెనక్కి తీసుకురావటం ద్వారా మాత్రమే సారవంతం చేసుకోవచ్చని మార్క్స్ పేర్కొంటాడు. పెట్టుబడిదారీ వ్యవస్థ సృష్టించిన పర్యావరణ కాలుష్యాన్ని మార్క్స్ నూతన శాస్త్ర పరిజ్ఞానంతో నిశితంగా పరిశీలించాడు. కానీ ఈ అంశాలను మార్క్స్ తను రచించిన రాజకీయ ఆర్థిక విమర్శలో చేర్చకపోవటం దురదృష్టకరం.

ఇటీవల మెగా 2 ప్రచురించిన లండన్ నోట్ పుస్తకాలు మార్క్స్ పేర్కొన్న మానవునికి ప్రకృతిలోని జీవ ప్రక్రియలకు కల అవినాభావ సంబంధాన్ని అర్థం చేసుకోవటానికి తోడ్పడగలవు. ■

స్వేచ్ఛానువాదం : డా॥ సోమ మర్ల

---

## సర్వత్రా పరివ్యాప్తమైన మార్క్స్

కారల్‌మార్క్స్ జయంతి అనగానే నాకొక లోపలి పిలుపు వినిపించింది. ఆ ఆధునిక యుగప్రవక్తను ఆవాహన చేసుకుని అంజలి ఘటించాలనిపించింది. మార్క్సిస్టు అంటే కొన్ని ఖచ్చితమైన మార్గదర్శకాలను పాటించితీరడం, చారిత్రక, భౌతికవాదాన్ని బేషరతుగా అంగీకరించడం, తప్పించుకోవడానికి వీలులేని చారిత్రక సూత్రాలు వర్గ సంఘర్షణకి దారితీసి సామాజిక మార్పు సంభవిస్తుందని విశ్వసించడం, ఏదో ఒక వామపక్ష రాజకీయ పార్టీలో కార్యకర్తగా ఉంటూ అన్ని రకాల సామ్యవాద దృక్పథాలను ఊహా స్వర్గాలుగా కొట్టి పారవేయడమే అయితే నేను మార్క్సిస్టును కాదు. అయినప్పటికీ ఆయన ఆలోచనా సముద్రంలోని చైతన్యతరంగాలు నా వంటి విద్యార్థుల్నీ, సంచారుల్నీ మోహపరుస్తూనే ఉంటాయి. ఒక రాజనీతి అర్థశాస్త్రజ్ఞుడు మార్కెట్ వినిమయంలో సరుకు స్వభావం ఇంద్రజాలికంగా మారిపోయే రహస్యాన్ని విప్పుతున్నప్పుడూ ఒక రాజనీతి శాస్త్రవేత్త వర్గ నిర్మాణాన్ని, రాజ్య స్వభావాన్ని సంఘర్షణాత్మక సమాజ గమనంలో అధికారం నిర్వహించే పాత్రను పరిశోధిస్తున్నప్పుడూ ఒక అస్తిత్వవాద తాత్వికుడు జార్జి విల్‌హెల్మ్ ఫ్రెడరిక్ హెగెల్స్‌తోనూ, లుడ్విక్ ఫ్యూయర్‌బాక్ తోనో మానవుడు పరాయీకరణలో జాతి స్వభావాన్ని (Specious Character) కోల్పోవడం గురించి చర్చిస్తున్నప్పుడు మార్క్స్ సర్వత్రా పరివ్యాప్తమైనట్టుంటాడు.

**- ప్రొఫెసర్ అవిజిత్ పాథక్**


# దిగ్భ్రమ గొల్పే "మార్క్స్ గణితశాస్త్ర రాత ప్రతులు"



**- మందలపర్తి కిషోర్**

**"బాల్యం తాలూకు స్ఫూర్తిని వృద్ధాప్యంలోనూ కొనసాగించగలగడమే మహామేధావి కావడంలో ఇమిడివున్న రహస్యం. అంటే, అదే ఉత్సాహాన్నీ, అభినివేశాన్నీ కడదాకా కోల్పోకుండా నిలబెట్టుకోవడమన్నమాట"** అన్నాడు **ఆల్డస్** హక్స్‌లీ.

కొత్త విషయాలు నేర్చుకో గలిగే సామర్థ్యం బాల్యంలోనే ఎక్కువగా వుంటుంది. దాన్ని కడదాకా నిలబెట్టుకోగల వ్యక్తిత్వాలు అరుదుగా కనిపిస్తాయి. అలాంటివాటికి మచ్చుతునకగా నిల్చే వ్యక్తిత్వం **కార్ల్ మార్క్స్‌**ది! గతితర్కాన్ని చరిత్రకు అనువర్తింప చేసిన తత్వవేత్తగా, మిగులు విలువ సిద్ధాంతం రూపొందించిన అర్థశాస్త్రవేత్తగా, చారిత్రక భౌతికవాద దృక్పథం కలిగిన రాజనీతిజ్ఞుడుగా, రాజకీయ పరిణామాలను లోతుగా విశ్లేషిస్తూ జెర్మన్, ఫ్రెంచ్, ఇంగ్లిష్ భాషల్లో విస్తృతంగా రచనలు చేసిన పత్రికా రచయితగా మార్క్స్ చాలామందికి తెలిసినవాడే! అయితే, ఆయన తన అధ్యయనాలను ఇక్కడ చెప్పుకున్న రంగాలకే పరిమితం చేయలేదు.




విభిన్న దేశాల న్యాయశాస్త్రాల చరిత్రనూ, ధర్మశాస్త్రాలనూ, శ్రుతిస్మృతులనూ, షరియత్‌నూ మార్క్స్ అధ్యయనం చేశారు. గణితం, భౌతిక శాస్త్రం, రసాయనశాస్త్రం, భూగర్భశాస్త్రం, శరీరధర్మ శాస్త్రం, జాతిప్రజాతుల అధ్యయన శాస్త్రం (ఎథ్నాలజీ), వ్యవసాయార్థిక శాస్త్రం (ఎగ్రానమీ), ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, చరిత్రలో భూసంబంధాల తులనాత్మక అధ్యయనం, భాషాశాస్త్రం, పర్యావరణం–తదితర ప్రకృతిశాస్త్రాల అధ్యయనం లాంటి రంగాల్లో కూడా ఆయన గొప్ప కృషి చేశారు. అయితే, మార్క్స్ రచనల్లో అతి తక్కువమందికి తెలిసినవి "గణిత శాస్త్ర రాతప్రతు"లే! వంద సంవత్సరాలకు ముందే కంప్యూటేషనల్ మ్యాథమేటిక్స్ గురించి మార్క్స్ తన రాతప్రతుల్లో చర్చించాడని **ఆండ్రెయా రిచ్చీ** లాంటి అర్థశాస్త్ర నిపుణులు భావిస్తున్నారు!! ఇలాంటి విశేషాల గురించే ఈ వ్యాసంలో ప్రధానంగా ప్రస్తావిస్తాను. 1865లో ఎంగెల్స్ –ఎఫ్.ఏ.లాంగ్‌కు ఓ లేఖ రాస్తూ– చేసిన వ్యాఖ్య గుర్తుకొస్తోంది **"హెగెల్‌కు గణితశాస్త్రం ఎంతబాగా తెలుసునంటే, ఆయన వదిలివెళ్ళిన గణితశాస్త్ర రాతప్రతులను ఆయన శిష్యుల్లో ఒక్కరు కూడా పరిష్కరించ లేకపోయారు. గణితంలోనూ, తత్వశాస్త్రంలోనూ తగినంత అవగాహనవున్న ఒకేఒక్కడు –నాకు తెలిసినంతవరకూ–మార్క్స్‌మాత్రమే!"**

## జ్ఞానవృక్షానికి కొమ్మలూ రెమ్మలూ!

మార్క్స్ మాదిరిగా సమగ్ర సామాజిక ఆర్థిక రాజకీయాతత్వ శాస్త్రాన్ని రూపొందించ దల్చుకున్న వారు ఆధునిక రాజ్య స్వభావం గురించి అధ్యయనంచేసే సందర్భంగా విభిన్న దేశాల న్యాయశాస్త్రాల చరిత్ర, ధర్మశాస్త్రాలూ, శ్రుతిస్మృతులూ, షరియత్ తదితర రంగాల్లో తమతమ పరిమితుల మేరకు కొద్దోగొప్పో కృషి చెయ్యడం సామాన్యమే. అయితే, అలాంటి వారిలో అత్యధికులు గణితం, భాషాశాస్త్రం లాంటి రంగాల జోలికి పొరపాటున కూడా పోరు. అక్కడేవుంది మార్క్స్ విశిష్టత! మార్క్స్ చేసిన విశిష్ట అధ్యయనాల్లో కీలక ప్రాధాన్యం కలిగివున్న రంగాలు మరెన్నో వున్నాయి. గణితం, భాషాశాస్త్రంతో పాటుగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, రసాయనశాస్త్రం, భూగర్భశాస్త్రం, జాతిప్రజాతుల అధ్యయన శాస్త్రం (ఎథ్నాలజీ), వ్యవసాయార్థిక శాస్త్రం (ఎగ్రానమీ), చరిత్రలో భూసంబంధాల తులనాత్మక అధ్యయనం, పర్యావరణరాతదితర ప్రకృతిశాస్త్రాల అధ్యయనం లాంటి రంగాల్లో కూడా ఆయన లోతుగా కృషి చేశారు. తన గ్రీక్‌భాషా పరిజ్ఞానానికి పదును

పెట్టుకునేందుకు క్రీ.పూ. అయిదారు శతాబ్దాలకు చెందిన నాటకకర్త **ఈష్కిలస్** రచనలను మార్క్స్ ప్రతి సంవత్సరం తిరిగి చదివేవారన్నదీ, తనంతతానుగా రష్యన్ భాష నేర్చుకున్నారన్నదీ, చివరి రోజుల్లో **మోనియెర్ విలియమ్స్** దగ్గిర మార్క్స్ సంస్కృతం నేర్చుకునే ప్రయత్నంచేశారన్నదీ చరిత్రకెక్కిన విశేషాలే కదా!

**పెట్టుబడి** తొలి సంపుటానికి **నికలాయ్ దానియెల్సన్** చేసిన **–మిఖయిల్ బకూనిన్** తదితరులతో చేయించిన– మొట్టమొదటి రష్యన్ అనువాదం రష్యాలో నిషేధానికి గురికాకపోవడం– ఏడాదిలోపే మూడువేల ప్రతులు అమ్ముడు కావడం చూసినప్పుడే మార్క్స్ రష్యన్ నేర్చుకోవాలన్న అభిలాష వ్యక్తంచేసి, ఆ భాష నేర్చుకునే ప్రయత్నం మొదలుపెట్టి, ఒకమేరకు జయప్రదమయ్యారు కూడా. దానియెల్సన్ 1880లో స్లావ పత్రిక పదో సంచికలో ప్రచురించిన ఓ సుదీర్ఘ వ్యాసాన్ని మార్క్స్ రష్యన్‌లోనే చదువుకుని దానిపై తన వ్యాఖ్యానంకూడా రచయితకు తెలియచేశారు. మార్క్స్ సూచన మేరకు దానియెల్సన్ ఆ వ్యాసాన్ని స్వతంత్ర పుస్తకంగా మార్చి ప్రచురించారు కూడా. 1881 మార్చ్‌లో నరోద్నిక్‌లు జార్ చక్రవర్తి రెండో అలెగ్జాండర్‌ను హతమార్చిన తర్వాతే, మార్క్స్ రష్యన్ భాషాధ్యయనంపై శ్రద్ధ పెంచారు! మనలో రష్యన్ విప్లవచరిత్ర చదువుకున్నవాళ్ళలో అత్యధికులు 1905లోనే ఈ చారిత్రక దశ మొదలైందన్నట్లు మాట్లాడతారు. కానీ, చెర్నిషేవ్‌స్కియ్ తదితరులు జల్లిన విప్లవాత్మక బీజాలూ, నరోద్నిక్కుల రైతు సమీకరణ ప్రయత్నాలూ ఈ విప్లవ దశలో కీలకపాత్ర వహించాయని గుర్తించినవాళ్ళలో మార్క్స్ ఒకడు! వైజ్ఞానిక రచనల్లో, పత్రికలకు రాసిన వ్యాసాల్లో మార్క్స్ వివిధప్రాంతాల్లో–విభిన్న చారిత్రక దశల్లో జరిగిన విదేశీ వాణిజ్యం, ప్రపంచ మార్కెట్‌వ్యవస్థ రూపురేఖల గురించిన ప్రస్తావనలు

–2–

కనిపిస్తాయి. ఇవన్నీ కార్ల్ మార్క్స్ అనే జ్ఞానవృక్షం తాలూకు కొమ్మలూ రెమ్మలూను!

**ఇలా మొదలయింది!**

"ఆర్థిక సూత్రాల విపుల వివరణ సందర్భంగా గణితసంబంధమైన లెక్కల్లో వస్తున్న తప్పుల కారణంగా" **పెట్టుబడి** రచనలోభయంకరమయిన జాప్యం జరుగుతోందని 1858 జనవరి 11న మార్క్స్, **ఎంగెల్స్**కు ఓ లేఖ రాస్తూ పేర్కొన్నారు. ఈ పరిణామం పర్యవసానంగా తీవ్రమయిన **'నిస్పృహ'** తనను ఆవరించుకుందనీ, ఆ స్థితిలోనే **"బీజగణితం (ఆల్జీబ్రా) అధ్యాయాలను చకచకా నెమరేస్తున్నా"**నని ఆ లేఖలో అన్నారు మార్క్స్. అంకగణితం (అరిథ్‌మేటిక్) తనకెప్పుడూ పరాయిదేనని అంటూనే **"బీజగణితం అనే చుట్టుదారి ద్వారా అంకగణితం పాఠాలనూ నేరుస్తున్నా"**నన్నారు మార్క్స్. ఆయన అక్కడే ఆగిపోలేదు – ఎనలెటికల్ జామెట్రీ, కాల్క్యులస్ తదితర క్లిష్టతరమైన గణితశాస్త్ర అధ్యాయాలను కూడా అభ్యాసం చేస్తూపోయారు. ఆర్థిక, ఆరోగ్య సమస్యలనుంచి మనసు మళ్ళించుకోడానికి తరచు గణితశాస్త్ర అధ్యయనం కొనసాగించారుమార్క్స్. విశేషమేమిటంటే, మార్క్స్ అంక గణితం కన్నా బీజ గణితాన్ని చకచకా నేర్చుకున్నారనీ– బీజ గణితంకన్నా మరింత త్వరగా కాల్క్యులస్‌ను నేర్చుకోగలిగారనీ డచ్–అమెరికన్ గణితశాస్త్ర ఆచార్యుడు **ప్రొఫెసర్ దర్క్ స్ట్రూయ్క్** వెల్లడించారు. మార్క్స్ గణితశాస్త్ర రాతప్రతులపై చెప్పుకోదగిన కృషి చేసిన స్ట్రూయ్క్ 1936లో **–సైన్స్ అండ్ సొసైటీ** పత్రికలో ఓ వ్యాసం రాస్తూ– ఈ విషయం పేర్కొన్నారు. **("గణితశాస్త్ర రాతప్రతు"ల్లోనే కాక, ఇతరత్రా కూడా మార్క్స్ చేసిన విశిష్ట కృషిపై మౌలిక పరిశోధన చేసిన వారిలో స్ట్రూయ్క్ ఒకరు. మార్క్సిస్టుగా, మార్క్స్ చేసిన తొట్టతొలి ప్రయత్నం 'అర్థశాస్త్ర–తత్వశాస్త్ర రాతప్రతులు' ఇంటర్నేషనల్ పబ్లిషర్స్ న్యూయార్క్ ప్రచురణకు ప్రొ. స్ట్రూయ్క్ సంపాదకబాధ్యత వహించారు; ఆ పుస్తకానికి ఆయన అద్భుతమైన ముందుమాట కూడా సమకూర్చారు.)**

**ఇచ్చి, పుచ్చుకున్న స్ఫూర్తి!**

మార్క్స్ గణిత శాస్త్ర రాతప్రతులు చూస్తే, ఆ శాస్త్రం లోతులు తరిచే లక్ష్యంతో మార్క్స్ తన చివరిరోజుల్లో ఎంత కృషిచేశారో అర్థమవుతుంది. ఈ క్రమంలో మార్క్స్‌కు స్ఫూర్తినీ ప్రేరణనూ అందించినవాడు ప్రసిద్ధ న్యాయవాది శామ్యూల్ మూర్. లోతైన గణితశాస్త్ర భావనలు అధ్యయనం చేయడంలో మూర్ చేసిన సహాయం గురించి మార్క్స్, ఎంగెల్స్‌కు తెలియచేశారు. **కమ్యూనిస్ట్ పార్టీ ప్రణాళిక (మ్యానిఫెస్టో),** పెట్టుబడి గ్రంథాల్ని ఇంగ్లిష్‌లోకి అనువదించిన మూర్ కూడా ఏ కళాశాలలోనూ గణితం అభ్యసించలేదు. అయిదేళ్ళపాటు గణితశాస్త్ర పాఠ్యపుస్తకాలను అధ్యయనం చేసిన అనుభవంతో మార్క్స్ ఇతరులకు –ముఖ్యంగా ఎంగెల్స్‌కు– గణితం చదవమని సిఫార్సు చేశాడు. అప్పట్లో ఎంగెల్స్ అధ్యయనం చేస్తున్న సైనిక వ్యూహాలను

మరింతగా అర్థంచేసుకోవడానికి గణితశాస్త్ర పరిజ్ఞానం ఉపయోగపడుతుందని మార్క్స్ 1863లో రాసిన ఓ లేఖలో సిఫార్సుచేశారు.

గణాంకశాస్త్రానికి ఆద్యుడిగా చరిత్రకారుల ఆరతులందుకున్న అడాల్ఫ్ కెట్లే రచనలను కూడా మార్క్స్ లోతుగా చదివాడని తెలుస్తోంది. **పెట్టుబడి** గ్రంథంలో గణాంక సమాచారం ఆధారంగా మార్క్స్ ప్రతిపాదించే వాదనలను చూస్తే ఈ విషయం బోధపడుతుంది. ఇప్పటికీ పత్రికా రచయితలు మొదలుకుని ఎన్నికల ఫలితాలపై జోస్యం చెప్పే సెఫాలజిస్టుల వరకూ ప్రతిఒక్కరూ గణాంకాల పునాదిపైనే తమ సిద్ధాంత ప్రతిపాదనలు చేస్తూండడం కద్దు. పద్దెనిమిది-పందొమ్మిది శతాబ్దాల రాజకీయ అర్థశాస్త్ర ప్రవక్తలు దిద్దిన ఒరవడి అది! దాన్నే మార్క్స్ **పెట్టుబడి** గ్రంథంలో అపూర్వమయిన రీతిలో ప్రతిపాదించారు. **'సామాన్యమానవుడు'** అనే మాట తెలియనివాళ్ళూ, ఉపయోగించనివాళ్ళూ ఈ రోజుల్లో అరుదు. ఆ పదబంధానికి జన్మనిచ్చినవాడు బెల్జియన్ శాస్త్రవేత్త **అడాల్ఫ్ కెట్లే!** ఖగోళశాస్త్రం, సమాజశాస్త్రం, గణితం తదితర రంగాల్లో కూడా గొప్పకృషి చేసిన కెట్లేని బ్రుసెల్ వేధశాల రూపుదిద్దుకోడానికి మూలపురుషుడిగా ఆ జాతి నేటికీ స్మరించుకుంటుంది!

**కాల్‌క్యులస్ అధ్యయనం ఎందుకు?**

తన రచనలన్నింటికీ తలమానికమయినపెట్టుబడి తొలి సంపుటం అచ్చుప్రతిని రూపొందించే రోజుల్లో మొదలుపెట్టి -జీవిత చరమాంకం వరకూ- మార్క్స్ కొనసాగించినవే ఈ అధ్యయనాలనే వాస్తవం మనసులో పెట్టుకోవాలి. మార్క్స్ రెండో కూతురు లారా భర్త పాల్ లఫార్గ్, మావగారికి సన్నిహితులయిన శిష్యుల్లో ఒకరు. **"తన జీవితంలోని అత్యంత కష్టతరమైన, బాధాకరమైన క్షణాల్లో మార్క్స్ గణితశాస్త్ర అధ్యయనం సాగుతూవచ్చిం"**దని లఫార్గ్ స్మరించుకున్నాడు. 1860 నవంబర్ 23న మార్క్స్, ఎంగెల్స్‌కు ఓ

-3-

లేఖరాశారు **"నాకిప్పుడు అత్యంత ఆవశ్యకమయిన మనశ్శాంతి గణితశాస్త్ర అధ్యయనం ద్వారా మాత్రమే దక్కుతోం"** దన్నాడు మార్క్స్. 1863లోనూ, 1865లోనూ రాసిన రెండులేఖల్లోనూ గణితశాస్త్ర అధ్యయనరాముఖ్యంగా, కాల్‌క్యులస్ అధ్యయనం గురించి ప్రస్తావించాడు. అప్పట్లో మార్క్స్పెట్టుబడి తొలి సంపుటం అచ్చుప్రతి తయారీలో తలమునకలయివున్నాడని గుర్తుంచుకోవాలి!

**"నాకు చిక్కే తీరిక వేళల్ని గణితశాస్త్ర అభ్యాసానికి మాత్రమే కేటాయిస్తున్నా"**నన్నాడాయన ఓ లేఖలో. **"నేనిప్పుడు గుర్రంలా చాకిరి చేసుకుపోతున్నా. కానీ, ఎవరూ కూడా ఇరవై నాలుగ్గంటలూ రాతపనిలోనే మునిగివుండలేరుగా! అంచేత విరామం కల్పించుకుని అప్పుడప్పుడు డిఫరెన్షియల్ కాల్‌క్యులస్ అభ్యాసం కొనసాగిస్తున్నా"**నని మరో లేఖలో చెప్పాడు. తనకిప్పుడు చదవడానికి కూడా ఓపిక లేకుండా పోతోందని మార్క్స్ ఆ లేఖలో పేర్కోవడం ఓ విషాదకరమైన విశేషం!

**పాతికేళ్ళ ప్రయత్నం!**

కార్ల్ మార్క్స్ కాల్‌క్యులస్ అధ్యయనం ఒక్కటే పాతికేళ్ళకు మించి కొనసాగింది. ఆకృతులను అధ్యయనం చెయ్యడమే రేఖాగణితం ప్రయోజనం కాగా, గణిత ప్రతీకలను అధ్యయనం చెయ్యడం ద్వారా గణితశాస్త్రమంతటినీ ఏకతాటిమీద ముడేయడమే బీజగణితం సారం. ఇక, నిరంతర పరిణామ క్రమాన్ని గణితశాస్త్ర సూత్రాల మేరకు అధ్యయనం చెయ్యడమే 'కాల్‌క్యులస్' ప్రయోజనం. నిరంతరం మారుతూ వుండే పరిమాణాన్ని సంఖ్యల్లోకి, ఇతర గణితశాస్త్ర ప్రతీకల్లోకీ మార్చి వచ్చే పరిణామాలను అధ్యయనం చేయడానికే కాల్‌క్యులస్ వినియోగిస్తారు. ఇప్పుడు కాల్‌క్యులస్‌ను వినియోగించని వైజ్ఞానిక విభాగమేదీ లేదంటే అతిశయోక్తి కాదు. కాల్‌క్యులస్ గురించి మార్క్స్ చేసిన కొన్ని భావనలు ఆధునిక కంప్యూటేషనల్ గణిత భావనలకూముఖ్యంగా ఆల్గోరిథ్మ్‌లాంటి భావనలకూ**'దిగ్భ్రమ గొల్పేంత'** సన్నిహితంగా అనిపిస్తున్నాయని ఉర్బీనో విశ్వవిద్యాలయం (ఇటలీ) అర్థశాస్త్ర ఆచార్యుడు ఆండ్రెయా రిచ్చీ అభిప్రాయం. ఇవన్నీ పందొమ్మిదో శతాబ్ది ఉత్తరార్థంలో మార్క్స్ చేసిన ప్రయత్నాలేనని గుర్తుంచుకోవాలి!

మార్క్స్ దాదాపు నలభై సంవత్సరాలపాటు అధ్యయనం చేసింది గతితర్కాన్ని, చారిత్రక భౌతికవాదాన్ని. వాటిల్లో విశ్లేషించేది కూడా ప్రకృతిలోనూ, అందులో భాగమయిన సమాజంలోనూ, అందులో భాగమయిన సామాజిక సంబంధాల్లోనూ వచ్చే నిరంతర పరిణామాన్నే. ఈ విషయం మనసులో పెట్టుకోకపోతే, మార్క్స్ కాల్‌క్యులస్ అధ్యయనం నిరర్థకమనిపించవచ్చు! కాగా, కాల్‌క్యులస్ అధ్యయనంలో మార్క్స్ ప్రతిపాదించిన ఆచరణాత్మక పద్ధతులు (ఆపరేషనల్ మెథడ్స్) అచ్చంగా ఆయనే కనిపెట్టినవని ప్రసిద్ధ గణితశాస్త్ర చరిత్ర పరిశోధకుడు **హ్యూబర్ట్ కెనెడీ** చెప్పారు. కాల్‌క్యులస్ అధ్యయనాన్ని మార్క్స్ దాదాపు రెండున్నర దశాబ్దాలు

–1850 దశకంలో మొదలుపెట్టి చివరిదాకా– కొనసాగించారనే వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకున్నప్పుడే, మనకి హక్స్‌లీ నిర్వచనంలోని సార్థకత మార్క్స్ జీవితంలోనూ కనిపిస్తుంది!!

**గణిత–అర్థశాస్త్రం**

తన కాలంనాటి అత్యాధునిక అర్థశాస్త్ర భావనలను మార్క్స్ లోతుగా అధ్యయనం చేశాడని **మారిస్ డాబ్** 1943లోనే రుజువు చేశాడు. మార్క్స్ కన్ను మూసిన అర్థశతాబ్దికి కానీ స్వతంత్ర అధ్యయన విభాగంగా అభివృద్ధి చెందని మ్యాథమేటికల్ ఎకనామిక్స్ గురించి –అది బీజప్రాయంగా వున్నప్పుడే– మార్క్స్‌కు తెలుసని **మ్యాథమేటికల్ మాన్యుస్క్రిప్ట్స్** రుజువుచేస్తున్నాయి. గణితశాస్త్ర సూత్రాలూ, భావనలూ, గణాంక సమాచారాన్ని వినియోగించుకుని, అర్థశాస్త్ర భావనలూ, సూత్రాలూ, సిద్ధాంతాలను ప్రతిపాదించడమే మ్యాథమేటికల్ ఎకనామిక్స్ విశిష్టత. తనకు సమకాలీనులయిన ఫ్రెంచ్ గణిత–ఆర్థికవేత్తలు ఆంటోయిన్ కుర్నో (కూర్నాట్), లీయోవాల్రస్, ఇంగ్లిష్ గణిత–ఆర్థిక శాస్త్రవేత్త విలియమ్ స్టాన్లీ జేవన్‌ల అధ్యయనాల గురించి మార్క్స్‌కు తెలిసే వుండొచ్చు. **పెట్టుబడి** లో విభిన్న సందర్భాల్లో మార్క్స్ ఓ మేరకు 'మ్యాథమేటికల్ మెథడ్'ను వర్తింపచేసిన సంగతి ఆ గ్రంథం చదివినవారందరికీ తెలిసిందే.

మార్క్స్ స్వయంగా రూపొందించిన **పెట్టుబడి** తొలి సంపుటంలో ప్రత్యక్షంగా ఎక్కడా చెప్పకపోయినా అస్థిర పరిమాణాల (variable'magnitudes) లో వచ్చే మార్పులు, ప్రకృతిలో సంభవించే పరిణామాలతో ప్రత్యక్షంగా ముడిపడున్నాయని మార్క్స్ భావించాడు. ఈ పరిమాణాలలో వచ్చే పరిణామాన్ని అధ్యయనం చెయ్యడానికి కాల్‌క్యులస్ తదితర గణితశాస్త్ర సాధనాలు ఉపయోగపడతాయని అనుకున్నందువల్లనే ఆయన 1858లో కాల్‌క్యులస్ అధ్యయనం మొదలుపెట్టాడు. అంతేకాదూ 'డిఫరెన్షియల్ కాల్‌క్యులస్' ప్రాతిపదికల పై చర్చను **"గణితానికి గతితర్కం అనువర్తింప చెయ్యడానికి గీటురాయి"**గా పరిగణించాడు. అందుకే, కాల్‌క్యులస్ అధ్యయనానికి మార్క్స్ అంత సమయం –పాతికేళ్లు!– కేటాయించాడనిపిస్తుంది.

–4–

అయితే, మార్క్స్ గణితశాస్త్ర అధ్యయనానికి ఓ పరిమితి లేకపోలేదు– కాల్‌క్యులస్ అధ్యయనం, అభ్యాసం చేసే సందర్భంగా మార్క్స్‌కు 17–18 శతాబ్దాలనాటి గణితశాస్త్ర వాచకాలు మాత్రమే దొరికాయి. బహుశా, బ్రిటిష్ 'మ్యూజియమ్' లైబ్రరీలో అవే అందుబాటులో వున్నాయేమో! వాటిల్లో కాల్‌క్యులస్ గురించి అత్యాధునిక సమాచారం లేకపోవడంలో వింతలేదు. ఫ్రెంచ్ గణితశాస్త్ర విద్వాంసుడు **కౌషీ** లాంటి మేధావులు అప్పటికే కాల్‌క్యులస్‌పై రచించిన అత్యాధునిక గణితవాచకాలు, ఆయన రాసిన వందలాది పరిశోధనపత్రాలు మార్క్స్ చేతికి అందివుంటే, ఆయన గణితశాస్త్ర రాతప్రతులు మరెంత సంపన్నంగావుండేవో అనిపించడం సహజం!

**రాతప్రతుల ప్రచురణ–చారిత్రక నేపథ్యం**

ముందు చెప్పుకున్నట్లుగా, మార్క్స్ రచనల్లో అతి తక్కువమందికి తెలిసినవి గణిత శాస్త్ర రాతప్రతులే! మార్క్స్ తన గణిత శాస్త్ర అధ్యయనాల గురించి 1858 మొదలుకుని పాతికేళ్ళ వ్యవధిలో ఎంగెల్స్‌తో ఉత్తర ప్రత్యుత్తరాలు (2+2) సాగించారు. (మార్క్సిస్ట్ డాట్ ఆర్గ్ ఆర్కైవ్స్‌లో ఈ ఉత్తరాల ఆంగ్ల పాఠాలు కొన్ని దొరుకుతాయి. "మార్క్స్ గణితశాస్త్ర రాతప్రతులకు ప్రత్యేక అనుబంధం"గా ప్రదీప్ బక్షీ వెలువరించిన ప్రచురణలో అన్ని లేఖల పూర్తిపాఠాలూ దొరుకుతాయి!) 1883 మార్చ్ 17న హైగేట్ శ్మశానంలో జరిగిన మార్క్స్ సంస్మరణ సభలో "గణిత శాస్త్ర రాతప్రతుల" గురించి **ఎంగెల్స్** వెల్లడించేవరకూ లోకానికి అలాంటివి వున్నాయన్న విషయం తెలీదు. 1885లో, **యాంటీ డ్యూరింగ్** ద్వితీయ ముద్రణకు ముందుమాట రాస్తూ, మార్క్స్ గణితశాస్త్ర రాతప్రతులు అచ్చువెయ్యాలని వున్నట్లు కూడా ఎంగెల్స్ ప్రకటించాడు. కానీ, మార్క్స్ మరణానంతరం యాభయ్యేళ్ళకు మాత్రమే, 1933లో, ఈ రాతప్రతుల్లో కొన్ని –రష్యన్ అనువాదంతో సహా– అచ్చయ్యాయి.

ఈ ప్రచురణ వెనక ఎంతో నేపథ్యం వుంది! మాస్కోలోని మార్క్స్–ఎంగెల్స్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ దవీద్ ర్యజనోఫ్ 1920 దశకంలో ఈ గణితశాస్త్ర రాతప్రతుల సేకరణ క్రమానికి శ్రీకారం చుట్టారు. 1925–27 మధ్యకాలంలో జెర్మన్–అమెరికన్ గణితశాస్త్రజ్ఞుడు, గణాంక నిపుణుడు, రాజనీతిజ్ఞుడు, **ఎమిల్ జూలియస్ గంబెల్** ఈ రాతప్రతుల శుద్ధప్రతి తయారీకి సంపాదకత్వం వహించారు. ప్రపంచ ప్రసిద్ధ గణిత శాస్త్ర ఆచార్యుడు, విశ్వవిఖ్యాత హేతువాద తత్వవేత్త బర్ట్రండ్ రసెల్‌కి ప్రత్యక్ష శిష్యుడే గంబెల్. రాతప్రతుల క్రమబద్ధీకరణ–వర్గీకరణ–ప్రచురణ లక్ష్యాలను గంబెల్‌కు నిర్దేశించాడు ర్యజనోఫ్. గంబెల్ ద్వారా ఈ ప్రయత్నం

గురించి రసెల్‌కి మాత్రమే కాదు మరికొందరు ప్రముఖులకూ తెలిసినట్లు ఆధారాలు వెల్లడయ్యాయి. ఆల్బర్ట్ ఐన్‌స్టైన్‌కి గంబెల్ 1926లో రాసిన ఓ లేఖద్వారా ఈ విషయం తెలిసింది. ఈ కృషికి సోవియెట్ గణితశాస్త్రవేత్త **ఎర్నెస్ట్ కోల్మన్** కూడా సహకారం అందించారు. కోల్మన్ ద్వారానే ప్రపంచానికి మార్క్స్ గణితశాస్త్ర రాతప్రతుల గురించి వెల్లడయింది!

**ఇప్పటికీ తీరని ఎంగెల్స్ కల!**

కాగా, 1931లో ర్యజనోఫ్ అరెస్టు కావడం, ఏడేళ్ళ తర్వాత స్తాలినిస్టుల చేతిలో హతమారిపోవడం పర్యవసానంగా, రాతప్రతుల సమగ్ర–శుద్ధప్రతి తయారు చేసే కృషి కుంటుపడింది. రష్యన్ అనువాద ప్రచురణకు సంపాదకత్వం వహించిన **సోఫ్యా యానఫ్స్కయా** మార్క్స్ గణితశాస్త్ర రాతప్రతులపై పరిశోధన చేసిన నిపుణురాలు. గణితశాస్త్ర తర్కం గురించీ, దాని చరిత్ర గురించీ ఆమె చేసిన పరిశోధన ప్రపంచ ప్రసిద్ధం. మార్క్స్ గణిత శాస్త్ర రాతప్రతుల సమగ్ర, సంవర్ధిత ప్రతిని ప్రచురిస్తామని మాస్కో మేధావులు మూడున్నర దశాబ్దాల పాటు ప్రకటనలు చేస్తూ వచ్చారు; చివరికి మార్క్స్ 150వ జయంతి నాటికి, 1968లో, నౌకా ప్రచురణ సంస్థ **"మార్క్స్ గణిత శాస్త్ర రాతప్రతులు"** లో చాలాభాగాన్ని అచ్చులో వెలువరించింది. ప్రధానంగా జెర్మన్‌లోవున్న మూలపాఠానికి తోడుగా రష్యన్ అనువాదం కూడా కూర్చిన ప్రచురణ ఇది. ఈ ప్రచురణకు కూడా సంపాదకత్వం వహించిన ప్రొఫెసర్ యానఫ్స్కయా విపులమైన పరిచయ వాక్యాలు కూడా రాశారు. ఇదే ప్రచురణ ఆధారంగా 1983లో ఆంగ్లానువాదం వెలువడింది. ఈ ప్రచురణ కూడా అసంపూర్ణమేననీ, గణితశాస్త్ర రాతప్రతుల్లో మరికొన్ని ఇంకా వెలుగు చూడవలసివుందనే విషయం –పెరిస్త్రోయ్‌క పుణ్యమాని– 1987లో మాత్రమే వెల్లడైంది. త్వరలోనే రాతప్రతుల సమగ్ర ప్రచురణ వెలువడుతుందని ప్రకటించారే గానీ, అది వాస్తవరూపం తీసుకోనేలేదు– అంతలో 1991లో సోవియెట్ యూనియన్ ముక్కచెక్కలు కానే అయింది! 1994లో, ఈ రాతప్రతులకు ప్రత్యేక అనుబంధంగా మార్క్స్ గణిత శాస్త్ర అధ్యయనాల గురించి వెలువడిన వ్యాసాల సంకలనాన్ని **విశ్వకోశ్** సంస్థ ప్రచురించింది. 258 పేజీల ఈ అనుబంధానికి **ప్రదీప్ బక్షీ** సంపాదకత్వం వహించారు. ఇప్పుడు–దాదాపు అయిదేళ్ళుగా– మార్క్స్ గణిత శాస్త్ర రాతప్రతుల సమగ్ర ప్రచురణ గురించిన ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ కృషి త్వరలోనే ఓ కొలిక్కివచ్చి, ఎంగెల్స్ కల ఫలిస్తుందని ఆశిద్దాం!! ■

## మార్క్స్ ఆవిష్కరణలు స్వతంత్రమైనవి

**మార్క్స్ తను పరిశోధన జరిపిన ప్రతి రంగంలోనూ కూడా – మరి ఆయన చాలా రంగాల్లోనే పరిశోధన జరిపాడు. అలా పరిశోధన జరిపిన ఏ ఒక్క రంగం లోనూ ఆషామాషీగా పైపైన తడిమి విడిచిపెట్టలేదు. గణితశాస్త్రంతో బాటు ప్రతి ఒక్క రంగంలోనూ కూడా ఆయన స్వతంత్రమైన ఆవిష్కరణలు చేశాడు.**

**అటువంటి విజ్ఞాన శాస్త్రవేత్త ఆయన. అయితే విజ్ఞాన శాస్త్రవేత్తగా ఆయన యీ రూపం ఆయన సమగ్ర వ్యక్తిత్వంలో అర్ధాంశం కూడా కాదు. మార్క్స్‌కు సంబంధించినత వరకు విజ్ఞాన శాస్త్రం చారిత్రకంగా క్రియాత్మకమైన, విప్లవాత్మకమైన ఒక శక్తి. ఏ విజ్ఞానశాస్త్ర సిద్ధాంతంలోనైనా ఒక కొత్త ఆవిష్కరణ జరిగితే – ఆచరణలో దాని అన్వయాన్ని గురించి ఆలోచించడం సైతం యింకా అసంభవమే అయినా కూడా – దానికి ఆయన మహా సంతోషంగా స్వాగతం పలికేవాడు. కాని అదే ఆవిష్కరణ పరిశ్రమల్లోనూ, మొత్తంగా చారిత్రకాభివృద్ధిలోనూ తక్షణ విప్లవాత్మక మార్పులకు దారి తీసినట్లయితే ఆయన మరో రకమైన ఆనందానుభూతి పొందుతూండేవాడు.**

**(మార్క్స్ సమాధి వద్ద ఏంగెల్స్ చేసిన ప్రసంగం నుండి)**


# కార్ల్‌మార్క్స్ - ప్రకృతి శాస్త్రాల అధ్యయనం



- డా॥ బి. రమేష్‌చంద్రబాబు

తత్వశాస్త్రం, అర్థశాస్త్రం యితర సామాజిక శాస్త్రాల్లో కార్ల్ మార్క్స్ అధ్యయనం, కృషి తెలిసిందే. "ప్రకృతి గతితర్కం ,వానరుడు నరుడిగా మారే క్రమంలో శ్రమ పాత్ర రచనలలో ఏంగెల్స్ ప్రకృతి శాస్త్రాల్లో చేసిన కృషి చాలా మందికి తెలుసు. కాని మార్క్స్ ప్రకృతి శాస్త్రాల్లో చేసిన కృషి, అధ్యయనం యిటీవలికాలం వరకూ వెలుగు చూడలేదు.

మెగా 2 లోని సెక్షన్ IV సంపుటి 31 1999 సం॥ లో వెలువడింది. దీనిలో మార్క్స్ రసాయన శాస్త్ర అధ్యయన రాతప్రతులు ప్రచురించబడ్డాయి. ఈ సంపుటంలో రెండు భాగాలు ఉన్నాయి. మొదటి భాగంలో. మార్క్స్ అకర్బన, కర్బన రసాయన శాస్త్రాల అధ్యయనం మరియు విద్యుచ్ఛక్తి పై రాసుకున్న రాతప్రతులు ఉన్నాయి. రెండవ భాగంలో భౌతికశాస్త్రం, జీవావరణ శాస్త్రం మొదలైన వాటిపై ఏంగెల్స్ రాతప్రతులు ఉన్నాయి.




1877-83 సం॥ లలో మార్క్స్ రాసిన 6 రాతప్రతులు రసాయన శాస్త్రం పై ఉన్నాయి. అవి 1. సిద్ధాంతపైన చర్చ. 2. అకర్బన, కర్బన రసాయన శాస్త్ర సంగ్రహ పట్టికలు 3. రసాయన శాస్త్ర పట్టికలు 4-5 రాత ప్రతుల్లో అకర్బన, కర్బన శాస్త్ర పట్టికలు. 6వ ప్రతిలో కర్బన రసాయన శాస్త్ర సూత్రాలు ఉన్నాయి.

రసాయన శాస్త్రంపై మార్క్స్ ఆసక్తి రాజకీయ అర్థశాస్త్రం పై కృషి చేస్తున్న సమయంలోనే ప్రారంభమయింది. 1850 సం॥ లో భూమి అద్దె, సారం వ్యవసాయంలో ఎరువుల వినియోగం, మొక్కల పోషకాలు రసాయన శాస్త్రంలో వచ్చిన మార్పులతో గల సంబంధాలను మార్క్స్ గుర్తించారు. విస్తృతంగా రసాయన శాస్త్రంపై అధ్యయనం చేశారు. జేమ్స్ ఫిన్ లే లీయర్ జాన్‌స్టన్ (1796-1855) జస్టస్ ఫ్రీహెర్ ఫోన్ లీబిగ్ (1803-73) ల రచనలను అధ్యయనం చేశారు. ఆధునిక రసాయన శాస్త్రంపై లండన్‌లో రాయల్ కాలేజ్ ఆఫ్ కెమిస్ట్రీ డైరెక్టర్ ఆగస్ట్ విల్ హెర్మ ఫోన్ హాఫ్ మన్ (1878-92) ప్రసంగించిన క్లాసులకు మార్క్స్ హాజరయ్యారు. (క్రిస్టియన్ ఫ్రెడరిక్ షోన్‌బైన్ (1799-1868), ఛార్లెస్ అకోల్ఫ్ వుర్ట్ జ్ , ఫ్రెడరిక్ అగస్ట్ కెకూల్, ఫోన్ స్టార్డీనిట్జ్ (1829-1896) మొదలైన వారి శాస్త్రీయ కృషి మార్క్స్ కు పరిచయమే. మార్క్స్ మిత్రుడైన కార్ల్ షోర్లెమ్మెర్ (1834-92) ప్రభావం మార్క్స్ రసాయన శాస్త్ర అధ్యయనం పై చెప్పుకోతగ్గది.

అణు సిద్దాంతంపై చర్చకు సంబంధించి మార్క్స్ రాతప్రతుల్లో 1. జాన్ డాల్ టన్ అణుసూత్రాలు 2. స్టోయ్ కియో మెట్రిక్ రసాయన మూలకాల సమ్మేళనాలు 3. మూలకాల, ఖనిజ అణు, పరమాణు భారాల నిర్ధారణ, జోసెఫ్ గే లుసాక్ సూత్రం. అవగాడ్రో సూత్రంతో పాటు వేపర్ సాంద్రత, పరమాణు, అణు బరువుల గురించి విస్తృతంగా రాసుకున్నారు.

2-6 రాతప్రతుల్లో లోహాల, అలోహాల కు సంబంధించి పట్టికలు, జూలియస్ లోధర్ మేయర్ వర్గీకరణ పట్టిక, తుల్యత (Values) పై చర్చ, ఆక్సైడ్‌లు, హైడ్రాక్సైడ్‌లు, మినరల్ ఆమ్లాలు, లవణాల గురించిన చర్చ, ఫారాఫిన్ , కార్బోహైడ్రెట్లు వంటి వివిధ కర్బన సమ్మేళనాలు, అరోమాటిక్ సమ్మేళనాలు, ఆల్కలాయిడ్లు యూరిప్ ఆమ్లం వాటి సంబంధిత మిశ్రమాలు, కార్బొనిక్, సల్ఫోకార్బోనిల్ సమ్మేళనాలు, ఈథర్ మరియు

ఆన్‌హైడ్రైడ్ పదార్థాలు, అమ్మోనియం మరియు దాని ఉత్పన్నాలు, వివిధ కార్బొక్సిలిక్ ఆమ్లాలు మొదలైన విషయాలపై విస్తృతంగా అధ్యయనం చేశాడు మార్క్స్.

రసాయన శాస్త్ర విషయాల తర్వాత హోస్పిటలియర్ (1830) నుంచి విద్యుత్‌పై రాసుకున్న విషయాలు ఉన్నాయి. దీనలో విద్యుత్ వనరులు, వాటి చర్యల భౌతిక స్వభావం గురించిన చర్చ విద్యుత్ కరెంట్, ఓమ్స్ సూత్రం, వాటి లక్షణాలు, విద్యుత్ వోల్టేజి రెసిస్టెన్స్ మొదలైన వాటి కొలతల ప్రమాణాలను చర్చించారు.

బహుశా మార్క్స్ తన భవిష్యత్ రచనల కోసం ఈ అధ్యయానం చేసి ఉంటారని భావిస్తున్నారు. కాని వాటిని వినయోగించే రచనలను చేయకుండానే 1883లో మార్క్స్ మరణించారు.

మార్క్స్ రసాయన శాస్త్ర రాతప్రతులు 1858-1879 సం.ఎ కాలానికి చెందినవి. నిర్మాణ రసాయన శాస్త్రం (Structural Chemistry) ఆవిర్భావం, అభివృద్ధి పారిశ్రామిక ఉత్పత్తి తయారీ కేంద్ర స్థాయి నుంచి కర్మాగార స్థాయికి మారే కాలానికి చెందినది. ఆ కాలంలో అధిక పరిమాణంలో ఖనిజాలు, వృక్ష, జంతు సంబంధిత పదార్థాల ప్రాసెసింగ్ అవసరమయింది. ఈ పరిస్థితులు 19వ శతాబ్దం ప్రారంభంలో ఐసోమెరిజం, పాలిమెరిజం ఆవిష్కరణలతో నిర్మాణంపై ఆధారపడిన పదార్థ లక్షణాల ఆవిర్భావ సమస్య పరిష్కరించ బడింది. రసాయన శాస్త్ర చరిత్రలో ఈ స్థితి అణు, పరమాణు సిద్ధాంతాల పరిచయం, నిర్మాణ మరియు ఆవర్తనపట్టిక సిద్ధాంతాలు నిర్ధారించాయి. మార్క్స్ రాతప్రతులలో ఈ అభివృద్ధి అంతా కాకపోయినా కొంతవరకైనా ప్రతిబింబించబడింది.

తన కాలంలో రసాయన శాస్త్రం పై ఆసక్తికి పెట్టుబడి దారీ వ్యవస్థలో వ్యవసాయం మరియు పారిశ్రామిక అధ్యయనంలో ప్రత్యక్ష సంబంధం మార్క్స్ గమనించారు. 1853లోనే సమాజానికి సంబంధించి భూమిసారంలో మార్పులు రసాయన శాస్త్రలో మార్పులు, వ్యవసాయంలో దాని వినియోగంపై ఆధారపడి ఉన్నట్లు మార్క్స్ గమనించారు.

1866లో భూమి అద్దెను నిర్ధారించే సమస్యలో జర్మనీలోని వ్యవసాయ రసాయన శాస్త్రం ముఖ్యంగా లీబిగ్ మరియు షోన్ బెయిన్‌లు ఆర్థిక వేత్తలందరూ కలిసిన దాని కంటే ఎక్కువ ప్రముఖమైందిగా గుర్తించారు.

వాతావరణ పరిస్థితులు కాకుండా సహజ భూసారంలో వ్యత్యాసం భూమి ఉపరితల పొర రసాయన కూర్పుపై ఆధారపడి ఉంటుంది. అంటే వృక్షపోషకాలు కూర్పులో తేడాలపై ఉంటుందని పెట్టుబడి గ్రంథం మూడవ సంపుటంలో తెలిపారు. ఏమైనా రసాయన కూర్పు, సహజ భూసారం రెండు చెక్కలలో ఒక్కటే అయినా నిజమైన భూసారం ఈ వృక్ష పోషకాలు ఎంత తేలికగా గ్రహించబడి, పంటవృద్ధికి వినియోగించబడతాయి అనే అంశంపై ఆధారపడి ఉంటుంది. అంటే పాక్షికంగా రసాయన కూర్పు మరియు పాక్షికంగా వ్యవసాయం లో యాంత్రిక అభివృద్ధిపై ఆధారపడి ఉంటుంది. ఫలసాయం భూసారం యొక్క వస్తుగత స్వభావం అయినా ఎల్లప్పుడూ ఆర్థిక సంబంధాలను సూచిస్తుంది. వ్యవసాయంలో రసాయన, యాంత్రిక అభివృద్ధి స్థాయిపై ఆధారపడి ఉండడంతో అభివృద్ధి స్థాయితో మార్పు చెందుతూ ఉంటుంది అని తెలిపారు. భూసారం తగ్గిపోడానికి గల నిజమైన కారణాలు భూమి శిస్తుపై రచనలు సాగించే ఆర్థిక వేత్తలందరికీ తమ కాలంలోని వ్యవసాయ రసాయన శాస్త్రం స్థాయి తెలియపోవడమే అన్నారు.

మార్క్స్ రసాయన శాస్త్ర రాతప్రతుల్లో రసాయన శాస్త్రానికి భౌతికశాస్త్రం, శరీరధర్మ శాస్త్రం, భూగర్భ శాస్త్రంతో గల సాన్నిహిత్యంపై మార్క్స్ చూపిన ఆసక్తి తెలుస్తుంది. భౌతిక శాస్త్రంపై కొన్ని రాత ప్రతులు కూడా ఈ సంపుటంలో చేర్చబడ్డాయి. మిగిలినవి మెగా IVలో 10, 18, 22 సంపుటాల్లో చేర్చారు. శరీర ధర్మ శాస్త్రంపై రాతప్రతులు మెగా సెక్షన్ IV లో 18, 23 సంపుటాల్లో వెలువడతాయి. భూగర్భ శాస్త్రం, సోయిల్ సైన్స్ వ్యవసాయ రసాయన శాస్త్రం గురించి మెగా సెక్షన్ IV లోని 6, 8,- 9 సంపుటాల్లో ప్రచురించబడ్డాయి. ఇతర శాస్త్రాల గురించిన అధ్యయనాలు మెగా సెక్షన్ IV లో 17-18, 26-28 లో చేర్చబడ్డాయి. కొన్ని గణిత శాస్త్ర రాతప్రతులు, సాంకేతిక శాస్త్ర రాత్రప్రతులు విడివిడిగా 1981,


**(మిగతాది 88వ పేజీలో....)**

# నూతన సాంకేతికతపై కారల్ మార్క్స్ లోతైన అధ్యయనం



- డి. సోమసుందర్

పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందే క్రమంలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో సంభవిస్తున్న పరిణామాలపై కారల్ మార్క్స్ నిరంతరం దృష్టి సారిస్తూ వచ్చాడు. యంత్రాలలో వస్తున్న మార్పులు ఉత్పాదకతపైనా, ఉత్పత్తి సంబంధాలపైనా చూపుతున్న ప్రభావాన్ని లోతుగా అధ్యయనం చేస్తూ వచ్చాడు. యంత్రాలు ప్రవేశించిన తర్వాత అవి కార్మికునిపైనా, అతని కుటుంబంపైనా చూపించే ప్రభావం పరాయీకరణకు దారితీసిన వైనం మార్క్స్ అధ్యయనంలో ప్రముఖంగా కన్పిస్తుంది. యంత్రాల వల్ల నిజవేతనాలు పడిపోవడం, ఉపాధి దెబ్బ తినడం గురించిన అంశాలు కూడా మార్క్స్ అధ్యయనంలో ప్రధానమైనవి. తక్షణ ఆచరణాత్మక ప్రాధాన్యతరీత్యా రాజకీయ అర్థశాస్త్రంలో మార్క్స్ సాగించిన అధ్యయనాలకు, చేసిన నిర్ధారణలకూ సహజంగానే విశేష ప్రాచుర్యం లభించింది. అయితే శాస్త్ర, సాంకేతిక ప్రగతిపై మార్క్స్ సాగించిన అధ్యయనానికీ, కృషికీ రావాల్సినంత ప్రాచుర్యం రాలేదు.




పారిశ్రామిక విప్లవం తెచ్చిన యంత్రాలు, భారీ పరిశ్రమలు ఒకే నూతన అంతర్జాతీయ శ్రమ విభజనను తెచ్చాయని మార్క్స్ పేర్కొన్నాడు. అయితే శాస్త్ర సాంకేతిక రంగాల్లో అనంతర కాలంలో వచ్చిన నూతన ఆవిష్కరణలు, మరికొన్ని కొత్త శ్రమ విభజనలను తెచ్చి పెడుతున్న అంశాన్ని మార్క్స్ గ్రహించాడు. రసాయన శాస్త్రంలో, విద్యుచ్ఛక్తి రంగంలో, మానవశాస్త్రంలో వస్తున్న నూతన పరిశోధనలనూ, ఆవిష్కరణలనూ మార్క్స్ ఎంతో శ్రద్ధగా అధ్యయనం చేసాడని ఆయన రాసుకున్న నోటు బుక్కులు వెల్లడించాయి.

కేపిటల్ ప్రథమ సంపుటం ప్రచురించడానికి ముందూ, ఆ తర్వాతా కూడా కారల్ మార్క్స్ ప్రపంచ పెట్టుబడిదారీ విధానం గురించి మరింత విస్తృత అవగాహన కోసం ఎన్నో అధ్యయనాలు, పరిశోధనలూ, పరిశీలనలూ కొనసాగించాడు. అందువల్లనే కేపిటల్ రెండవ, మూడవ సంపుటాల రచనలో అసాధారణ జాప్యం జరిగింది.

మార్క్స్ తన అధ్యయనాల సందర్భంగా రాసుకున్న నోటుబుక్కులలో బి 33లో సాంకేతిక విజ్ఞానం గురించి, బి 91 ఎలో సాంకేతిక విజ్ఞాన శాస్త్ర చరిత్ర గురించి ఎన్నో ఉల్లేఖనలు కన్పిస్తాయి. బి 51, బి 91 ఎ లో రైల్వేల గురించి మార్క్స్ ఎన్నో ఆసక్తికరమైన అంశాలను నమోదు చేసారు. బి 108, బి 109, బి 112, బి 133 నోటు బుక్కులలో శాస్త్ర విజ్ఞానరంగ ఆవిష్కరణలు పారిశ్రామికీకరణలో తెస్తున్న మార్పుల ప్రభావాన్ని మార్క్స్ రాసుకున్నాడు. కేపిటల్ ప్రథమ సంపుటం నాల్గవ భాగంలోని 13వ అధ్యాయంలో యంత్రాలు – భారీ పరిశ్రమల గురించి రాసే సందర్భంలో మార్క్స్ యంత్రాల, ఫ్యాక్టరీల ఆవిర్భావం, యంత్ర శాస్త్రం పురోగతి గురించి చాలా వివరంగా ప్రస్తావిస్తాడు. అవన్నీ మార్క్స్ రాసుకున్న నోటు బుక్కులలో సూచన మాత్రంగా మనకు కన్పిస్తాయి. శాస్త్ర విజ్ఞానం పెట్టుబడి సంచయానికి దారితీస్తున్న తీరును మార్క్స్ విశదీకరించుతూ వచ్చాడు.

మార్క్స్ తన చరమదశలో 1877–1883 మధ్య

కాలంలో చదివిన పుస్తకాలపై రాసుకున్న నోటుబుక్కులలో శాస్త్ర విజ్ఞానరంగంలో వచ్చిన నూతన ఆవిష్కరణలను మహోత్సాహంతో రాసుకున్నాడు. బి 162 నోటుబుక్కులో జావా, భారతదేశాల గురించీ, విద్యుచ్ఛక్తి పై తాను చదివిన ఒక పుస్తకం గురించీ మార్క్స్ నోట్సు రాసుకున్నాడు. అందులోని అనేక సూచనలూ, ఆధారాలూ, లోతైన పరిశీలనా దృష్టీ మార్క్స్‌లోని సృజనాత్మక కృషి వెల్లడిస్తాయి. ఆ కాలంలో మార్క్స్ రాసుకున్న నోట్సులు, ఉల్లేఖనలు, మార్క్స్ రచనల నాలుగో సంపుటంలో కన్పిస్తాయి.

శాస్త్ర విజ్ఞానం పట్ల మార్క్స్‌కు ఉన్న అభిరుచి, అనురక్తి గురించి ఏంగెల్స్ విల్‌హెల్మ్‌లీబ్నెక్ట్ ప్రశంసాపూర్వకంగా ప్రస్తావించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. మార్క్స్ చనిపోయినపుడు, అంత్యక్రియల సందర్భంగా ఏంగెల్స్ చేసిన ప్రసంగంలో మార్క్స్ శాస్త్ర విజ్ఞానంపై గల అనురక్తిని పేర్కొన్నాడు. 'మార్క్స్ దృష్టిలో శాస్త్ర విజ్ఞానం అనేది ఒక గతిశీలమైన, విప్లవాత్మక శక్తి' అంటూ ఏంగెల్స్ పేర్కొన్నాడు. ఒక నూతన ఆవిష్కరణ వచ్చినపుడు మార్క్స్ మహోత్సాహంతో స్వాగతించేవాడనీ, అదే ఆవిష్కరణ ఆచరణలో పరిశ్రమలలో విప్లవాత్మక మార్పులు తెచ్చినపుడు మార్క్స్ ఆనందానికి అంతు ఉండేది కాదని ఏంగెల్స్ పేర్కొన్నాడు. విద్యుచ్ఛక్తి రంగంలో ముఖ్యంగా విద్యుత్ పంపిణీ విషయంలో మార్సెల్‌డిప్రెజ్ తెచ్చిన ఆవిష్కరణలను మార్క్స్ శ్రద్ధగా పరిశీలిస్తూ వచ్చాడని ఏంగెల్స్ ఉదాహరించాడు.

ఆ కాలంలో విద్యుచ్ఛక్తి, రైల్వే రంగాలలో వచ్చిన పురోగతిని మార్క్స్ సన్నిహితంగా పరిశీలిస్తూ వచ్చాడు. సాంకేతిక విప్లవం పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానాన్ని ఇంగ్లండు నుండి మిగిలిన ప్రపంచానికి విస్తరింపచేస్తున్న వైనాన్ని మార్క్స్ పరిశీలించాడు. యంత్రాలు ఒక నూతన శ్రమ విభజనను తెచ్చిపెట్టగా, సాంకేతిక పరిజ్ఞానం నూతనమైన శ్రమ విభజనకు దారి తీసిందని మార్క్స్ పేర్కొన్నాడు. పారిశ్రామిక దేశాలు కేంద్రంగానూ, వ్యవసాయ దేశాలు అనుబంధంగానూ నూతన శ్రమ విభజన జరిగిందని మార్క్స్ పేర్కొన్నాడు.

రైల్వేల అభివృద్ధి, విస్తరణ గురించిన మార్క్స్ పరిశీలనలు ఎంతో ఆసక్తికరంగా ఉన్నాయి. 1866 నాటి ఆర్థిక సంక్షోభంలోని ద్రవ్య, ఆర్థిక కోణాలను అధ్యయనం చేసిన మార్క్స్ అదే రోజుల్లో రైల్వేలకు సంబంధించిన అంశాలను కూడా లోతుగా పరిశీలించాడు. నాటి సంక్షోభానికి రైల్వేల ఆర్థిక ఆవిష్కరణ, రైల్వేషేర్లు, రైల్వే డిబెంచర్లు మూల కారణాలని మార్క్స్ పేర్కొన్నాడు. రైల్వేమానియా ప్రోత్సాహంతో ఆవిర్భవించిన పొదుపు సమీకరణ, దేశీయ సంపన్నత, విదేశాలలో పెట్టుబడి పెట్టేందుకు ప్రభుత్వం ప్రారంభించిన బాండ్లు, భారత్, అమెరికా, ఆస్ట్రలేషియాలో రైల్వేల నిర్మాణానికి, మౌలిక సదుపాయాల ఏర్పాటుకు దారితీస్తాయని మార్క్స్ పేర్కొన్నాడు.

బ్రిటిష్ రైల్వే మానియా, అంతర్జాతీయంగా రైల్వే బూమ్‌కి దారి తీసిందని మార్క్స్ అంటాడు. 1879లో నికోలాయ్ డేనియల్‌సన్‌కు రాసిన లేఖలో ఇంటర్నేషనల్ రైల్వే బూమ్ గురించి సవివరమైన, క్రమబద్ధమైన విశ్లేషణ రాసాడు.

ఆధునిక పరిశ్రమలు అభివృద్ధి చెందిన ఇంగ్లండ్, అమెరికా, బెల్జియం, ఫ్రాన్స్ వంటి దేశాల్లో రైల్వేలు ముందుగా అభివృద్ధి చెందాయని, అప్పటికే సముద్రమార్గాలు, ఆవిరియంత్రాలు, ఓడలు, తంతి సౌకర్యాలతో ఆధునిక ఉత్పత్తి విధానం వృద్ధి చెందడానికి అనువుగా వున్నాయని మార్క్స్ పేర్కొన్నాడు. అప్పటికే రకరకాల జాయింటు స్టాక్ కంపెనీలతో వున్న దేశాలకు రైల్వేలు మరో కొత్త అవకాశాన్ని తెచ్చాయని మార్క్స్ పేర్కొన్నాడు.

ఆధునిక సాంకేతిక విప్లవాలు ఉత్పత్తిని విధానాన్ని ప్రభావితం చేసే తీరును కూడా మార్క్స్ వివరంగా పరిశీలిస్తాడు. ఒక రంగంలో ఉత్పత్తి విధానంలో వచ్చిన పరివర్తన అదే పరిశ్రమలోని మిగిలిన రంగాల్లో కూడా పరివర్తనను ఆవశ్యకం చేస్తుందని మార్క్స్ అంటాడు. నూలు వడికే యంత్రాలు వచ్చాక నేత యంత్రాల ఆగమనానికి దారి ఏర్పడిందని, పర్యవసానంగా యాంత్రిక రసాయనిక విప్లవాలు అనివార్యం అయ్యాయని, బ్లీచింగ్, ప్రింటింగ్, డైయింగ్ రంగాల్లో మార్పులకు దారి తీసాయని మార్క్స్ పేర్కొన్నాడు. జిన్నింగ్‌యంత్రాలు వచ్చాక పత్తి నుండి గింజల్ని వేరు చేయడం సులభం అయ్యిందనీ, దాంతో పత్తి నుండి నూలు వడికే యంత్రాలు వచ్చాయనీ,

పరిశ్రమలోనూ, వ్యవసాయంలోనూ వచ్చిన మార్పులు రహదారులూ, రవాణా రంగాల్లో మార్పులకు దారితీసాయని మార్క్స్ వివరిస్తాడు. యంత్రాల స్థానంలో భారీ యంత్రాలు, ఆవిరి ఇంజన్ల స్థానంలో విద్యుత్ ఇంజన్లు, ఆధునిక రవాణా సాధనంగా రైల్వేలు, రైల్వేలు ఇతర దేశాలకు విస్తరించడంతో ఆయా దేశాలో వ్యవసాయరంగంలో వచ్చిన మార్పులు, స్థానికంగా కొత్త మార్కెట్ల విస్తరణ, భారతదేశంలో స్థానిక కుటీర పరిశ్రమలు నాశనమై బ్రిటీష్ పరిశ్రమలకు అవసరమైన ముడిసరుకులు తయారుచేసే విధంగా ఉత్పత్తి విధానంలో వచ్చిన మార్పులు వంటి వాటిని మార్క్స్ నిశితంగా పరిశీలించుతూ వచ్చాడు.

విద్యుత్ గురించి మార్క్స్ నిరంతరం అధ్యయనం చేస్తూ వచ్చాడని ఆయన రాసుకున్న నోటుబుక్కులలో ఉల్లేఖనలను బట్టి అవగతం అవుతుంది.

1850, 60,70 దశకాలలో 80వ దశకం తొలి సంవత్సరాలలో మార్క్స్ నిరంతరం సాగించిన అధ్యయనంలో శాస్త్ర, సాంకేతిక రంగాలలో వస్తున్న మార్పులను నిశితంగా గమనిస్తూ వచ్చాడు. వాటిపై అనేక నోటు బుక్కులలో తన పరిశీలనలను, నిర్ధారణలను రాసుకున్నాడు. కొన్ని పరిశీలనలను కేపిటల్ ప్రథమ సంపుటలో విస్తారంగా వినియోగించాడు.

అనేక నోటు బుక్కులలో మార్క్స్ రాసుకున్న అంశాలను ప్రాచుర్యంలోకి తీసుకురావల్సిన అవసరం ఉంది. ప్రస్తుత శాస్త్ర - సాంకేతిక రంగాల్లో వచ్చిన మార్పులను అధ్యయనం చేయడానికి మార్క్ ్స నోటుబుక్కులు ఒక కరదీపికగా వినియోగపడతాయని చెప్పవచ్చు. ■

---

**(85వ పేజీ తరువాయి...)**

82 సం॥ లో ప్రచురితమయ్యాయి. ఇవి మెగా సెక్షన్ 1 లోని 28 సంపుటంలోనూ సెక్షన్ IV లోని 10, 23 30 లోనూ ప్రచురించబడతాయి.

మార్క్స్ శరీర ధర్మ శాస్త్ర అధ్యయనంలో అకర్బన, కర్బన రసాయన శాస్త్ర వనరుల నుండి కొన్ని రచనలు తెలియజేయబడ్డాయి. 1868లోనే మార్క్స్ జీవ రసాయన శాస్త్ర ఆవిర్భావంపై అప్రమత్తమయ్యారు.

ఖనిజాల రసాయన కూర్పుపై మార్క్స్ ఆసక్తి రసాయన, భూగర్భ శాస్త్రాల అధ్యయానానికి త్రోవ తీసింది.

హాస్పిటలియర్ 1882 పత్రాలపై మార్క్స్ రాతప్రతులు విద్యుచ్ఛక్తిపై ఆయనకి గల ఆసక్తిని తెలియజేస్తున్నాయి. 1850 జులై నెలలో విద్యుచ్ఛక్తికి సంబంధించి పారిశ్రామిక, రవాణా శక్తి వనరుగా ఆవిరి శక్తిని అధిగమిస్తుందని ఊహించారు 1851 ఏప్రిల్, మే నెలల్లో ఏంగెల్స్‌తోనూ, రొనాల్డ్ డేనియల్స్‌తోనూ వ్యవసాయంలో విద్యుచ్ఛక్తి వినియోగంపై చర్చించారు.

మార్క్స్ తన 1861-63 సం॥ ఆర్థిక రచనల్లో ఎలక్ట్రో మాగెటిజంపై అధ్యయనం చేసిన అంశాలను తెలియజేశారు. అమెరికాలో ఎలక్ట్రో మాగెటిక్ టెలిగ్రాఫిక్ సిగ్నల్ ల వినియోగాన్ని దీనిలో తెలియజేశారు. ఇది సైద్ధాంతిక, ఆచరణాత్మక విద్యుత్ విజ్ఞానంపై మార్క్స్ ఆసక్తిని మరోసారి ముందుకు తెచ్చింది.

మార్క్స్ తన జీవిత చివరి సం౹ఎలలో ప్రకృతి శాస్త్రాలతో పాటు జాతుల చరిత్ర, భూ సంబంధాలు, ప్రపంచ చరిత్ర, పురాతన చరిత్ర, ప్రాచీన చరిత్ర, గణిత శాస్త్రం మొదలైనవి అధ్యయనం చేశారు.

తన కాలంలో వివిధ శాస్త్రాలపై మార్క్స్ అధ్యయనంతో ముగించకుండా తెరచి ఉంచిన విశ్లేషణలు గమనించవచ్చు. సామాజిక శాస్త్రాల విజ్ఞానంపై సోషలిజం సంబంధం కూడా తెరచిన ముగింపుగానే ఉండాలి. అలా కాకుండా ఈ సంబంధం అంతిమమని భావిస్తే సోషలిజం పిడివాదం మరియు ఊహాజనితం అవుతుంది. మార్క్స్‌ను అనుసరిస్తూ ఎప్పటివలెనే అన్ని శాస్త్రాలనూ, వాటి సమస్త అంతర్ సంబంధాలతో అధ్యయనం చేయడం నేటి సోషలిస్టు శక్తుల ముందున్న సమస్య. అటువంటి అధ్యయనమే నేటి మరియు భవిష్యత్ కార్యాచరణకు సరైన మార్గదర్శిగా ఉంటుంది. ■

(ప్రదీప్ బక్షీ వ్యాసం ఆధారంగా)


కళ్యాణి హాస్పిటల్
NABH PRE ACCREDITED
మల్టీ స్పెషాలిటీ
బస్‌స్టాండ్ రోడ్డ్, హన్మకొండ - 506001.
డా.పి. అంజనీ దేవి
Mg.Dir.,
హాస్పిటల్‌లో గల వివిధ విభాగాలు
1. జనరల్ సర్జరీ & లాప్‌రోస్కోపిక్ సర్జరీ
2.ఎముకల విభాగం ( Ortho ) &
మోకాలు కీలు మార్పిడితో సహ
3. వెన్నెముక సర్జరీ
4. జనరల్ మెడిసిన్
5.మహిళలకు OBST & GYN
6.చిన్నపిల్లలకు నవజాత శిశులకు NICU
7.చిన్నపిల్లలకు ప్రత్యేక సర్జరీ
8.వ్యాస్కులర్ సర్జరీ
9.సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ
10.చెవి,ముక్కు,నోరు ( ENT )
ఆరోగ్య శ్రీ & EHS సౌకర్యం కలదు
24 ఇన్సూరెన్స్ కంపినాలకు నగదు రహిత సేవలు
మూడు అధునాతన ఆపరేషన్ థియేటర్లు,
మోకాలు కీలు మార్పిడి వెన్నెముకల సర్జరీ,
గర్భిణిలకు నొప్పిలేని ప్రసవ సౌకర్యం,
లాప్‌రోస్కోపిక్ సర్జరీలు నిర్వహించబడుతున్నవి.
హాస్పిటల్‌లో తమ సేవలందిస్తున్న శస్త్ర వైద్య నిపుణులు
డా॥ రత్న తిరుపతి రెడ్డి యం.యస్ (ఆర్థో)
డా॥ ఏ.సుధాకర్ యం.యస్ ( LAP సర్జన్ )
డా॥ జి.లక్ష్మీనారాయణ యం.యస్. ( సర్జన్ )
డా॥ బైరిగాని వినోద్ రెడ్డి యం.డి. ( ఫిజిషియన్ )
డా॥ శంతన్ గుజ్జుల డి.యన్.బి ( ఆర్థో సర్జన్ )
డా॥ సౌమ్య గుజ్జుల యం.యస్., ఓ.జి.జి ( గైనకాలజిస్ట్ & ల్యాప్ సర్జన్ )
డా॥ పి.రవళి డి.జి.ఓ ( గైనకాలజిస్ట్ )
డా॥ సి. హెచ్. సురేష్ కుమార్ యం.యస ( స్పైన సర్జన్ )
డా॥ యన్.సతీష్ కుమార్ యం.డి. పిడియాట్రిక్స్ ( పిల్లల స్పెషలిస్ట్ )
డా॥ పింగళి గోపాల్ యం.సి.హెచ్., యఫ్.ఆర్.సి.యస్. ( పిడ్ & నియోనటల్ సర్జన్ )
డా॥ జి.సురేష్ యం.డి. ఫిజిషియన్
డా॥ రత్న భావన యం.బి.బి.యస్.
24/7 HOURS SERVICE
Contact Numbers. : 0870-2577077, 98490 63729, 98490 79480

# HARVEST
CENTRE FOR LEARNING

WISDOM KNOWLEDGE

## NURTURING AND INSPIRING SINCE TWO DECADES




# ౨౦ వసంతాల హార్వెస్ట్ బోధనా చరిత్ర



Harvest is like my second Home. It provided a great Platform for Holistic development. I will forever be thankful to my Teachers and Management for Creating such vibrant environments for us to learn and evolve. It truly 'Harvests' us to face the world confidently. A proud Harvestian forever!

**ANU CHAUHAN** - AIIMS Madurai.



I Mukesh pursuing engineering physics at IIT Bombay. My life at secondary school helped me to gain understanding and to succeed not only in studies but also in co-curricular activities. I'll always be thankful to the faculty and management for being there for me in all times.

**MUKESH**
IIT Bombay



6వ తరగతి నుండి 12వ తరగతి వరకు హార్వెస్ట్‌లో చదివిన 7 సంవత్సరాలు నా జీవితంలో అద్భుతమైన కాలం. నేను ఎంత శక్తివంతంగా ఎదగగలనో అంత గొప్పగా మా టీచర్లు నన్ను తీర్చిదిద్దారు. నా చదువు ఏ మాత్రం ఒత్తిడి లేకుండా ఆనందంగా సాగిందంటే కారణం హార్వెస్ బోధనా విధానమే.

**జోత్స్న**
IIT, ఖరగపూర్

## హార్వెస్ట్ కీర్తి కిరీటంలో మరో కలికితురాయి
# లిటిల్ ఏంజెల్స్

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఖమ్మం రూరల్ ప్రాంత విద్యార్థుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పుడు హార్వెస్ట్ కరుణగిరిలోని దశాబ్దాల చరిత్రగల లిటిల్ ఏంజెల్స్ స్కూల్‌ని తనలో భాగం చేసుకొని మరిన్ని సదుపాయాలతో విస్తరిస్తోంది.



**HARSHITH CHOWDARY**
IIT Kharagpur (CSE)
District Topper

## IIT -JEE RESULTS -2021

### Legacy of Training Prodigies of Harvest



S.KARTHEEK – IIT Hyderabad (Math & Computing)
B.VISHAL MATHEWS – IIT Hyderabad (CSE)
V.NIHANTH – IIT Madras (Mech)
T.PRANAY – IIT Indore (Mech)
U.GIRIDHAR – IIT Gandhinagar (Mech)
V.S.K.S.S.NARAYANA RAO – IIT Tirupathi (CSE)
R.SAI KARTHIKEYA – IIT Tirupathi (Chem)
NIHARIKA – IIT Roopar (EEE)
B.AISWARYA – IIT Dhanbad (Mech)
J.DIVYA – IIT Madras (Eng.Design)
M.LASYA – IIT Varanasi (Met)
VARSHITHA VALLI – OU (CSE)
CH.VEENA – OU (ECE)
SK.SHARMILA – JNTU,Hyd (CSE)
THANAY SISIR – JNTU (CSE)
D.VINAY KUMAR – JNTU (ECE)

# HARVEST PUBLIC SCHOOL & JUNIOR COLLEGE

KHAMMAM. Tel: 08742 - 295442, 92489 77760 | www.harvest public school.com